8-12Pg1exHMNWJQE.qxdo/p:8-12Pg1exHMNWJQE.qxd 1/1/02 6:40 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
8-12-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 307 పేజీలు: 16 వెల: 6.50

# పేద విద్యార్థులకూ నాణ్యమైన విద్య

## ● అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో సౌర విద్యుదుత్పత్తికి చర్యలు ● అన్ని హాస్టళ్లు రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చేందుకు అధ్యయనం ● టీచర్లందరికీ ప్రపంచస్థాయి శిక్షణ ● జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనేది తన సంకల్పమని, అధికారులు ఇందుకోసం కృషి చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చేందుకు అధ్యయనం చేయాలని, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు ఆయన బీసీ,ఎస్సీ,ఎస్టీ ఇతర సంక్షేమశాఖల అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.పలువురు ఉన్నతాధికారులతో వర్చువల్‌గాను మాట్లాడారు. హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం సాధ్యమవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు ఏడాదిలోగా మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. గురుకులాల్లో హైజీన్ పరిస్థితులు ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. నసనకోట, ఆత్మకూరు బిసి బాలికల పాఠశాలను రూ.2.65 కోట్లతో జూనియర్ కాలేజీగా ఉన్నతీకరించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. అలాగే తల్లికివందనం పథకంనుంచి స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్, టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్‌కు నిధులు ఇస్తామని వెల్లడించారు.



అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో సౌర విద్యుత్ ఉత్పత్తికి చర్యలుతీసుకోవాలన్నారు. దీంతో విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుందన్నారు. అత్యాధునిక విద్యను తీసుకొచ్చేందుకు ముందుకెళ్తున్నామని ఆ దిశగా టీచర్లలో నైపుణ్యాలు పెంపొందించేందుకు విదేశాల్లో శిక్షణఇస్తున్నామని సిఎం అన్నారు. దశలవారీగా టీచర్లందరికీ ప్రపంచస్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురిచేశారని కాని కూటమి ప్రభుత్వం టీచర్లను గౌరవించడం ప్రథమ కర్తవ్యంగా పెట్టుకుందని వివరించారు. టీచర్లను గౌరవించడంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గతంలో విద్యా >>2



ఆదివారం డల్లాస్‌లో నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలుకుతున్న ప్రవాసాంధ్రులు

# ప్రవాసాంధ్రులకు అండగా ఉంటా

## మీ మద్దతుతోనే కూటమి సూపర్ హిట్

### 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

### డల్లాస్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్

**విజయవాడ, డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి పక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం, మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమెరికా డల్లాస్ లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా హరిహర >>2



ఆదివారం జల్లిపల్లి గ్రామవద్ద పిఎబిఆర్ కుడి కాలువకు గండి పడి నీరు పంట పొలాల్లోకి వెళుతున్న దృశ్యం

# పిఎబిఆర్ కుడికాలువకు భారీ గండి

## 20 నుంచి 30 మీటర్ల మేర కోతకు గురైన కాలువ 2లో

## నీట మునిగిన వరి, వేరుశెనగ, కంది, మిరప పొలాలు

# రూ. 610 కోట్లు రిఫండ్

## 95% విమాన సర్వీసుల పునరుద్ధరణ

## కుదుటపడుతున్న ఇండిగో

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన శాఖ కఠిన చర్యలు కార్యరూపంలోకి వచ్చాయి. రద్దయిన లేదా తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు చెల్లించాల్సిన రిఫండ్‌లను ఆదివారం రాత్రి 8 గంటలలోపు పూర్తి చేయాలని విధించిన డెడ్‌లైన్ ప్రకారం ఇండిగో యాజమాన్యం ఇప్పటివరకు సుమారు రూ. 610 కోట్లను ప్రయాణికులకు రిఫండ్ చేసినట్లు మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. విమానాల రద్దు కారణంగా తమ ప్రయాణాలను రీషెడ్యూల్ చేసుకునే వారి నుంచి ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రయాణికులకు తక్షణమే సహాయం అందించేందుకు, రిఫండ్, రీబుకింగ్ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు ప్రత్యేక సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడిం >>2




## రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా చిరుధాన్యాలు 2లో

## ఆలయంలో ఇంటి దొంగలు చేతివాటం

అమ్మవారి ఆభరణాలు, చీరెలు తస్కరణ 2లో

## 'వందేమాతరం'పై నేడు లోక్‌సభలో చర్చ 5లో



8-12pg2exHMNWJQE.qxd:8-12pg2exHMNWJQE.qxd 1/1/02 6:35 AM Page 1





ఆదివారం గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ దృశ్యం

# మధ్యప్రదేశ్‌లో సిఎం ఎదుట 10మంది మావోయిస్టుల లొంగుబాటు

**భోపాల్, డిసెంబరు 7:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఎదుట 10 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బాలాఘాట్ జిల్లాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కన్హా- భోరండియో(కెబి) డివిజన్‌కు చెందిన నలుగురు మహిళలతో సహా 10 మంది మావోయిస్టులు సిఎం ఎదుట తమ ఆయుధాలు సమర్పించి లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో స్పెషల్ ఎంఎంసి జోన్ కార్యదర్శి, మోస్ట్‌వాంటెడ్ కమాండర్ సురేందర్ అలియాస్ కబీర్ కూడా ఉన్నారు. ఇటీవల ఓ మహిళా మావోయిస్టు నేత లొంగిపోయిన నెల రోజుల్లోనే ఇంతమంది ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి లొంగిపోవడం ఇదే ప్రథమం. 2023 ఆగస్టులో తీసుకొచ్చిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం నూతన పునరావాస విధానం ప్రకారం, లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం సహాయ, సహకారాలు అందిస్తుందని సిఎం మోహన్ యాదవ్ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుల పేరిట దాదాపు రూ.77 లక్షల మేర రివార్డు ఉందని బాలాఘాట్ రేంజ్ ఐజీ తెలిపారు. సురేందర్ అలియాస్ కబీర్ తన వద్ద ఎకె-47 రైఫిల్, వంద రౌండ్ల తూటాలు, రాకేష్ హోడి ఎకె'47, 37 రౌండ్ల తూటాలు, లాల్‌సింగ్ ఐఎన్ఎస్ఎఎస్ రైఫిల్, 40 రౌండ్ల తూటాలు, శిల్పా, నవీన్, జయ్‌షిలా ఎస్ఎల్ఆర్, 22 రైండ్లు, విక్రమ్ రైఫిల్, 7 రౌండ్లు, జరీనా రైఫిల్, 10 రౌండ్లు, సమర్ డిటోనేటర్లు, ఐదు యూనిట్లు తదితర ఆయుధాలు పోలీసులకు అందజేసి లొంగిపోయారని ఐజి వివరించారు.



పిఎబిఆర్ కుడికాలువకు గండిపడటంతో నీట మునిగిన పంట పొలాలు

# పిఎబిఆర్ కుడికాలువకు భారీ గండి

**ఉరవకొండ, డిసెంబరు 7 ప్రభాతవార్త:** ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంవద్ద పిఎబిఆర్ కుడి కాలువకు 4.20 కిలో మీటరువద్ద భారీ గండి పడింది. ఆదివారం తెల్లవారు జామున దాదాపు 2 గంటల సమయంలో కాలువ 20 మీటర్ల మేర తెగిపోవడంతో పక్కనేగల దాదాపు 40 ఎకరాల్లో పంట పొలాల్లోని పంటలు నీటి ఉద్ధృతికి కొట్టుకుపోగా, మరిన్ని పొలాలు నీట మునిగాయి. ఫలితంగా దాదాపు కోటి రూపాయలు మేర రైతులకు ఆస్తినష్టం సంభవించింది. ఇదివరకే ఒకటి రెండు సార్లు గండిపడిన చోటే మరొకమారు గండి పడటం విశేషంగా చెప్పాలి. వివరాల్లోకి వెళితే... కూడేరు మండలంలోని 42 చెరువులను నింపడానికిగాను పిఎబిఆర్ కుడి కాలువకు దాదాపు వారం రోజుల క్రితం నుండి నీటిని విడుదల చేస్తున్నట్లు సమాచారం. అయితే కాలుకు నీటిని విడుదల చేసే గేటు తప్పుపట్టి పోవడంతో దాని నిర్వహణ కష్టతరంగా మారినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో కాలువకు భారీ గండి పడింది. దీంతో కాలువ దాదాపు 20 మీటర్ల మేర కోతకు గురై నీరు మొత్తం కాలువ పక్కనగల బోర్లు, బావుల కింద సాగులోవున్న వరి, వేరుశెనగ, కంది, కొంత మేర మిరప పంట పొలాలను ముంచెత్తింది. ఇదివరకే 20 ఎకరాల్లో వరి పంట కోతలు జరుగగా ఆ పంట మొత్తం కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. నీటి ఉద్ధృతికి పంట భూములు రెండు, మూడు మీటర్ల మేర కోతకు గురై పొలాల్లోకి బంకమట్టి, రాళ్ల గుండ్లు చేరాయి. అంతే కాకుండా బోర్లు మునిగిపోగా పైపులు కొట్టుకుపోయి బావులు పూడిపోయాయి. చేతికందిన పంట నోటి కందకుండా పోయిందని దీంతో దాదాపు కోటి రూపాయల మేర పంట నష్టం జరిగిందని బాధిత రైతులు నరేష్, రామాంజినేయులు, లాలెప్ప, చిన్న ఎర్రిస్వామి, అనీల్ తదితరులు చెబుతున్నారు. కోతకు గురైన పంట పొలాలను బాగు చేసుకోవడానికి కూడా భారీగా మళ్లీ పెట్టుబడి పెట్టుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పుడు గండిపడిన చోటే గత ఏడాది కాలువకు గండిపడినా అధికారులు సరైన రీతిలో గండి పూడ్చివేత చేపట్టలేదని కేవలం ఇసుక బస్తాలు అడ్డుపెట్టి చేతులు దులుపుకున్నారని చెబుతున్నారు. నాడే శాశ్వత ప్రాతిపదిక కాలువకు గండి పూడ్చి ఉంటే నేడు మరొకమారు గండి పడేది కాదని అంటున్నారు.

**గండిను పరిశీలించిన తహాశీల్దార్:**
కాగా గండి పడిన ప్రదేశాన్ని కూడేరు మండల ఇంచార్జ్ తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా సిబ్బందితో కలిసి పరిశీలించారు. గండి పడటంతో పంటలకు జరిగిన నష్టంపై ప్రాథమిక అంచనా వేశారు. గండి పూడ్చివేతపై సంబంధితశాఖ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ ఘటనపై సమగ్ర సమాచారంతో కలెక్టర్‌కు నివేదిక అందిస్తామన్నారు.

**పిఎబిఆర్ కుడి కాలువ గండి పూడ్చేందుకు తక్షణం చర్యలు చేపట్టండి: మంత్రి పయ్యావుల కేశవ్**
గండిని పూడ్చివేయడానికి అవసరమైన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. పిఎబిఆర్ కుడి కాలువకు పడిన గండి విషయం తెలిసిన వెంటనే ఆయన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గండిని పూడ్చడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని, గండి పడిన ప్రాంతంవద్ద శాండ్ బ్యాగులు ఏర్పాటు చేసి నీరు వృథాగా పోకుండా చూడాలని ఆదేశించారు. నీరు వృథా కాకుండా ఉండేందుకు 0.40 కిలో మీటరువద్ద ఎస్కేప్ రెగ్యూలేటర్ ద్వారా నీటిని పెన్నా నదిలోకి మళ్లించి ఎంపిఆర్ డ్యాంకు నీరు చేరేలా చర్యలు చేపట్టాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అమరావతి రాజధాని నిర్మాణం, క్వాంటమ్ కంప్యూటస్ ఏర్పాటు,విశాఖలో జరిగిన అంతర్జాతీయ పెట్టుబడులదారుల సదస్సు తదితరాల అనంతర పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు, పెట్టుబడుల దిశగా రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమలు, విద్యారంగం, వైద్యం తదితరంశాల్లో మౌలిక విషయాలు, సదుపాయాల గురించి ఆయన గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు. జిల్లాల పునర్విభజనంశంపై, రాష్ట్రమంతటా సమాంతర ప్రాంతీయాభివృద్ధిని గురించి వివరించారు. గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌తో జాతీయ,రాష్ట్రీయంశాలపైన ముచ్చటించారు. ఇందుకు సంబంధించి అందుబాటులోకి వచ్చిన కీలక సమాచారాన్ని అనుసరించి సిఎం చంద్రబాబు నిన్న లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయ్యారు. సిఎం చంద్రబాబుమర్యాద పూర్వకంగా గవర్నర్‌తో సమావేశమయ్యారని సిఎంఒ వర్గాల సమాచారం.

# పేద విద్యార్థులకూ నాణ్యమైన విద్య

>> వ్యవస్థను అస్తవ్యస్తంచేశారు ఇప్పుడు ఆ పరిస్థితిని చక్కదిద్దామని అన్నారు. కూటమి ప్రభుత్వం స్పష్టమైనవిధానంతో ముందుకెళ్తోందని తెలిపారు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకొస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్ర నినాదంతో ముందుకెళ్తున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలిచ్చే స్థాయికి చేరతారని ఆశిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ముస్తాబు కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అలానే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. పిల్లలు వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని సిఎం కొనియాడారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమిట్ నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే విద్యాశాఖలో 29 సంస్కరణలు తీసుకొచ్చామని రాబోయే రోజుల్లో మరిన్ని సంస్కరణలు తెస్తామని సిఎం అన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ.1,700 కోట్లు కాలేజీలకు చెల్లించకపోవడంతో విద్యార్థులే రూ.900 కోట్లు చెల్లించారని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఇంకా యాజమాన్యాలకు సుమారు రూ.800 కోట్ల బకాయిలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం చెల్లించాల్సి ఉందని వివరించారు. సంక్షేమ శాఖలు 'వన్ ఫ్యామిలీవన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని అమలు చేసేబాధ్యత తీసుకోవాలని అధికారులకు సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ లక్ష్యం నెరవేరితే ఆయా వర్గాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని చెప్పారు. ఇమామ్‌లు, పాస్టర్లకు బకాయిలు ఏమైనాఉంటే వెంటనే విడుదల చేయాల న్నారు. అలాగే హజ్ యాత్రకు దరఖాస్తుల గడువును పెంచేందుకు అవకాశం కల్పించాలని సిఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వక్ఫ్ ప్రాపర్టీ ఆడిట్ జరిగింది... అయితే ప్రస్తుతం వాటి ఆస్తుల స్థితిగతులు తెసుకునేందుకు మదింపు జరగాలన్నారు. రజకులకు గ్యాస్‌తో పనిచేసే ఇస్త్రీ పెట్టెలు, సబ్సిడీ సిలిండర్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. వెనుకబడిన వర్గాల ఆదాయార్జనకు కొత్త మార్గాలను అన్వేషించాలని సిఎం అన్నారు. మత్స్యకార వర్గాలు సీవీడ్‌లాంటి నూతన ప్రత్యామ్నాయాలను ఎంచుకునేలా ప్రోత్సహిం చాలన్నారు. వెనుకబడిన వర్గాలను ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాలని, ప్రభుత్వం ఈ వర్గాలపై పెద్దఎత్తున వ్యయం చేస్తున్నా ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు. కులవృత్తుల్లో ఆధునీకరణతోనే ఆయా వర్గాలు ఎక్కువ ఆదాయాన్ని పొందగలవని చెప్పారు. అన్నివర్గాలకు సమన్యాయం చేసేలా. ఉండాలన్నారు. అందరికీ సంక్షేమ ఫలాలుదక్కేలా... అధికార యంత్రాంగం చూడాలన్నారు., సంతృప్తి పరచాలని సిఎం సూచించారు. స్థానిక సంస్థల్లో బిసి లకు 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి న్యాయ పరమైన ఆటంకాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పురోగతిలో ఉన్న నెల్లూరు, ఏలూరు, కర్నూలు బిసి భవనాల నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 64 కులాల కార్పొరేషన్లలో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాల్ని అధ్యయనం చేసేందుకు అన్ని వర్క్ షాపు నిర్వహించాలని సూచించారు.

# రూ. 610 కోట్లు రిఫండ్

>> చింది. ప్రభుత్వ జోక్యంతో ఇండిగో పనితీరు క్రమంగా మెరుగుపడుతోందని, విమానాల షెడ్యూల్స్ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. శుక్రవారం 706 విమానాలు నడపగా, శనివారానికి ఆ సంఖ్య 1,565కు పెరిగింది. ఆదివారం 1,650కి చేరుకున్నాయని వెల్లడించింది. ఇతర దేశీయ విమానయాన సంస్థల కార్యకలాపాలు సజావుగా పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని తెలిపింది. ఇండిగో విమానాల రద్దుతో పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు అమాంతం పెరగడంతో, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ధరలపై పరిమితి విధించింది. ఈ చర్యతో ప్రభావిత మార్గాల్లో ఛార్జీలు అదుపులోకి వచ్చాయని పేర్కొంది. అదేవిధంగా, ప్రయాణికుల నుంచి వేరుపడిన లగేజీని 48 గంటల్లోగా గుర్తించి అందజేయాలని ఆదేశించగా, శనివారం నాటికి 3,000 బ్యాగులను ఇండిగో డెలివరీ చేసింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు సహా ప్రధాన విమానాశ్రయాల్లో పరిస్థితులు సాధారణంగా ఉన్నాయని, కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్లు ధృవీకరించారు. ప్రభుత్వ వేగవంతమైన చర్యలతో దేశవ్యాప్తంగా విమానయాన కార్యకలాపాలువేగంగా స్థిరపడుతున్నాయని, పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని మంత్రిత్వశాఖ హామీ ఇచ్చింది. దేశీయ విమానయాన సంస్థ ఇండిగోలో కార్యకలాపాలు తీవ్ర గందరగోళంలో పడ్డాయి. పెద్ద ఎత్తున విమానాలు ఆలస్యం కావడం, కొన్ని సర్వీసులు రద్దుకావడంతో వేలాదిమంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంక్షోభంపై తక్షణమే స్పందించిన ఇండిగో యాజమాన్యం, పరిస్థితిని చక్కదిద్దేందుకు ఒక ఉన్నత స్థాయి సంక్షోభ నిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇండిగో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో ప్రస్తుత సంక్షోభం, దాని తీవ్రతపై యాజమాన్య బృందం బోర్డు సభ్యులకు సమగ్రంగా వివరించింది. అనంతరం బోర్డు సభ్యులు ప్రత్యేకంగా సమావేశమై, వేగంగా మారుతున్న పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఈ ప్రత్యేక కమిటీని నియమించారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించి, సర్వీసులను సాధారణ స్థితికి తీసుకురావడమే తమ ప్రథమ కర్తవ్యమని పేర్కొంది.

# అండగా ఉంటా

>> పీఠం వేదపండితులు మంత్రి లోకేష్‌కు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రవాసాంధ్రులను ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ ప్రసంగిస్తూ.... ఈ సమావేశానికి విచ్చేసిన నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, జనసేన, బిజెపి కార్యకర్తలకు నా హృదయపూర్వక నమస్కారాలు. నేను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశాను, రెండేళ్లు వాషింగ్టన్ డీసీలోని వరల్డ్ బ్యాంక్‌లో పనిచేశాను. మరో రెండేళ్లు స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీయే చేశాను. ఈ దేశంలో సుమారు తొమ్మిదేళ్లు ఉన్నాను. కానీ ఎప్పుడూ జరగని సంఘటన ఈ రోజు జరిగింది. నేను ఎయిర్ పోర్ట్ నుంచి బయటకు వస్తుండగా ఆరుగురు పోలీసులు వచ్చారు. వారు నన్ను ఇక్కడ ఆగండి అని చెప్పారు. బయట చాలా రద్దీగా ఉంది, మీరు బయటకు వెళ్లేందుకు పర్మిషన్ లేదు అని చెప్పారు. డల్లాస్‌లో అడుగుపెట్టిన దగ్గర నుంచి ఈ రోజు ఈ కార్యక్రమం వరకు నాకు ఇంతపెద్ద ఘనస్వాగతం పలికిన మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇక్కడ చాలామంది నాకు ప్రతిపక్షం రోజుల నుంచి పరిచయం ఉన్నవారు ఉన్నారు. వారిని చూసినప్పుడు ఆ రోజులు గుర్తుకువస్తున్నాయి. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని కాపాడే బాధ్యత మీ లోకేష్ తీసుకుంటాడు. చంద్రబాబు గారిని 53 రోజులు పాటు అక్రమంగా బంధించినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. డల్లాస్‌లో ఏకంగా మూడు కార్యక్రమాలు నిర్వహించారు. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. ఈ రాజకీయాలు మనకు అవసరమా ఆనాడు బ్రాహ్మణి అడిగారు. అమెరికాలో, హైదరాబాద్‌లోని స్టేడియంలో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి సుమారు 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. ధైర్యం ఇచ్చారు. ఈ వేదికపై నిల్చొని మాట్లాడుతున్నానంటే మీరు అండగా నిలవడం వల్లే అన్నారు, దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్‌లు ఉన్నాయి. ఒక్క ఎపిలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్రంలో ప్రధాని మోడీ గారి నాయకత్వం, ఎపిలో చంద్రబాబు గారి నాయకత్వం, మరో వైపు నాకు అన్నసమానమైన పవనన్న నాయకత్వంతో మనం ముందుకు వెళ్తున్నాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపురం జిల్లాను ఆటోమోటివ్ హబ్‌గా చేశాం, కర్నూలులో పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం, అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు తీసుకువస్తున్నాం. చిత్తూరు, కడపకు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, నెల్లూరు జిల్లాకు డైవర్సిఫైడ్ మాన్యుఫ్యాక్చరింగ్, సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువచ్చాం. ప్రకాశంను సిబిజి హబ్‌గా తయారుచేస్తున్నాం. కృష్ణా, గుంటూరులో రాజధానితో పాటు క్వాంటమ్ కంప్యూటర్ తీసుకువస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. రిఫైనరీలు, అనేక మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువస్తున్నాం. ఉత్తరాంధ్రకు వచ్చేసరికి ఐటీ, ఫార్మా, మెడికల్ డివైసెస్ మాన్యుఫ్యాక్చరింగ్ తో పాటు ఆర్సెలర్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ ను కూటమి ప్రభుత్వం తీసుకువస్తోంది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆ రోజే నిర్ణయించుకున్నా. మేం తిరగని దేశాలు లేవు. గత 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షల మందిగి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే మూడు నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

**ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు..**
ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ గారు. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసినవ్యక్తి అన్న ఎన్టీఆర్. గతంలోమనల్ని మదరాసీలు అనేవారు. మదరాసీలు కాదు.. తెలుగువాళ్లం ఉన్నామని దేశానికి చాటిచెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సిబిఎన్ గారు. అభివృద్ధి చేసి ఎన్నికల్లో గెలవవచ్చని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు గారు. ఐటీ చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు గారు చెబితే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఆనాటి ప్రతిపక్ష నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు మిమ్మల్నందరినీ అడుగుతున్నా.. కంప్యూటర్ అన్నం పెడుతోందా అని. హైదరాబాద్‌కు పెద్దఎత్తున ఐటి కంపెనీలు తీసుకువస్తే విమర్శించారు. మీరొక్కసారి హైటెక్ సిటీకి వెళితే.. గుర్తుపట్టలేని పరిస్థితి.

**చంద్రబాబునాయుడు గారు దార్శనిక నాయకుడు..**
చంద్రబాబు ఐటీని పరిచయం చేసిన తర్వాత ఈ రోజు బెంగళూరుకు హైదరాబాద్ పోటీ ఇస్తోంది. చంద్రబాబు వయసు 75ఏళ్లు. 20 ఏళ్ల కుర్రాడిలా పరిగెడుతున్నారు. గతంలో ఐటీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ. ఆయన ముందు చూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికే అది ఒక అదృష్టం. దేశంలో ఏ పార్టీ ప్రకటించని విధంగ కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నాయకులు శాశ్వతంకాదు.. కార్యకర్తలే టిడిపికి బలం. అధికారంతో సంబంధం లేదు. అన్నగారిని చూసినా, ఆ పసుపు జెండా చూసినా మనకు ఎక్కడలేని ఎమోషన్. కూటమిలో విడాకులు ఉండవు, మిస్ ఫైర్‌లు ఉండవు, క్రాస్ ఫైర్‌లు ఉండవు.. ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్, ఒడిశాలో ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల అభివృద్ధి జరిగింది. ఎన్డీయే కూటమి రాబోయే పదేళ్లు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంది. కలలకు రెక్కలు పేరుతో వచ్చే ఏడాది నుంచి విదేశాల్లో చదువుకునే వారికి అండగా నిలవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఎపి ఎన్ఆర్టీ మీకు అండగా నిలుబడుతోంది. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఎపి ఎన్ఆర్టీ మీకు అండగా ఉంటుంది.

**జాబ్ క్రియేటర్స్‌గా తయారు కావాలి..**
ఇక్కడ ఉన్న అందరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. చదువుకుని మంచి ఉద్యోగాల కోసం ఇంత దూరంవచ్చాం. ఒక్కో కుటుంబానికి దేవుడు ఒక్కో పరీక్ష పెడతాడు. 2019లో నేను మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయాను. కానీ అధైర్యపడలేదు. కసితో పనిచేసి 91వేల మెజార్టీతో విజయం సాధించాను. చిన్న ఎదురుదెబ్బ తగిలిందని బాధపడటం,ఆత్మహత్యలకు పాల్పడటం సరైన మార్గం కాదు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. అద్భుతంగా పెంచారు. వారి గురించికూడా ఆలోచించాలి. అందుకే అండగా నిలబడతాం. కేవలం జాబ్ సీకర్స్‌గా మాత్రమేకాకుండా జాబ్‌క్రియేటర్స్‌గా మనంతయారుకావాల్సిన అవ సరంఉంది. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ కూడా మీకు అండగా నిలబడు తుంది. అందరం కలిసికట్టుగా పనిచేయాలి. ఒకరికొకరు అండగా నిలవాలి. అప్పుడే మనం అనుకున్నది సాధించగలుగుతాం. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేంఎలాంటి కక్షసాధింపులకు పాల్పడటంలేదు. నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. మా అమ్మ ఏనాడూ రాజకీయాల్లోకి రాలేదు. వారి నాన్న గారు ముఖ్యమంత్రి, భర్త ముఖ్యమంత్రి. కానీ ఒక్క పోస్టింగ్ కానీ, కాంట్రాక్ట్‌లో కానీ ఏనాడూ ఇన్ వాల్వ్ కాలేదు. అలాంటి తల్లిని శాసనసభ సాక్షిగా అవమానిస్తే వదిలిపెట్టే ప్రసక్తే ఉండదు. మీకుఎలాంటి డౌటొవద్దు. వారుఅవమానించారని మనం అవమానించ కూడదు. స్త్రీలను గౌరవించాలని మంత్రి నారా లోకేష్ అన్నారు.

# రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా చిరుధాన్యాలు

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక పౌరసరఫరాల శాఖ దుకాణాలద్వారా తృణధాన్యాలను ఉచితంగా అందిం చనున్నది., ప్రజల ఆరోగ్యం, మారుతున్న ఆహార అలవాట్లను దృష్టిలో పెట్టుకుని పేద ప్రజలకు పోషక విలువలు కలిగిన తృణ ధాన్యాలను ఉచితంగానే సరఫరా చేస్తోంది. గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలో రేషన్ కార్డుదారులకు రాగులు, రాగిపండిని ప్యాకెట్ల రూపంలో పంపిణీ చేసింది. ఇప్పుడు మళ్లీ టిడిపికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రేషన్ సరుకుల్లో తృణ ధాన్యాలను అందించాలని నిర్ణయించింది. రేషన్‌దుకాణాల ద్వారా ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరుజిల్లాల్లో జొన్నల పంపిణీని ప్రారంభించింది. ప్రతి మనిషికి ఐదు కేజీల చొప్పున బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంది. ఈ రేషన్లో కొంతమేర బియ్యానికి బదులుగా గరిష్ఠంగా మూడు కేజీలవరకు రాగులు, జొన్నలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే ప్రతి నెలా 20కేజీల రేషన్ బియ్యం తీసుకునే కుటుంబం.. ఇప్పుడు రెండు కేజీల రాగులు మాత్రమేకావాలనుకుంటే..ఆ మేరకు బియ్యాన్ని మినహాయించుకుని మిగిలిన 18కేజీల బియ్యాన్ని, రెండు కేజీల రాగులను అందిస్తారు. జాతీయ ఆహార భద్రత పథకంలోభాగంగా కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా రాష్ట్రంలో పీడీఎస్ అవసరాలకు సరిపడా రాగులు,జొన్నలను కేటాయించేది. ఇప్పుడు కేంద్రం కేటాయించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే టెండరు ప్రక్రియ ద్వారా సేకరించి ఉచితంగా సరఫరా చేస్తోంది.

## వారం - వర్జ్యం

08-12-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
చవితి సా.4.10
పుష్యమి రా.2.56, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : మ.3.25-5.02
దు.మ.12.33-1.08, 2) మ.3.27-3.22
శుభసమయం : ఉ.10.00-11.00,
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఇవి ఆర్థికంగా లభించకపోయినా మానసిక తృప్తి నిస్తాయి.

**వృషభం:** దూరపు బంధువుల నుంచి అందిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది. ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయి. ధనలాభం.

**మిథునం:** నిరాశ, నిస్పృహల మధ్యకాలం వెళ్లదీస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. దూర ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం:** జీవిత భాగస్వామి సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహనసౌఖ్యం. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

**సింహం:** సన్నిహితులతో స్వల్ప అభిప్రాయ భేదాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. జాగ్రత్త వహించండి. ఉద్యోగులకు బదిలీలు.

**కన్య:** తియ్యని మాటలతో మోసగించే వ్యక్తులు తారస పడతారు. అప్రత్తతతో ఉండండి. జీవిత భాగస్వామితో స్పర్థలు ఏర్పడకుండా జాగ్రతలు తీసుకోండి.

**తుల :** అనుకున్నదే తడువుగా పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ధన లాభం.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్య విషయంలో మెలకువ అవసరం. గృహం కొనుగోలు యత్నాలు చేస్తారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో కలసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బంది కలిగిస్తుంది. ప్రయాణాలు జాగ్రత్త.

**మకరం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం సంతోషం కలిగిస్తుంది. శుభ కార్యాలలో పాల్గొంటారు. ధనలాభం.

**కుంభం:** దైవబలం ఉంటే అసాధ్యం లేదని నమ్మి భగవంతునిపై భారం వేస్తారు. ఉద్యోగ యత్నాలు. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో ఇఓ చేతివాటం అమ్మవారి ఆభరణాలు, చీరెలు తస్కరణ

## పట్టుకున్న భక్తులు, గ్రామస్తులు, పోలీసులకు అప్పగింత

**కదిరి, డిసెంబరు 7 ప్రభాతవార్త:** అమ్మవారి ఆభరణాలను కాపాడాల్సిన దేవాలయ ఈవోనే.. అదే ఆభరణాలపై కన్నేసి దొంగతనానికి దిగితే... ఆ దేవత భక్తులు ఎలా వదిలేస్తారు చెప్పండి. అదే ఘటన జరిగింది శ్రీసత్యసాయి జిల్లా కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గంగమ్మ గుడి వద్ద. ఆలయానికి రక్షణగా ఉండాల్సిన కార్యనిర్వాహక అధికారియే ఆలయం వద్దకు ఆటోలో వచ్చి చోరీకి పాల్పడి.. అడ్డంగా దొరికిపోయాడు. అసలేం జరిగిందంటే.. ఎర్రదొడ్డి గంగమ్మ గుడి ఇఓ మురళీకృష్ణ.. ఆలయంలోని అమ్మవారికి సంబంధించిన 5 కిలోల వెండి ఆభరణాలు, చీరలు సహా ఇతర విలువైన వస్తువులు చాకచక్యంగా తస్కరించి చేతివాటంప్రదర్శించాడు. ఎవరూ లేరనుకుని దోచుకున్న సామగ్రితో తప్పించుకునేందుకు సిద్ధమయ్యాడు. గమనించిన భక్తులు,స్థానికులు.. అడ్డంగా అతణ్ని పట్టుకున్నారు. అనంతరం.. పోలీసులకు సమాచారం అందించారు. పట్టుబడిన మురళీకృష్ణ సహా అతడి కుటుంబ సభ్యులను ఆటోలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి.. మొత్తం వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులను తీవ్రంగా విమర్శిస్తూ వెంటనే ఇఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# సిఎం సీరియస్.. ఆలయాల్లో తప్పులు చేస్తే కఠిన చర్యలని హెచ్చరిక

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** సత్యసాయి జిల్లా కదిరి రూరల్ పరిధిలో గంగమ్మ గుడిలో ఆలయ ఈవోనే చోరీచేసిన ఘటనపై ప్రభుత్వం చర్యలుచేపట్టింది. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇఓ మురళీకృష్ణను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ ఆదేశాలు ఇచ్చింది. గుడిలో 5 కిలోల వెండి ఆభరాణలు, చీరలు సహా ఇతర విలువైన వస్తువులను అదే దేవాలయం ఇఓ మురళీ కృష్ణ చోరి చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికి పోయాడు. ఆలయ ఇఓనే చోరికి పాల్పడిన ఘటనపై సిఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు.

ఈ ఘటనకు పాల్పడిన ఇఓ మురళీ కృష్ణను సస్పెండ్ చేయాల్సిందిగా దేవదాయ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఇఓ మురళి కృష్ణను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే చోరికి ప్రయత్నించిన ఇఓ మురళీ కృష్ణపై కేసు నమోదు చేయాలని సిఎం ఆదేశించారు. స్థానిక దేవాదాయ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు..ప్రాథమిక విచారణలో చోరీ నిర్ధారణ కావడంతో అతన్ని అరెస్ట్ చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా వ్యవహరించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై కేసు నమోదు

**వెంకటాచలం (నెల్లూరు), డిసెంబరు 7, ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై వెంకటాచలం పోలీస్ స్టేషన్లో కేసు నమోదుచేశారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని చవటపాలెం సహకార సంస్థ చైర్మన్ రాధాకృష్ణ నాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఘటనపై పోలీసు కేసునమోదు

## విద్యార్థుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తాం: రిజిస్ట్రార్ ఆర్‌కె శుక్లా

**తిరుపతి,డిసెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణకుమార్ విద్యార్థినిపట్ల ప్రవర్తించిన తీరుపై తిరుపతి వెస్ట్ పోలీసులు కేసు నమోదు చేశారు. విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రజినీకాంత్‌శుక్లా ఫిర్యాదు మేరకు వెస్ట్ పోలీసులు183/2025 కేసు నమోదైందని ఎస్పీ కార్యాలయం తెలిపింది. దీనిపై విచారణకు తిరుపతి డిఎస్పీ భక్తవత్సలంను దర్యాప్తు అధికారిగా, ఇద్దరు మహిళ ఎస్ఐలను సహాయ అధికారులుగా నియమించారు. తిరుపతి జిల్లా పోలీసులు ఈ కేసును పూర్తిస్థాయిలో విచారణచేసి దర్యాప్తు పూర్తయ్యాక సంబంధిత నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. యుజిసి నిబంధనలననుసరించి (ఐసిసి) ఫిర్యాదులపై అంతర్గత విచారణ కమిటీ నియమించబడిందని,ఈ కమిటీ అంతర్గత విచారణ చేపట్టి నివేదికను విశ్వవిద్యాలయంకు అందజేయనుంది. విశ్వవిద్యాలయం ఎప్పుడూ విద్యార్థుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తుందని శుక్లాతెలిపారు. కాగా విద్యార్థిని పట్ల లైంగికవేధింపులకు పాల్పడిన అతనిని సస్పెన్షన్ చేసినట్లు, విద్యార్థి గర్భందాల్చిన మాట అవాస్తవమని రిజిస్ట్రార్ ప్రకటనలో తెలిపారు.

8-12Pg3exHMNWJQE.qxd:8-12Pg3exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1



# కోర్టు ధిక్కార కేసు..'సుప్రీం'ను ఆశ్రయించనున్న ఏయు మాజీ విసి

**విజయవాడ, డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు దిక్కార కేసులో సుప్రీం కోర్టుకు అప్పీల్‌కు వెళ్ళాలని ఆంధ్రా విశ్వవిద్యాలయం పూర్వ ఉపసంచాలకులు ప్రసాదరెడ్డి ఆశ్రయించనున్నారు. న్యాయవాదుల సమాచారాన్ని అనుసరించి ఆయన హైకోర్టు అప్పీల్‌కు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాదుల సహకారంతో ప్రయత్నిస్తున్నారు. కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించినందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి (వీసీ) ప్రసాదరెడ్డిపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కోర్టుధిక్కరణ కేసులో ఆయనకు నెలరోజుల సాధారణ జైలు శిక్ష, రూ.2,000 జరిమానా విధించింది. కోర్టు ఉత్తర్వులు అంటే ప్రసాదరెడ్డికి లెక్కలేదని, విచారణ సందర్భంగా సొంత తెలివితేటలు వాడుతూ, మొండి వైఖరి అవలంభించారని తీవ్రంగా ఆక్షేపించింది. కోర్టు ఆదేశాలను వరుసగా ఉల్లంఘించారని, ఇలాంటి వ్యవహార శైలి న్యాయ పరిపాలనకు తీవ్ర నష్టమని తెలిపింది. కోర్టు ఆదేశాలు అంటే ఆయనకు గౌరవం తక్కువ అని వెల్లడించింది. వీసీ బాధ్యతల నుంచి వైదొలిగేంత వరకు కోర్టు ఉత్తర్వులను అమలు చేయలేదని పేర్కొంది. కొత్త వీసీ వచ్చాక కోర్టు ఉత్తర్వులను అమలు చేశారని తెలిపింది. ఇలాంటి వ్యక్తిపై కనికరం చూపితే న్యాయవ్యవస్థకు నష్టమని వ్యాఖ్యానించింది. జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించాక ప్రసాదరెడ్డి తరఫు న్యాయవాది అప్పీల్ దాఖలు చేసుకునేందుకు వీలుగా తీర్పు అమలును సస్పెండ్ చేయాలని కోరారు. అందుకు న్యాయమూర్తి సానుకూలంగా స్పందిస్తూ 6 వారాలు సస్పెండ్ చేశారు. అప్పీల్ దాఖలు చేయకపోయినా, దాఖలు చేసిన అప్పీల్లో స్టే రాకపోయినా ఈనెల 22న సాయంత్రం 5 గంటలలోపు హైకోర్టు రిజిస్ట్రార్ వద్ద లొంగిపోవాలని ప్రసాదరెడ్డిని ఆదేశించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చారు. ఏయూ సైన్స్, టెక్నాలజీ కళాశాల బోటనీ విభాగంలో భోదనా సిబ్బందిగా నూకన్నదొర 2006 జులైలో నియమితులు అయ్యారు. ఆ తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్ ఒప్పందం పద్దతి పై కొనసాగారు. 17 ఏళ్ల పాటు సేవలు అందించారు. నూకన్నదొరను విధుల నుంచి తొలగిస్తూ ఏయూ వీసీ 2022 నవంబర్ 18న ఉత్తర్వులు ఇచ్చారు. 2022 మే నుంచి చెల్లించాల్సిన జీతం బకాయిలను నిలిపేశారు. తనను విధుల నుంచి తొలగించడాన్ని సవాలు చేస్తూ నూకన్నదొర 2023లో హైకోర్టులో పిటిషన్ వేశారు. 2023 మార్చి 7న విచారణ జరిపిన న్యాయమూర్తి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పిటిషనర్‌ను కొనసాగించాలని నిర్దిష్ట కాలానికి మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. ఆ ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో అప్పటి వీసీ ప్రసాదరెడ్డిపై నూకన్నదొర హైకోర్టులో కోర్టుధిక్కరణ కేసు దాఖలు చేశారు. ఇటీవల ఇరువైపు వాదనలు విన్న న్యాయమూర్తి ఉద్దేశపూర్వకంగా ప్రసాదరెడ్డి కోర్టు ఉత్తర్వులను అమలు చేయలేదని తేల్చారు. జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ఈ ఏడాది నవంబర్ 20న తీర్పు ఇచ్చారు. తీర్పు ప్రతి తాజాగా అందుబాటులోకి వచ్చింది. ఒకసారి కోర్టు ఉత్తర్వులు ఇచ్చాక దానిని యథాతథంగా అమలు చేయడమే అధికారుల విధి అని న్యాయమూర్తి తీర్పులో స్పష్టం చేశారు. ఉత్తర్వులు చట్ట విరుద్ధంగా ఉన్నాయని భావిస్తే అప్పీల్ దాఖలు చేసుకోవచ్చని, అంతే తప్ప కోర్టు ఉత్తర్వులకు విభిన్న అర్థం చెప్పడానికి వీల్లేదన్నారు. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు సరైనవా? కాదా? అనే విషయాన్ని కోర్టు ధిక్కరణ వ్యాజ్యంలో తేల్చలేరని, ఆ ఉత్తర్వులకు కట్టుబడి వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ఈ పరిణామాల నడుమ ప్రసాదరెడ్డి సుప్రీం కోర్టుకు అప్పిల్ దాఖలు చేస్తున్నారు.



## ఫార్మా, ఐటీకి హాబ్‌గా ఏపీ

### రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఫార్మా, ఐటీకి హబ్‌గా ఏపీ మారబోతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాల కోఆర్డినేషన్‌కు ఒక వార్ రూమ్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో పీవీఎన్ మాధవ్ మాట్లాడాతూ .వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాలకు మొదటి రోజున మధ్యప్రదేశ్ సీఎం మోహన్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్‌లను ఆహ్వానించామని తెలిపారు. వాజ్‌పేయి స్మృతివనం నిర్మిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి పాలనకు వాజ్‌పేయి ఒక నిదర్శనంగా ఉంటారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధికి వాజ్‌పేయి ఆద్యుడని వ్యాఖ్యానించారు. వాజ్‌పేయి శతజయంతి సందర్భగా ఆయన విగ్రహాలను ఏపీ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఏపీ పురోగతి చెందడానికి, దేశంలోనే ప్రథమ స్థానానికి రావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని వివరించారు. రాయలసీమను ఒక పవర్ హౌస్‌గా అభివృద్ధి చేయనున్నారని చెప్పుకొచ్చారు. టెలికాం అత్యంత చౌకగా ఉండటానికి కారణం వాజ్‌పేయి అని తెలిపారు. ఈ నెల 11వ తేదీన ధర్మవరంలో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

## 13యేళ్లు దాటిన వాహానాల ఫిట్‌నెస్ ఫీజు తగ్గించకుంటే రవాణా బంద్

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం 13 ఏళ్ళు దాటిన వాహనాలకు టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజులను పెంచుతూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ నోటిఫికేషన్ నిలిపివేయాలని ఏపీ లారీ యాజమానుల సంఘం డిమాండ్ చేసింది. లేదంటే ఈ నెల9 తేది అర్ధరాత్రి నుంచి రైల్వే షెడ్లు, షిప్ యార్డుల్లో గూడ్స్ రవాణా నిలిపివేయాలని నిర్ణయించింది.13 ఏళ్ళు దాటిన వాహనాల ఫిట్‌నెస్ ఫీజు కేంద్రం భారీగానే పెంచిందని లారీ యాజమానుల సంఘం నాయకులు వెల్లడించారు. పాత వాహానాలపై టెస్టింగ్, ఫిట్‌నెస్ ఛార్జీలు ఇంత అధిక మొత్తంలో పెంచడం సరికాదన్నారు.ఈ నోటిఫికేషన్ నిలిపివేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. సీఎం వెంటనే ఈ విషయంలో తక్షణం ఒక నిర్ణయం రెండు రోజుల్లో తీసుకోవాలని, లేని పక్షంలో గూడ్స్ వాహనాలకు వీఎల్‌టీడీలు అవసరం లేదన్నారు.మాపై భారం పడకుండా కేంద్రం, రాష్ట్రం చూడాలన్నారు.ఈ విషయం సీఎం సానుకూల రీతిలో స్పందిస్తారని భావిస్తున్నట్లు లారీ యాజమాన్య సంఘం నాయకులు ఆశాభావం వ్యక్తం చేసారు.

# మూడు కోట్లతో భీమవరం, ఆచంటలో డయాలసిస్ సెంటర్లు

### నిర్మాణ పనులను ప్రారంభించిన కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

### త్వరలో నాలుగు కోట్లతో మొబైల్ క్యాన్సర్ టెస్టింగ్ వ్యాన్ అందుబాటులోకి




డయాలసిస్ కేంద్ర శంకుస్థాపన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**పశ్చిమ గోదావరి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7:** పశ్చిమ వాసుల కోరిక ఎట్టకేలకు నెరవేరింది. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చొరవతో భీమవరం, ఆచంటలలో అత్యాధునిక ప్రభుత్వ డయాలసిస్ విభాగాల నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భీమవరంలో ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ జిల్లాలో భీమవరం విద్య, వైద్య రంగాల్లో ముందున్నప్పటికీ ప్రభుత్వ రంగంలో డయాలసిస్ సెంటర్ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకోలేక పేషెంట్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమస్య తన దృష్టికి వచ్చిందని, అందుకే అత్యవసర వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చి ఈ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ ఆరు నెలల్లో అందుబాటులోకి రానుందని, అత్యాధునిక డయాలసిస్ యంత్రాలతో కూడిన 10 బెడ్‌లను డయాలసిస్ రోగులకు ఉచిత చికిత్స కోసం అందుబాటులోకి వస్తాయని కేంద్రమంత్రి ప్రకటించారు.

అవసరాన్ని బట్టి అదనపు బెడ్‌లను కూడా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నర్సాపురం పార్లమెంట్ పరిధిలోని డయాలసిస్ సేవలు మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తాడేపల్లిగూడెం డయాలసిస్ సెంటర్‌లో అదనపు బెడ్ల కోసం 2 కోట్లు, ఆచంట డయాలసిస్ సెంటర్ కోసం 1 కోటి,అత్తిలిలో డయాలసిస్ మిషన్లకు 75 లక్షలు సి ఎస్ ఆర్ నిధులను సమకూర్చినట్లు శ్రీనివాస వర్మ తెలిపారు. త్వరలో 4 కోట్ల రూపాయల వ్యయంతో మొబైల్ క్యాన్సర్ టెస్టింగ్ వ్యాన్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భీమవరం ఎమ్మెల్యే, పి.ఎ.సి. చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారానికి తాను కూడా పవన్ కళ్యాణ్ పేరు మీద సెంటర్ నిర్మిద్దామని భావిస్తున్న తరుణంలో, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ రెండు కోట్ల సి.ఎస్.ఆర్ నిధులతో అత్యాధునిక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగరాణి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ పి. సూర్యనారాయణ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మణ్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, బి.జె.పి. జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీదేవి, బి.జె.పి. జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ, జనసేన పార్టీ నాయకులు చంద్రశేఖర్, బండి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పరకామణి కేసు రాజీలో సూత్రధారులు టిటిడి పెద్దలేనా?

**తిరుపతి,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు కానుకలు లెక్కించే పరకామణి నుండి విదేశీ కరెన్సీ చోరీ కేసు, తదనంతరం లోక్‌అదాలత్‌లో రాజీజరగడం వంటి కీలక పరిణామాల వెనుక గత టిటిడి పెద్దలు ఉన్నారనే బలమైన ఆరోపణలు ఇప్పుడు గుప్పుమంటున్నాయి. ఇందుకు శనివారం ముద్దాయి రవికుమార్ స్వయంగా ఈ కేసుపై నోరువిప్పి మహాపాపం చేశానని, పెద్దతప్పేనని వీడియో విడుదల చేయడం సంచలనంగా మారింది. ఇప్పటివరకు అన్ని కోణాల్లో అందరినీ విచారణ చేసిన సిఐడి పూర్తిస్థాయిలో దర్యాప్తు వివరాలను హైకోర్టు ధర్మాసనంకు సమర్పించింది. ఈ నివేదికల్లో ఎలాంటి వివరాలు ఇచ్చారనేది అందరిలోనూ ఆందోళనకరమైన అంశం. సిఐడి అధికారులు దర్యాప్తుచేపట్టిన 26రోజుల వరకు అటు రవికుమార్‌గానీ ఇటు కొందరు రాజకీయనేతలు వ్యాఖ్యలు చేయలేదు. కేసు చివరిదశకు చేరుకోవడంతో ఇప్పుడు ఏం జరగనుందనే ఆందోళనతో స్వయం వ్యాఖ్యలు ఎవరికీ నష్టం కలిగిస్తాయనేది మాత్రం చర్చమొదలైంది. పరకామణీలో చోరీ జరగడం తదనంతరం చోటుచేసుకున్న పూర్తి పరిణామాలపై మాజీ టిటిడి పెద్దలతోబాటు టిటిడి మాజీ ఉన్నతాధికారిని, కొందరు పోలీస్ అధికారులను విచారణ చేశారు.ఈ తతంగం మొత్తం గత పెద్దల ఆదేశాలతోనే జరిగిందనేది టిటిడి వర్గాల్లో వాదనలు. రవికుమార్‌కు సంబంధించిన ఆస్తులు ,వాటి అంచనాలు వంటి విషయాలను సిఐడి రాబట్టింది.72వేల రూపాయలు విలువైన దేవుని సొమ్మునుచోరీ చేస్తే 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి వేంకటేశ్వ రస్వామికివిరాళంగా స్వీకరించడం ఆషామాషీకాదనేది ఇప్పుడు చర్చకు దారితీసింది. మరీ ఈ కేసులో తదుపరి హైకోర్టు ధర్మాసనం ఆదేశాల మేరకు ఏంజరగనుందనేది ఉత్కంఠగా మారింది.

# అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా కృషి

### విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని



**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్)తో కలిసి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తరఫున అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తామని విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్(చిన్ని)స్పష్టం చేశారు. ఆదివారం విజయవాడలో యోనెక్స్ సన్ రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ లోగో, పోస్టర్‌ను ఎంపీ కేశినేని శివనాథ్‌తోపాటు శాప్ చైర్మన్ రవినాయుడు, ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ పి. అంకమ్మ చౌదరి ఆవిష్క రించారు.ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. యువతలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో ఇలాంటి నేషనల్ లెవల్ గేమ్స్ కాంపిటేషన్స్ మరెన్నో జరగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షి ంచారు. రాష్ట్రంలో నలుమూలల క్రీడా పోటీలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని వివరించారు. ఏసీఏ తరఫున మంగళగిరి క్రికెట్ స్టేడియంతో పాటు, ఇంకొన్ని స్టేడియాల్లో అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా బాడీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించటంలో సీఎం చంద్రబాబు ముందుంటారని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. బ్యాడ్మింటన్ అంటే తెలుగు వారు అనే గుర్తింపు రావటానికి కారణం సీఎం చంద్రబాబు నాయుడని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విజయవాడలో డిసెంబర్ 22 నుంచి 28 వరకు యోనెక్స్ సన్ రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ జరుగుతుందని శాప్ చైర్మన్ రవినాయుడు వివరించారు.

# సంగీతం సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదం

### విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ నజీర్



కృష్ణవేణి సంగీత నీరాజనం ముగింపు కార్యక్రమంలో గవర్నర్ నజీర్‌ను సత్కరిస్తున్న కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే

**విజయవాడ, డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** సంగీతం మనోవికాసానికి దోహదం చేస్తుందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. మానవీయ సంబంధాలను బలపరుస్తుందన్నారు. మన చుట్టూ ఉన్న ప్రపంచం పట్ల, ప్రకృతిలో మనతో పాటు ఇతర భాగస్వాములపై మక్కువ పెంచుతుంది.భారతీయ సంగీతం విశ్వవిఖ్యాతమన్నారు.కర్ణాటక,హిందుస్తానీ సంగీతాలు ప్రపంచం దృష్టినికి ఆకర్షించాయన్నారు.శ్రమజీవుల్లో నూతన ఉత్తేజాన్ని సంగీతం కలిగిస్తుందన్నారు. స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆదివారం జరిగిన రెండురోజుల కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమ ముగింపు సభలో రాష్ట్ర గవర్నర్ గౌరవ సయ్యద్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిన్న సంస్కృతులకు, అభిరుచులకు ప్రతీకగా నిలిచే సంగీత సమ్మేళనం విజయవాడలో జరగడం అభినందనీయ మన్నారు.కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే మాట్లా డుతూ రెండు రోజులపాటు నిర్వహించిన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో ఎంతోమంది ప్రముఖ కళాకారులు ఇచ్చిన ప్రదర్శనలకు ప్రజల నుంచి ఎంతో సహకారం లభించిందన్నారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఐదు ఈవెంట్‌లను నిర్వహించగా అందులో మైసూర్‌లో రెండు, విజయవాడలో జరుగుతున్న ఈ కార్యక్రమం మూడవది అన్నారు. కేంద్ర పర్యాటక, సాంస్కృ తిక మంత్రిత్వశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సంగీత నాటక అకాడమీ, స్థానిక సంస్థల సహ కారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. గత సంవత్సరంలో సుమారు ఒక కోటిమంది విదేశీయులు భారతదేశాన్ని సందర్శిం చటం వల్ల 2.93లక్షల కోట్ల ఆదాయం వచ్చిం దన్నారు. కృష్ణవేణి సంగీత నిరంజనం కార్యక్ర మానికి కేరళ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుండి కళాకారులు వచ్చి ప్రదర్శనలు ఇచ్చారన్నారు.కేంద్ర పర్యాటక శాఖ సంచాలకులు (సౌత్) ఆర్. వెంకటేశన్ మాట్లాడుతూ కృష్ణవేణి సంగీత నిరంజనం యొక్క మూడవ ఎడిషన్ ముగింపు కార్యక్ర మానికి స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో టూరిజం శాఖ నిబద్ధతను ప్రతిబింబించడమే కాక, మన సాంప్రదాయ సంస్కృతి విలువను గుర్తించడానికి కళాకారులు, సంస్థలు మరియు యువతను కూడా ప్రోత్సహిస్తుందన్నారు.జాతీయ సాంస్కృతిక మైలురాయిగా దీని గుర్తింపును బలోపేతంచేసింది. పవిత్రమైన కృష్ణా నది, కనకదుర్గాదేవి దివ్య ఉనికితో ఆశీర్వదించబడిన విజయవాడ నగరం కేవలం ఈ ఉత్సవానికి ఆతిథ్యం ఇవ్వ డమే కాదు, ఇది ఈ నగరానికి గుండె చప్పుడు అని అన్నారు. ఈ నగర చరిత్ర, ఆధ్యాత్మికత, శక్తి, కళాత్మక వారసత్వం ఇలాంటి ఉత్సవాల వేడుకకు పరిపూర్ణ కేంద్రంగా మార్చాయన్నారు. సంగీతం,నృత్యం, కథాకథనం,హస్తకళలు ఇవన్నీ సంస్కృతి యొక్క జీవన స్వరాలన్నారు.ప్రపంచవ్యాప్తంగా, సంగీత ఉత్సవాలు గమ్యస్థాన బ్రాం డింగ్, పర్యాటక అభివృద్ధిలో ఒక పరివర్తనాత్మక పాత్ర పోషిస్తాయని, జీవనోపాధిని సృష్టించి, సాంస్కృతికజ్ఞాపకశక్తిని రూపొందిస్తా యన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇల క్కియ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు విజయవాడలో ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతం పర్యాట కంగా ఎంతో అభివృద్ధిని సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ గౌరవ సయ్యద్ అబ్దుల్ నజీర్ రావడం దీనికి మరింత గుర్తింపును ఇస్తుందన్నారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** గోవింద నామస్మరణలతో ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరాళాలిస్తున్నారు. ఆదివారం ఉదయం ఎన్ఆర్ఐ భక్తుడు శివప్రసాద్ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు10,01,116 రూపాయలు విరాళాల డిడిని ఆలయ పేష్కార్ రామకృష్ణకు అందజేశారు. దాతతోబాటు ఆర్టీసి ఎండి ద్వారకాతిరుమలరావు, టిటిడి బోర్డు సభ్యుడు సదాశివరావు పాల్గొన్నారు.

## అన్నమయ్య కాలిబాటను పునరుద్ధరించాలి: మాజీమంత్రి పేర్నినాని



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాచీన కాలం నుండి పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమయ్యనడచి తిరుమలకు వచ్చిన అన్నమయ్య మార్గాన్ని మూసివేయడం మంచిదికాదని, భక్తుల మనోభావాలతో ముడిపడిన విషయమని మాజీమంత్రి ,వైసిపి నేత పేర్నినాని అన్నారు. ఎందరో మహానుభావులు నడచివచ్చిన మార్గంలో ఇప్పటికీ భక్తులు భక్తితో, పవిత్రంగా కాలినడకన తిరుమలకు వస్తున్నారన్నారు. కోడూరు, కుక్కలదొడ్డి నుండి వుండే ఈ అటవీప్రాంతంలోని అన్నమయ్య కాలిబాటను టిటిడి అధికారులు అభివృద్ధిచేసి,భక్తులకుఅసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన పేర్నినాని కుటుంబసభ్యులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి దర్శనంతో అనుభూతి



**తిరుమల,డిసెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుంటే మనసు ఆనందంగా ఉందని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ప్రముఖులు ఆకాంక్షించారు. తెలంగాణ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఏపి ఎంఎల్‌సి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వేర్వేరుగా ఆదివారం ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్ర సాదాలు అందజేశారు. అన్నారు. తిరుమలలో భక్తులకు దర్శన ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు సంతోషంగా స్వామివారిని దర్శనం చేసుకోగలుగుతున్నారన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు



**తిరుమల,డిసెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని దేవుని ప్రార్థించినట్లు రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ కె.సురేశ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికా రులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నాం



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామిని ఆదివారం ఉదయం ఆర్టీసి ఎండి సిహెచ్ ద్వారకాతిరుమలరావు దంపతులు దర్శించుకున్నారు. శ్రీవారిని దర్శిం చుకోవడం సంతోషమని తెలిపారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. శ్రీవారి ఆశీ స్సులతో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిం చారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శ నం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'గోవిందకోటి'పై మరింత విస్తృత ప్రచారం

### కోటినామాలు రాస్తే విఐపి బ్రేక్ దర్శనం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందూ ధర్మాన్ని చిన్నతనంనుండే యువతలో అవగాహన కల్పించడంతోబాటు భక్తిభావం పెంపొందించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. రామకోటి తరహాలో 25ఏళ్ళలోపు యువత "గోవిందకోటి"రాస్తే ఆ భక్తుడితోబాటు ,వారి కుటుంబసభ్యులు ఐదుగురికి విఐపి బ్రేక్ దర్శనం కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే ఈ విధానం 2023 సెప్టెంబర్‌లో అప్పటి టిటిడి బోర్డు కూడా మంచినిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని అమలుచేస్తూ అప్పట్లోనే టిటిడి ప్రత్యేక పుస్తకాలు ముద్రించి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆ తరువాత 2024 మేలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, టిటిడి నూతన ట్రస్టుబోర్డు ఏర్పాటుతో కొద్దిరోజులు ఈ విషయంపై తర్జనభర్జనలు పడ్డారు. చివరకు హిందూ సనాతన ధర్మవ్యాప్తికి ఎంతో ఉపయుక్తంగా ఉన్న "గోవిందకోటి" రాయడం వల్ల యువతలో భక్తిభావం పెంపొందింపజేసేందుకు అవకాశం కల్పించేలా ఉంటుందని భావించారు. 25ఏళ్ళ లోపు యువత "గోవిందకోటి"రాస్తే వారి కుటుంబస భ్యు లకు విఐపి బ్రేక్ దర్శనం కల్పించనున్నారు. 10,01,116 సార్లు గోవిందనామాలు రాసిన భక్తు లకుస్వామి వారి దర్శనం కల్పించేలా చూస్తున్నారు.





## ఘాట్‌లో హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించండి

### టిటిడికి ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి

**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనదారులైన టిటిడి ఉద్యోగులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని తిరుమల ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం, అన్నదానం డిప్యూటీ ఇఒ రాజేంద్ర ఇతరులను కలసి ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులందరూ విధిగా హెల్మెట్ ధరించాలని, మీ సూచనలు అవసరమనికోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ ఇఒలు ఉద్యోగులు, సిబ్బందికి సూచనలు చేస్తామని తెలిపారు.

## లైంగిక వేధింపు కేసులో జోక్యం చేసుకోండి

### కేంద్ర ప్రభుత్వానికి వైఎస్సార్సీ ఎంపీ గురుమూర్తి లేఖ

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బీఈడీ విద్యార్థినిపై అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్‌కుమార్ దారుణ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని తిరుపతి ఎంపీ ఎం. గురుమూర్తి ఆరోపించారు. ఇంకా బ్లాక్ మెయిల్ కూడా చేస్తున్నారని, అదే విషయాన్ని ఆమె లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేసిందని వెల్లడించారు.

అత్యంత దారుణమైన ఈ కేసులో వెంటనే జోక్యం చేసుకుని తగిన చర్య తీసుకోవాలని కోరుతూ ఆయన, కేంద్ర విద్యా శాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు, జాతీయ మహిళా కమిషన్, జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్, జాతీయ మానవ హక్కుల సంఘానికి లేఖలు రాశారు.

మీరు నిజాయితీగా ఉండండి. ఈ ప్రపంచంలోని జనాభా నుంచి ఒక దుర్మార్గుడి సంఖ్య తగ్గిందన్న భావన మీకు కలుగుతుంది.

-థామస్ కార్లయిల్

# పొగాకుకు కళ్లెం

సామాజిక రుగ్మతలను రూపుమాపడానికైనా, భయంకరమైన అనారోగ్యకర అలవాట్లను అదుపులో పెట్టేందుకైనా పన్నులు భారమో, జరిమానాల విధింపులతోనో కళ్లెం వేయడం సాధ్యమౌతుందని నమ్ముతుంటాం. ఎటూ కక్కలేక మింగలేక అలవాట్లకు దూరంగా ఉంటారని భావిస్తుంటాము. నిన్న మొన్నటి వరకు ఒక పక్క పొగాకు త్రాగడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదంటూనే, పొగాకును విరివిగా పండించే ప్రాంతాల్లోని రైతుల ఉత్పత్తుల రవాణాకు అన్ని సౌకర్యాలను సమకూర్చిపెట్టడం ప్రభుత్వాలకు ఆనవాయితీగా మారింది. పొగాకు ఉత్పత్తుల వినియోగంతో దేశంలో కేన్సర్,గుండె, ఊపిరితిత్తుల రోగాల కారణంగా ఏటా 1.35 మిలియన్ మంది మృత్యువాత పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పొగాకు పండించే రైతులను ప్రత్యేకించి నిరుత్సాహపరచకుండా, అలాఅని ప్రత్యేక ప్రోత్సాహకాలు లేకుండా రైతులు వారంతటవారే ఇతర పంటలకు మారేపరిస్థితి తీసుకురావాలన్నది ప్రభుత్వఆలోచన. ఇలా పొగాకు సాగులో ప్రభుత్వాలు ఎటూ పాలుపోని పరిస్థితులలో సతమతమౌతుంటాయి. ఆ నేపథ్యమే 2018 నుంచి 2022 మధ్య 112లక్షల ఎకరాలకుపైగాభూమిలో పొగాకు సాగు నుండి రైతులు ఇతర పంటలకు మారేలా చేసింది. అందులో భాగంగానే కర్ర విరగకుండా, పాము చావకుండా అన్న ధోరణిలో ప్రభుత్వం పన్ను విధానాల రూపకల్పన చేస్తూ వస్తోంది. కారణాలు ఏవైనా ప్రభుత్వ సంకల్పం మేరకు ప్రజల అనారోగ్యానికి హేతువయ్యే పొగాకు ఉత్పత్తులు పెరగకుండా చూడగలుగుతోంది. దేశంలో పొగాకుపై 60 లక్షల మంది రైతులు రెండు కోట్ల మంది కూలీలు ఆధారపడుతుంటారు. కానీ తాజాగా కేంద్రప్రభుత్వం పొగాకు సంబంధిత ఉత్పత్తులపై అధిక ఎక్సైజ్ సుంకం విధిస్తూ సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు 2020-25ను మూజువాణి ఓటుతో లోక్‌సభలో ఆమోదించింది. సిగరెట్లు, చుట్టలు,హుక్కా, జర్దా నమిలే పొగాకుపై ప్రస్తుతమున్న జిఎస్టీ 28 శాతంతో పాటు పలు విధాలైన సెస్సు ఉంది. ముడి పొగాకుపై 60-70 శాతం ఎక్సైజ్ డ్యూటీ విధించేందుకు రంగం సిద్ధమైంది. ఈ సెస్సు సిగరెట్లు, చుట్టలపై 25 శాతం వరకు ఉంటుంది. కాదంటే ప్రతి వెయ్యి చుట్టలకు రూ. 5వేలు చొప్పున డ్యూటీ చెల్లించాలి. ఫిల్టర్ సిగరెట్లకు ప్రతి వెయ్యికి రూ.2700 నుంచి 11వేల వరకు సుంకం విధించమన్నారు. నమిలే పొగాకుకు మాత్రం కిలోకి 100 రూపాయలుగా నిర్ణయించారు. పరిహార సెస్సుకు ఈ పెంచిన సుంకాలకూ ముడిపెట్టారు.పరిహార సెస్సు పూర్తయ్యాకనే కొత్త సెస్సు మొదలవుతుంది. కోవిడ్ సమయంలో తగ్గిపోయిన ఆదాయ భర్తీకి రాష్ట్రాలు తీసుకున్న రుణాలు తీరిపోయాక పరిహార సెస్సుకు బదులుగా కొత్త విధానంలో సెస్సు వసూలు తప్పదు.తమకు వచ్చే ఆదాయంలో 41 శాతాన్ని రాష్ట్రాలతో పంచుకుంటామని లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇచ్చిన వివరణ ఇది. గరిష్టంగా 40 శాతం చొప్పున జిఎస్టీ విధానం కొనసాగుతుంది. పొగాకు మీద హెచ్చుపన్నుల ద్వారా పొగాకు వాడకం తగ్గించగలిగితే ఒక విధంగా మంచిదే. పరిహార సెస్సు కాలపరిమితి పూర్తయినందున కొత్త సెస్సులు వడ్డించారా? లేదా పొగాకు ఉత్పత్తుల వినియోగం తగ్గించడం ద్వారా జనానికి ఆరోగ్యకర అలవాట్లు వస్తాయని పొగ తాగకుండా చూడాలన్న దృక్పథంతోనే మరో రూపంలో ఈ సెస్సును భర్తీ చేశారన్నది సుస్పష్టం. ఏదిఏమైనా పొగాకు విరివిగా పండించే ప్రాంతాల్లోని లోక్‌సభ సభ్యులు పన్నుల్లో మార్పులు చేసేటప్పుడు రైతుల ప్రయోజనాలనూ దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. అదే సమయంలో ప్రజారోగ్యం కోసం తీసుకునే నిర్ణయాలను రైతులు సుముఖత వ్యక్తం చేశారని భరోసా ఇవ్వడం విశేషం. పొగాకు సాగును పూర్తిగా రద్దు చేయలేని పరిస్థితుల్లో తగ్గించడానికే ప్రభుత్వాలు కృషి చేస్తుంటాయి. తాజాగా వేసిన సుంకంకూడా ఆ కోవలోకే వస్తుంది. దాంతో ఇక ఆ పన్ను వసూలు చేయాల్సిన ఆవశ్యకత కేంద్రానికి లేకపోయింది.అలా అని ఆ పన్ను వసూలు ఆపేస్తే పొగాకు ఉత్పత్తుల ధరలు బాగా తగ్గిపోతాయి. ఇలాంటి పరిస్థితులు సదరు పన్ను తగ్గితే పొగాకు ఉత్పత్తుల అధిక వినియోగానికి దారి తీస్తుంది. ఒకపక్క పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి హానికరం అంటూనే ఆ ఉత్పత్తులకు ధర తగ్గే పరిస్థితి కల్పిస్తే వినియోగదారుల సంఖ్య పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలోనే తగ్గిన సుంకాన్ని మరో రూపంలో పెంచేందుకు కేంద్రం ఉపక్రమించింది. ఇది సెస్సుకాదని, కేవలం ఎక్సైజ్ సుంకమేనని అది కూడా పొగాకు ఉత్పత్తుల ధరల పెంపు వలన వినియోగం ఎప్పటిలానే ఉంటుందని ఆర్థిక మంత్రి అభిప్రాయం. అందుకే ఈ ప్రతిపాదన జరిగింది. ఒకపక్క పొగాకు రైతుకు ప్రోత్సాహం మరోపక్క వినియోగదారుని ఆరోగ్యరక్షణ వీటి విషయంలో సమతుల్యత పాటించడానికే ఈ పన్ను విధానం నిర్ణయింపబడింది.కొత్తగా వేసిన పన్ను బీడీల ధరను పెంచుతుంది. దానివలన వినియోగం తగ్గి పరోక్షంగా దేశంలోని లక్షలాది మంది బీడీ కార్మికులు ఉపాధి కోల్పోతారని ఎంపీలు ఆవేదన వెలిబుచ్చారు. జాతీయ వ్యవసాయ అభివృద్ధి పథకం కింద పంట వైవిధ్యీకరణ కార్యక్రమం కింద 2015 నుండి దేశంలోని పది రాష్ట్రాలు పొగాకు పండించి ఉత్పత్తి చేస్తున్నాయి. పాన్ మసాలా తయారీ యూనిట్‌లపై కూడా సెస్ విధించారు. ఈ విధంగా వసూలు అయ్యే మొత్తం జాతీయ భద్రత కోసమే వినియోగించేందుకు నిర్ణయం.

# వ్యవస్థపై అవగాహన తప్పనిసరి!

**గ్రామ ప్రథమ పౌరుడి విధులలో, గ్రామంలో సుపరిపాలన అందించడం, త్రాగునీటి, పారిశుధ్యం, రోడ్లు,విద్యుదీకరణ వంటి కనీస అవసర సేవలనిర్వహణ, గ్రామసభకు అధ్యక్షత వహించి సభలను విజయవంతం చేయడం, గ్రామసభలో తీసుకున్న నిర్ణయాలను అమలు పర్చడం, పన్నుల సేకరణ, నూతన ఆదాయవనరులను సృష్టించడం, గ్రామ అభివృద్ధి పనుల నిర్వహణ, గ్రామీణ పేదరిక నిర్మూలన, ఉద్యోగ అవకాశాల కల్పన, గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడం, కేంద్ర, రాష్ట్ర నిధులను గ్రామానికి పన్నులు ఇతరత్రా ఆదాయాన్ని దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి ఉపయోగించడం, ప్రజల సంక్షేమానికి తీసుకోవాల్సిన నిర్ణయాలు, ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించి గ్రామంలో శాంతియుత వాతావరణ నెలకొల్పడం, గ్రామీణ వనరులను, నిధులను సమర్థవంతంగా వాడుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం, గ్రామ రికార్డులను, లెక్కలను నిర్వహించడం. గ్రామంలో విద్య, వైద్య సదుపాయాలను పర్యవేక్షించడం, పథకాల అమలులో, అభివృద్ధిలో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులతో సమన్వయంగా ఉండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడపాలి.**

బైరబోయిన వెంకటేశ్వర్లు

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సమరం ఊపందుకుంది. ఐనవారి మధ్య జరిగే ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఇటీవల పంచాయితీ ఎన్నికల్లో లక్షలు వెచ్చించి వేలం వేసి ఏకగ్రీవం అవడం, అమెరికా నుండి వచ్చి సర్పంచ్ పదవికి నామినేషన్ వేయడం, ఒకే పంచాయితీలో తల్లి బిడ్డలు, అన్న చెల్లలు, అత్త, కోడళ్లు పోటీ పడడం, పదవీకాలంలో ఎక్కువ ఆస్తులు సంపాదించినట్లైతే అవి పంచాయితీకే అని బాండ్ పేపర్ రాయడం, ఉన్నత ఉద్యోగాలకు రాజీనామా చేసి పంచాయితీ పోటీల్లో పాల్గొనడం వంటి సంఘటనలు చూస్తున్నాం. పదవిమీద వ్యామోహమో, రాజకీయ రంగంలో తొలిఅడుగులు వేయాలనే ఆసక్తేమో కానీ పంచాయితీ ఎన్నికల పరంపర రసవత్తరంగా సాగుతుంది. కానీ అభ్యర్థులు పోటీపడడమే కాకుండా పంచాయితీరాజ్ వ్యవస్థపై, విధులు, నిధులపై సమగ్ర అవగాహన ఉంటేనే గెలిచాక పాలన సుగమం అవుతుందనేది గమనించాలి. అలాగే అభ్యర్థులు తమ ప్రచారంలో భాగంగా ప్రజలకు కూడా పంచాయితీరాజ్ వ్యవస్థపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. గ్రామ ప్రథమ పౌరుడి విధులలో, గ్రామంలో సుపరిపాలన అందించడం, త్రాగునీటి, పారిశుధ్యం, రోడ్లు, విద్యుదీకరణ వంటి కనీస అవసర సేవలనిర్వహణ, గ్రామసభకు అధ్యక్షత వహించి సభలను విజయవంతం చేయడం, గ్రామసభలో తీసుకున్న నిర్ణయాలను అమలు పర్చడం, పన్నుల సేకరణ, నూతన ఆదాయవనరులను సృష్టించడం, గ్రామ అభివృద్ధి పనుల నిర్వహణ, గ్రామీణ పేదరిక నిర్మూలన, ఉద్యోగ అవకాశాల కల్పన, గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడం, కేంద్ర, రాష్ట్ర నిధులను గ్రామానికి పన్నులు ఇతరత్రా ఆదాయాన్ని దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి ఉపయోగించడం, ప్రజల సంక్షేమానికి తీసుకోవాల్సిన నిర్ణయాలు, ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించి గ్రామంలో శాంతియుత వాతావరణ నెలకొల్పడం, గ్రామీణ వనరులను,నిధులను సమర్థవంతంగా వాడుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం, గ్రామ రికార్డులను, లెక్కలను నిర్వహించడం. గ్రామంలో విద్య, వైద్య సదుపాయాలను పర్యవేక్షించడం,పథకాల అమలులో, అభివృద్ధిలో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులతో సమన్వయంగా ఉండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడపాలి. కేంద్రం గ్రామ పంచాయతీలకు పథకాల ద్వారా జమ అయిన ఖర్చులలో పారదర్శక ప్రదర్శించడా నికి ప్రవేశపెట్టిన ఇ గ్రామ్ స్వరాజ్ పోర్టల్, మేరి పంచ యాత్ యాప్‌లపై ప్రజల్లో

గ్రామ పంచాయితీ నిధుల విషయానికొస్తే గ్రామపంచాయితీలకు నిధులు ప్రధానంగా గ్రామ పంచాయితీ పన్నుల, ఇతర భవనాలు, మార్కెట్ యార్డు, సంతలు అద్దెకు ఇవ్వడం ద్వారా వచ్చే స్వీయ ఆదాయం. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే నిధులనుండి వస్తాయి. 15వ ఆర్థిక సంఘం ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2021-22నుండి 2025-26 వరకు ప్రతి సంవత్సరం రెండు విడుతలుగా (మొదటి విడుత జూన్‌లో, రెండవ విడత అక్టోబర్‌లో) పంచాయితీలకు నిధులను విడుదల చేస్తుంది. వీటిలో 85 శాతం గ్రామాలకు,10 శాతం మండల పంచాయితీలకు,5



శాతం జిల్లా పంచాయితీలకు వాడుకుంటారు. అందులో జీతభత్యాలు గాక 11వ షెడ్యూల్లో పొందుపరిచిన 29 అంశాల నిర్వహణకు అన్ టైడ్ ఫండ్ రూపంలో అందితే, అత్యవసర అవసరాలకు త్రాగునీటి సరఫరాకు, పారిశుధ్య నిర్వహణకు టైడ్‌ఫండ్ రూపంలో విడుదల చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం15వ ఆర్థిక సంఘం 2021-22నుండి 2025-26 కాలానికి 7201 కోట్లను తెలంగాణ రాష్ట్రానికి కేటాయిస్తే అందులో ఈ ఆర్థిక సంవత్సరానికి 2025-26కు గాను 1477కోట్లుగా కేటాయించింది. రాష్ట్రప్రభుత్వం వార్షిక బడ్జెట్లో నిధులను కేటాయిస్తూ రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు అవసరాలకనుగుణంగా విడుదల చేస్తుంది. వీటితో పాటు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్, జల్ జీవన మిషన్, మహాత్మ గాంధీ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్, నేషనల్ హెల్త్ మిషన్, ప్రధాన మంత్రి గ్రామీణ్ అవాస్ యోజన వంటి పథకాలతో కొన్ని నిధులు అందుతున్నాయి. భారత ప్రభుత్వ పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ, జాతీయ పంచాయితీ అవార్డులను ఉత్తమ గ్రామాలకు ప్రతి సంవత్సరం ప్రధానం చేస్తుంది.ఇది సూచించిన ముఖ్యమైన అంశాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకునే గ్రామపంచాయితీలకు ర్యాంకింగ్ ఇస్తుంది. ఇందులో పేదరిక నిర్మూలన, మెరుగైన జీవన విధానం, ఆరోగ్యకర గ్రామ పంచాయితీ , పిల్లల హక్కులు, విద్య, వైద్యం మహిళల రక్షణ, సాధికారత, త్రాగునీటి పారిశుధ్య నిర్వహణ, స్థిరమైన మౌలిక సదుపాయాలు కల్పన, గ్రామ పంచాయితీల సామాజిక సురక్షిత, ప్రజలకు అందించే సుపరిపాలన అనే 9 అంశాలను ప్రామాణికంగా తీసుకుంటూ మెరుగైన ప్రగతిని సాధించిన గ్రామ పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులను ఇస్తారు. పైన పేర్కొన్న అంశాలలో ప్రతి అంశంలో ప్రథమ స్థానంలో నిలిచిన 3 గ్రామ పంచాయతీలకు దీన్దయాల్ ఉపాధ్యాయ పంచాయత్సతత్ వికాస్ పురస్కార్‌ను అందిస్తుంది. పై 9 అంశాలలో అత్యుత్తమ పనితీరు కనబర్చిన 3 గ్రామ పంచాయితీలకు, 3 మండల పంచాయితీలకు,3 జిల్లా పంచాయితీలకు నానాజీ దేశముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్‌ను అందిస్తుంది. ఇవేకాక కొన్ని ప్రత్యేక విభాగాలలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి వాడకం, ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడకాన్ని ప్రోత్సహిస్తూ పునరుత్పాదక ఇంధన వనరులను వాడి గ్రామాన్ని కర్బన రహితంగా చేయడంలో కృషి చేసిన గ్రామాలకు క్లైమేట్ యాక్షన్ స్పెషల్ పంచాయత్ అవార్డు, సొంత వనరులతో గ్రామ ఆదాయాన్ని పెంచే గ్రామ పంచాయితీలకు ఆత్మనిర్భన్ పంచాయత్ స్పెషల్ అవార్డు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో సంస్థాగత సహకారం అందించే గ్రామ పంచాయితీలకు గ్రామ్ పంచాయత్ క్షమతా నిర్మాన్ సర్వోత్తమ్ సంతాన్ పురస్కార్ అవార్డులు ప్రతి సంవత్సరం జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం రోజున ప్రధాన చేస్తారు. 2025 సంవత్సరం జాతీయ ప్రత్యేక అవార్డుల విభాగంలో తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలోని యాచారం మండలం 'మల్' గ్రామపంచాయతీ 67 లక్షలు వారాంతం జరిగే పశువుల సంత నిర్వహణ ద్వారా, 3.75లక్షలు షాపింగ్‌కాంప్లెక్స్ అద్దెల ద్వారా, విద్యుదీకరణ, పారిశుధ్య పన్నుల ద్వారా మొత్తంగా 3200 జనాభాకు తలసరి ఆదాయంగా సుమారు 2954 రూపాయలు స్వీయ ఆదాయాన్ని సమకూర్చి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తూ ఆత్మనిర్భన్ పంచాయత్ స్పెషల్ అవార్డు 2025కు ఎంపికైంది. ఇదే స్ఫూర్తితో ఎన్నికల్లో గెలుపు కోసం పోటీ పడిన్నట్టుగానే గెలిచిన తరువాత తమ పంచాయితీలను ఉత్తమంగా తీర్చిదిద్ది దేశంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడంలో పోటీ పడాలి. ప్రజలు కూడా డబ్బు, మందు వంటి తాత్కాలిక ప్రయోజనాలకు ఆకర్షణ కాకుండా ఐదు సంవత్సరాలు గ్రామ భవిష్యత్తుకు విధులు సక్రమంగా నిర్వర్తించే, నిధులను సమర్థంగా ఉపయోగించే, గ్రామ సమస్యలపై పోరాడే అర్హత గల నాయకత్వాన్ని ఎన్నుకోవాలనే ఆలోచన చేయాలి. అప్పుడే దేశానికి సంపూర్ణ గ్రామీణ స్వరాజ్యం దక్కుతుంది. ●

# పిల్లలపై సాంకేతిక ఉపకరణాల ప్రభావం

డాక్టర్ వి.వి.ఎస్.వి నరసింహం

మా నవ జన్మను ప్రసాదించిన తల్లిదండ్రులు నిత్యంపూజ్యనీయులు. ప్రతీ వ్యక్తికి తల్లిదండ్రులే దైవ స్వరూపాలు. మనల్ని కంటికి రెప్పలా కాపాడుతూ మన ప్రగతికి పరితపిస్తూ, అవిశ్రాంతంగా పనిచేస్తుంటారు. మన అభ్యున్నతి కోసం వారు తమ సమయాన్ని, శ్రమను ధారపోస్తారు. పిల్లలు సంతోషం కోసం ఎన్నో త్యాగాలు చేయడం వారికి పరిపాటి. వారు కోరుకునేది కేవలం మన అభ్యున్నతి మాత్రమే. ప్రతీ వ్యక్తి ప్రగతిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం. నేటి తరం సాంకేతికంగా ముందుకెళుతోంది. అదే సమయంలో మారుతున్న సమాజ పోకడలు, సాంకేతిక విస్తృతి పెను సవాళ్లను విసురుతోంది. నిర్మల మనస్సుతో సమాజంలోకి అడుగుపెడుతున్న బుడతలు తమకు తెలియకుండానే విషవలయంలో చిక్కుకుంటున్నారు. మంచి, చెడులను తెలుసుకునే వయస్సులోనే చెడువైపు ఆకర్షితులైపోతున్నారు. కుటుంబాలు చిక్కిపోవడం, తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగాలు చేయాల్సిన పరిస్థితులు కూడా దీనికి కారణంగా మారుతున్నాయి. వారు తగినంత సమయం చిన్నారులకు కేటాయించలేని పరిస్థితులు, వృత్తిపరమైన ఇబ్బందులు వారిని కొంత సంకట స్థితిలోకి నెట్టేస్తున్నాయి. అదే సమయంలో చిన్నారులు టెలివిజన్‌లు, సెల్‌ఫోన్‌లకు అలవాటు పడి, మెల్లగా బానిసలుగా మారిపోతున్నారు. ఆట పాటలకు స్థలం లేకపోవడం, స్నేహితుల సంఖ్య తగ్గిపోవడంతో వీరు తమకు తెలియకుండానే ఎలక్ట్రానిక్ వస్తువుల వలయంలో చిక్కిపోతున్నారు. అదే సమయంలో ఇంటర్నెట్ వినియోగం పెరగడం, ప్రతీ ఇంటిలో స్మార్ట్ ఉపకరణాలు పెరగడం కొంత మేలు చేస్తున్నా తెలియకుండానే ఎంతో విషాన్ని చిన్నారులలో నింపేస్తున్నాయి. కుటుంబంతో సంబంధం లేనంతగా చిన్నారులు వీడియో గేమ్‌లకు అలవాటు పడటం ఇటీవల అధికంగా కనిపిస్తోంది. ఇటువంటి వ్యక్తులలో మానవ సంబంధాలు పూర్తిగా మందగించడం, వివరీత ధోరణులు, క్రోధ ప్రవృత్తి పెరిగిపోతున్నాయి. మరొకవైపు చిన్నారులు తమకు తెలియకుండానే తమ వయసుకు మించిన, చూడకూడని అంశాల




ను చూడటం, తెలుసుకోవడం జరుగుతోంది. వీటిలో వారి ప్రమేయం లేకుండానే సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ వీడియోలు, రీల్స్‌రూపంలో వారిని ఈ విష ప్రపంచంలోకి లాగేస్తున్నాయి. నెమ్మదిగా అవి తమ కంటెట్ డోస్‌ని పెంచుతూ వారిని పూర్తిగా వీటికి బానిసలుగా మార్చుతున్నాయి. స్మార్ట్‌ఫోన్‌లో తాము చూసిన విషయాలు బయట చేయాలనే తపన, ఆలోచనలు చిన్నారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వీరు ప్రపంచాన్ని పూర్తిగా తెలుసుకునే సమయంలో వారు తెలియకుండా చెడు మార్గంలోఅడుగులు వేగంగా వేసేస్తున్నారు. వీరిని నిరంతరం గమనించి, మార్గ నిర్దేశం చేయాల్సిన తల్లిదండ్రులు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నావెనక్కి తీసుకురాలేని నష్టం నేటితరం చిన్నారుల విషయంలో జరిగిపోతోంది. ప్రాథమిక పాఠశాలస్థాయి విద్యార్థులలో సైతం ఇటీవల ఇటువంటి అడల్ట్ కంటెట్‌కి సంబంధించిన అంశాలను వీక్షించడం, తరచూ వాటిని చూడటం పరిపాటిగా మారిపోతోంది. ఇదివారి మానసిక పరిస్థితిని ప్రభావితం చేయడం, విద్యలో దృష్టి సారించలేక పోవడం వంటి విపరీత చర్యలకు కారణంగా మారిపోతోంది. చిన్నారులను నిరంతరం గమనిస్తూ వారి సమస్యలను వింటూ, వారికి సూచనలు అందించే పెద్దతరం ఎంతోఅవసరం. అటువంటి పెద్ద తరం మన ఇంటిలో లేనప్పుడు తల్లతండ్రులే తమ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా నడచుకోవాలి. భార్యభర్తలిద్దరూ నిత్యం తమపిల్లలతో కొంత సమయంగడపడం, వారి ఆలోచనలు,ఆకాంక్షలు తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అదే సమయంలో వారు చెడు ఆలోచనలు, ధోరణులదిశగా అడుగులు వేయకుండావారికి సున్నితంగా మార్గ నిర్దేశం చేయాలి. అప్పటికే వారు చెడుమార్గంలో అడుగులు వేసినా పెద్ద మనసుతో అర్థంచేసుకుని, వారిని సక్రమ మార్గంలో నడిపించాలి.చిన్నారులు సైతం ఒక చిన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. తల్లిదండ్రులకు ధైర్యంగా చెప్పగలిగే పనులను మాత్రమే వారుచేయాలి. తల్లిదండ్రులకు చెప్పుకోలేని పనులు ఎప్పుడూ వారుచేయరాదు. ఏదైనా పని చేయాలనిపిస్తే ముందుగా తల్లిదండ్రులకు ఆ విషయంచెప్పి వారి సలహా, సూచనలు తీసుకోవాలి. అప్పుడు ఎటువంటి నష్టం జరగదు. ఏం జరుగుతుందిలే అనే నిర్లక్ష్య ధోరణితో తల్లిదండ్రులకు చెప్పకుండా పరిపక్వత లేని వయసులో మనసు కు నచ్చినది చేసేద్దామని అడుగేస్తే...భవిష్యత్తును చేజేతులా అంధకారంలో నెట్టేసినట్టే. ●



సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా, వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తర్వాత తరంవారే ప్రతిభను గౌరవిస్తారు.

సిసి కోల్టన్



ఇతరులకు సంతోషాన్ని కలిగించకుండా సంతోషాన్ని పొందే అధికారం, ధనాన్ని ఉత్పత్తి చేయకుండా ధనాన్ని వాడుకునే అధికారం మనకు లేవు.

జార్జిబెర్నార్డ్ షా

# ప్రజావాక్కు



### పదో తరగతి పరీక్షలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు మార్చి 16నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు విద్యాశాఖ ఉన్నతాధికారులు జారీ చేశారు. ఆ ప్రాప్తి మేరకు ఆదివారాలు, ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా పదో తరగతి విద్యార్థులకు, ప్రణాళిక బద్ధంగా పాఠాలు చెప్పడంపరీక్షలు నిర్వహించడం జరపనున్నారు. పాఠశాల పని దినాల్లో పదవ తరగతి టైం టేబుల్ ఈ 100 రోజులు ప్రణాళికల్లో కంప్లీట్‌గా మార్చేశారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గంటా 50 నిమిషాలు ఒక సబ్జెక్టు చొప్పున నాలుగు సబ్జెక్టులు ఒక రోజులో జరుగుతాయి. మిగతా మూడు సబ్జెక్టులు ఆ రోజులో ఉండవు. అన్ని సబ్జెక్టులు ప్రతిరోజు ప్రతి విద్యార్థి చదవడం జరగడం లేదు. మిగతా తరగతులు అయిన 6 నుండి 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు టైం టేబుల్ అస్తవ్యస్తం అవుతుంది.

- వీరగంట భాస్కర్ రావు, విజయవాడ

### మరీ ఇంత దిగజారిపోవాలా!

రోడ్డు మీదపోతున్న వ్యక్తి ఒకడు ఆహారం కోసం చెత్తకుప్పదగ్గరకు వెళ్తున్న కుక్కను చూసి జాలిపడతాడు దాని ముందు ఓ రొట్టె ముక్కను పడేస్తాడు. మరుక్షణం ఎక్కడి నుంచో మూడు నాలుగు కుక్కలు పరిగెత్తుకువస్తాయి. ఆ రొట్టే ముక్క కోసం ఎగబడతాయి. దాని కోసం నోటి వాటి మధ్యకొట్లాట మొదలవుతుంది. చివరకి వాటిలో ఉన్న ఒక బలమైన కుక్క ఆ రొట్టె ముక్కను నోట కరుచుకుని పోతుంది. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలసందర్భంలో మూడుపార్టీల వారుఇలానే ప్రవర్తించారు. ఉన్న ఒక్క సీటుకోసం విశ్వప్రయత్నం చేశారు.

- రాశి, హైదరాబాద్

### ఓటు చాలా విలువైనది

బిఆర్ఎస్ కారు రెండు సంవత్సరాల నుంచి బయటకి రాక మూలనపడి ఉంది. దాని భాగాలన్నీ తుప్పుపట్టిపోయాయి. ఆ కారు ఇప్పట్లో ఇక ముందుకు కదలదు. అలాంటి కారుకి ఓటు వేస్తే అభివృద్ధి ముందుకి కదలదు. వేసిన ఓటు వేస్ట్ అయిపోతుంది. కనుక ఓటు వేసేటప్పుడు ఆలోచించి వేయాలి.

-మిథునం, హైదరాబాద్

### క్వాంటి టెక్ ప్రపంచానికి నూతన ద్వారం

హైదరాబాద్‌ను క్వాంటమ్ సిటీగా అభివృద్ధి చేసి ప్రపంచ నాయకత్వం వైపు నడిపించాలన్న ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క సంకల్పంతెలంగాణ టెక్నాలజీ రంగానికి కొత్త ఊపును తెస్తోంది. ప్రపంచం క్వాంటమ్ కంప్యూటింగ్, అగ్రశ్రేణి సైబర్ సెక్యూరిటీ, డేటా ప్రాసెసింగ్ వంటి అధునాతన రంగాల్లో విప్లవాత్మక మార్పులను చూస్తున్న ఈ సమయంలో, హైదరాబాదును ఆ దిశగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ దృష్టి ఎంతో దూరదృష్టి కలిగిన నిర్ణయం. ఇప్పటికే హైటెక్ సిటీ, బయోటెక్ పార్కులు, స్టార్టప్ కేంద్రాలతో అంతర్జాతీయ గుర్తింపు పొందిన హైదరాబాద్, అత్యాధునిక పరిశోధనలకు అనువైన మౌలిక వసతులు, నైపుణ్యంకలిగిన మానవ వనరులు కలిగిన నగరం. ఈ నేపథ్యంలో క్వాంటమ్ టెక్నాలజీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక పరిశోధనా కేంద్రాలు, ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో భాగస్వామ్యాలు,పరిశ్రమ-విద్యా సంస్థల మధ్య అనుసంధానాన్ని పెంపొందించడం కీలకం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### రాష్ట్ర గీతంగా ఆమోదించాలి

తెలంగాణా రాష్ట్రం అందెశ్రీ అందించిన గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రభుత్వం ఆమోదించి అమలు పరచింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఒక గీతాన్ని ఓ మంచి కవి చేత రాయించాలి లేదా దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు అనేక దేశభక్తి గీతాలు రాసారు. అందులో ఒక దానిని రాష్ట్రానికి అనుకూలంగా ఉండేలా చిన్న చిన్న మార్పులు చేర్పులు చేసి గీతాన్ని శ్రీ చాగంటి కోటేశ్వర రావుగారికి గాని లేక గరికిపాటి వారికి గాని చూపించి అవుననిపిస్తే బాగుంటుంది. రాష్ట్రప్రభుత్వంఆలోచన చేయాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వృద్ధ నేతలు తప్పుకోవాలి


అపారమైన తెలివితేటలు, శక్తిసామర్థ్యాలు గల యువత మన దేశంలో ఎంతో మంది ఉన్నారని వీరంతా రాజకీయాల్లోకి వచ్చి చురుకైన పాత్రపోషించాలని అత్యున్నత పదవులను అధిష్టించాలని మాటల్లోను ఉపన్యాసాల్లోను సెలవిస్తున్నారే కానీ చేతలు ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉంటున్నాయి. ఎవరి వయసుకి తగిన పనులు వారు చేస్తేనే బాగుంటుంది. యువతకు కూడాఅవకాశం కల్పించేలా వృద్ధనేతలు ఆలోచించాలి. యువతను ప్రోత్సహించేలా ఉపన్యాసాలు ఇవ్వాలి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

# ప్రైవేటు టీచర్ల బాధలు పట్టించుకోరా?

గోరంట్ల శివరామకృష్ణ

గురువును దైవంగా భావించే సమాజం మనది. విద్యార్థులకు అక్షర భిక్షను పెట్టి వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా మలచే పవిత్రమైన ఉపాధ్యాయులంటే అందుకే అందరికీ ఎనలేని గౌరవం. తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్ల కంటే 38శాతం ఎక్కువటీచర్లు ప్రైవేటు స్కూళ్లలో పనిచేస్తున్నారు.అనధికారిక లెక్కల ప్రకారం రెండు తెలుగురాష్ట్రాలలో సుమారు 3లక్షలమంది పైగా ప్రైవేట్ టీచర్లు ఉన్నట్లు తెలుస్తోంది.వీరిలో 60శాతంమంది కనీస ఉద్యోగ భద్రత, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలకు నోచుకోకుండా బతుకు బండిని నెట్టుకొస్తున్నారంటే నమ్మాల్సిందే. టీచర్ గ్రాడ్యుయేట్ ఎన్నికలు తప్ప మిగిలిన ఏ సందర్భంలోనూ రాష్ట్ర ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని, ఏపీ, తెలంగాణలోని ప్రస్తుత ప్రభుత్వాలైనా తమ సమస్యల మీద దృష్టి పెట్టాలని వారంతా కోరుతున్నారు. వినటానికి కాస్త ఇబ్బందిగా ఉన్నా ప్రైవేటు టీచర్ల జీవితాలు ఈ రోజు వెట్టిచాకిరి బానిసలకంటే దౌర్భాగ్యంగా ఉన్నాయి. గత పదేళ్లలో ప్రైవేటు స్కూళ్ల మీద రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టు కోల్పోయింది. వీధికొక స్కూలు వస్తున్నా, వాటిలో అనుమతులున్నవెన్నో తెలియని పరిస్థితి. వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేసే ఈ స్కూళ్లలో రోజంతా నిలబడి పనిచేసే గొంతుపోయేలా పాఠాలు చెప్పే టీచర్లలో సగం మందికి ఉపాధి హామీ కూలీకి దక్కే వేతనం దక్కటం లేదు. వీరిలో చాలామంది ఏళ్ల తరబడి టీచరు నోటిఫికేషన్లు లేక, వయసు దాటిపోయి, సమీపంలోని ప్రైవేటు స్కూల్స్‌లో పని చేస్తూ చాలీచాలని జీతంతో కుటుంబాలను పోషించుకుంటున్న వారు కొందరైతే.. ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న గౌరవంతో రాజీపడుతూ బతికేవారు మరికొందరు. ప్రైవేటు స్కూళ్లలో టీచర్లకు మార్చి నెల వచ్చిందంటే నరకం గుర్తుకు వస్తుంది. స్కూలు సమయం తర్వాత వీరు విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులను ఒప్పించి, అడ్మిషన్లు చేయించాలి. మేనేజ్‌మెంట్ వారు చెప్పినన్ని అడ్మిషన్లు చేయని టీచర్లకు వచ్చే ఏడాది ఉద్యోగం లేనట్లే. ఎలాగూ ఏప్రిల్, మే వేతనాలు ఇవ్వరు గనుక.. మరో మార్గం లేక టీచర్లు ఇంటింటికీ తిరగాల్సి వస్తోంది. ఒంటిపూట బడుల రోజుల్లో ఎర్రటి ఎండల్లో వీరిని అడ్మిషన్ల కోసం పంపే మేనేజ్‌మెంట్లు వీరి వేతన పెంపుదగ్గరకు వచ్చేసరికి



మీ తరగతిలో పిల్లలకు మంచి మార్కులు రాలేదు అంటూ గొణగటం మామూలే. మన సమాజంలో ఏ సంఘం లేకుండా.. ఎవరికి వారే అన్నట్లు పనిచేసే ఉద్యోగులు ఎవరైనా ఉన్నారంటే అది ప్రైవేటు టీచర్లే. కాబట్టి తమ సమస్యలపై వీరు కలిసి కట్టుగా పోరాటం చేయలేకపోతున్నారు. ప్రయివేటు టీచర్స్ ఎవరైనా సంఘం పెట్టినట్టు తెలిసినా, తమ పాఠశాలలో పని చేసే టీచర్లు అందులో చేరినా వారి ఉద్యోగాన్ని తొలగించటమే కాకుండా, వారికిమరే ప్రైవేటుస్కూల్లో ఉద్యోగం రాకుండా యాజమాన్యాలు చేయటం ఇక్కడచాలా కామన్‌గా జరిగే వ్యవహారం. కనుక పోరుబాట పట్టి కుటుంబాన్ని పస్తులుంచలేక వీరంతా ఏసంఘంలోనూ చేరేందుకు ముందుకు రాలేని దుస్థితి నెలకొంది. ప్రైవేటు స్కూల్స్‌లో నెలకు ఒక సెలవు కంటే ఎక్కువ పెడితే వేతనం కట్ చెయటం కామన్. నెలలో వచ్చే 4 ఆదివారాలు పోనూ ఒక సెలవు మాత్రమే ఉండే ఈ స్కూళ్లలో అంతకంటే ఎక్కువ సెలవులు పెరిగితే శాలరీకోసిపారేస్తారు. చాలా స్కూళ్లలో ఆదివారానికి ముందు, తర్వాతి రోజు సెలవుపెడితే.. రెండు రోజుల జీతం కట్. అనారోగ్యం గానీ అత్యవసరంగా సెలవు కోరితే ఇచ్చే అవకాశం బహు తక్కువ. గ్రామం, మండలం స్థాయిలో ఉన్న ప్రైవేటు స్కూళ్లలో రోజుకు 9 గంటలపాటు పనిచేసే టీచర్లలో సగం మంది వేతనాలు రూ. 9 నుంచి 12 వేల మధ్యనే ఉన్నాయి. ఇక పదో తరగతి పిల్లలకు బోధించే టీచర్లు రాత్రి 8 గంటల వరకు బడిలో ఉండాల్సిందే. దీనికి అదనంగా చెల్లించేది ఏమీ ఉండదు. స్కూలు యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర 12 నెలల ఫీజులు వసూలు చేస్తారు. కానీ టీచర్లకు మాత్రం పది నెలలకే జీతం అందుతుంది. ఏప్రిల్, మే నెలలకూ వేతనం ఇచ్చే స్కూళ్లమొత్తం తెలంగాణలో కేవలం 5శాతం మాత్రమేనంటే నమ్మాల్సిందే. తెలంగాణలోని వందలో 20 శాతం స్కూళ్లలో టీచర్లకి పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కూడా లేవు. వీరికి నేరుగా వేతనాన్ని నగదు రూపంలో అందిస్తున్నారు. దీనివల్ల వీరికి ప్రభుత్వ పరంగా అందే వైద్యసదుపాయం, మెటర్నిటీ లీవ్ వంటివి ఏమీ అందవు. ఇక కరోనా సమయంలో ప్రైవేటు టీచర్లు పడిన పాట్లు అన్నీఇన్నీ కావు. గత పదేళ్లలోప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు మరింతగా ప్రైవేటు టీచర్ల కష్టాన్ని దోచుకుంటున్నాయి. కళ్లముందు ఇంత జరుగుతున్నా,విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు.ఎమ్మెల్సీ ఎన్నికల వేళ తప్ప రాజకీయ పార్టీలు ప్రైవేటు టీచర్ల సమస్యల్ని ప్రస్తావించకపోవటం దురదృష్టకరం. ఇకనైనా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు తగినచర్యలు తీసుకుని, ప్రైవేటుస్కూళ్ల యాజమాన్యాలను కట్టడి చేయటంతోబాటు ఇక్కడ పనిచేసే టీచర్ల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. ●

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

8-12Pg5FF.qxd:8-12Pg5FF.qxd 1/1/02 6:26 AM Page 1



# 'వందేమాతరా'నికి 150యేళ్లు

## నేడు లోక్‌సభలో ప్రత్యేక చర్చ, పాల్గొననున్న ప్రధాని మోడీ

## రేపు రాజ్యసభలో చర్చించనున్న సభ్యులు

## 'సర్'పై కూడా రేపు దిగువ సభలో విస్తృత చర్చ

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగనుంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ చర్చను ప్రారంభించనున్నారు. దేశభక్తి గీతానాకి సంబంధించిన అనేక అంశాలను మోడీ ప్రస్తావించనున్నారు.



బంకిం చంద్ర చటర్జీ రాసిన 'వందేమాతరం' గీతం 1875 నవంబరు 7న సాహిత్య పత్రిక బంగదర్శన్‌లో మొదటగా ప్రచురించబడింది.

ఇది స్వాతంత్ర్య పోరాటానికి చేసిన కృషి, దాని చారిత్రక ప్రాముఖ్యత, ప్రస్తుత ఔచిత్యాన్ని కూడా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించే అవకాశముంది. రాజ్యసభలో వందేమాతరంపై చర్చను మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించే అవకాశముంది. వందేమాతరం చర్చకు సంబంధించిన షెడ్యూల్ ప్రకారం లోక్‌సభలో మొత్తం 10 గంటల్లో ఎన్‌డిఏ సభ్యులకు మూడు గంటలు కేటాయించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందుకు రాజ్యసభ సెక్రటేరియట్ పార్లమెంటు లోపల 'వందేమాతరం', జైహింద్ వంటి వ్యక్తీకరణలను ఉపయోగించకుండా ఉండాలన్న నోట్‌పై అధికార, విపక్ష సభ్యుల మధ్య రాజకీయ ఘర్షణ చోటుచేసుకుంది. అలాగే ఇటీవల ప్రధాని మోడీ, వందేమాతరం గీతానికి సంబంధించిన కాంగ్రెస్‌పై ఆరోపణలు గుప్పించారు. ప్రధానంగా 1937లో ఫైజాబాద్‌లో జరిగిన పార్టీ సమావేశంలో కాంగ్రెస్ అసలు పాట నుండి ముఖ్యమైన చరణాలను తొలగించిందని మోడీ ఆరోపించారు. కాంగ్రెస్ నిర్ణయం విభజనకు బీజాలు నాటిందని, జాతీయ గీతాన్ని ముక్కలుగా చేసిందని ప్రధాని మోడీ తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే, ఈ నిర్ణయం రవీంద్రనాథ్ ఠాగూర్ సలహా మేరకు జరిగిందని, ఇతర వర్గాలు, విశ్వాసాల సభ్యుల భావాలను కాంగ్రెస్ గౌరవించింది, గౌరవిస్తోందని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోడీ ఆరోపణలు తిప్పికొట్టారు. ఈ నేపథ్యంలో 'వందేమాతరం'పై పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



## బాబ్రీ తరహా మసీదు నిర్మాణానికి బెంగాల్‌లో శంకుస్థాపన

**ముర్షిదాబాద్,డిసెంబరు 7:** టీఎంసీనుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ ముర్షిదాబాద్‌లో బాబ్రీ మసీదు తరహాలో కట్టడం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బెంగాల్‌లో బాబ్రీ మసీదు శంకుస్థాపన వ్యవహారంపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం పోలరైజేషన్‌కు పాల్పడుతోందని, బాబర్ పేరుతో ఎలాంటి కట్టడాన్నయినా భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. అయితే బీజేపీ వాదనను హుమయూన్ కబీర్ తోసిపుచ్చారు. మసీదు నిర్మాణం తన హక్కు అని, తాము రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఏమీ చేయడం లేదని చెప్పారు. ఎవరైనా మందిరం, చర్చి నిర్మించుకోవచ్చని, తాను మసీదు నిర్మిస్తున్నానని చెప్పారు. రూ.300 కోట్ల అంచనా వ్యయంతో ఈ నిర్మాణం చేపడతామని, అందులో ఒక ఆసుపత్రి, గెస్ట్ హౌస్, మీటింగ్ హాల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్‌లో కూడా బాబ్రీ మసీదు రెప్లికాను నిర్మిస్తామని అందులో పలు సంక్షేమసంస్థలు కూడా ఉంటాయని ముస్లిం సంస్థ ఒకటి ప్రకటించింది. ఎప్పుడు, ఎక్కడ, ఎలా నిర్మింస్తామన్న వివరాలు త్వరలోనే ప్రకటిస్తామని సంస్థప్రతినిధి తెలిపారు.

## పనివేళలు ముగిసాక.. ఆఫీస్ కాల్స్ స్పందించకుండా ఉండేందుకు ప్రైవేటు బిల్లు

### లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఎన్సీపీ పవార్ ఎంపి సుప్రియా సూలే

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** ఉద్యోగుల పనిభారాన్ని తగ్గించి, వారికి మెరుగైన జీవితాన్ని అందించే లక్ష్యంతో లోక్‌సభలో ఒక కొత్త ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. పనివేళలు ముగిసిన తర్వాత, సెలవు రోజుల్లో వచ్చే ఆఫీస్ ఫోన్ కాల్స్, ఈమెయిల్స్‌కు స్పందించకుండా ఉండే హక్కును ఉద్యోగులకు చట్టబద్ధంగా కల్పించాలనేది ఈ బిల్లు ప్రతిపాదన. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌చంద్ర పవార్) ఎంపీ సుప్రియా సూలే లోక్‌సభలో రైట్ టు డిస్‌కనెక్ట్ బిల్లు, 2025ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రకారం ఉద్యోగుల హక్కులను పరిరక్షించేందుకు



ప్రత్యేకంగా ఒక ఉద్యోగుల సంక్షేమ అథారిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరిగిపోతున్న పని ఒత్తిడిని తగ్గించి, ఉద్యోగులకు మెరుగైన పనిజీవిత సమతుల్యతను కల్పించడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని సుప్రియా సూలే తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. ఇదే తరహాలో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కూడా ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి మరో ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. భారతదేశంలో 51 శాతం మంది ఉద్యోగులు వారానికి 49 గంటలకు పైగా పనిచేస్తున్నారని, 78 శాతం మంది తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పని గంటలను పరిమితం చేయడం, మానసిక ఆరోగ్యానికి మద్దతు వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని సృష్టించాలని ఆయన తన బిల్లు ద్వారా కోరారు. అయితే, ఈ బిల్లులు ప్రైవేట్ మెంబర్ బిల్లులు కావడం గమనార్హం. మంత్రులు కాకుండా ఇతర ఎంపీలు ప్రవేశపెట్టే బిల్లులను ప్రైవేట్ మెంబర్ బిల్లులు అంటారు. సాధారణంగా పార్లమెంటులో ఇలాంటి బిల్లులు చట్టరూపం దాల్చడం చాలా అరుదు. ప్రభుత్వం ఇచ్చే సమాధానం తర్వాత చాలావరకు వీటిని ఉపసంహరించుకుంటారు.



## మొసాద్‌కు కొత్తచీఫ్ రోమన్ గోఫ్‌మాన్

**జెరూసలెం, డిసెంబరు 7:** ప్రపంచంలోనే అత్యంత భయంకరమైన నిఘా సంస్థ ఇజ్రాయెల్ మొసాద్‌కు కొత్తచీఫ్ వచ్చారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గతనెల 4న తన సైనిక కార్యదర్శిని ఆదేశ నిఘా సంస్థ మొసద్ తదుపరి అధిపతిగా ఎంపికచేసారు. ఈ కొత్త అధిపతి ఎప్పుడూ నిఘా విభాగంలో లేరు. ఆయనకు ఎలాంటి నిఘా నేపథ్యంకూడా లేదు. ఈ అధిపతిపేరు మేజర్‌జనరల్ రోమన్ గోఫ్‌మాన్. గూఢచారిసంస్థ మొస్సాద్ అధిపతిగా గోఫ్‌మన్‌ను నియమించాలనే నిర్ణయాన్ని ఇజ్రాయెల్ పిఎంఒ ప్రకటించింది. ప్రస్తుత మొసాద్‌చీఫ్ డేవిడ్ బార్నియా స్థానంలో ఆయనను నియమిస్తారని వెల్లడించారు. డేవిడ్ బార్నియా ఐదేళ్ల ఎదవీకాలం జూన్ 2026లో ముగుస్తుంది. మొసాద్‌చీఫ్‌గా గోఫ్‌మన్‌పేరు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్‌సైన్యం దక్షిణ లెబనాన్‌లోని హిజ్బుల్లా ఆయుధనిల్వ స్థావరాలపైదాడులుచేసింది. బెలారస్‌లో 1976 లో జన్మించిన గోఫ్‌మన్ 14 ఏళ్ల వయసులో ఇజ్రాయెల్ వచ్చాడు. తర్వాత 1995లో ఇజ్రాయెల్‌సైన్యం ఆర్మర్డ్ కార్ప్స్‌లో చేరి సుదీర్ఘ కాలంగా సైనిక జీవితం కొనసాగిస్తున్నారు. 2023 అక్టోబరు ఏడున ఇజ్రాయెల్‌పై హమాస్‌దాడి షురు చేసినపుడు గోఫ్‌మన్ ఇజ్రాయెల్ జాతీయ పదాతిదళ శిక్షణాకేంద్రం కమాండర్‌గా ఉన్నారు. గాజా సరిహద్దుకు సమీపంలోని దక్షిణ ఇజ్రాయెల్‌నగరమైన స్టెరోట్‌లో హమాస్ ఉగ్రవాదులతోజరిగిన ఘర్షణలో తీవ్రగాయాలపాలయ్యారు. తర్వాత ఏప్రిల్ 2024లో నెతన్యాహు మంత్రివర్గంలో చేరారు. ఇజ్రాయెల్‌మజత జియోనిస్ట్ ఉద్యమ సభ్యుడు డేవిడ్‌ఖు దేశీయభద్రతా సంస్థకు అధిపతిగా నియమించారు. నెతన్యాహు మరో సారి జాతీయవాద అభిప్రాయాలకు దగ్గరగా ఉండే వ్యక్తినే ఇజ్రాయెల్ యొక్క అతిపెద్ద నిఘా సంస్థకు అధిపతిగా నియమించుకున్నారు.



## సరిహద్దు రహదారులు.. జాతీయ భద్రతకు జీవనాధారాలు

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**లేహ్, డిసెంబరు 7:** 'సరిహద్దు రహదారులు.. జాతీయ జీవనాధారాలు' అని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. అత్యవసర సమయాల్లో సత్వరం స్పందించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. దేశవ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో రూ. 5,000 కోట్లతో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ఒ) నిర్మించిన 125 ప్రాజెక్టులను ఆదివారం ఆయన జాతికి అంకితం చేశారు. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పడానికి ఈ ప్రాజెక్టులే ఉదాహరణలని అన్నారు. కేంద్ర పాలిత ప్రాంతాలపై లద్దాఖ్, జమ్మూ, కశ్మీర్‌తోపాటు సరిహద్దు రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, మిజోరంలలో వ్యూహాత్మకంగా 28 రహదారులు, 93 వంతెనలు, మరో నాలుగు ఇతర ప్రాజెక్టులను బిఆర్ఒ నిర్మించింది. ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌లోని లేహ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. మన సైనికుల శౌర్యం,ధైర్యం మనందికీ స్ఫూర్తి అని, దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు ఈ ప్రాజెక్టులు అంకితమని అన్నారు. రోడ్డు నెట్‌వర్క్, రియల్‌టైమ్ కమ్యూనికేషన్, ఉపగ్రహ ఆధారిత నిఘా తదితర సౌకర్యాలు మన సైనికులు మరింత వేగంగా, సమర్థంగా పని చేసేందుకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌కు అనుగుణంగా నూతన సాంకేతికను వినియోగించి, సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసినందుకు 'బిఆర్ఒ'ను రాజ్‌నాథ్‌సింగ్ అభినందించారు. సాయుధ బలగాలతోపాటు బిఆర్ఒ సిబ్బంది, సరిహద్దు ప్రాంతాల పౌరులు జాతీయ భద్రతలో భాగస్వాములవుతున్నారని కితాబిచ్చారు. ఇదే స్ఫూర్తి కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లద్దాఖ్‌లోని దర్బుక్-శ్యోక్-దౌలత్ బేగ్ ఓల్డి మధ్య 920మీటర్ల పొడవున నిర్మించిన సొరంగం గురించి రాజ్‌నాథ్‌సింగ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదో ఇంజినీరింగ్ అద్భుతమని కొనియాడారు. వాతావరణపరంగా ఎలాంటి క్లిష్టపరిస్థితులు ఎదురైనా రవాణాకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా దీనిని నిర్మించినట్లు చెప్పారు. అంతేకాకుండా హిమపాతాల సమయంలోనూ సైన్యం ఆయుధాలు రవాణా చేసేందుకు ఇదివ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందన్నారు.

## కోల్‌కతాలో సామూహిక గీతా పారాయణం: లక్షలాది మంది హాజరు


**కోల్‌కతా, డిసెంబరు 7:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా ఆదివారం శ్రీకృష్ణ నామస్మరణ, శంఖ నాదాలతో మార్మోగింది. చారిత్రక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సామూహిక గీతా పారాయణానికి లక్షలాది మంది హాజరయ్యారు. 'సనాతన సంస్కృతి సంసద్' అనే సంస్థ 'ఐదు లక్షల స్వరాలతో గీతా పారాయణం' పేరిట ఈ భారీ కార్యక్రమాన్ని నిర్వహించింది. బెంగాల్‌తో పాటు పరిసర రాష్ట్రాల ప్రజలు, వివిధ మఠాలకు చెందిన సాధువులు తదితరులు పెద్దఎత్తున తరలివచ్చారు. దేశంలోనే ఇది అతిపెద్ద సామూహిక గీతా పారాయణమని భావిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్, కేంద్రమంత్రి సుకాంత మజుందార్ తదితరులు పాల్గొని భగవద్గీత శ్లోకాలు పఠించారు. తర్వాత శాంతి, అహింసల గురించి



మాట్లాడారు. రాష్ట్ర ఆధ్యాత్మిక వారసత్వాన్ని మరోసారి గుర్తు చేసేందుకు, పవిత్ర గ్రంథాల ద్వారా సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రద్దీ నిర్వహణ, భద్రత, అత్యవసర వైద్యసేవల కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి 6.5 లక్షల మందికిపైగా హాజరైనట్లు బిజెపి ప్రతినిధి అమిత్ మాలవీయ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

## మళ్లీ బద్దలయిన కిలవేయ అగ్నిపర్వతం

**హవాయి, డిసెంబరు 7:** అగ్రరాజ్యం అమెరికాకు చెందిన హవాయి ద్వీపంలో అత్యంత క్రియాశీల అగ్నిపర్వతాల్లో ఒకటైన కిలవేయ మరోసారి విస్ఫోటనం చెందింది. అగ్నిపర్వతం నుంచి పెద్ద ఎత్తున లావా ఉబికివస్తోంది. వెయ్యి అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతోంది. అమెరికా కాలమానం ప్రకారం శనివారం ఉదయం అగ్నిపర్వతం బద్దలైనట్టు అధికారులు తెలిపారు. హవాయి జాతీయ ఉద్యానవనం లోపల ఉన్న కాల్డెరాలోనే లావా నిలిచిపోయిందని స్పష్టం చేశారు. అయినప్పటికీ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు కిలవేయ అగ్నిపర్వతం 38 సార్లు విస్ఫోటనం చెందింది.



# గోవా నైట్‌క్లబ్‌లో అగ్నిప్రమాదం

### 25కు చేరిన మృతుల సంఖ్య

### రాష్ట్రపతి, ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

### ఒక్కొక్కరికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా

### ప్రమాదం కాదు మర్డర్: రాహుల్‌గాంధీ

**పనాజీ, డిసెంబరు 7:** గోవాలో ఓ నైట్‌క్లబ్‌లో చెలరేగిన అగ్నికీలల్లో నలుగురు పర్యాటకులు, 14 మంది సిబ్బందితో సహా 25 మంది మృతి చెందారు. శనివారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఈ అగ్నిప్రమాదంలో భారీగా ఆస్తినష్టం సంభవించింది. గోవా రాజధాని పనాజీకి 25కిలోమీటర్ల దూరంలోని అర్పోరా గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తెలిపారు. ఉదయం ఘటనా స్థలాన్ని





సందర్శించిన బాధితులను పరామర్శించారు. నైట్‌క్లబ్ మేనేజర్‌ను అరెస్టు చేశారని, యజమానిపై అరెస్ట్ వారెంట్ జారీ అయ్యిందని, ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించినట్లు సిఎం ప్రమోద్ సావంత్ తెలిపారు. గవర్నర్ పి.అశోక్ గజపతిరాజు ఆదివారం ఉదయం ఆస్పత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం, మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. సిఎం ప్రమోద్ సావంత్‌కు ప్రధాని మోడీ ఫోన్ చేసి, ఘటనపై ఆరా తీశారు.

గోవా నైట్‌క్లబ్ ప్రమాదంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్రంగా స్పందించారు. దీనిని 'భద్రతా పరంగా నేరపూరిత వైఫల్యం' అని అభివర్ణించారు. ఈ విషాద ఘటన 'ప్రమాదం కాదు, హత్య' అని నొక్కిచెప్పారు. సమగ్ర దర్యాప్తు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు.



## జనవరిలో భారత్‌కు జెలెన్‌స్కీ

### ఆయన న్యూఢిల్లీ పర్యటనపై ప్రపంచ దేశాల ఆసక్తి

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ జనవరిలో భారత్ పర్యటనకు వస్తున్నారు. అయితే, తేదీలపై ఇంకా అధికారిక ప్రకటన విడుదల కావలసి ఉంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4-5తేదీల్లో న్యూఢిల్లీ పర్యటనను ముగించుకొని వెళ్లారు. ఈ నేపథ్యంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పర్యటనపై ప్రపంచ దేశాలు ఆసక్తి నెలకొంది. భారత విదేశాంగ అధికారుల కథనం ప్రకారం, రాబోయే జనవరిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ భారత్ సందర్శనను షెడ్యూల్ చేయడానికి చర్యలు తీసుకుంటోంది. తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ వచ్చి వెళ్లినందున, ఉక్రెయిన్ అధ్యక్షుడి పర్యటనకు సంబంధించి షెడ్యూల్ ఖరారుపై భారత విదేశాంగ శాఖ జెలెన్‌స్కీ కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు అధికార వర్గాలు వివరించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతి ప్రణాళిక ప్రకటించిన నేపథ్యంలో ఇరుదేశాల అధినేతలు భారత్ పర్యటనపై ప్రపంచ దేశాలు ఆసక్తి కనబరచడం విశేషం.

## ఇండియా భర్తపై పాకిస్థాన్ భార్య ప్రధాని మోడీకి ఫిర్యాదు




**ఇస్లామాబాద్, డిసెంబరు 7:** తన భర్త తనను పాకిస్థాన్‌లో వదిలేసి, రహస్యంగా ఢిల్లీలో మరో పెళ్లికి సిద్ధమవుతున్నాడని ఓ పాకిస్థానీ మహిళ ఆరోపించారు. తనకు న్యాయం చేయాలంటూ ఆమె ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వీడియో ద్వారా విజ్ఞప్తి చేశారు. కరాచీకి చెందిన నికితా నాగ్‌దేవ్ అనే మహిళ, తన భర్త విక్రమ్ నాగ్‌దేవ్‌పై ఈ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇండోర్‌లో దీర్ఘకాలిక వీసాపై నివసిస్తున్న పాకిస్థాన్ మూలాలున్న విక్రమ్ నాగ్‌దేవ్‌తో ఆమెకు 2020 జనవరి 26న కరాచీలో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం జరిగింది. పెళ్లైన నెల తర్వాత, ఫిబ్రవరి 26న ఆమెను భారత్‌కు తీసుకొచ్చారు. అయితే, కొన్ని నెలలకే వీసాలో సాంకేతిక సమస్య ఉందని చెప్పి, 2020 జూలై 9న అటారీ సరిహద్దు వద్ద తనను బలవంతంగా పాకిస్థాన్‌కు పంపించేశాడని ఆమె ఆరోపించారు. అప్పటి నుంచి తనను తిరిగి భారత్‌కు పిలిపించుకోవడానికి విక్రమ్ నిరాకరిస్తున్నాడని ఆమె వాపోయారు. పెళ్లై అత్తారింటికి వచ్చిన కొద్ది రోజులకే వారి ప్రవర్తనలో మార్పు వచ్చిందని నికిత తెలిపారు. తన భర్తకు తన బంధువుల్లో ఒకరితో వివాహేతర సంబంధం ఉందని తెలిసిందని, ఈ విషయం మామగారికి చెబితే, అబ్బాయిలకు ఇలాంటివి సహజం, ఏమీ చేయలేం అని అన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ రోజు నాకు న్యాయం జరగకపోతే, న్యాయవ్యవస్థపై మహిళలకు నమ్మకం పోతుంది. దయచేసి నాకు అండగా నిలవండని ఆమె కరాచీ నుంచి విడుదల చేసిన వీడియోలో వేడుకున్నారు. తన భర్త ఢిల్లీకి చెందిన మరో మహిళను పెళ్లి చేసుకోబోతున్నాడని తెలియడంతో నికిత 2025 జనవరి 27న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కేసు మధ్యప్రదేశ్ హైకోర్టుచే అధికారం పొందిన సింధీ పంచ్ మధ్యవర్తిత్వ, న్యాయ సలహా కేంద్రం ముందుకు వచ్చింది. విచారణ అనంతరం మధ్యవర్తిత్వం విఫలమైంది. భార్యాభర్తలిద్దరూ భారత పౌరులు కానందున, ఈ కేసు పాకిస్థాన్ పరిధిలోకి వస్తుందని పేర్కొంటూ, విక్రమ్‌ను పాకిస్థాన్‌కు బహిష్కరించాలని ఆ కేంద్రం 2025 ఏప్రిల్ 30న సిఫార్సు చేసింది. గతంలో 2025 మే నెలలో ఇండోర్ సోషల్ పంచాయితీ కూడా విక్రమ్‌ను దేశం విడిచి పంపాలని సిఫార్సు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో, ఇండోర్ కలెక్టర్ ఆశిష్ సింగ్ ఈ విషయంపై విచారణకు ఆదేశించినట్లు ధృవీకరించారు. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## పూరీ జగన్నాథుడికి 60వేల ఎకరాల సొంత భూమి



**పూరి, డిసెంబరు 7:** ఒడిశా రాష్ట్రంలోని పూరి జగన్నాథ ఆలయానికి రాష్ట్రంలో 60,426 ఎకరాల భూమి ఉండగా, మరో ఆరు రాష్ట్రాల్లో దాదాపు 400 ఎకరాల భూమి ఉందని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ శనివారం శాసనసభలో వెల్లడించారు. బీజేడీ ఎమ్మెల్యే సుదర్శన్ హరిపాల్ శాసనసభలో అడిగిన ఒక లిఖితపూర్వక ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ వివరాలు తెలియజేశారు. పూరిలోని ఈ 12వ శతాబ్దపు ఆలయాన్ని శ్రీ జగన్నాథ ఆలయ చట్టం, 1956 ప్రకారం న్యాయశాఖ నిర్వహిస్తుంది. ఒడిశాలోని 24 జిల్లాల్లో జగన్నాథుని పేరు మీద 60,426.94 ఎకరాల భూమి ఉండగా, పశ్చిమ బెంగాల్‌లో 322.93 ఎకరాలు, మహారాష్ట్ర లో28.21 ఎకరాలు, మధ్యప్రదేశ్‌లో 25.11 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ 17.02 ఎకరాలు, ఛత్తీస్‌గఢ్ 1.7 ఎకరాలు, బీహార్‌లో 0.27 ఎకరాలతో కలుపు కుని ఇతర ఆర రాష్ట్రాలలో మరో 395.25 ఎకరాల ఆలయ భూమి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం 38,061.792 ఎకరాలకు సంబంధించిన సవరించిన భూమి రికార్డులు పూరిలోని శ్రీ జగన్నాథ ఆలయ అధికారుల వద్ద ఉన్నాయని మంత్రి తెలిపారు. ఆలయ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నట్లు అనేక కేసులు వెలుగులోకి వచ్చాయని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో ఆక్రమణలో ఉన్న 169 ఎకరాల భూమిని తిరిగి పొందేందుకు శ్రీ జగన్నాథ ఆలయ చట్టం కింద మొత్తం 974 కేసులు నమోదు చేసినట్లు ఆయన సభకు తెలియజేశారు.



## సిఎం అభ్యర్థిగా ప్రకటిస్తే క్రియాశీల రాజకీయాల్లోకి సిద్ధూ

**చండీఘడ్, డిసెంబరు 7:** మాజీ క్రికెటర్ నవ్‌జోత్ సింగ్ సిద్ధూ తిరిగి రాజకీయాల్లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పంజాబ్ కాంగ్రెస్ ఆయనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటారని సిద్ధూ సతీమణి నవ్‌జోత్ కౌర్ సిద్ధూ పేర్కొన్నారు. ఏ పార్టీకి చెల్లించేందుకు తమ వద్ద నిధులు లేవని నవ్‌జోత్ కౌర్ వెల్లడించారు. తాము అధికారంలోకి వస్తే మాత్రం పంజాబ్‌ను బంగారు రాష్ట్రంగా మారుస్తామని చెప్పారు. మేం ఎప్పుడూ పంజాబ్, పంజాబియత్ కోసం గళం విప్పుతామని, ముఖ్యమంత్రి సీట్లో కూర్చోవడానికి రూ.500 కోట్లు చెల్లించే స్తోమత లేదని వ్యాఖ్యానించారు.

# సంక్షిప్తంగా..

## రూ.8వేల చిరుద్యోగికి రూ.13 కోట్ల జీఎస్టీ బకాయి నోటీసులు



**చెన్నై, డిసెంబరు 7:** నెలకు రూ.8వేల జీతానికి పనిచేసే ఓమహిళకు రూ.13 కోట్ల జీఎస్టీ బకాయిలు చెల్లించాలంటూ నోటీసులు రావడం తమిళనాడులో కలకలంరేపింది. చిరుద్యోగినైన తనకు జీఎస్టీ నోటీసులు రావడం. అది కూడా ఏకంగా 13కోట్లు కట్టాలని అందులో పేర్కొనడంతో సదరు మహిళ నివ్వెరపోయింది. జీతం డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి వెళ్లినపుడు ఈ విషయం బయటపడింది. తమిళనాడులోని వెల్లూర్‌జిల్లాలో చోటుచేసుకుందీ ఘటన. వెల్లూర్ జిల్లాలోని గుడియతమ్ ఏరియాలోని నగల్ ప్రాంతానికి చెందిన మహాలింగం కార్ డ్రైవర్ ఆయన భార్య యశోద ప్రైవేట్ షూ కంపెనీలో పనిచేస్తోంది. షూ కంపెనీనుంచి నెలకు రూ.8వేలు జీతంగా అందుకుంటోంది. ఇటీవల జీతం డబ్బులు డ్రాచేసుకోవడానికి బ్యాంకుకు వెళ్లగా ఆమె ఖాతాఫ్రీజ్ అయినట్లు అధికారులు తెలిపారు. ఏం జరిగిందని ఆరా తీయగా యశోద జీఎస్టీ బకాయిపడిందని తేలింది.

## చిరుతపులి దాడిలో ఐదేళ్ల బాలుడి మృతి



**కోయంబత్తూరు, డిసెంబరు 7:** తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లా వాల్పారైలోని తేయాకు తోటలో చిరుతపులి దాడిలో ఐదేళ్ల బాలుడు మృతి చెందాడు. గత ఎనిమిది నెలల్లో ఈ ప్రాంతంలో చిరుత దాడిలో చిన్నారులు మరణించడం ఇది మూడోసారి కావడంతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు, అటవీ శాఖ అధికారుల వివరాల ప్రకారం వాల్పారైలోని అయ్యర్పాడి తేయాకు ఎస్టేట్‌లో పనిచేస్తున్న అస్సాం వలస కార్మికుడి కుమారుడైన సైఫుల్ (5) తన ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. ఆ సమయంలో సమీపంలోని తేయాకు పొదల నుంచి ఆకస్మాత్తుగా దూసుకొచ్చిన చిరుతపులి బాలుడిని పట్టుకుని తోటలోకి లాక్కెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న తోట కార్మికులు, అటవీ శాఖ సిబ్బంది వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. కాసేపటి తర్వాత తోట లోపలి భాగంలో సైఫుల్ మృతదేహాన్ని గుర్తించారు. చిరుత దాడి చేసిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపించాయి.

## మైనర్‌పై అత్యాచారం కేసు: న్యూజిలాండ్‌లో భారతీయుడికి ఏడేళ్ల జైలు



**వెల్లింగ్టన్, డిసెంబరు 7:** న్యూజిలాండ్‌లో భారత సంతతికి చెందిన సత్వీందర్ సింగ్ అనే క్యాబ్ డ్రైవర్‌కు ఏడేళ్ల జైలుశిక్ష పడింది. ఇతడు 2023లో ఓ మైనర్‌పై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు రుజువు కావడంతో అధికారులు నిందితుడికి జైలుశిక్ష విధించారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం సత్వీందర్‌సింగ్ అనే క్యాబ్ డ్రైవర్ 11 సంవత్సరాలుగా న్యూజిలాండ్‌లో ఉంటూ క్యాబ్ నడుపుతున్నాడు. 2023లో ఒకరోజు రాత్రి మైనర్ ప్రయాణికురాలు క్యాబ్‌ను బుక్ చేసుకుంది. ఈ క్రమంలో సత్వీందర్‌సింగ్ జిపిఎస్‌ను ఆఫ్ చేసి.. కారును దారి మళ్లించాడు. అక్కడ మైనర్‌పై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత బాధితురాలిని ఆమె స్నేహితుల ఇంటి దగ్గరవదిలేశాడు. సిసికెమెరాల ఆధారాంగా సత్వీందర్‌సింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుపై తాజాగా అక్కడి న్యాయస్థానం విచారణ జరిపి ఏడేళ్లకుపైగా జైలుశిక్ష విధించింది.

## డివైడర్‌ను ఢీకొట్టి గాల్లోకి లేచిన మెర్సిడిస్



**బుచారెస్ట్, డిసెంబరు 7:** కారులో వేగంగా వెళుతుండగా డ్రైవర్ స్పృహ కోల్పోవడంతో డివైడర్ ను ఢీ కొట్టి కారు గాల్లోకి లేచింది. ఎదురుగా వస్తున్న బస్సు, కార్ల పైనుంచి వెళ్లి ఓ పోల్ ను ఢీ కొట్టింది. సినిమా సన్నివేశాన్ని తలపించే ఈ సంఘటన రొమేనియాలో చోటుచేసుకుంది. రోడ్డు పక్కనే ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డు కాగా ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రొమేనియాలోని ఒరాడియా సిటీలో 55 ఏళ్ల వ్యక్తి తన మెర్సిడస్ కారులో వెళుతుండగా అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. మధుమేహంతో బాధపడుతుండడంతో సడెన్ గా స్పృహ కోల్పోయాడు. దీంతో కారు అదుపుతప్పి రాంగ్ రూట్ లోకి వెళ్లింది. డివైడర్ ను ఢీ కొట్టి గాల్లోకి లేచింది. ఎదురుగా వస్తున్న ఓ బస్సు, దాని వెనకే ఉన్న రెండు కార్ల పైనుంచి వెళ్లి ఓ పోల్ ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్ ను ఎమర్జెన్సీ సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.

## తేజ్‌ప్రతాప్ యాదవ్ విద్యుత్ బకాయిలు రూ.3 లక్షలు



**పాట్నా, డిసెంబరు 7:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, కుటుంబ కలహాల నేపథ్యంలో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ పేరు ప్రముఖంగా వినిపించింది. తేజ్ ప్రతాప్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఇంటికి సంబంధించిన కరెంటు బిల్లు రూ.3.6 లక్షలు దాటిందని కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుతం తేజ్‌ప్రతాప్ ప్రభుత్వ నివాసంలో ఉంటున్నారు. అయితే పట్నాలో ఆయనకు చెందిన ఓ ప్రైవేటు ఇంటికి చివరిసారిగా 2022 జూలైలో కరెంటు బిల్లు చెల్లించారు. గత మూడేళ్లుగా దీనికి సంబంధించిన బకాయిలు పేరుకుపోయాయి. జరిమానాలతో కలిపి ఇప్పుడా మొత్తం కరెంటు బిల్లు రూ.3.61 లక్షలకు చేరింది.

8-12Pg6exHMNWJQE.qxd:8-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:28 AM Page 1



# మానవత్వానికి ప్రతిరూపం విపిఆర్ ఫౌండేషన్

**● నెల్లూరు జిల్లాలో దివ్యాంగులకు మొత్తం 1050 ట్రై సైకిళ్లు అందజేశాం ● ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



నెల్లూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త-వైద్యం: వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేసి తమ సేవలు మరింత ఎక్కువ మందికి చేరువ చేయాలన్న ఉద్దేశంతోనే తాము రాజకీయాలలోకి వచ్చామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కనుపర్తిపాడులోని వీపీఆర్ కన్వెన్షన్‌లో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ట్రై సైకిళ్ళు పంపిణీ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి వీపీఆర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ హోదాలో ఆమె పాల్గొన్నారు. నెల్లూరు సిటీ పరిధిలోని 90 మందికి మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ఆమె దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతులు సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతోనే రాజకీయాలలోకి వచ్చారన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న వీపీఆర్ ఫౌండేషన్ సేవలను మంత్రి నారాయణ కొనియాడారు. అనంతరం జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ విద్య, వైద్యం, ఆధ్యాత్మిక రంగాలలో వేమిరెడ్డి దంపతులు చేస్తున్న సేవలను ప్రశంసించారు. నిస్వార్ధ సేవల ద్వారా రాజకీయాలలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన వేమిరెడ్డి దంపతులు ఆదర్శప్రాయులన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో 1,050 మందికి ట్రైసైకిళ్ళు అందజేశామని తెలిపారు. కంటి చూపు లేక ఇబ్బందులు పడుతున్న వారికి మెరుగైన కంటి చూపు అందివ్వడం పడుతున్న వారికి మెరుగైన కంటి చూపు అందివ్వడం కోసం వీపీఆర్ నేత్ర అనే సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వెల్లడించారు. వీపీఆర్ నేత్ర ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకానికి పోటెత్తిన అయ్యప్ప భక్తులు

**● పార్కింగ్ స్థలాల్లో వాహనాల కిటకిట**




కాణిపాకం, డిసెంబరు 7 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం ఆదివారం అయ్యప్ప భక్తుల రద్దీతో శబరిమలను తలపిస్తోంది. కాణిపాకం ఆలయంతో పాటు పరసరాలన్ని అయ్యప్ప భక్తులతో కిటకిటలాడాయి. దేవస్థానం వాహన పార్కింగ్ స్థలాలన్ని అయ్యప్ప భక్తుల వాహనాలతో కిటకిటలాడాయి. కార్తీకమాసం సందర్భంగా శబరిమల ఆలయంలో స్వామివారి దర్శనాలు ప్రారంభం కావడంతో వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్ప దీక్ష భక్తులు శబరిమల దర్శనం కోసం పెద్దఎత్తున తరలివెళుతున్నారు. శబరిమల దర్శనంకు వెళ్ళే అయ్యప్పభక్తులు ముందుగా విఘ్ననాయకుడైన కాణిపాకం వినాయకునికి దరి ్శంచుకోవడం ఆనవాయితీ. ఈమేరకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా అయ్యప్ప భక్తులు కాణిపాకం స్వామిదర్శనం కోసం భారీగా తరలివచ్చారు. అలాగే సాధారణ భక్తులు కూడా ఆదివారం సెలవు రోజు కావడం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చారు. సాధారణ భక్తులతో పాటు అయ్యప్ప భక్తులు తరలిరావడంతో ఆలయంలో విపరీతమైన రద్దీ నెలకొంది. అలాగే దేవస్థానంలో ఆలయ పాలక మండలి ఆత్మీయ అభినందన సభ జరగడంతో పాలకమండలి సభ్యుల బంధు మిత్రులు పెద్దఎత్తున కాణిపాకం తరలివచ్చారు. అయ్యప్ప భక్తులు వేకువజామున నుండి స్వామి దర్శనంకోసం క్యూలైన్లలో బారులు తీరి నిలబడ్డారు.ఆలయ క్యూకాంప్లెక్స్, క్యూలైన్లు పూర్తిగా నిండిపోవడంతో ఆలయం వెలుపల భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం బారులు తీరి వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో గంటల తరబడి వేచివుండడం గమనార్హం. అలాగే అయ్యప్పభక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పార్కింగ్ స్థలాలు, పరిసరాలన్ని నిండిపోయాయి. అంచనాలకు మించి భక్తులు ఆలయ దర్శనార్థం తరలిరావడంతో వారికి త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించడం దేవస్థానం అధికారులకు తలకుమించిన భారంగా తయారైంది. ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు సుమారు 30 వేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తెలుస్తోంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరికి త్వరితగిన స్వామి దర్శనం కల్పించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

# మతమార్పిడులపై దర్యాప్తు జరిపించండి

**- ప్రభుత్వానికి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి విజ్ఞప్తి**

**- డబ్బు ఆశ చూపి పాల్పడుతున్నారని ఆరోపణ**



విజయవాడ, డిసెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: హిందు మతంపై కుట్రలు జరుగుతున్నాయని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన ఆరోపణలు చేసారు. గత రెండు దశాబ్దాల జరుగుతున్న మత మార్పిడులపై విచారణ చేయాల న్నారు. ధర్మం కోసం హిందు వులంతా ఐక్యంగా ఉండాలని పిలుపును ఇచ్చారు. దేశం కోసం ధర్మం కోసం హిందువుల్లో ఉన్న అన్ని సామాజిక వర్గాలు ఒక్కట వ్వాలని విజయసాయిరెడ్డి విజ్ఞప్తి చేసారు. అదే భారతదేశానికి రక్ష .. శ్రీరామ రక్ష అని తెలిపారు. ఈ మేరకు ఆదివారం విజయసాయిరెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా హిందూ మతంపై ఈ వ్యాఖ్యలు చేశారు. హిందూ మతంపై కుట్రలు జరుగుతున్నా యన్నారు, వాటిని సహించేది లేదని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. డబ్బు ఆశ చూపించి మతమార్పిడులకు పాల్పడే వారికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో, రాష్ట్రం జరుగుతున్న మతమార్పిడులపై ప్రభుత్వం ఒక కమిటీ వేసి సమగ్ర విచారణ జరపాలని విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రలోభాలకు గురిచేసి మతాలను మార్చే ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సాయిరెడ్డి తాజా ట్వీట్‌పై రాజకీయవర్గాల్లో చర్చకు తెర తీసింది. ఏదో ఒక పార్టీలో చేరే ఉద్దేశ్యంతోనే మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది.



# పొర్లుకట్ట వాసుల కోరిక నెరవేర్చిన పురపాలక శాఖ మంత్రి నారాయణ

నెల్లూరు, డిసెంబరు 7 ప్రభాతవార్త-వైద్యం: 48వ డివిజన్ ప్రజల చిరకాల కోరికను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నెరవేర్చారు. డివిజన్లో పర్యటించినప్పుడు స్థానిక ప్రజలు 40 ఏళ్లుగా ప్రహరిగోడ, డ్రైన్ సమస్యగా ఉందని మంత్రి నారాయణ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి నారాయణ ప్రహరి గోడతో పాటు, డ్రైన్ నిర్మాణం చేపడతామని శనివారం హామీ ఇచ్చారు. 24 గంటలు తిరక్కముందే నిధులు మంజూరు చేసి ఆదివారం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులను శరవేగంగా చేపట్టాలని నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు మంత్రి సూచించారు. తమ చిరకాల కోరిక నెరవేరబోతుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్లు తహసీన్, రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, స్థానిక టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు పాల్గొన్నారు.

# నాలుగో తరగతి ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయాలి

**- ఎపి ఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్**

విజయవాడ, డిసెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లోని నాలుగో తరగతి ఉద్యోగుల ఖాళీలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని.. వారిపై పనిభారం తగ్గించాలని ఏపీ ఎన్జీవో అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నగరంలోని గాంధీనగర్ ఏపీ ఎన్టీవో హోమ్‌లో జరిగింది. కార్యక్రమానికి ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎన్జీవో అసోసియేషన్ ఎప్పుడూ ముందుంటూ చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు. వారికి న్యాయంగా దక్కాల్సిన పదోన్నతులు, వేతన సవరణలపైనా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.ఎస్.సాయిరాం, అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్ తదితరులు ప్రసంగించారు. ఇక ఆల్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడుగా వి.ఎస్.సాయిరాం (ఎన్‌టిఆర్), అధ్యక్షుడుగా ఎన్.చంద్రశేఖర్ (విశాఖ), సహాధ్యకుడుగా వి.శ్రీనివాసరావు (విజయనగరం), ఉపాధ్యక్షులుగా సిహెచ్.వీర వెంకయ్య (ఏలూరు), జి.శ్రీనివాసరావు (అనకాపల్లి), జి.నాగేశ్వరరావు (నెల్లూరు), కె.బాబూరావు (మన్యం), కార్యనిర్వాహక కార్యదర్శిగా పి.బాలరాజు (కృష్ణా), ప్రచార కార్యదర్శిగా జి.గౌరి నాయుడు (పార్వతీపురం), సంయుక్త కార్యదర్సులుగా కె.శ్రీనివాసరావు (గుంటూరు), ఎం.బాలస్వామి (కర్నూలు) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డిఎస్ఎన్ రెడ్డి ప్రకటించారు సహాయ ఎన్నికల అధికారిగా డి.రమేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎన్‌జిఓ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జానకి, ఎన్‌టిఆర్ జిల్లా సహాధ్యక్షులు వివి ప్రసాద్, కోశాధికారి బి.సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు జి.రామకృష్ణ, వివిధ జిల్లాల నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# రామగుండం థర్మల్ మూసివేత

హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త: దాదాపు ఐదు దశాబ్దాలుగా తెలంగాణకు సేవలందించిన రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ మూసివేశారు. రాష్ట్రంలోని 62.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రామగుండం థర్మల్ స్టేషన్‌ను అధికారులు పూర్తిగా మూసివేశారు. 1971 అక్టోబర్‌లో యుఎస్ఎఐడి సహకారంతో స్థాపించిన తొలి థర్మల్ స్టేషన్‌గా రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌గా చరిత్రలో నిలిచిపోయింది. ఈ ప్లాంట్ మొత్తం 18743.4 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసింది. రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసిన ఈ ప్లాంట్ జీవితకాలం ముగిసిందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కరువు ప్రభావిత జిల్లాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ఈ యూనిట్ నుంచి విద్యుత్ సరఫరా చేసేవారు. నాలుగు దశాబ్దాలకు పైగా నిరంతరాయంగా సేవలు అందించిన ఈ థర్మల్ స్టేషన్ తాజాగా మూతపడటంతో చారిత్రక ఘట్టంగా నిలిచింది.

# స్క్రబ్ టైఫస్ కలకలం కృష్ణా జిల్లాలో ఒకరు మృతి

**● 6,678 మంది అనుమానిత కేసులకు పరీక్షలు... 1317మందికి పాజిటివ్**

**● అంటువ్యాధి కాదు, అప్రమత్తంగా ఉంటే చాలు: వైద్యులు**

విజయవాడ, డిసెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ మహమ్మారి కలకలం రేపుతోంది. ఈ వ్యాధి శోకి ఏడుగురు మరణించినట్లు సమాచారం. ఇది అంటువ్యాధి కాదని, సకాలంలో గమనిస్తే సాధారణ వైద్యంతో నయమవుతుందని వైద్యు లు అంటున్నారు. ఈ స్క్రబ్ టైఫస్ వ్యాధిని కలిగించే కీటకం ఎక్కువగా గ్రామీణ పరిసర ప్రాంతాల్లో ఉంటుంది. ఇది కుట్టిన ప్రాంతంలో చిన్న మచ్చలాగా ఏర్పడి దురద పెడుతుంది. ఆ తర్వాత జ్వరం వస్తుంది. ఈ లక్షణాలను గుర్తించి వెంటనే చికిత్స తీసుకుంటే నయం అవుతుంది. ఇది ప్రాణాంతకమైనది కాదు. మా దగ్గర ఈ వ్యాధికి సంబంధించిన పరీక్షలు అన్నీ చేసి చికిత్స అందిస్తున్నాం. ఇది నల్లిని పోలిన చిన్న కీటకమే స్క్రబ్ టైఫస్ రికెట్సియా కుటుంబానికి చెందిన ఓరియంటియా సుట్సుగ ముషి అనే బ్యాక్టీరియా వల్ల స్క్రబ్ టైఫస్ అనే కీటకం వస్తుంది.

గత 15 రోజుల్లో శ్రీసత్యసాయి జిల్లాలో ఆరు కేసులు బయటపడ్డాయి. దీని బారిన పడి మృత్యువు ఒడిలోకి చేరినవారు ఎంతోమంది ఉన్నారు. స్క్రబ్ టైఫస్ కీటకాల తాకిడి ఆగస్టు నుంచి ఫిబ్రవరి మధ్య ఎక్కువగా ఉంటుంది. ఈ కాలంలో ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఉన్నం దున అందరూ అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మనుషుల నుంచి మనుషులకు ఈ ఇన్ఫెక్షన్ సోకకపోయినా, కీటకం కాటుకు గురైన వ్యక్తి అస్వస్థతకు గురవు తారు. అందుకే తగిన జాగ్రత్తలు తప్పనిసరి అని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. తడి నేలలు, పొలాలు, తోటలు, పొదలు, పశువుల పాకలు, వ్యర్థాలు పోగుచేసే ప్రాంతాల్లో పని చేసే వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలి. పూర్తి చేతులు ఉన్న చొక్కా, ప్యాంట్లు, కాలికి సాక్సులు, బూట్లు తప్పనిసరిగా ధరించాలి. ఇళ్లలో పాత మంచాలు, పరుపులు, దిండ్లలోకి ఈ కీటకాలు చొరబడే అవకాశం ఉన్నందున వాటిని ఎప్పటికప్పుడూ మార్చాలి. లేదంటే శుభ్రం చేసిన తర్వాతే వాడితే మంచిది. పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపే ప్రమాదం ఉన్నందున, కాళ్లు, చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేయాలి. వారి పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరుబయట ఆటలాడే సమయంలోను కూడా అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ తీవ్రత జనవరి 1 నుంచి నవంబర్ 26 వరకు 6,678 మంది అనుమానిత కేసులకు పరీక్షలు చేశారు. వీరిలో 1,317 మందిని పాజిటివ్ కేసులుగా గుర్తించారు. తాజాగా కృష్ణా జిల్లాలో ఓ వ్యక్తి మరణించాడు. రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ జ్వరాల కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇక కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం ముదునూరు గ్రామానికి చెందిన బుట్టి శివశంకర్ రాజు జ్వరం, వాంతులు రావటంతో మచిలీపట్నం, విజయవాడలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్య చికిత్సలు చేయించుకున్నారు. అప్పటికి ఆరోగ్య పరిస్థితి నిలకడగా లేకపోవడంతో అక్కడ నుంచి విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని వెళ్లారు. ఆ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు తీసుకుంటూ ఈ నెల నాలుగో తేదీన మృతి చెందారు. అయితే హెచ్ఐపి పోర్టల్‌లో శివశంకర్ రాజు స్క్రబ్ టైఫస్ వ్యాధి ఉన్నట్లు శనివారం నమోదు చేశారు. కానీ ఇతను కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతూ మృతి చెందినట్లు కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి పి.యుగంధర్ తెలిపారు.



# నేటి విజయ వీచిక... భవిష్యత్తుకు కరదీపిక

విజయవాడ, డిసెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: చరిత్ర గతానికి అద్దం.. వర్తమానానికి పాఠం! మనం ఎంత చేసినా.. మరింత అభివృద్ధికి ఎప్పుడూ చోటు ఉంటూనే ఉంటుందని.. అందుకే దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల నిర్వహణలో ఎదురైన సవాళ్లు, వాటిని వినూత్నంగా ఎదుర్కొంటూ విజయ తీరాలకు చేరిన తీరు, సూచనల సమాహారంతో విజయ వీచిక పేరుతో డాక్యుమెంటును రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్షీ ్మశ అన్నారు. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఈవో వీకే శీనా నాయక్‌తో కలిసి కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి వీసీ హాల్‌లో విజయ వీచిక.. అభ్యాస దీపిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్షీ ్మశ మాట్లాడుతూ... శాఖల మధ్య పటిష్ట సమన్వయం, 36 ప్రత్యేక సెక్టార్లు, సాంకేతికతతో అనుసంధానం, గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ లేకుండా దసరా ఉత్సవాలను విజయవంతం చేయగలిగామని.. ముఖ్యమంత్రి ప్రశంసలు అందుకున్నామని పేర్కొన్నారు. ఈ అనుభవం భవిష్యత్తు ఉత్సవాలకు రిఫరెన్స్‌గా ఉండాలనే ఉద్దేశంతోనే సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో విజయ వీచిక పేరుతో పుస్తకాన్ని వెలువరించినట్లు కలెక్టర్ లక్షీ ్మశ వివరించారు. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ.. విజయ వీచిక పుస్తకం భవిష్యత్తులో జరిగే ఉత్సవాలకు భద్రతతో పాటు వివిధ ఏర్పాట్లకు సంబంధించి సమగ్ర ప్రణాళికల రూపకల్పనకు ఉపయోగపడుతుందన్నారు.శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో వీకే శీనా నాయక్ మాట్లాడుతూ... భవిష్యత్తు ఉత్సవాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ఈ విజయ వీచిక పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ఏవీ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ డీసీ డా. జె.సుమన్, కలిమిశ్రీ గ్రాఫిక్స్ అధినేత, మల్లెతీగ కలిమిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో జాప్యం

**టెక్నికల్ ఎవిడెన్స్ ఉన్నా పట్టుకోవడంలో ఆలస్యం?**

**కాజులూరు సర్కిల్ పోలీసులపై ఆరోపణలు**

ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, డిసెంబరు 7 (ప్రభాతవార్త): దర్జాగా ఇంట్లోకి దొంగలు జొరబడి విలువైన వస్తువులు చోరీ చేసి వెళ్ళిపోయారు. రోజులు గడుస్తున్నా సరే పోలీసులు కేసును దర్యాప్తు చేయడంలో జాప్యం చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం పెద్ద వీధిలో ఉన్న నేతి భగవాన్ ఇంట్లో గత నెల 29న శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గేటు తాళం పగలగొట్టి ఇంటి లోపలి ప్రవేశించి ల్యాప్ టాప్, హుండాయ్ వెన్యూ ఏపీ 39 కేబి 3736 నెంబర్ గల నీలి రంగు కారును దొంగిలించుకు పోయారు.

నాడు అందిన ఫిర్యాదు మేరకు దొంగిలించుకు పోయినట్లు వచ్చిన ఫిర్యాదు పై గొల్లపాలెం పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 144/2025 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అందులో భాగంగా రూరల్ సీఐ చైతన్య కృష్ణ పర్యవేక్షణలో క్లూ టీం సీఐ పి.శ్రీనివాస్ బృందం నేర స్థలాన్ని సందర్శించి ఆధారాలను సేకరించి దర్యాప్తు ముమ్మరం



చేస్తున్నట్లుగా ఎస్సై మోహన్ కుమార్ అప్పట్లో తెలిపారు. కాగా రోజులు గడుస్తున్నా నేటికీ ఎలాంటి చర్యలు పోలీసులు చేపట్టినట్లు లేదని ఆరోపణలు ఉన్నాయి. టెక్నికల్‌గా లాప్‌టాప్ కూడా దొంగల చేతిలో ఉన్నా... లొకేషన్ లేదా ఇతరత్రా పద్ధతుల ద్వారా చోరీ సొత్తును కనుగొనడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని అంటున్నారు. పైగా కారు కూడా చోరికి గురికాబడింది. ఇన్ని టెక్నికల్ ఎవిడెన్స్ ఉన్నా సరే... పోలీసులు కేసు దర్యాప్తు జాప్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

# కురబల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**● శ్రీకనకదాస జయంతి వేడుకల్లో రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి సవిత**



వి.కోట, డిసెంబరు 7 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న కురబ కులస్తుల సంక్షేమానికి సిఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. ఆదివారం వి.కోటలో కురబ కులస్తుల ఆరాధ్యదైవం శ్రీ కనకదాస జయంతి కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన త ండ్రి కాలం నుంచి నేటి వరకు సుమారు పద్నాలుగు మంత్రి పదవులను తెదేపా ప్రభుత్వం కురబలకు అంది ంచడం గర్వకారణమన్నారు. ప్రతి కురబ కులస్తులు విద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మెరుగైన స్థానాలకు చేరుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కురబ కులస్తులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిసిల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కురబకులస్తులు నమ్మకానికి ప్రతీక అని కురబలు తెదేపా అభ్యున్నతికి దోహదపడుతున్నారన్నారు. కురబలకు రాష్ట్రస్థాయి డైరెక్టర పదవి సైతం నియోజకవర్గంలో కేటాయించామన్నారు. కర్ణాటక మాజీ మంత్రి వర్తూర్ ప్రకాష్ మాట్లాడుతూ కురబలు ఐకమత్యంతో ముందుకుసాగాలని సూచించారు. అనంతరం కురబకులస్తులు సంప్రదాయ రీతిలో తలలపైటెంకాయలు పగలగొట్టుకునే కార్యక్రమం చేపట్టారు. మహిళలు ఈసందర్భంగా వి.కోటలో పెద్ద ఎత్తున పాల కలశాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కురబ సంఘ అధ్యక్షుడు ఎంసి కృష్ణప్ప, ప్రధాన కార్యదర్శి అమర్ గౌడ్, నేతలు రామచంద్రనాయుడు, రంగనాథ్, రాంబాబు, ఈశ్వర్‌గౌడ్, ధీరజ్, పెద్ద ఎత్తున కురబ సంఘ నేతలు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# భగవద్గీత కంఠస్థ పోటీలు


తిరుపతి, డిసెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో భగవద్గీత కంఠస్థ పోటీలు ఆదివారం ఉదయం నుండి జరిగాయి. టిటిడి విద్యాసంస్థలతోపాటు తిరుపతిలోని విద్యాసంస్థల విద్యార్థినీవిద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భగవద్గీత 14వ అధ్యాయం 6నుండి 9వ తరగతి విద్యార్థులకు, 10వ తరగతి విద్యార్థులకు 16వ అధ్యాయం దైవాసురసంపద్విభాగయోగంపై పోటీలు చేపట్టారు. 18-45 ఏళ్ల వారికి నిత్యజీవితంలో భగవద్గీత భావ విశ్లేషణ అంశంపై పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సనాతన హిందూ ధర్మంపై మరింతగా చైతన్యం కలిగించుకునేలా దోహదపడింది.



8-12P g7exHMNWJQE.qxd:8-12P g7exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1



# ప్రముఖ కవి గంటేడ గౌరునాయుడుకు తాపీ ధర్మారావు పురస్కారం



విజయవాడ, డిసెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రముఖ కవి గంటేడ గౌరునాయుడుకు తాపీ ధర్మారావు నాయుడు పురస్కారం లభించింది. బండికల్లు వెంకటేశ్వర్లు ఫౌండేషన్ 9వ వార్షికోత్సవం గుంటూరు బ్రాడీపేటలోని కొరటాల సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. ప్రముఖ కవి పుప్పాల శ్రీరామ్ సభకు అధ్యక్షత వహించారు. ఫౌండేషన్ అధ్యక్షులు బండికల్లు జమదగ్ని, ప్రముఖ రచయిత తాపీ ధర్మారావు నాయుడు పేరిట ఏర్పాటు చేసిన స్మారక పురస్కారాన్ని ప్రముఖ కవి గంటేడ గౌరునాయుడుకు అందజేశారు. తాపీ ధర్మారావు సాహిత్య ప్రతిభను సాహితీవేత్త భూసురపల్లి వెంకటేశ్వర్లు వివరించారు. పురస్కార గ్రహీత గంటేడ గౌరునాయుడు సాహిత్య ప్రస్థానాన్ని సాహితీ వేత్త ఎస్.ఎమ్. సుభానీ సభకు తెలియజేశారు. ఇటీవల నిర్వహించిన కథల పోటీల్లో బహుమతి పొందిన కథలను విశిష్ట అతిథి శిరంశెట్టి కాంతారావు విశ్లేషించారు. ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన మల్లెతీగ పత్రిక సంపాదకులు కలిమిశ్రీ, విశాఖ సంస్కృతి పత్రిక సంపాదకులు శిరేల సన్యాసి రావు ఫౌండేషన్ సేవలను కొనియాడారు. అనంతరం కథల పోటీ విజేతలు నందిరాజు పద్మలతా జయరాం, వాడపల్లి పూర్ణ కామేశ్వరి, కైకాల సుమలతలను నగదు పురస్కారాలతో జమదగ్ని కుటుంబ సభ్యులు సత్కరించారు. వివిధ రంగాలలో సేవలందించిన వడ్రాణం హరిబాబు, డాక్టర్ గాజుల రామకృష్ణ, డాక్టర్ నెల్లూరి బ్రహ్మయ్య, నారదాసు శ్రీహరిరావు, బండ్లమూడి గాంధీ, బిళ్ళా అశోక్, మిరియాల గోపీ కుమార్, రామరాజు లక్ష్మీ శ్రీనివాస్, మేడిశెట్టి సుభద్రా కృష్ణ, ఉప్పు వెంకట రత్తయ్యలను స్ఫూర్తి పురస్కారాలతో సత్కరించారు. సభా ప్రారంభంలో నిర్వహించిన సంగీత విభావరి ఆహూతులను అలరించింది. నగరానికి చెందిన కవులూ, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శి, ధర్మ స్థాపనకు దిక్సూచి

- ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్
- ఉడిపి పుట్టిగే మఠంలో పవన్ కల్యాణ్‌కు 'అభినవ కృష్ణ దేవరాయ' బిరుదు
- పీఠాధిపతి సుగుణేంద్ర స్వామీజీ చేతుల మీదుగా సత్కారం
- ఐన్‌స్టీన్ నుంచి ఓపెన్‌హైమర్ వరకు ఎందరో ప్రపంచ మేధావుల ఆలోచనలను గీత శతాబ్దాలుగా ప్రభావితం చేస్తోంది
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే 21 స్థానాల్లో పోటీ చేశానన్న పవన్ వ్యాఖ్య

విజయవాడ, డిసెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కన్నడ నాట ఆయనకు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉడిపిలో ఆయనకు అభినవ కృష్ణ దేవరాయ అనే బిరుదును ప్రదానం చేశారు. కర్ణాటకలోని ఉడిపి పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్ గీతోత్సవ కార్యక్రమంలో మఠాధిపతి సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఈ బిరుదును పవన్ కల్యాణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, భగవద్గీత ప్రాముఖ్యత, ధర్మం, తన రాజకీయ ప్రయాణం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి తాను ఉప ముఖ్యమంత్రిగానో, ప్రజాసేవకుడిగానో రాలేదని, ధర్మాన్ని అన్వేషించే ఒక వినయపూర్వక సాధకుడిగా మాత్రమే వచ్చానని పవన్ స్పష్టం చేశారు. సరైన పాలన, సేవ, బాధ్యతలతో కూడిన ప్రతి చర్యే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు తాను కూడా అర్జునుడిలాంటి సందిగ్ధతను ఎదుర్కొన్నానని గుర్తుచేసుకున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే రాష్ట్ర సమగ్ర శ్రేయస్సే ముఖ్యమని, ధర్మాన్ని అనుసరించే కేవలం 21 స్థానాలకే పరిమితమయ్యానని వివరించారు. భగవద్గీత అనేది కేవలం ఒకసారి చదివి, ఎర్ర వస్త్రంలో చుట్టి పూజాగదిలో పెట్టే గ్రంథం కాదని పవన్ అన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి నిర్ణయంలో, ప్రతి గందరగోళంలో, ప్రతి అంతర్గత పోరాటంలో గీత మనతోనే నడుస్తుందని, మన కురుక్షేత్రాల్లో స్థిరమైన తోడుగా నిలుస్తుందని తెలిపారు. నేటి తరం యువత నిరంతరం సమాచార వెల్లువ, కెరీర్ ఒత్తిడి, గుర్తింపు సంక్షోభం, వైఫల్య భయాలు వంటి ఆధునిక కురుక్షేత్రాలను ఎదుర్కొంటోందని, వారికి అత్యంత అవసరమైన మానసిక బలం, భావోద్వేగ నిలకడను గీత అందిస్తుందని అభిప్రాయపడ్డారు. మన కర్మభూమి ఎన్నో దండయాత్రలను తట్టుకుని నిలబడింది ఆయుధాలు లేదా సంపదతో కాదని, ధర్మాన్ని సజీవంగా ఉంచిన గ్రంథాలు, సంప్రదాయాలు, సాధువులు, పవిత్ర సంస్థల వల్లేనని పవన్ ఉద్ఘాటించారు.

ఐన్‌స్టీన్ నుంచి ఓపెన్‌హైమర్ వరకు ఎందరో ప్రపంచ మేధావుల ఆలోచనలను గీత శతాబ్దాలుగా ప్రభావితం చేస్తోందని గుర్తు చేశారు. ఉడిపి వంటి పుణ్యక్షేత్రాల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు సమావేశమైనప్పుడు వసుధైక కుటుంబం అనే ప్రాచీన భారతీయ దార్శనికతకు జీవం పోస్తారని, ఇదే నేడు ప్రపంచానికి భారత్ అందిస్తున్న సందేశమని వివరించారు. జగద్గురు మధ్వాచార్యుల శాశ్వత వారసత్వం ద్వారా మన ఆధ్యాత్మిక సంపదను కాపాడిన వారిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షి గా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారు. బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు.



భవానీ దీక్ష విరమణల ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇఓ

## త్వరితంగా భవానీ దీక్షల ఏర్పాట్లు

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 7 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 11 నుండి 15 వరకు జరగబోయే శ్రీ భవానీ దీక్షల విరమణల కోసం త్వరితంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇఓ వికె శీనానాయక్ ఆదేశా లిచ్చారు. ఈ సందర్భంగా ఇఓ ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇరుముడి పాయింట్లు, క్యూలయిను, కేశఖండన శాల, తదితర ఏర్పాట్లను పరిశీలించిన తరువాత పలు సూచనలు చేశారు.



## ఫార్మా, ఐటీకి హాబ్‌గా ఎపి

### రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

విజయవాడ, డిసెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: ఫార్మా, ఐటీకి.. హబ్‌గా ఏపీ మారబోతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి కార్యక్రమాల కోఆర్డినేషన్‌కు ఒక వార్ రూమ్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో మాధవ్ పర్యటించారు. అనంతరం మీడియాతో పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాలకు మొదటి రోజున మధ్యప్రదేశ్ సీఎం మోహన్ సింగ్, శివరాజ్‌సింగ్ చౌహాన్‌లను ఆహ్వానించామని తెలిపారు. వాజ్‌పేయి స్మృతివనం నిర్మిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి పాలనకు వాజ్‌పేయి ఒక నిదర్శనంగా ఉంటారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధికి వాజ్‌పేయి ఆద్యుడని వ్యాఖ్యానించారు. ఏపీ పురోగతి చెందడానికి, దేశంలోనే ప్రథమ స్థానానికి రావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని వివరించారు. రాయల సీమను ఒక పవర్ హౌస్‌గా అభివృద్ధి చేయనున్నారని చెప్పుకొచ్చారు. టెలికాం అత్యంత చౌకగా ఉండటానికి కారణం వాజ్‌పేయి అని తెలిపారు. ఈ నెల 11వ తేదీన ధర్మవరంలో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

## డివైడర్ ఢీకొని ఇద్దరు మృతి

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 7 ప్రభాతవార్త:** ఆదివారం స్నేహితులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడుకునేందుకు కారులో బయలుదేరిన నలుగురు యువకులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన శ్రీపతి వెంకటరెడ్డి కుమారుడు అశ్రిత్‌రెడ్డి (22), చెంగిచెర్లకు చెందిన సురేష్ కుమారుడు బాలాజీ మణికంఠ శివసాయిపటేల్ (22), శ్రీకాంత్, రాహుల్ స్నేహితులు. నలుగురు కలిసి కారులో మల్కాజ్‌గిరి నుంచి ఉప్పల్ వైపు క్రికెట్ ఆడేందుకు క్రికెట్ కిట్లతో కలిసి తెల్లవారుజామున వెళుతున్నారు. ఈ క్రమంలో లాలాపేట్ మౌలాలి ఫ్లైఓవర్ వద్దకు చేరుకోగానే పొగమంచు కారణంగా కారు నడుపుతున్న యువకుడికి ఏమి కనిపించలేదు. దీంతో డివైడర్‌ను వేగంగా ఢీకొట్టాడు. కారు నుజ్జునుజ్జు కాగా అశ్రిత్‌రెడ్డి, శివసాయిపటేల్ మృతి చెందారు.

# అర్బన్ ప్రాంతాల సదుపాయాలతో 359 రూర్బన్ పంచాయతీలు!

## రాష్ట్ర ప్రభుత్వం తాజా నిర్ణయం

- క్లస్టర్ విధానం రద్దు... మూడు కేటగిరీలుగా పంచాయతీల విభజన
- రూర్బన్ పంచాయతీల కార్యదర్శులుగా ఎంపిడిఓలు




విజయవాడ, డిసెంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో అర్బన్(పట్టణ) ప్రాంతాల తరహా సదుపాయాలతో 359 రూర్బన్ పంచాయతీలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. పది వేలకు పైగా జనాభా, రూ.కోటి కంటే ఎక్కువ వార్షికాదాయం కలిగిన పంచాయతీలను రూర్బన్‌లుగా మార్చాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. వచ్చే నెలలో దీనికి మార్గదర్శకాలు వెలువడనున్నాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల నిర్వహించిన సమీక్షలో రూర్బన్ పంచాయతీల ఏర్పాటుకు ఆదేశాలిచ్చారు. ఇందులో భాగంగా క్లస్టర్ విధానం రద్దు చేసి ఒక స్పెషల్‌తోపాటు మరో మూడు కేటగిరీలుగా పంచాయతీలను విభజించారు. దీని ప్రకారం స్పెషల్ పంచాయతీలే రూర్బన్‌గా మారనున్నాయి. డిప్యూటీ ఎంపీడీవోలు పలువురిని రూర్బన్ పంచాయతీల్లో కార్యదర్శులుగా నియమించనున్నారు. నిబద్ధత, నిజాయతీ గల 359 మందిని ఎంపిక చేయనున్నారు. పంచాయతీలు అంటే అక్రమ వసూళ్లకు, అడ్డగోలు పనులకు అడ్డాగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రత్యేకించి వార్షిక ఆదాయం ఎక్కువ ఉన్న పంచాయతీల్లో ఇలాంటివి ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. దాంతో డిప్యూటీ ఎంపీడీవోలుగా పనిచేస్తున్న అదేవిధంగా పదోన్నతులను పొందిన వారిలో నుంచి రూర్బన్ పంచాయతీలకు కార్యదర్శులుగా ఎంపిక చేయనున్నారు. రూర్బన్ పంచాయతీలపై పర్యవేక్షణకు ప్రాంతీయ అధికారులను నియమించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. మూడు, నాలుగు ఉమ్మడి జిల్లాలకు ఒక అధికారిని నియమించనున్నారు. జెడ్పీ సీఈవో క్యాడర్ స్థాయి అధికారులను ప్రాంతీయ పర్యవేక్షణాధికారులుగా నియమించే అవకాశం ఉంది. విశాఖ, రాజమహేంద్రవరం, గుంటూరు, అనంతపురంలో ప్రాంతీయ కార్యాలయాలు ఉంటాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు ప్రాంతీయ అధికారులు జవాబుదారీగా సైతం ఉంటారు. ప్రజల సేవలకు రూర్బన్ పంచాయతీల్లో పురపాలికల తరహాలో కొత్తగా నాలుగు విభాగాలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో ప్రజారోగ్య విభాగం ద్వారా శానిటేషన్ పనులకుగాను దాదాపు 1025 మంది కార్మికుల సేవలను వినియోగించనున్నారు. ఇందులో భాగంగా వీరితో ఇళ్ల నుంచి చెత్త సేకరణతో పాటు మురుగు కాలువలను శుభ్రం చేయించనున్నారు. దోమల నియంత్రణకు ఫాగింగ్ నుంచి సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ వరకు ప్రజారోగ్య విభాగానిదే బాధ్యతగా ఉంటుంది ఇంజినీరింగ్ విభాగం ద్వారా ఆర్థిక సంఘం, ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ నిధులతో అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. పాడైన రహదారులకు మరమ్మతులు, కొత్తవి నిర్మాణం ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో పనులను నిర్వహిస్తారు. మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ బాధ్యత కూడా ఇంజినీరింగ్ విభాగానికే ఉంటుంది. గ్రామీణ ప్రణాళికా విభాగం ద్వారా కొత్త నిర్మాణాలకు అనుమతులు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాల నియంత్రణ వంటివి ప్లానింగ్ కార్యదర్శి ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. రూర్బన్ పంచాయతీలకు ప్రత్యేకంగా బృహత్తర ప్రణాళికలు (మాస్టర్ ప్లాన్) రూపొందించనున్నారు. ప్రణాళికాబద్ధంగా పంచాయతీలను అభివృద్ధి చేయాలన్నది ప్రధాన ఉద్దేశం. రెవెన్యూ విభాగం ద్వారా ప్రజల నుంచి ఆస్తి పన్నుల వసూలు, అదే విధంగా కొత్త నిర్మాణాలకు విధిగా పన్నును విధించనున్నారు. పన్నేతర ఆదాయపు వసూళ్లు సక్రమంగా చేపట్టడం, దీంతో పాటు ఆదాయం పెరిగేలా చూడటం ఈ విభాగ ప్రధాన ఉద్దేశం. పన్నుల వసూళ్లలోనూ పారదర్శకత కోసం ఆన్‌లైన్ చెల్లింపులు చేయనున్నారు. స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా జనన, మరణ ధ్రువీకరణ సర్టిఫికెట్లను కూడా జారీ చేయనున్నారు.



## మా పెళ్లి రద్దు చేసుకున్నాం!

### స్మృతిమంథాన, పలాశ్‌మచ్చల్ ఇన్‌స్టాలో వెల్లడి

ముంబయి, డిసెంబరు 7: భారత స్టార్ మహిళాక్రికెటర్ స్మృతి మంధాన వివాహం రద్దయింది. ఆమే ఈ సమాచారం స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్‌స్టోరీలోప్రకటించారు. వివాహ సందర్భంగా జరిగిన ముందస్తు వేడుకల్లో స్మృతి తండ్రి అస్వస్థతకు గురికావడం ఆపై రకరకాల పుకార్లు వ్యాపించడంతో పెళ్లిని తాత్కాలిక వాయిదా వేస్తున్నట్లుప్రకటించారు. మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్‌ముచ్చల్‌తో నవంబరు 23న జరగాల్సిన పెళ్లి అనుకోని కారణాలవల్ల వాయిదాపడింది. అయితే పెళ్లిపూర్తిగా రద్దయిందని తాజాగా ఆదివారం ఆమె తెలిపారు. మరోవైపు ఆమెను వివాహమాడాల్సిన పలాశ్ మచ్చల్‌కూడా తన పెళ్లిరద్దుగురించి ఇన్‌స్టా స్టోరీలో వెల్లడించారు. గత కొన్ని వారాలుగా నా జీవితంచుట్టూ చాలా ఊహాగానాలుసాగాయని, ఇలాంటి సమయంలో మాట్లాడటం ఎంతో అవసరమని, నాగురించి అన్న గోప్యంగా ఉండాలని భావించే వ్యక్తినని కానీ వివాహం రద్దయిందని స్పష్టంచేయాలనుకుంటున్నట్లు ఆమె తెలిపారరు. రెండు కుటుంబాల గోప్యతను గౌరవించి ముందుకు సాగేందుకు స్పేస్ ఇవ్వాలని అభ్యర్థించారు. దేశాన్ని అత్యున్నతస్థాయిలో ఉంచేందుకు ముందుకు సాగు తానన్నారు. భారత్ తరపున మరిన్ని మ్యాచ్‌లు ఆడిట్రోఫీలు గెలుస్తానని తనకు మద్దతిచ్చిన అందరికీ ధన్యవాదాలని స్మృతి తన ఇన్‌స్టా స్టోరీలో చెప్పారు. అలాగే పలాశ్‌కూడా తన జీవితంలో ముందుకువెళ్లాలని నిశ్చయించుకున్నానని, వ్యక్తిగత సంబంధంనుంచి బయటకు వచ్చినట్లు తెలిపారు. ఆధారాలేన్ని వదంతులు సులువుగా నమ్మేవాళ్లనిచూసి తట్టుకోవడంకష్టంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. నాప్రతిష్టకు భంగం కలిగించే తప్పుడు సమాచారం వ్యాప్తిచేసినవారిపై మా లీగల్‌టీమ్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. ఈ కష్టసమయంలో నాపక్షాన నిలిచినవారికి ధన్యవాదాలని పలాశ్ తన స్టోరీలో చెప్పుకొచ్చారు.



# యథేచ్ఛగా కారం కల్తీ

## 200 మిల్లుల్లో తయారీ

### ప్రజల ఆరోగ్యంతో కల్తీరాయుళ్ల చెలగాటం



- నిఘా వర్గాలకు కనిపించని మిల్లుల నిర్వాకం
- కన్నెత్తి చూడని ఆహార నియంత్రణ శాఖ
- తొడిమలు, నాసిరకం కాయలు వినియోగం
- ఆపై హానికరం రంగులు పులిమి వాడకం
- రూ.కోట్లలో పన్నుల ఎగవేస్తున్న వైనం

గుంటూరు మిర్చియార్డు, డిసెంబరు 7 ప్రభాతవార్త: కల్తీకారం తయారీదారులు గుంటూరు బ్రాండ్ ను దెబ్బతీస్తున్నారు. కల్తీకారానికి కేరాఫ్‌గా గుంటూరు మారడం దురదృష్టకరం. మిర్చి యార్డు పరిసరాల్లో నిత్యము 200 మిల్లుల్లో కల్తీకారం తయారవుతున్న నిఘవర్గాలు నిద్రపోవడం వెనుక మామూళ్ల బాగోతం నడుస్తున్నట్లు వినికిడి. ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన గుంటూరు మిర్చి యార్డుకు నిత్యము వేలాది టిక్కీలు, సీజన్లో అయితే లక్షల్లో యార్డుకు దిగుమతి అవుతుంటాయి. అయితే నాణ్యమైన సరుకును వ్యాపారులు కొనుగోలు చేసిన తర్వాత మిగిలిపోయిన తొడిమెలు తాలూకాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి హానికరమైన రంగులను కలిపి కల్తీకారం తయారు చేస్తున్నారు.

ఈ కల్తీకారాన్ని అనేక బ్రాండ్ల పేరు పెట్టి వినియోగదారులకు విక్రయిస్తున్నారు. కల్తీకారం గుంటూరు తో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు రవాణా అవుతుంది. కోట్ల రూపాయల కల్తీకారం లావాదేవీలు జరుగుతున్న విజిలెన్స్, ఆహార నియంత్రణ శాఖ, రెవెన్యూ శాఖ తదితర నిఘా వర్గాలు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం వెనుక ఆమ్యాలు నడుస్తున్నట్లు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. వినియోగదారులు ప్రజల ఆరోగ్యముతో చెలగాటమాడుతున్న కల్తీకారం నిర్వాకం పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. యార్డు పరిసరాల్లో నిత్యం 150 నుంచి 200 మిల్లులలో కల్తీకారం వ్యాపారం జరుగుతుందని ఈ వ్యాపారంలో ఆరు తేరిన ఒక వ్యాపారి మరొకరితో చర్చించటం విశేషం. మేమంతా అధికారులకు నెలవారి మామూళ్ళు సమర్పించుకుంటాం.. మమ్మల్ని ఎవరు ఆపేది .. అంటూ ధీమా వ్యక్తం చేయడం వెనుక ఏ స్థాయిలో కల్తీకారం వ్యాపారం జరుగుతుందో ఊహించవచ్చు. కల్తీకారం మిల్లుల వైపు కన్నెత్తి చూడడానికి కూడా భయపడే విధంగా మాఫియా నడుపుతున్న కల్తీకారం మిల్లుల వ్యవహారంపై ఇంతవరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

కల్తీకారం అడ్డగా గుంటూరులో 95శాతం కల్తీకారం జరుగుతున్న ఫుడ్ సేఫ్టీ విభాగం, విజిలెన్స్ నెల వారి మావుళ్ళతో కల్తీ కారాన్ని అరికట్టలేకపోతున్నారు. తడిచిన మిరపకాయలు, తాలు మిరపకాయలు, ఫంగస్ కాయలు మిర్చి యార్డుకు కర్నూలు, గద్వాల్ నుంచి కొత్త మిరపకాయలు వస్తున్నాయి. వీటిని కొత్త కారం అని చెడిపోయిన ( గర్భాలు పోయిన) మిరపకాయలు, తొడిములు, వరిపొట్టు మిక్సింగ్ చేసి కారం ఆడిస్తున్నారు. ప్రతి కారం మిల్లు యజమానులు ఏజెంట్లు మిల్లులకు తాళాలు వేసి కల్తీకారం అక్రమంగా తయారు చేస్తున్నారు. మిల్లులో ఉన్న గుమస్తాలు హమాలీలు మా యజమాని ఎవరు వచ్చినా తాళం తీయవద్దు అని చెబుతున్నారు. తాలు మిరపకాయలు కారం ఆడిస్తున్నాము అని బహిరంగంగానే పేర్కొంటున్నారు. కొందరు యజమానులపై 2016-17లో కల్తీ కారానికి పాల్పడ్డ యజమానులపై కేసులు నమోదు చేశారు, గుంటూరు, ఖమ్మం, ఎమ్మిగనూరు ప్రాంతాలలో కేసులు నమోదు చేశారు.

### డబ్బుతో అవినీతిని కేసులను మాఫీ చేసుకుంటున్నారు

ఒక యజమాని తినడానికి తిండి లేక వేరే ప్రాంతం నుంచి గుంటూరు నగరానికి వలస వచ్చి ఇక్కడ వెహికల్స్ రిపేర్ (మోటారు సైకిల్స్‌కి గాలి పెట్టడం,పంచర్లు) వేయడం స్టేజి నుంచి కల్తీ కారం కుంభకోణంలో భాగమై ఈరోజు కల్తీకారం అగ్రస్థానంలో ఉన్నాడు. మరికొందరు వేరే వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చి వంట మనిషిగా క్లీనింగ్ గా వచ్చి కల్తీకారం కుంభకోణంలో పాత్రులై తమ వంతు వచ్చిన ఆదాయాన్ని ఆస్తులు రూపంలో పన్నులు కట్టకుండా భారీగా ఆస్తులు చేకూర్చుకున్నారు. ఇది ఐటీరంగ విభాగం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి (డాక్టర్)గా ఉండి కొందరు కారం మిల్లులను లీజుగా తీసుకొని కల్తీ కారం వ్యాపారం నిర్వహిస్తున్నారు. కానీ అధికారులు ఈ కల్తీకారాన్ని నియంత్రించలేకపోతున్నారు. కనీసం రాష్ట్రస్థాయి ఫుడ్ కార్పొరేషన్ అధికారులు దీనిపై దృష్టి సాధించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రభుత్వం దీనిపైన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. 2015 2016 ఒక కేజీ రంపం పొడిని మూడు రూపాయలకు కొని దానిని కల్తీ కారంలో వాడి కేజీ 200కి విక్రయించిన బడా బాబులు. గతంలో కల్తీకారానికి పాల్పడ్డ కొందరు ఇప్పుడు విచ్చలవిడిగా కల్తీకారం తయారుకు పాల్పడుతున్నారు.

అధికార యంత్రాంగానికి నెల మామూలు అవసరమైనంత కోట్లల్లో ఇవ్వడానికైనా సిద్ధం అంటున్న కల్తీ కారం కేటుగాళ్లు 2016 -2017 నుంచి ఇప్పటివరకు, విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ విభాగం వారు ఇంత దారుణంగా కల్తీకారం జరుగుతున్న చూసిచూనట్టు పోతున్నారు. కల్తీ కాలం వల్ల క్యాన్సర్ పేగు పూత అరుదుగా వస్తున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఫుడ్ సేఫ్టీ విభాగంకల్తీ కారం పై వారు తగు చర్యలు వెంటనే తీసుకోవాలని ప్రజల వాపోతున్నారు. కల్తీ కారం మిల్లులయజమానులపై ఐటి దాడులు తక్షణమే జరిపించాలని మరి కొందరు అభిప్రాయ పడుతున్నారు. ఇంత దారుణం చేస్తున్నా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడంపై ప్రజల నుంచి ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి.

8-12pg10.qxdo/p:8-12pg10.qxd 1/1/02 6:41 AM Page 1



## టైటిల్ పోరుకు హైదరాబాద్




**న్యూఢిల్లీ:** క్వాలిఫయర్ 1లో చెన్నై సూపర్ వారియర్స్‌ను 4-2 తేడాతో ఓడించి హైదరాబాద్ రాయల్స్ అద్భుతమైన పునరాగమనం చేసింది. ముంబై స్మాషర్స్ ఎలిమినేటర్‌లో లక్నో లియోపార్డ్స్‌ను ఓడించి, క్వాలిఫయర్ చెన్నైని ఓడించి 2025 ఇండియన్ పికిల్‌బాల్ లీగ్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకుంది. గ్రాండ్ ర్యాలీలు 25 వరకు ఆడగా, ముంబై స్మాషర్స్ తొలి మ్యాచ్‌లో 25-24 తేడాతో క్యాపిటల్ వారియర్స్ గుర్గావ్‌ను ఓడించింది. ఆపై బెంగళూరు బ్లాస్టర్స్‌పై 25-22 తేడాతో సునాయాసంగా విజయం సాధించి ప్లేఆఫ్స్‌లో తమ స్థానాన్ని పదిలం చేసుకుంది. ప్లేస్‌మెంట్ ర్యాలీలో బెంగళూరు 25-21 తేడాతో గుర్గావ్‌ను ఓడించి ఐదవ స్థానంలో నిలిచింది. క్వాలిఫైయర్ 1లో, గ్రాండ్ ఫినాలేకు నేరుగా టికెట్ కోసం చెన్నై సూపర్ వారియర్స్ హైదరాబాద్ రాయల్స్‌తో తలపడింది. పురుషుల సింగిల్స్‌ను 15-11తో గెలుచుకుని, ఆపై హర్ష్ మెహతాతో జతకట్టి 2-0 ఆధిక్యంలో నిలిచి, అదే స్కోరును పునరావృతం చేస్తూ, మిచ్ హార్గ్రీవ్స్ చెన్నైకి ఆదర్శవంతమైన ఆరంభాన్ని అందించాడు. ఇక మహిళల సింగిల్స్‌లో రూస్ వాన్ రీక్ ‌ు మేగాన్ ఫడ్జ్ అజేయంగా నిలిచింది. కిచెన్ లైన్‌ను ఆధిపత్యం చేసి 15-13 తేడాతో ఓటమిని అందించింది. వాన్ రీక్ లీగ్‌లో ఏకైక సింగిల్స్ ఓటమి. హైదరాబాద్ ఆ జోరును మహిళల డబుల్స్‌లోకి తీసుకెళ్లింది. అక్కడ ఫడ్జ్, శ్రేయ చక్రవర్తి చెన్నై జోడీ చివరి ప్రయత్నంగా 15-13తో గెలిచి టైను సమం చేశారు. గ్రాండ్ ర్యాలీలో హైదరాబాద్ జట్టు 21-17 తేడాతో చెన్నై ఆధిక్యాన్ని తారుమారు చేసి ఫైనల్‌కు చేరుకుంది.

## బహ్రెయిన్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో..
## రివాన్ టాప్ 10 ప్రదర్శన



**న్యూఢిల్లీ:** బహ్రెయిన్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో ముగిసిన అత్యంత పోటీతత్వ రోటాక్స్ మాక్స్ ఛాలెంజ్ గ్రాండ్ ఫైనల్స్‌లో భారతదేశానికి చెందిన రివాన్ దేవ్ ప్రీతమ్ రెండు టాప్10 ప్రదర్శనలను అందించాడు. ఇటీవలే హ్యాట్రిక్ జాతీయ ఛాంపియన్‌షిప్ టైటిళ్లను పూర్తి చేసిన చెన్నైకి చెందిన 12 ఏళ్ల రివాన్, ప్రీఫైనల్‌లో ఘనమైన డ్రైవ్‌తో ముందుకు వచ్చి పి12 నుండి ప్రారంభించిన తర్వాత ఆరవ స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో, 72 మంది డ్రైవర్లతో కూడిన రేసులో రివాన్ తొమ్మిదవ స్థానంలో నిలిచాడు. ఈ ప్రక్రియలో, రివాన్ తన ప్రతిభను మాత్రమే కాకుండా, మిడ్‌గ్రిడ్ స్థానాల నుండి ప్రారంభించిన తర్వాత మైదానంలో పోరాడాలనే తన దృఢ సంకల్పాన్ని కూడా ప్రదర్శించాడు. మరో రెండు భారతీయ ఎంట్రీలు, సీనియర్ విభాగంలో బెంగళూరుకు చెందిన ఇషాన్ మాదేష్, జూనియర్ విభాగంలో చెన్నైకి చెందిన ఎషాంత్ వెంగటేసన్ ముందుకు వచ్చినప్పటికీ ఇద్దరూ ఫైనల్స్‌కు అర్హత సాధించలేదు. కాగా రోటాక్స్ మాక్స్ ఛాలెంజ్ గ్రాండ్ ఫైనల్స్ ప్రపంచ కార్టింగ్ పోటీలో అత్యంత ఉత్తమమైనదిగా గుర్తింపు పొందింది. బహ్రెయిన్ ఈవెంట్ కోసం, 60 దేశాల నుండి 394 మంది డ్రైవర్లు అర్హత సాధించారు. గత నెలలో ముగిసిన నేషనల్ కార్టింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో తమ తమ విభాగాలలో ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న తర్వాత మూడు భారతీయ ఎంట్రీలు ఇషాన్ మాదేష్, ఎషాంత్ వెంగటేశన్, రివాన్ దేవ్ ప్రీతం గ్రాండ్ ఫైనల్స్‌కు అర్హత సాధించారు.

## గౌహతి మాస్టర్స్..
## ఛాంపియన్‌గా సంస్కర్

**న్యూఢిల్లీ:** గౌహతి మాస్టర్స్ 2025, పురుషుల సింగిల్స్ ఛాంపియన్‌గా సంస్కర్ సరస్వత్ నిలిచాడు. ఇదే సమయంలో మహిళల విభాగంలో తన్వీ శర్మ ఓడిపోయింది. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌ను గెలుచుకుని సంస్కార్ తన తొలి వరల్డ్ టూర్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచ ర్యాంక్‌లో 384వ స్థానంలో ఉన్న సరస్వత్ 21-11, 17-21, 21-13తో కఠినమైన మూడు గేమ్‌ల ఫైనల్‌లో అనుభవజ్ఞుడైన మిథున్ మజునాథ్‌ను ఓడించాడు.




ఆట అంతటా తన ఆధిక్యాన్ని కోల్పోకుండా తన సీనియర్ స్వదేశీయుడిపై ఆధిపత్యం చెలాయించి మొదటి గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. రెండో గేమ్‌లో 8-2 ఆధిక్యంలో ఉన్న తర్వాత వరుస గేమ్ విజయం సాధించాడు. కాగా టీనేజర్ తన్వి శర్మ, మరోసారి టైటిల్‌కు ఒక విజయం దూరంలో నిలిచింది. మహిళల సింగిల్స్ ఫైనల్లో ఆమె తన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయింది. చైనీస్ తైపీకి చెందిన తుంగ్ సియోటాంగ్ చేతిలో రెండు గేమ్‌లను కోల్పోయి, రన్నరప్‌గా నిలిచింది. 2024 ఒడిశా మాస్టర్స్ సూపర్ 100, 2025 యుఎస్ ఓపెన్ సూపర్ 300 తర్వాత ప్రస్తుత జూనియర్ ప్రపంచ ఫైనలిస్ట్‌కు ఇది మూడవ రన్నరప్ స్థానం. మరోవైపు యువ పురుషుల డబుల్స్ జోడీ పృథ్వీ రాయ్-సాయి ప్రతీక్ కూడా మలేషియా జంట తాయ్ / కాంగ్ చేతిలో 13-21, 18-21 తేడాతో ఓడిపోయి రన్నరప్‌గా నిలిచారు.




## మినీ వేలంలో ముగ్గురు స్టార్స్‌పైనే ఫోకస్

### భారీ బిడ్లకు ఫ్రాంచైజీలు సిద్ధం

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2026 మినీ వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరగనుంది. ఇది మినీ వేలం కావడంతో ఒకే రోజులో ముగుస్తుంది. అయితే ఈసారి ముగ్గురు స్టార్ ఆటగాళ్ల కోసం ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్లకు సిద్ధమవుతున్నాయి. మినీ వేలం కోసం 1,355 మంది ఆటగాళ్లు నమోదు చేసుకోగా, మొత్తం 77 స్లాట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 31 విదేశీ ఆటగాళ్లకు అందుబాటులో ఉన్నాయి. ఐపీఎల్ మినీ వేలంలో అత్యధిక బేస్ ధర రూ. 2 కోట్లు కాగా ఈ విభాగంలో 45 మంది ప్లేయర్లు నమోదు చేసుకున్నారు. అయితే వీరిలో ఇద్దరు భారతీయ ఆటగాళ్లు, ఒక విదేశీ ప్లేయర్ ఉన్నారు. ఆ ఆటగాళ్లు ఎవరంటే ఆల్ రౌండర్ వెంకటేష్ అయ్యర్, స్పిన్నర్ రవి బిష్ణోయ్ మరియు ఆస్ట్రేలియా ప్లేయర్ కామెరాన్ గ్రీన్. గత సీజన్‌లో వెంకటేష్ అయ్యర్ అత్యంత ఖరీదైన ప్లేయర్లలో మూడవ స్థానంలో ఉన్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు అతన్ని రూ.24 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఐపీఎల్ 2025లో అయ్యర్ ప్రదర్శన సాధారణంగా ఉండటంతో ఈసారి వేలానికి ముందే అతన్ని రిలీజ్ చేసింది. దీంతో ఇప్పుడు చాలా జట్లు వెంకటేష్‌ను దక్కించుకోవడానికి ఆసక్తి చూపుతున్నాయి. ముఖ్యంగా కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య అయ్యర్ కోసం పోటీ తీవ్రంగా ఉండబోతుంది. రవి బిష్ణోయ్ ఐపీఎల్ 2022 నుంచి లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడుతూ వచ్చాడు. కానీ 2025 ఐపీఎల్‌లో అతని ప్రదర్శన అంచనాలను అందుకోకపోవడంతో రిలీజ్ చేసింది. ఇప్పటివరకు అతను మొత్తం 77 మ్యాచ్‌లు ఆడి 72 వికెట్లు తీసిన యంగ్ లెగ్ స్పిన్నర్. ఇప్పుడు వేలంలో అన్ని జట్లలోనూ రవిపై ఆసక్తి ఉంది. కానీ ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్ అతన్ని తప్పకుండా దక్కించుకోవాలని చూస్తోంది. చెన్నైకి మంచి భారత స్పెషలిస్ట్ లెగ్ స్పిన్నర్ అవసరం ఉంది. కాబట్టి రవి బిష్ణోయ్‌ను తమ జట్టులో చేర్చుకోవాలని సీఎస్‌కే బలంగా ప్రయత్నం చేస్తుందని తెలుస్తోంది. ఆస్ట్రేలియాకు చెందిన విధ్వంసక ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ కూడా మినీ వేలంలోకి రానున్నాడు. ఐపీఎల్ 2024లో ఈ ఆటగాడిని ఆర్సీబీ ముంబై ఇండియన్స్ నుండి రూ.17.5 కోట్లకు ట్రేడ్ చేసుకుంది. గత సీజన్‌లో అతను గాయం కారణంగా ఆడలేకపోయాడు, కానీ ఈసారి తిరిగి వస్తున్నాడు. గ్రీన్ ఆస్ట్రేలియా ఫ్రంట్‌లైన్ ఆటగాడు, అతని ప్రస్తుత ఫామ్ అద్భుతంగా ఉంది. ఈ క్రమంలో ఇతడిపై రూ.25 కోట్ల వరకు బిడ్ పడే అవకాశం ఉంది. ముఖ్యంగా చెన్నై, కోల్‌కతా మధ్య ఈ ఆటగాడి కోసం గట్టి పోటీ కనిపించవచ్చు.

## రెండో టెస్టులో..
## ఇంగ్లండ్ ఓటమి

### 2-0తో ఆధిక్యంలో ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** టెస్టులో ఇంగ్లాండ్‌ను ఓడించి, ఆస్ట్రేలియా సిరీస్ ఆధిక్యంలో ఉంది. ఆదివారం జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా ఎనిమిది వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించి 2025-26 యాషెస్ సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. బ్రిస్బేన్‌లో జరిగిన మ్యాచ్‌లో మైఖేల్ నేసర్ తొలి టెస్ట్‌లో ఐదు వికెట్లు పడగొట్టడంతో ఇంగ్లాండ్ ఓడిపోయింది. దీంతో ఆస్ట్రేలియా 65 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించింది. ట్రావిస్ హెడ్ మరియు జేక్ వెదర్‌ల్యాండ్ తొలి వికెట్‌కు 37 పరుగులు జోడించే ప్రయత్నం చేసినా కానీ




డిన్నర్ తర్వాత గస్ అట్కిన్సన్ ట్రావిస్ హెడ్‌ను అవుట్ చేశాడు. అట్కిన్సన్ తన తదుపరి ఓవర్లో మార్నస్ లాబుస్చాగ్నేను అవుట్ చేశాడు, కానీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ తన జట్టును లైన్ దాటించేలా చేశాడు, బ్యాక్‌వర్డ్ స్క్వేర్ లెగ్ ఓవర్‌లో సిక్స్ కొట్టాడు. 4వ రోజు ప్రారంభంలో, బెన్ స్టోక్స్ మరియు విల్ జాక్స్ విరిగిన ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను స్థిరీకరించారు. ఏడవ వికెట్‌కు 96 పరుగులు జోడించారు. కానీ 35 ఏళ్ల నేజర్, తన మూడవ టెస్ట్ మాత్రమే ఆడుతూ, వరుస ఓవర్లలో రెండు సెట బ్యాటర్లను వెనక్కి పంపి, ఊపును తిరిగి పొందాడు. ఇంగ్లాండ్ చివరి నాలుగు వికెట్లను 17 పరుగులకే కోల్పోయింది, మరియు ఆస్ట్రేలియా వెంటనే విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

## టాప్ ఐదు కార్పొరేట్లలో రూ.72,285 కోట్ల
## ఎంక్యాప్ పెరుగుదల

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** దేశంలో టాప్ పది బిజినెస్ దిగ్గజ కంపెనీల్లో ఐదుసంస్థల మార్కెట్ విలువలు అంటే టర్నోవర్ రూ.72,285 కోట్లు పెరిగాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్ కంపెనీలు అతిపెద్ద లాభపడిన సంస్థలుగా నిలిచాయి. భారతి ఎయిర్‌టెల్, టిసిఎస్, ఐసిఐసిఐబ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ సంస్థలులాభాల్లో ఉన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, ఎల్‌అండ్‌టి, ఎల్‌ఐసిలు కొంత కోతకు గురయ్యాయి.




గతవారంలో బిఎస్‌ఇ బెంచ్‌మార్క్ స్వల్పంగా 5.7పాయింట్లు లాభపడితే ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 16.5 పాయింట్లు దిగజారింది. టిసిఎస్ 35,909.52 పాయింట్లు లాభపడి మార్కెట్ విలువలు రూ.11,71,862.37కోట్లకు చేరింది. ఇన్ఫోసిస్ మార్కెట్‌విలువలు 23,404.55కోట్లుపెరిగి మొత్తం రూ.6,71, 366.53 కోట్లకు చేరింది. ఇక బజాజ్‌ఫైనాన్స్‌పరంగా రూ.6720.28 కోట్లు పెరిగి రూ.6,52,396.39 కోట్లకు చేరింది. భారతి ఎయిర్‌టెల్ రూ.37891.9 కోట్లు పెరిగి రూ.12,01, 832.74 కోట్లకు చేరింది. ఇక ఐసిఐసిఐ బ్యాంకు పరంగా రూ.2458.49 కోట్లు పెరిగి రూ.9,95,184.46 కోట్లకు చేరుకుంది. రిలయన్స్ విలువలు మాత్రం రూ.35,116. 76 కోట్లు క్షీణించి రూ.20,85, 218.71 కోట్లకు చేరింది. ఎల్‌ఐసి విలువలు కూడా రూ.15,559. 49 కోట్లు క్షీణించి 5,50,021. 80 కోట్లకు చేరినట్లు తేలింది. ఇక ఎస్‌బిఐ విలువలు కూడా ఈ వారంలో రూ.7522.96 కోట్లు క్షీణించి రూ,8.96,662.19 కోట్లకు చేరితే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రూ.5724.03 కోట్లు క్షీణించి రూ.15,43,019.64 కోట్లకు చేరింది.ఇక ఎల్‌అండ్‌టి మార్కెట్‌విలువలుకూడా రూ.4185.39కోట్లు క్షీణించి రూ.55,55, 459.56 కోట్లకు చేరింది. మార్కెట్ విలువలు క్షీణించినా రిలయన్స్ టాప్‌వన్‌గానే నిలిచింది. తర్వాత వరుసగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, టిసిఎస్, ఐసిఐసిఐబ్యాంకు, ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, ఎల్‌ఐసిలు నిలిచాయి.

## ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లపైనే ఇన్వెస్టర్ల ఫోకస్!




**ముంబయి, డిసెంబరు7:** అమెరికా ఫెడ్‌రిజర్వు నిర్ణయాలు ఈ వారం మార్కెట్లను ప్రభావితంచేస్తాయని అంచనా. ఫెడ్‌రిజర్వు పాలకవర్గ కమిటీ ఫెడరల్ ఓపెన్‌మార్కెట్ కమిటీసమావేశం నిర్ణయాలపై ట్రేడర్లు ఎంతో ఆసక్తితో ఉన్నారు. ఈ ప్రభావం దేశీయ ఈక్విటీ మార్కెట్లను ప్రభావితంచేయగలదు. అలాగే గ్లోబల్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ ఇన్వెస్టర్ల కార్యకలాపాలు వంటివి సెంటిమెంట్‌పై ప్రభావం చూపిస్తాయని మార్కెట్ నిపుణులు చెపుతున్నారు. గత వారంలో స్టాక్ మార్కెట్లు అంత ఆశాజనకంగా కొనసాగలేదు. సెన్సెక్స్,నిఫ్టీలు దాదాపుగా ఫ్లాట్‌గానే ముగిసాయి. ఈ వారం మార్కెట్లు ఈనెల 12న విడుదలచేసే సిపిఐ గణాంకాలను చూస్తారు. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లనిర్ణయం కూడా కీలకం అవుతుందని రెలిగేర్‌బ్రోకింగ్ ఎస్‌విపి అజిత్‌మిశ్రా వెల్లడించారు. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 90 దాటిన క్రమంలో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు విత్‌డ్రాచేసే ఛాన్స్‌లు కూడా ఎక్కువగానే ఉంటాయి.

ఈనెల 9,10 తేదీల్లో జరిగే ఎఫ్‌ఒఎంసి సమావేశాలే ఇన్వెస్టర్లు ఎక్కువ ఆసక్తితో గమనిస్తారని స్వస్తికా ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ సీనియర్ టెక్నికల్ అనలిస్టు ప్రవేశ్ గౌర్ తెలిపారు. అలాగే అమెరికా ఆర్థిక గణాంకాలు కూడా ట్రేడర్ల రాడార్‌లో ఉంటుంది. 9వ తేదీ అమెరికా ఉపాధి గణాంకాలు విడుదలచేస్తుంది. అలాగే అమెరికా డాలర్ ట్రెజరీ బాండ్ల రాబడులు కూడా కీలకం అవుతాయి.వీటితోపాటు భారత్ ఆర్థికవృద్ధిగణాంకాలు రిజర్వుబ్యాంకు చేపట్టిన కార్యాచరణలను పరిగణనలోనికి తీసుకుని ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

## మూడు కంపెనీల నుంచి వేక్‌ఫిట్ రూ.186 కోట్లు సమీకరణ



**ముంబయి, డిసెంబరు 7:** హోమ్ అండ్ ఫర్నిషింగ్స్ కంపెనీ వేక్‌ఫిట్ ఇన్నొవేషన్స్ రూ.186 కోట్లను ముగ్గురు ఇన్వెస్టర్లనుంచి సమీకరించింది. సీడ్‌వ్యూ క్యాపిటల్, వైట్‌ఓక్ క్యాపిటల్, ఇన్ఫోఎడ్జ్, టీమ్‌సెక్ అధీనంలోని క్యాపిటల్2బిలనుంచి నిధులుసేకరించింది. పబ్లిక్ ఆఫర్‌కు ముందుగానే కొంత మొత్తం సేకరించుకోగలిగింది. స్టీడ్‌వ్యూ క్యాపిటల్ మారిషస్, వైట్‌ఓక్‌క్యాపిటల్, క్యాపిటల్ 2బిలు సమిష్టింగా 95.57 లక్షల ఈక్విటీ వాటా లను రూ.195 ధర చొప్పున కొనుగోలు చేసాయి. స్టీడ్ వ్యూక్యాపిటల్ రూ.101 కోట్ల విలువైన షేర్లు కొంటే వైట్‌ఓక్ రూ.72 కోట్లు పెట్టుబడులు పెట్టింది. అలాగే క్యాపిటల్2బి కూడా రూ.13కోట్లు వేక్‌ఫిట్‌లో పెట్టుబడులుపెట్టాయి. కంపెనీలో ఉన్న పీక్ ఫిఫ్టీన్ పార్టనర్స్, రెడ్‌వుడ్‌ట్రస్ట్, వెర్లిన్‌వెస్ట్ ఎస్ఎ కంపెనీలనుంచి వీరు కొనుగోలుచేస్తున్నారు. సెకండరీ షేర్ బాలాయింపులు ఈనెల 3,4 తేదీల్లో బదలాయించారు. వేక్‌ఫిట్ ఈనెల ఐదో తేదీనే రూ.580 కోట్లు యాంకర్ ఇన్వెస్టర్లనుంచి సేకరించింది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్‌ఇన్సూరెన్స్, బజాజ్ లైఫ్, ప్రుడెన్షియల్ హాంకాంగ్, 360వన్, స్టీవ్యూ క్యాపి టల్, అముంది ఫండ్స్ న్యూసిల్క్‌రోడ్, హెచ్‌డి ఎఫ్‌సి మ్యూచువల్‌ఫండ్; యాక్సిస్ మూచువల్ ఫండ్స్ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి.




## దేశ ఆర్థికవ్యవస్థకు
## ఈ ఐదు రాష్ట్రాలే కీలకం

### జిడిపిలో వీటి వాటా 48శాతం!

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** భారత్ ఆర్థికవ్యవస్థ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుతోంది. దేశ స్థూల జిడిపి సుమారు 4.125 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. అంటే రూ.343 లక్షలకోట్లు అని అర్థం. దీనికితోడు ఆర్‌బిఐనుంచి ఆర్థికరంగ నిపుణులు కూడా 6.6శాతం వృద్ధితో ఉన్నారు. జిడిపి 2025-26లో 8.2శాతానికి విస్తరిస్తుందన్న అంచనాలు కూడా లేకపోలేదు. కేవలం ఐదు రాష్ట్రాలు మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్; ఉత్తరప్రదేశ్‌లనుంచి మాత్రమే ఎక్కువ వాటా అందుతోంది. ఈ ఐదు రాష్ట్రాలనుంచే 48శాతం దేశ జిడిపికి అందుతున్నట్లు అంచనా.ఆర్థికవృద్ధికి ఊతంగా ఎక్కువగా ఐటి, ఉత్పత్తిరంగం, సేవలరంగాలే కీలకం. జాతీయ సగటు 6.5శాతం కంటే మరింతగా వృద్ధినమోదుచేసాయి. ఉత్తరప్రదేశ్ పారిశ్రామిక వృద్ధి, మహారాష్ట్ర ఆర్థిక ఆధిపత్యం వంటివి భారత్ వృద్ధి స్టోరీకి కీలకంగా ఉన్నాయి. 2028-29 నాటికి దేశం ఐదులక్షలకోట్లడాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా మారుతోందని కేంద్ర అర్థగణాంకశాఖ వెల్లడించింది. మహారాష్ట్ర జిఎస్‌డిపి రూ.49.39 లక్షలకోట్లుగా ఉంది. భారత జిడిపిలో 13.5శాతం వాటాతో ఉంది. 2028కల్లా ఈరాష్ట్ర జిడిపి 55 లక్షలకోట్లకు చేరుతుందని అంచనా. అలాగే తమిళనాడు జిఎస్‌డిపి కూడా 35.68 లక్షలకోట్లుగా ఉంది. దేశ జిడిపికి 9శాతం వాటాతో ఉంది. సేవలరంగంనుంచే అత్యధికంగా వెళుతోంది. కర్ణాటక సిలికాన్ వ్యాలీగా ఉన్న కర్ణాటక కూడా దేశ జిడిపిలో 8.2శాతం వాటాతో ఉంది. ఉత్తరప్రదేశ్‌పరంగాచూస్తే రూ.30.70లక్షలకోట్లతో దేశ జిడిపికి 8.2శాతం వాటాను అందిస్తున్నట్లు తేలింది. ఈ ఐదు రాష్ట్రాలే దేశ ఆర్థికవృద్ధికి గ్రోత్ ఇంజిన్లు, పవర్‌హౌస్‌లుగా ఉన్నట్లు ఆర్థిక నిపుణుల అంచనా.

## స్విస్‌బ్యాంకులో 10వేల ఉద్యోగాలకోత!



**బెర్న్, డిసెంబరు 7:** స్విట్జర్లాండ్‌లో అతిపెద్ద బ్యాంకు అయిన యుబిఎస్ రానున్న మూడేళ్లలో పదివేల ఉద్యోగాలను తొలగించే ప్రణాళికనున పరిశీలిస్తోందని స్విస్‌పత్రిక సోన్‌టాగ్స్ బ్లిక్ వెల్లడించింది. 2023లో క్రెడిట్ స్యూసీ విలీనం తర్వాత ఈభారీ పునర్నిర్మాణప్రక్రియ జరుగుతున్నదని వెల్లడించింది. పాలనావ్యవహారాలను క్రమబద్ధీకరించడంకోసం ఈ కొలువుల కోతలు, విలీనప్రక్రియకు ఎంతో మేలుచేస్తాయని అధికారులు చెపుతు న్నారు. యుబిఎస్ ప్రతినిధులు ఈ పదివేల సంఖ్యను మాత్రం ధృవీకరించడంలేదు. క్రెడిట్‌స్యూయిస్ కొనుగోలు తర్వాత యుబిఎస్ తన కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియలోభాగంగా వీలైనంత తక్కువగా ఉద్యోగ కోతలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు యుబిఎస్ అధికారులు తెలిపారు. 2024 చివరినాటికి యుబిఎస్‌లో సుమారు 1.10 లక్షలమంది ఉద్యోగులు ఉండగా 10వేలమందిని కుదించిన తర్వాత సుమారు 9శాతం తగ్గించింది. ఇప్పటికే సెప్టెంబరు చివరినాటికి ఉద్యోగుల సంఖ్యను బ్యాంకు 1,04,427కి తగ్గించింది. ఈ విలీనం ప్రభావంతో ఇదివరకే సుమారు 15వేల ఉద్యోగాలు తొలగించినట్లు తెలుస్తోంది.

## ఒక్క వారంలోనే రూ.11,820కోట్లు విత్‌డ్రా!




**ముంబయి, డిసెంబరు 7:** విదేశీ ఇన్వెస్టర్లు ఈనెల మొదటివారంలో మార్కెట్ల నుంచి రూ.11,820 కోట్లు విత్‌డ్రాచేసినట్లు గణాంకాలు చెపుతున్నాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు క్షీణించినకారణంగా భారీ ఎత్తున ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపించారు. నవంబరులో కూడా 3765 కోట్లు విత్‌డ్రాచేసారు. అయితే అక్టోబరులో మాత్రం ఎఫ్‌పిఐలు 14,610 కోట్లు పెట్టుబడులుపెట్టారు. మూడునెలలు నిరంతరాయంగా విత్‌డ్రాచేసిన తర్వాత అక్టోబరులో పెట్టుబడులు పెంచారు. సెప్టెంబరులో 23,885కోట్లు, ఆగస్టులో 34,990 కోట్లు, జులైలో 17,700 కోట్లు విత్‌డ్రాచేసినట్లు డిపాజిటరీ డేటా చెపుతోంది. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ఈ నెలలోని మొదటివారంలోనే రూ.11,820 కోట్లు విత్‌డ్రాచేసినట్లు ఎన్‌ఎస్‌డిఎల్ వెల్లడించింది.

దీనితో మొత్తం పెట్టుబడులు విత్‌డ్రా ఈ ఏడాదిలో రూ.17.7 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.1.55 లక్షలకోట్లుగా ఉంది. కేవలం కరెన్సీ క్షీణత కారణంగానే ఇన్వెస్టర్లు ఎక్కువ విత్‌డ్రాచేస్తున్నట్లు నిపుణులు అంచనా. రూపాయి ఈ ఏడాది ఐదుశాతంవరకూ క్షీణించింది. ఈకాలంలోనే ఇన్వెస్టర్లు ఎక్కువ విత్‌డ్రాచేస్తున్నట్లు జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ ముఖ్య వ్యూహకర్త వికె విజయ్‌కుమార్ తెలిపారు. ఎఫ్‌పిఐలు విత్‌డ్రాచేసినా దేశీయ ఇన్వెస్టర్లు మార్కెట్లకు ఊతం ఇస్తున్నారు. దీనికితోడు యుఎస్ భారత్‌ట్రేడ్‌డీల్ ఖరారులో జాప్యంకూడా గ్లోబల్ సెంటిమెంట్‌పై భారం పడుతోంది. దేశీయ ఇన్వెస్టర్లు ఈక్విటీల్లో రూ.19,783కోట్లు పెట్టుబడులుపెట్టారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

ong-7_ong-7.qxd 12/8/2025 12:27 AM Page 1



# హోమియో వైద్యంతో దీర్ఘకాలిక రోగాలు నయం




**విశాఖపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ విశాఖ జిల్లా శాఖ నందలి హోమియో వైద్యులు ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు ఆంధ్ర యూనివర్సిటీ లోని ఎన్.ఎస్.ఎస్. భవన్ లో కార్యనిర్వహక కార్యక్రమాల నిమిత్తం సమావేశమయ్యారు. విశాఖ అధ్యక్షుడు డాక్టర్ పి.రాఘవేంద్ర రావు మాట్లాడుతూ దీర్ఘకాలిక గుండె జబ్బులను సమర్థవంతంగా నయం చేసి గుండెను బలోపేతానికి హోమియో వైద్యం దోహదపడుతుందని అన్నారు. హోమియో వైద్యుల నిరంతర వైద్య విజ్ఞాన చర్చలలో "వైవిధ్యభరితమైన హృదయ స్పందనలు" (హార్ట్ రేట్ వేర్యబిలిటి) అనే అంశంపై ప్రముఖ డాక్టర్ బి.యస్.వెంకటేశ్వర రావు విశ్లేషణాలతో కూడిన హోమియో చికిత్సా విధానాలను విశదీకరించారు. తదుపరి కార్యక్రమంలో విజయవంతమైన క్లినికల్ కేసుల ప్రదర్శనలో భాగంగా డాక్టర్ వాకా సునీత మానసిక రోగిని నయం చేసిన విధానం, డాక్టర్ సీతల్ మదన్ అండాశయ తిత్తులను (ఒవేరియన్ సిస్ట్) నయం చేసి ఆ స్త్రీ గర్భం దాల్చిన వైద్య క్రమాన్ని, డాక్టర్ ప్రీతి గుండె బైపాస్ శస్త్రచికిత్స అనంతరం సంభవించిన ఉబ్బసం ని హోమియో వైద్యనివారణా పద్ధతులను చెప్పారు. హోమోయో మెడి క్విజ్ ని డాక్టర్స్ జి.రాజేంద్ర ప్రసాద్, ఎం.చంద్రశేఖర్, డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ కె.రాధిక లునిర్వహించారని కార్యదర్శి డా.రాజా శ్రీకాంత్ తెలియజేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

## దశాబ్దం తరువాత ఉపమాకలో నిత్య కల్యాణాలు

### - నేత్రపర్వంగా లక్ష కుంకుమార్చన, తులసిపూజ





**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఈ ఆలయాన్ని టీటీడీ 2015 నవంబరు 18న స్వాధీనపర్చుకుంది. అప్పటి నుంచి నిత్య కల్యాణోత్స వాలకు తెరపడింది. పదేళ్ల తరువాత ఆదివారం ఉభయదేవేరులతో కూడిన స్వామివారి ఉత్స వమూర్తులను ఆలయ ప్రాకారంలో వుంచి ఆలయ సంప్రదాయాల ప్రకారం నిత్య కల్యాణోత్స వాన్ని ఘనంగా ఆలయ అర్చకులు, వేదపండితుల బృందం జరిపించింది. కల్యాణం జరిపించేటప్పుడు భక్తుల గోవిందనామస్మరణ తో ఆలయం మార్మోగింది. నక్కపల్లి మండలం ఉపమాక వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్రత్యేక పూజలుజరిగాయి. క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామికి లక్ష తులసిపూజ, గోదాదేవి అమ్మ వారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమాలు ఆలయంలో పూర్ణ కుంభం ప్రాకార సేవతో మొదలైంది..అనంత రం నారదముని ప్రతిష్ఠించిన క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి మూలవిరాట్కు పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం లక్ష తులసిపూజ చేశారు. ఆలయ ప్రధానార్చకుడు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, నందూరి రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. లక్ష తులసి పూజ అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. " ఆలయ ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు, ఆలయ సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

### - అభాగ్యురాలి కుటుంబానికి జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ సహాయం



**చింతూరు, డిసెంబర్ 7,ప్రభాతవార్త**

కొందరి జీవితాల్లోకి తొంగిచూస్తే వారి బాధలు చూసి హృదయం కరిగిపోతుంది. అలాంటి హృదయ విదారక ఘటన చింతూరులోని మెడికల్ కాలనీలో చోటుచేసుకుంది. ఆ కాలనికి చెందిన లక్ష్మీ అనే నిరుపేద మహిళ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఉన్న ఒక్కగానొక్క కుమారుడు సికిల్ సెల్ అనీమియాతో ఇటీవల మృతి చెందడంతో కుటుంబం పూర్తిగా కుదేలైంది. సరైన ఆర్థిక స్థోమత లేకపోవడంతో పూరి గుడిసెపై తాటాకులు కూడా వేసుకోలేని దుస్థితిలో ఆ కుటుంబం జీవిస్తుంది. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ రోజులు గడుపుతున్న పరిస్థితి హృదయవిదారకంగా మారింది. ఈ దుస్థితిని తెలుసుకున్న చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు, జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ స్వయంగా మెడికల్ కాలనీకి వెళ్లి ఆ కుటుంబాన్ని సందర్శించారు. వారి నివాస




పరిస్థితులను పరిశీలించి చలించారు. తన వ్యక్తిగత చెల్లింపులతో ఆ కుటుంబానికి అవసరమైన రేకులు, పైపులను అందజేశారు. అంతేకాకుండా మరో రెండు రోజుల్లో సిమెంట్ స్తంభాలు కూడా అందజేస్తానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని తన ఇంటికి పిలిపించి తక్షణ సహాయం అందిస్తూ అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్, ఆయన తనయుడు ఇమ్రాన్ ఖాన్, రియాజ్, జానీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 13.65 కోట్ల డైట్ కాలేజ్ ఆధునికీకరణ పనులకు గంటా శంకుస్థాపన

**భీమిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

భీమిలి జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కాలేజీలో రూ.13.65 కోట్లతో ప్రతిపాదించిన ఆధునికీకరణ పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర విద్యా శాఖ అనుబంధమైన డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ 2025 26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు జిల్లా విద్యా శిక్షణ సంస్థల అభివృద్ధికి మొత్తం రూ.43.22 కోట్లు మంజూరు చేసిందని, దీని వల్ల రాష్ట్రానికి విద్యా పరంగా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఆడిటోరియం, రూం తదితర మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.4.80 కోట్లు.. అలాగే ఒకొక్కటి రూ.1.80 కోట్లతో రెండు హాస్టల్ భవనాలకు రూ.3.60 కోట్లు.. స్మార్ట్ క్లాస్ రూం లు, డిజిటలైజే షన్ కోసం రూ.1.16 కోట్లు.. స్టాఫ్ క్వార్టర్స్ కు రూ.1.03 కోట్లు.. క్యాంటీన్, ఫర్నీ చర్, స్పోర్ట్స్, రిక్రియేషన్ సదుపాయాలు కల్పనలు రూ. 1.68 కోట్లు మంజూరయ్యా యని వివరించారు. ఈ పనులన్నీ గడువు లోపు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొం దించాలని అధికారులకు సూచించారు. విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో శాసనమండలి విప్ చిరంజీవిరావు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ప్రిన్సి పాల్ లండ సుధాకర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కూటమి నాయకులు గొలగాని నరేంద్ర, తమ్మిన సూరిబాబు, అనిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వడివడిగా దక్షిణ కోస్తా రైల్వే దిశగా

**విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

గెజిట్ నోటిఫికేషన్ లాంఛనం మినహా మిగిలిన ఏర్పాట్లు అన్నీ ఎన్డీయే కూటమి ప్రభుత్వం చొరవతో, విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోను సాకారం దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి అని సీనియర్ రైల్వే జాతీయ కార్మిక నాయకులు చలసాని గాంధీ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర

## విశాఖపట్నం డివిజన్ - ఉద్యోగులకు వరం

బాబు నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, అందరు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యుల చొరవతో ఏర్పడుతున్న కొత్త రైల్వే జోన్ ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని ముఖ్యంగా వెనుకబడిన ఉత్తరాంధ్ర భవిష్యత్తుని మార్చివేయ నుందన్నారు. ముఖ్యంగా శతాబ్దానికి పైగా విశేష చరిత్ర కలిగి సరకు రవాణాలో దేశంలోనే అత్యద్భుత సామర్థం కనబరుస్తున్న వాల్తేర్ డివిజన్ ని కాపాడటం చాలా గొప్ప విషయం. తన నియోజకవర్గం ఉన్న వాల్తేర్ డివిజన్ ని విశాఖపట్నం డివిజన్ గా కొనసాగించడంలో స్థానిక ఎంపీ భరత్ పాత్ర చాలా కీలకం. విశాఖపట్నం డివిజన్ మనుగడలో లేకపోతే వందలాది మంది స్థానిక రైల్వే ఉద్యోగులు అటు విజయవాడ డివిజన్‌కి గానీ, ఇటు రాయగడ నూతన డివిజన్‌కి గానీ ఖచ్చితత్వంగా వెళ్ళాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ ఇబ్బంది తప్పింది అని చెప్పారు. ఈ విషయంలో రైల్వే కార్మిక లోకం కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు అందరికీ ఋణపడి ఉంటుంది పేర్కొన్నారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి సాధారణ పరిపాలన, అకౌంట్స్, కమర్షియల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్, ఆపరేటింగ్, మెకానికల్, మెడికల్, పర్సనల్, సిగ్నల్ టెలికాం, స్టోర్స్, సెక్యురిటి విభాగాలకు చెందిన 1100 పోస్టులు అవసరం అవుతాయి. విశాఖపట్నం కొత్త జోనల్ కార్యాలయంలో, రాయగడ కొత్త డివిజన్‌లో పనిచేయడానికి రైల్వే బోర్డు ఈనెల 2న ఇచ్చిన అదేశాల్లో 15 రోజుల్లో ఉద్యోగుల నుంచి ఆప్షన్స్ కి ముసాయిదా తయారు చేయమని తూర్పు కోస్తా, దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్లను ఆదేశించింది. ఈ అదేశంలో కొత్త జోన్ నోటిఫికేషన్ జారీ లాంఛనమే మిగిలి ఉందని స్పష్టంగా పేర్కొంది. కొత్త కార్యాలయాల్లో పనిచేయడానికి ప్రస్తుత ఉద్యోగులు ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఉన్న తెలుగు రాష్ట్రాల రైల్వే ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చు అని తెలియజేశారు. విశాఖపట్నం జోనల్ కార్యాలయంలో పనిచేసేందుకు మొదటి ప్రాధాన్యత తూర్పు కోస్తా (భువనేశ్వర్), దక్షిణ మధ్య రైల్వే (సికింద్రాబాద్) జోనల్ కార్యాలయ ఉద్యోగులు, రెండో ప్రాధాన్యత ఖుర్దా, సంబల్పూర్, నాందేడ్, సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్ల ఉద్యోగులకు ఉంటుంది. తృతీయ ప్రాధాన్యత విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, విశాఖపట్నం డివిజన్ల ఉద్యోగులకు మిగతా దేశవ్యాప్త ఉద్యోగులకు ఉంటుంది అని తెలిపారు. ఈ క్రమంలో రాయగడ డివిజన్ డిఆర్ఎమ్ కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి ఆప్షన్స్ కోరనున్నారు. ఒరిస్సా రాష్ట్రీయులు, ఆంధ్రప్రదేశ్ లో విజయనగరం నుంచి రాయగడ, పలాస, ఇచ్చాపురం, బరంపురం వాసులు కొత్త డివిజన్లో లభించే పదోన్నతి అవకాశాల దృష్ట్యా రాయగడ డివిజన్ ని ఎంపిక చేసుకుంటే, విశాఖపట్నం డి ఆర్ ఎమ్ కార్యాలయం నుంచి రాయగడకి వెళ్లే ఉద్యోగుల సంఖ్య కొంత మేర తగ్గవచ్చు. ఇతర డివిజన్ల నుంచి విశాఖపట్నం రావడానికి కొందరు ఉద్యోగులు అనాసక్తి ప్రదర్శిస్తే ఆ మేరకు జోనల్ కార్యాలయంలో స్థానిక ఉద్యోగులకు అవకాశం రావొచ్చు. కీలకమైన ఈ సమయంలో ఉద్యోగులు పూర్తి సంయమనం పాటించి రైల్వే యాజమాన్యానికి సంపూర్ణ సహకారం అందించి, గుర్తింపు కార్మిక సంఘాల ద్వారా చర్చల ద్వారా అన్నీ సమస్యలు పరిష్కరించుకోవచ్చు. గతంలో 9 నుంచి 16 జోన్లు ఏర్పడినప్పుడు, సంబల్పూర్, రాయపూర్ కొత్త డివిజన్లు ఏర్పడినప్పుడు మెజార్టీ ఉద్యోగులకు మేలు జరిగేలా కార్మిక యాజమాన్యాల మధ్య సమన్వయం చేసిన విశేష అనుభవం ఉన్న సీనియర్ రైల్వే కార్మిక నాయకుల ఈ నూతన అధ్యాయంలో కీలక పాత్ర పోషించనున్నారు.







## సింహాద్రినాదని దర్శించుకున్న ఇండియన్ క్రికెట్ ప్లేయర్స్ విరాట్ కోహ్లీ,వాషింగ్టన్ సుందర్



**గోపాలపట్నం, డిసెంబర్ 7,ప్రభాతవార్త**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారిని ఆదివారం క్రికెటర్ విరాట్ కోహ్లీ, ఆయన కుటుంబ సభ్యులు, ఆసియా కప్ టీమిండియా మాజీ మేనేజర్ పి.వెంకటరామ్ ప్రశాంత్ టీ మిండియా ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, ఏసిఎ ప్రతినిధి విష్ణు స్వామివారి దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీ సర్ సింగం రాధ,ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర్ రావు, పర్యవేక్షణ అధికారి కంచి మూర్తి స్వాగతించి. ముందుగా కప్పస్తంభం ఆలింగనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామివారి దర్శనం కల్పించబడింది. దర్శనం అనంతరం నాదస్వరాలతో, వేదఘోషల మధ్య వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. దేవస్థానం తరఫున స్వామివారి శేష వస్త్రం అందజేసి, సత్కరించి స్వామి వారి చిత్ర పటము ప్రసాదము అందజేశారు.



## నర్సీపట్నంలో సిఎంఆర్ నూతన జ్యువెలరీ షోరూమ్ ప్రారంభం

### - సామాన్యుడికి చేరువ కావడమే లక్ష్యం - స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన బంగారాన్ని అందుబాటులోకి తేవడమే సిఎంఆర్ సంస్థ లక్ష్యమని ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఆదివారం నర్సీపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఖసిఎంఆర్ జ్యువెలరీ భారీ షోరూమ్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి దంపతులు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సిఎంఆర్ అంటే ఒక బ్రాండ్ అని, అంతకుమించి అది ప్రజల ఖినమ్మకంఖి అని కొనియాడారు. ఉభయ రాష్ట్రాల్లో కలిపి 45 వస్త్ర దుకాణాలతో పాటు, ఇది 14వ జ్యువెలరీ షోరూమ్ అని తెలిపారు. ఆడపిల్లల పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు బంగారం కొనాలంటే పేద, మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండేలా సిఎంఆర్ యాజమాన్యం ధరలను నిర్ణయించడం అభినందనీయమన్నారు. మన నర్సీపట్నంలో ఇంతటి భారీ షోరూమ్ ఏర్పాటు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ కేవలం వ్యాపారవేత్తగానే కాకుండా, సామాజిక సేవకుడిగా మంచి గుర్తింపు పొందారని అయ్యన్న ప్రశంసించారు. గతంలో నర్సీపట్నంలో శిథిలావస్థలో ఉన్న శ్మశాన వాటికను చూసి చలించిపోయిన వెంకటరమణ, సుమారు రూ. 30 లక్షలు వెచ్చించి దానిని పార్కులా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. సాధారణంగా గుడులకో, బడులకో విరాళాలు ఇస్తారని, కానీ అన్ని వర్గాల వారికి ఉపయోగపడే శ్మశాన వాటికను అభివృద్ధి చేయడం గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్తులో విద్యా సంస్థలు, ఆసుపత్రుల నిర్మాణానికి సాయం చేసి పేదలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన సిఎంఆర్ యాజమాన్యాన్ని కోరారు. అనంతరం సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ, నర్సీపట్నం ప్రజలు బంగారం కొనుగోలు కోసం విశాఖపట్నం వెళ్లే అవసరం లేకుండా, ఇక్కడే అన్ని హంగులతో భారీ షోరూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. రాబోయే తరాలకు నచ్చే విధంగా లేటెస్ట్ డిజైన్స్, తక్కువ తరుగు, రీజనబుల్ ధరలతో 916 కేడీఎం బంగారాన్ని అందిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రత్యేకంగా



వెండి విభాగాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ షోరూమ్ ద్వారా స్థానికంగా సుమారు 200 మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాలమురి బంగారు రాజు, సిఎంఆర్ కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





ong-8_ong-8.qxd 12/8/2025 12:27 AM Page 1



## కస్తూరిబాయ్ పాఠశాల వద్ద ఉద్రిక్తత

- ఆందోళన వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

గొలుగొండ డిసెంబర్ 7, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబాయ్ పాఠశాల వద్ద ఆదివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. విద్యార్థులను కలవడానికి వచ్చిన వారి తల్లిదండ్రులను విద్యార్థులతో కలవకుండా ఆంక్షలు విధించి గేటు బయటే నిలబెట్టడంతో తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. నెలలో ఒక్కసారి తమ పిల్లలకు చూసేందుకు చిన్నచిన్న అవసరాలు తీర్చేందుకు ఎంతో ఆశతో పాఠశాల వచ్చారు. వారి ఆశలను కస్తూరిబాయ్ పాఠశాల ప్రత్యేక అధికారి వ్యవహార శైలితో తీవ్ర నిరాశతో ఆందోళన చేపట్టారు. తమ పిల్లలను వేయకుండా చేయడం ఎంతవరకు సబబు అంటూ ప్రశ్నించారు. రోజురోజుకు పిల్లల పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా వారి తల్లిదండ్రులను కూడా హీనంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత ఘోరమా అంటూ గేటు వద్ద ఆందోళన వ్యక్తం చేస్తూ నిరసన తెలియజేశారు. ఉదయం 10 గంటలకు వచ్చిన విద్యార్థి తల్లిదండ్రులను గేటు ఎదుట కూడా ఉండవద్దంటూ ఆవేశం వెల్లక్కెిందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను కలవనివ్వకపోవడంతో నిరాశతో వెను తిరిగామని తల్లిదండ్రులు తెలిపారు.

## ఆనందం వ్యక్తం చేసిన అయ్యప్ప దీక్షపరులు.!

నక్కపల్లి, ప్రభాతవార్త



కేరళ రాష్ట్రం పంబ వద్ద అఖిలభారత అయ్యప్ప చిన్ముద్ర సేవా సంఘం ఆధ్వర్యంలో నడపబడుతున్న అయ్యప్ప స్వామి అన్నదాన ప్రసాదాన్ని కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన అయ్యప్ప స్వామి దీక్షపరులు దర్శించారు. ఆ సందర్భంగా స్వామి వారి ప్రసాదం పొందే భాగ్యం అఖిలభారత అధ్యక్షులు చంటి స్వామి ద్వారా కలగడం ఎంతో ఆనందంగా ఉందని అనకాపల్లి జిల్లా నక్కపల్లి కి చెందిన వీసం రామకృష్ణ తోపాటు పోలినాటి వీరబాబు, నున్న గణేష్, అల్లాడపందు తదితరులు అన్నారు.

## కోల్పోయిన రెల్లి హక్కులకై దశలవారీగా ఆందోళనలు చేపడదాం

నర్సీపట్నం,డిసెంబర్ 7,ప్రభాతవార్త



కోల్పోయిన రెల్లి హక్కుల కోసం దశల వారీగా ఆందోళనలు చేపడతామని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు అన్నారు. నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో ఆదివారం రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ రెల్లి కులస్తులు అన్ని రంగాలలో అణిచివేతకు గురవుతూ అసమానతలకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రాధాన్యత లేక రెల్లి కులస్తులకు జరుగుతున్న అన్యాయాలపైచట్ట సభల్లో ప్రశ్నించే రెల్లి ఎమ్మెల్యే గాని, ఎమ్మెల్సీ కానీ, ఎంపీ గాని స్టేట్ నామినేటెడ్ పదవుల్లో కూడా రెల్లివారికి అవకాశాలు కల్పించలేదన్నారు. అలాగే అన్ని కులాల వారికి కార్పొరేషన్లను ఏర్పాటు చేసి రెల్లి కులానికి మాత్రం రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. గౌరవ అధ్యక్షులు బంగారు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రెల్లిలు తరతరాలుగా సామాజిక సమన్యాయం లేక అభివృద్ధికి నోసుకొని అణగారిన వర్గంగా మిగిలిపోయిన రెల్లి కులానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బంగారు సూరిబాబు, యర్రంశెట్టి అప్పన్నబాబు, మహిళా అధ్యక్షురాలు ముత్యాల త్రివేణి, కార్యదర్శి సుజాతలు, నర్సీపట్నం, పాయకరావుపేట, అనకాపల్లి, చోడవరం నియోజకవర్గాలకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల శిథిలావస్థలో ఉన్న భవనం తొలగింపు

పాయకరావుపేట,డిసెంబర్ 7, ప్రభాతవార్త



స్థానిక లింగాల తోట కాలనీలో గల జడ్పీ ఉన్నత పాఠశాలలో చాలా కాలంగా శిథిలావస్థకు చేరుకుని విద్యార్థులను భయానక పరిస్థితులకు గురిచేస్తున్న పాత భవనాన్ని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాల్ల వరహాలు బాబు తన సొంత నిధులతో జెసిబి సహాయంతో తొలగింపు ప్రక్రియ చేపట్టారు. ఈ మేరకు ఆదివారం ఆయన పట్టణ టిడిపి శ్రేణులు, పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో స్వయంగా ఆయనే దగ్గర ఉండి జడ్పీ ఉన్నత పాఠశాల పాత భవనం తొలగింపు ప్రక్రియ దరిమిలా పరిశుభ్రం కార్యక్రమం చేపట్టారు. దీనికి సంబంధించి జిల్లా సర్వ శిక్షా అభియాన్ స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్ ప్రతిపాదనలు మేరకు ఎగ్జిక్యూటివ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ధ్రువీకరించిన మీదట పాతపడిన పాఠశాల భవనం తొలగింపు చర్యలు చేపట్టినట్లు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాల్ల వరహాలుబాబు స్థానిక విలేకరులకు తెలిపారు. రాష్ట్ర హోం,విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత చొరవతో పాఠశాలలో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు కాగా త్వరలోనే కొత్త భవన నిర్మాణం చేపట్టనున్నట్లు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాల్ల వరహాలుబాబు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు వీసం మహేష్,జూరెడ్డి ప్రసాద్,లెక్కల గోవింద్,రాజన ఆది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యప్ప చిన్ముద్ర సేవ ట్రస్ట్ సేవలు ప్రశంస నీయం

నక్కపల్లి, ప్రభాతవార్త







రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమల వెళ్లే భక్తులు కి అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవ సంఘం వారు ఉచితంగా అన్న సమారాధన ఏర్పాటు చేయడం అభినంద నీయమని వైఎస్ ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ లు అన్నారు. ప్రతి ఏటా రెండు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు శబరిమల వెళ్తుంటా రన్నారు. డిసెంబర్ నుంచి జనవరి 20వ తేదీ వరకు మండల, మకర జ్యోతి దర్శనం కోసం వెళ్లే భక్తులు ఆహార పానీయల కోసం ఇబ్బంది పడకుండ పాయకరావుపేట కి చెందిన గురు స్వామి గురుబిల్లి చంటి స్వామి దాతల సహకారం తో అన్న సమారాధన ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఎరు మేలి దాటిన తర్వాత శబరిమల వెళ్లే దారిలో పంబా వాలీ లో ట్రస్ట్ భవనం లో ఉచిత అన్న ప్రసాదం అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఐటి వల ఈ కార్యక్రమంకి నక్కపల్లి నుంచి దాతల సహకారం తో 10 టన్నులు బియ్యం విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. బియ్యన్ని విరాళంగా సమకూర్చిన వీసం రామకృష్ణ తదితర దాతలని చిన్ముద్ర ట్రస్ట్ సభ్యులు శబరిమల లో ఘనంగా సన్మానించారు. శబరిమల వెళ్లే భక్తులు ఈ అన్న సమారాధన స్వీకరించాలని వారు కోరారు. ఆదివారం పాయకరావుపేట పరిసర ప్రాంతాలకి చెందిన సుమారు 500 మందికి పైగా అయ్యప్ప భక్తులు అన్న ప్రసాదం స్వీకరించడం జరిగిందని నిర్వాహకులు చంటి స్వామి తెలిపారు. రద్దీ సమయం లో కూడ భక్తులు ఆహార పానీయలా కోసం ఇబ్బంది పడకుండ సేవ సంఘం వారు ఏర్పాట్లు చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమం లోపాయకరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ వీరబాబు స్వామి, గణేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలల్లో ఆరంభమైన టెన్త్ విద్యార్థుల స్టడీ అవర్స్

పాయకరావుపేట,డిసెంబర్ 7, ప్రభాతవార్త



ఈ ఏడాది టెన్త్ లో అత్యున్నత ఫలితాల సాధనలో భాగంగా మండల వ్యాప్తంగా పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆదివారం నుంచి 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ ఆరంభించినట్లు స్థానిక మండల విద్యాశాఖ అధికారి రమేష్ బాబు తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులకు ప్రతీ రోజు ఉదయం 8 నుండి 9, సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు ఆదివారాలు ఉదయం 9 నుండి 1 గంట వరకు స్టడీ అవర్స్ తర్వాత విద్యార్థులు పాఠశాలలో మధ్యాహ్నం (ఎండిఎం) భోజనం చేస్తారని తెలిపారు.మండల వ్యాప్తంగా 13 జడ్పీ ఉన్నత పాఠశాల ఉన్నప్పటికీ మండలంలోని పాల్మన్ పేట ఉన్నత పాఠశాలలో ఏడాది టెన్త్ విద్యార్థులు లేనందున మిగతా 12 జడ్పీ ఉన్నత పాఠశాల ద్వారా 739 మంది విద్యార్థులు ఉండగా అందులో 348 మంది బాలురు, 391 మంది బాలికలు టెన్త్ పబ్లిక్ పరీక్షలకు తయారవుతున్నట్లు ఎంఈఓ తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 16 తేదీ వరకు విద్యార్థులకు స్టడీ అవర్స్ కొనసాగుతాయన్నారు.గుణాత్మక విద్యతో పాటు టెన్త్ లో ఉత్తమ ఫలితాల సాధన కోసం విద్యార్థులకు ప్రత్యేకంగా స్టడీ అవర్స్ విద్యా విధానాన్ని అవలంబిస్తున్నట్లు ఎంఈఓ రమేష్ బాబు తెలిపారు.



## వైడర్‌తో ప్రమాదాలు పట్టించుకోని సంబంధిత అధికారులు

ఆరిలోవ, డిసెంబర్ 7, ప్రభాతవార్త



తూర్పునియోజకవర్గం పెదగదిలి నుండి తోటగరువు వైపుగా వెళ్లే రోడ్డులో డివైడర్ను ఢీకొని పదుల సంఖ్యలో వాహనదారులు ప్రమాదాలు బారినపడుతున్నారు. గత ప్రభుత్వంలో 80 అడుగుల రోడ్డు వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి మధ్యలో డివైడర్ను వేశారు. అయితే ప్రభుత్వం మారడంతో రోడ్ల నిర్మాణం పనులు ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్ల గడుస్తున్న ఆ రోడ్లకు మాత్రం మోక్షం కలగలేదు. అటువైపుగా వెళ్లే వాహనదారులు తరచూ ఆ డివైడర్ను ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. శనివారం రాత్రి ఒక బొలెరో వ్యాన్ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అడ్డుగా ఉన్న డివైడర్ను ఢీకొనడంతో డివైడర్ పై బొలెరో వాహనం నిలిచిపోయింది. ప్రమాదం జరిగిన తీరును చూసిన స్థానికులు, వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. పెను ప్రమాదమే తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ను తొలగించడమో.. లేక నిలిచిపోయిన పనులు పునః ప్రారంభించడమో చేయాలంటూ స్థానిక ప్రజలు, వాహనదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితురాలకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

గాజువాక, డిసెంబర్ 7, ప్రభాతవార్త



కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఉరుకుటి లావణ్యకు హైదరాబాద్ వసుధ ఫౌండేషన్ సంస్థ ఆర్థిక చేయూత నందించింది. ఆదివారం శ్రీ సత్య సాయి ఆర్గనైజేషన్ ఉక్కునగరం సమితి నందు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు చేతుల మీదుగా చెక్కు అందజేసారు. గాజువాక నమ్మి దొడ్డికి ప్రాంతానికి చెందిన కిడ్నీ వ్యాధి బాధితురాలు ఊరుకూటి లావణ్య వైద్య ఖర్చు నిమిత్తం శ్రీ సత్య ఆర్గనైజేషన్ ఉక్కునగరం వారికి విషయం తెలిసిన వెంటనే కన్వీనర్ జి రామకృష్ణ హైదరాబాద్ లోని వసుధ ఫౌండేషన్ అధిపతి మంతెన వెంకటరామరాజు కు తెలియజేయగా 20,వేలు రూపాయలు వైద్య ఖర్చు నిమిత్తం సహాయం చేయడం జరిగింది. ప్రస్తుతం కిమ్స్ హాస్పిటల్ లో ఆమెకు వైద్య సేవలు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దినము కొండ పావని, విష్ణుమూర్తి, రాఘవ, డిఏవిఎస్ రాజు, ప్రకాష్, ఎస్ కే ఆర్ కే రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యం.. ప్రజల హక్కు

గాజువాక, డిసెంబర్ 7, ప్రభాతవార్త



ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా పెదగంట్యాడలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వైఎస్ఆర్‌టీయూసీ గాజువాక అధ్యక్షులు పిట్టా రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూనియన్ సభ్యులు కలిసి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వైకాపా ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి,నియోజకవర్గం పరిశీలకు తైనాల విజయ కుమార్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీ నిర్మాణానికి అడుగులు వేసింది. వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయడం దారుణమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్డుపూడి పరదశి,గోందేశీ వెంకటరమణ రెడ్డి,గోందేశీ శ్రీనివాస్ రెడ్డి,ధర్మపురి చక్రవర్తి,సంపంగి ఈశ్వర్ రావు,పిట్టా చంద్రయ్య,వాసా అప్పలరెడ్డి ములకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శంబాల్ల ఏ ఒక్కరినీ నిరాశపర్చదు.. అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది..

విశాఖపట్నం, ప్రభాతవార్త



హీరో ఆది సాయికుమార్‌వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ ‘శంబాలఖి చిత్ర యూనిట్ విశాఖలో సందడి చేసింది..షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివకార్తీక్ వంటి వారు నటిస్తున్నారు. ఈ నెల 25న రిలీజ్ కాబోతున్న శంబాల చిత్రం రీసెంట్‌గా డార్లింగ్ ప్రభాస్ రిలీజ్ చేసిన ట్రైలర్ అందరిలోనూ ఆసక్తిని రేకెత్తించింది. ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ రావడంచిత్రయూనిట్ ప్రమోషన్ ల జోరు పెంచింది.. ఈ సందర్భంగా నగరంలోని ఒక హోటల్లో జరిగిన మీడియా సమావేశంలో హీరో ఆది సాయి కుమార్ మాట్లాడుతూ .. ‘మా టీజర్‌ను రిలీజ్ చేసిన దుల్కర్ గారికి, మాకు సపోర్ట్ చేసిన థమన్, నా స్నేహితుడు సందీప్ కిషన్, ట్రైలర్ రిలీజ్ చేసిన డార్లింగ్ ప్రభాస్ గారికి థాంక్స్. మా ప్రమోషనల్ కంటెంట్‌కు అన్ని చోట్లా పాజిటివ్ రెస్పాన్స్ వస్తుండటం ఆనందంగా ఉంది. టీజర్ కి మంచి రెస్పాన్స్ రావడం తో సినిమా మీద మంచి బజ్ క్రియేట్ అయింది.. దానికి చాలా సంతోషంగా ఉందన్నారు..సినీ లవర్స్ అందరూ కూడా మా ట్రైలర్‌ను మెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో మాకు సహకరించిన వంశీ, ప్రమోద్, ప్రసాద్ అన్నలకు థాంక్స్. ట్రైలర్ చూసి కిరణ్ అబ్బవరం అభినందించారు. రానా కూడా మా ట్రైలర్ చూసి మెచ్చుకున్నారు. ఈ మూవీకి తనవంతు సాయం చేస్తానని రానా మాటిచ్చారు. హిందీ రిలీజ్ గురించి కూడా అందరూ అడుగుతున్నారు. మీడియా నుంచి కూడా మాకు మంచి సపోర్ట్ లభిస్తోంది. మా నిర్మాతలు ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా ఈ మూవీని నిర్మించారు. ఈ చిత్రంతో వారికి మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నాను. యుగంధర్ ఈ మూవీని అద్భుతంగా రూపొందించారు. డిసెంబర్ 25న మా చిత్రాన్ని రిలీజ్ చేయబోతోన్నాం. మా చిత్రం కచ్చితంగా ఏ ఒక్కరినీ నిరాశపర్చదు. అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. కంటెంట్ బాగుంటేనే జనాలు థియేటర్‌లకు వస్తున్నారు. ఇలాంటి ఓ డిఫరెంట్ కంటెంట్ మూవీని మీడియా, ఆడియెన్స్ ఆదరిస్తారని, సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాన్ఖ అని అన్నారు...హీరోయిన్ అర్చనా అయ్యర్ మాట్లాడుతూ ..‘శంబాల్థ లాంటి అద్భుతమైన చిత్రంలో మంచి పాత్రను పోషించడం ఆనందంగా ఉంది. ఇంత గొప్ప కారెక్టర్‌ను నన్ను నమ్మి నాకు ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ట్రైలర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాయి. ఇంతకు పదింతలు సినిమా ఉంటుంది. ఆది గారికి ఈ మూవీతో బ్లాక్ బస్టర్ వస్తుంది. డిసెంబర్ 25న ఈ చిత్రాన్ని అందరూ చూడండ్థి అని అన్నారు..నటుడు ఇంద్రనీల్ మాట్లాడుతూ ..‘శంబాల్థ నాకు కమ్ బ్యాక్ మూవీ అవుతుంది. ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శకుడికి థాంక్స్. ఆది గారు ఈ మూవీతో కచ్చితంగా హిట్ కొడతారు. రవి గారు, మధు గారు అద్భుతంగా నటించారు. డిసెంబర్ 25న మా చిత్రం రాబోతోంది. అందరూ థియేటర్లో ఈ మూవీని చూడండి. అందరూ ఎంజాయ్ చేసేలా మా సినిమా ఉంటుంద్థి అని అన్నారు. కార్యక్రమంలో పలాస నటుడు లక్షన్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ కూరెళ్ళ సాయిలక్ష్మీ గణపతి శాస్త్రికి ఘన నివాళులు

- డాక్టర్ శాస్త్రికి మరణం లేదు: రూపాకుల రవికుమార్

విశాఖపట్నం, ప్రభాతవార్త



శ్రీగాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, భారతీయ జనతా పార్టీ వైద్య విభాగము, ప్రకృతి చికిత్సలయము మహారాణి పేట సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవికుమార్, డాక్టర్ ఎస్. లక్ష్మీనారాయణ ముందుగా శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ శాస్త్రితో 25 సంవత్సరాలుగా అనుబంధము కలదని వైద్యుని రూపంలో ఉన్న దేవుడు, పరోపకారి, సామాజిక సేవకుడు అని అన్నారు. భౌతికంగా లేకపోయినా అందరి మనసులలో కొలువై ఉంటారని అన్నారు. జీవీఎంసీ చీఫ్ మెడికల్ అధికారిగా, కేజీహెచ్ సి ఎస్ ఆర్ ఎమ్ఓగా, ప్రభుత్వ చాతి ఆసుపత్రి సి ఎస్ ఆర్ ఎమ్ ఓ గా సంస్థల అభివృద్ధికి, సకాలంలో రోగులకు సేవ లు అందించటములో కృషి చేశారని, కోవిడ్ సమయంలో రెండు సంవత్సరాల పాటు రేయింపవలు సేవలందించారని కొనియాడారు . విశాఖ నగరంలో మురికివాడలలో అనేక పల్స్ పోలియో సెంటర్స్ ను స్థాపించి పోలియో రహిత సమాజమునకు కృషి చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ లక్ష్మీనారాయణ, డాక్టర్ ఎస్ శ్రీలక్ష్మి, భారతీయ జనతా పార్టీ విశాఖ నగర్ ఉపాధ్యక్షులు చొక్కాకుల రాంబాబు, మహారాణిపేట బిజెపి మండల అధ్యక్షులు దేవర చంద్రశేఖర్ రావు, ఓ ఆల్బర్ట్, సుశీల, రమణ, కొండమ్మ, బంగారమ్మ, లక్ష్మీ. మొదలగు వారు పాల్గొన్నారు డాక్టర్ శాస్త్రి కి నివాళులర్పించారు డాక్టర్ శాస్త్రి ప్రేమ సమాజంలోని కుష్టు రోగులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐక్యతతోనే హక్కులు సాధన

గాజువాక,డిసెంబర్ 7,ప్రభాతవార్త



జీవీఎంసీ 70వ వార్డు ఎల్.వి నగర్ లో శ్రీ తిరుమల దేవరాయ కాపు తెలగ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమం ఆదివారం ఘణంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్, గాజువాక బీజేపీ ఇంచార్జ్ డా.కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ కాపులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఒకరికొకరు సహాయం చేసుకుంటూ అందరూ కలసి మెలిసి ఉండాలని కోరారు. నిర్వాహకులు సతీష్ మాట్లాడుతూ అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని ఆటపాటలతో సంతోషంగా గడిపారని, అనంతరం అందరూ కలిసి వనభోజనాలు చేసారన్నారు. అనంతరం కేఎన్ఆర్ ని సాలువాతో ఘణంగా సత్కరించి మొక్కని అందజేశారు. కార్యక్రమంలో కాపు సంఘం నాయకుడు సిరసపల్లి నరసింగరావు,అప్పారావు,శ్రీను,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకలో టీడీపీకి షాక్ టిడిపి నుంచి వైసీపీలోకి భారీ చేరికలు

గాజువాక,డిసెంబర్ 7,ప్రభాతవార్త



విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గం 73వ వార్డులో టిడిపికి షాక్ తగిలింది. వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత ఆధ్వర్యంలో వార్డు టిడిపి మాజీ అధ్యక్షులు గొలగాని రమణతో పాటు సుమారు 50 మంది టీడీపీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. గాజువాక వైసీపీ పరిశీలకులు, తైనాల విజయ్ కుమార్, గాజువాక నియోజవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అవడంతో టిడిపి పార్టీ నుంచి వైసిపి పార్టీలోకి చేరుకులు మొదలయ్యాయని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని వారు కోరారు. పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాల వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 73వ వార్డు వైసిపి అధ్యక్షులు సౌకత్ ఆలీ, పైడినాయుడు, జి. సత్యం రెడ్డి, రామకృష్ణ రాజు,బొట్ట సత్యనారాయణ,ఎం భగవాన్ వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో హుందాగ బ్రతకండి!

- సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు అన్నీ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త



రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రౌడీ షీటర్లకు హెచ్చరించారు. జోన్1 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డీసీపీ మణికంఠ ఆదేశాల మేరకు నార్త్ ఏసిపి అప్పలరాజు, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి, ద్వారక ఏసిపి నరసింహమూర్తి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత అధికారుల చేత రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అలాగే జోన్ 2 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డిసిపి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు హార్బర్ ఎసిపి కాళిదాసు, సౌత్ ఏసిపి శ్రీనివాసరావు, వెస్ట్ ఎసిపి పృధ్వి రాజు వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లో సంబంధిత పోలీస్ అధికారుల చేత రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహింప చేశారు..అలాగే టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో సీఐలు భాస్కరరావు, అప్పలనాయుడు ల ఆధ్వర్యంలో రెండు జోన్లలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

### రౌడీ షీటర్లకు వన్ టౌన్ సీఐ పూడి వరప్రసాద్ కౌన్సిలింగ్ :

సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఆదివారం రౌడీషీటర్లకు వన్ టౌన్ సిఐ పూడి వరప్రసాద్ రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షింది లేదని హెచ్చరించారు. ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమానితుల కదలికలను పోలీస్ శాఖ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందన్నారు. విశాఖను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పాత నేరస్థులు, సస్పెక్ట్ షీటర్లకు, రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చినట్టు వన్ టౌన్ సిఐ పూడివరప్రసాద్ ప్రభాతవార్తకు తెలిపారు.

## ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుంది సినీ హీరో సుమన్

గాజువాక, డిసెంబర్ 7,ప్రభాతవార్త




గాజువాక ఉక్కునగరం సీ భవన్‌లో ఆంధ్ర ప్రదేశ్ వడోకాయ్ కరాటే దు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే గ్రేడింగ్ బెల్ట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ హీరో, మార్షల్ ఆర్ట్స్ చైర్మన్ సుమన్ తల్వార్, గౌరవ అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసంతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుంద ‘న్నారు. పలువురు విద్యార్థులకు కరాటేలో వైట్,యెల్లో,బ్లూ,గ్రీన్,బ్రౌన్,ఆరెంజ్, బ్లాక్ బెల్టులు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అనంతరం అతిథులకు సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసారు. కార్యక్రమంలో సౌత్ ఇండియా అధ్యక్షుడు సీనియర్ కోచ్ సతీష్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి అంబు,అతిథులు గూటూరు శంకరరావు,గంధం వెంకటరావు, ప్రగడ నాగేశ్వరరావు,కోచ్లు గోవర్ధన్, సరస్వతి, రాజేశ్వరి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో 283 మందికి వైద్య పరీక్షల

ఆరిలోవ, డిసెంబర్ 7, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డు ముస్తఫా కాలనీ, ప్రశాంత్ నగర్ వద్ద తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగరాజు (వి జ్యువలరీ మార్ట్ పార్ట్నర్) వైద్యం నారాయణో హరి నినాదంతో పేదలకు సేవ చేయాలనే ఆలోచనతో “ఉచిత వైద్య శిబిరం“ ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 283మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపు ముస్తఫా కాలనీలో పెట్టినందుకు ముస్లిం మత పెద్దలు కాకి గంగ రాజు ను అభినందించారు. ఈ వైద్య శిబిరంలో టీడీపీ నాయకులు ఒమ్మి సన్యాసి రావు, వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు, వార్డ్ ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, గాడి సత్యం, వార్డు కార్యదర్శి పేపర్ నాయుడు, సీనియర్ నాయకులు మూది అప్పారావు, ఎస్.కె. ఖలేషా, లింగం సత్యనారాయణ, రంగాల మంగరాజు, రేఖా జ్యోతి తదితరులు పాల్గొన్నారు,

## పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

- 13 జూదరులు అరెస్ట్ రూ. 73 వేలు స్వాధీనం



విశాఖ క్రైమ్, ప్రభాతవార్త

విశాఖ నగరంలో పేకాట స్థావరాల పై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి జూదరులను అరెస్ట్ చేశారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ నగర్ లోనూ, ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బీపీ కల్లాల ప్రాంతాల్లో ఆర్గనైజింగ్ పేకాటలు జరుగుతున్నట్టు సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ సీఐలు భాస్కర రావు, అప్పల నాయుడు లకు తమ సిబ్బందితో కలిసి ఆదివారం స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ మేరకు ఆరిలోవలో ఆరుగురుని అదుపులోనికి తీసుకొని రూ.48 వేలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆనందపురంలోని ఏడుగురుని అదుపు లోనికి తీసుకొని రూ.25 వేలు స్వాధీనం చేసుకు న్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను సంబంధిత పోలీసులకు అప్పగించారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

I, BONAM SIRISHA W/O BONAM SRINIVASA RAO, previously called BONAM SHIREESHA R/O 9-307, RAMALAYAM VEEDHI, VISALAKSHINAGAR, VIZAG now changed my name from BONAM SHIREESHA to BONAM SIRISHA. Henceforth I will be called as BONAM SIRISHA for all purposes. (Ro.No.33483)

I, TADI BALAKUMARI W/O TADI ADINARAYANA REDDY previously called BALA KUMARI R/O 5-49, PEDDHA VEEDHI, PULAGURTHA, EAST GODAVARI, now changed my name from BALAKUMARI to TADI BALAKUMARI. Henceforth I will be called as TADI BALAKUMARI for all purposes. (Ro.No.33494)

I, TADI ADINARAYANA REDDY S/O SATHIREDDY, previously called ADINARAYANA REDDY, R/O 5-49, PEDDHA VEEDHI, PULAGURTHA, EAST GODAVARI, now changed my name from ADINARAYANA REDDY to TADI ADINARAYANA REDDY. Henceforth I will be called as TADI ADINARAYANA REDDY for all purposes. (Ro.No.33495)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## డాక్టర్ బి.ఆర్ కు ఘన నివాళులు.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మండల పరిషత్ ప్రత్యేక అధికారి విజయ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమెతోపాటు ఎంపీడీవో బి. చైతన్య, ఏవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, ఎంఈఓ నరేష్,అదనపు ఎంఈఓ నాగన్న దొర,ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉషారాణి, ప్రధానోపాధ్యాయులు శ్రీలక్ష్మి, వేమగిరి నూకరాజు, బాలాజీ,తెలుగు ఉపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎన్వీఎస్ ఆచార్యులు, ఏపీఎం భాగ్యలక్ష్మి, మండల పరిషత్ నిర్వాహకులు జ్యోతి, పలువురు పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## చొక్కా కాశీ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన పిక్కి స్వామి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన చొక్కా కాశి క్యాన్సర్ బారిన పడి అనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితులు తెలుసుకున్న జనసేన నాయకులు పిక్కి స్వామి ముందుకొచ్చి ఆ కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు, నిత్యవసర సరుకులు అందజేశారు. గ్రామంలో గత కొద్ది కాలంగా క్యాన్సర్ బారిన పడి అనారోగ్యంతో బాధపడుతున్న చొక్కా కాశి కుటుంబానికి ప్రతి ఒక్కరూ తన వంతు సహాయంగా నిలుస్తారని పీక్కి స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీక్కి కోటి, వాసపల్లి అప్పలరాజు, పీక్కి శ్రీను,జామి అప్పలరాజు,సుదుల శ్రీను, కందల నూకరాజు, చోడిపిల్లి ప్రసాద్, ధైలపల్లి రాజు ఉన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి (కలెక్టరేట్),డిసెంబర్ 7, ప్రభాతవార్త**



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పి జి ఆర్ ఎస్) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు.

## లక్ష్మీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చోడవరం, డిసెంబరు 7, ప్రభాతవార్త**



చోడవరం మండలం లక్ష్మీపురం రైతు భరోసా కేంద్రంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ధాన్యం సేకరణ నిమిత్తం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని వాటిని ధాన్యం రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. అలాగే రైతులు దళారుల బారిన బడే నష్టపోవద్దని ప్రభుత్వం గిట్టుబాటు ధర అందిస్తుందని చెప్పారు. అధికారులు కూడా ధాన్యం రైతులను మరింత చైతన్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎక్స్ సర్పంచ్ సిరిసొల్ల సత్యారావు, ఎక్స్ వైస్ ఎంపీపీ నాని కుమార్, చిన్న, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోట నగేష్, వీసం లను సత్కరించిన చిన్ముద్ర సేవా సంఘం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శబరిమల పంపా వద్ద తెలుగు భక్తులదరికి ఉచిత అల్పాహారం, బిక్ష ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ,ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ లను గురు స్వామి చంటి స్వామి ఆధ్వర్యంలో శబరిమల వద్ద ఘనంగా సత్కరించారు . అఖిలభారత అయ్యప్ప చిన్నద్ర సేవా సంఘం జాతీయ అధ్యక్షులుగా పాయకరావుపేట ప్రాంతానికి చెందిన చంటి స్వామి పర్యవేక్షణలో తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఇటువంటి గొప్ప అవకాశం కలుగ చేయడం చాలా సంతోషమని తోట నగేష్ అన్నారు. వీరితోపాటు పోలినాటి వీరబాబు, నున్న గణేష్, అల్లాడ పండు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఆరుద్ర నక్షత్ర పూజలు

**చోడవరం, డిసెంబరు 7, ప్రభాతవార్త**



మార్గశిర మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున చేసే అభిషేకం మహాశివరాత్రి అభిషేకం వలెనే విశేష ఫలములను అందిస్తాదని భావిస్తూ ఆదివారం చోడవరంలో గల శివాలయాలలో శివునికి ఆరుద్ర నక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కొలివైవున్న శ్రీ నాగేశ్వర స్వామి వారి కి ఆదివారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం సహస్రనామార్చన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ సభ్యులు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే చోడవరం స్వయంభు గౌరీశ్వర స్వామి వారి సన్నిధిలో కూడా ప్రధాన అర్చకులు చలపతి ఆధ్వర్యంలో స్వామివారికి విభూది



కుంకుమ పూజలు పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయాల్లో తెల్లవారుజామున మూడు గంటల నుండి పంచామృతాభిషేకాలు రుద్రాభిషేకం చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా ప్రారంభమైన ఘంటసాల జయంతి వేడుకలు..

**జ్యోతి ప్రజ్వలన చేసి పాటల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.. ఘంటసాల కళామందిర్ ఆడిటోరియం నిర్మించే విధంగా చర్యలు.. ఎమ్మెల్యే**

**ఎలమంచిలి, డిసెంబర్ 7,ప్రభాతవార్త**

అమరగాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి ఉత్సవాలు పట్టణములోని ఘంటసాల కళామందిర్ లో, ఘంటసాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే అత్యుత్తమ గాయకుడిగా ఘంటసాల వెలుగుందారని, ఆయన పాటలు ఎంతోమంది గాయని గాయకులుగా ప్రతిభ కనబరిచారని అన్నారు. ఘంటసాల కళామందిర్ ప్రస్తుతం రేకుల షెడ్డులో నిర్వహిస్తున్నారని దీనిని కళామందిర్‌గా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.త్వరలోనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలియజేశారు. నియోజకవర్గం లోని మునగపాక లోని ఏసి ఆడిటోరియం, మామిడాడ కొత్తూరులోని యోగ సెంటర్, ఎలమంచిలి పట్టణంలోని ఘంటసాల కళామందిర్ ఆడిటోరియం నిర్మాణానికి చర్యలు చేపడుతామన్నారు. తాను చిన్నతనంలోనే ఘంటసాల జయంతి ఉత్సవాలలో పాల్గొని పాటలు పాడానని అన్నారు. అసెంబ్లీలో




జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొని దేశవ్యాప్తంగా ఎన్నో కోట్ల అభిమానుల అభిమానాన్ని పొందానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఘంటసాల పాట పాడి అభిమానులను పోటీల్లో పాల్గొనేవారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు పాటల పోటీలు నిర్వహించి మొదటి బహుమతి 5000, ద్వితీయ బహుమతి 3000, తృతీయ బహుమతి 2000, పాల్గొన్న ప్రతి గాయకుడికి కూడా కౌన్సిలేషన్ బహుమతులు



ఇవ్వనున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీపీ రాజాన శేషు, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బోద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, చార్టెడ్ అకౌంటెంట్ బండారు సత్య బంగారు శెట్టి, విశ్రాంతి ఉద్యోగులు సోమేశ్వరరావు, ఆడారి చిన్నా,అసోసియేషన్ సభ్యులు ఆడారి పూరి జగన్నాథం, శంకర్రావు, వానం నాగేశ్వరరావు, కొండలరావు, సాంబశివరావు సభ్యులు గాయని గాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలే లక్ష్యం: డివైఈవో పెన్నాడ అప్పారావు

### పది విద్యార్థులతో ముఖాముఖి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మార్చినెలలో జరుగబోయే పదవతరగతి పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఈనెల ఆరవ తేదీనుండి నిరాటంకంగా నిర్వహిస్తున్న పదవతరగతి వందరోజుల యాక్షన్ ప్లాన్ అదనపుతరగతులను ఆదివారం స్థానిక బాలుర,బాలికల ఉన్నతపాఠశాలలతోపాటు కే జీ బీ.వీ పాఠశాలను డి.వై ఈ వో పెన్నాడ అప్పారావు పరిశీలించారు. నేరుగా విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతీరోజూ ఒక సబ్జెక్టు పై రివిజన్ టెస్ట్ లు ఉంటాయని, ఎప్పటికప్పుడు వాటిని దిద్ది లీప్ యాప్ లో మార్కులను నమోదుచేయాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు.ఇంగ్లీష్, సోషల్ సబ్జెక్టులలో ఎంతమంది వెనుకబడి ఉన్నారో పరిశీలించి అంకితభావంతో వారిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలన్నారు.గతేడాది కంటే మండలంలో అన్ని పాఠశాలల్లో ఉత్తీర్ణతా శాతం పెరగాలన్నారు పిల్లలను రైజింగ్ స్టార్, షైనింగ్ స్టార్ లుగా విభజించి ప్రతీరోజూ వారిప్రగతిని అంచనావేసి మంచి ఫలితాలను తీసుకుని వచ్చే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు.ఈ విద్యా సంవత్సరంలో పరీక్షలు పూర్తి అయ్యేదాకా పర్యవేక్షణ మరింత కఠినతరం కానుందని ,సెలవురోజులలో నిర్వహించే తరగతులను ఇచ్చిన టైంటేబుల్ ప్రకారమే నిర్వహించాలని అన్నారు.ప్రతీరోజూ నిర్వహించే రివిజన్ టెస్టులలో ఏ విద్యార్థి ఇంకా వెనుకబడి ఉన్నాడో గుర్తించాలన్నారు. కె.జీ.బీ.వీ పాఠశాలలకు ప్రత్యేక స్థానం ఉందని,ఇక్కడ చదువుతున్న విద్యార్థులు కూడా జిల్లా స్టేట్ టాపర్ లుగా నిలవాలని,కష్టపడి చదివితే ఉజ్జ్వల భవిష్యత్తు ఉటుందనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. దేవవరం హైస్కూల్లో నిర్వహిస్తున్న అదనపుతరగతులను స్థానిక మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ పరిశీలించారు. అనంతరం కేజీబీవీ లో మధ్యాహ్న భోజనాన్నిడివైఈవో పెన్నాడ అప్పారావు స్వయంగా రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల వాతావరణం పరిశుభ్రంగా ఉండడంతో ఉపాధ్యాయులను అభినందించారు. ఆయనతోపాటు ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎన్వీఎస్ ఆచార్యులు, సత్యవతి ,కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల హైయిర్ పెన్షన్ తక్షణం అమలు చేయాలి

### - విశ్రాంతి ఉద్యోగుల ఆత్మీయక సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ వెంకట్రావు

**అనకాపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



రోడ్డు రవాణా సంస్థలో పనిచేసిన విశ్రాంతి ఉద్యోగులకు అమలు చేస్తానన్న హైయిర్ పెన్షన్ తక్షణం అమలు జరపాలని ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి ఏ వెంకట్రావు డిమాండ్ చేశారు. మండలంలో సిహెచ్ ఎర్రవరం సమీపంలో ఉన్న అడవి రాజులు బాబు గుడి వద్ద ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో ఆయన కోశాధికారి ఎం జగ్గారావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి వి కే రాయ్ దేశాలకు వీరు మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ జడ్జిమెంట్ ఇచ్చినప్పటికీ పెన్షన్ అమలు చేయడంలో అలసత్వం వహిస్తుందని అన్నారు. ఉద్యోగులంతా హైయిర్ పెన్షన్ కోసం డబ్బులు చెల్లించి ఏడాది కావస్తుందన్నారు. ఆలస్యమైన ఉద్యోగులు అపరాధ రుసుముతో కలిపి చెల్లించారని తెలిపారు. ఇందుకోసం అసోసియేషన్లు పోరాడుతున్నప్పటికీ ఢిల్లీ చీఫ్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ఆదేశాల మేరకు న్యాయం జరగలేదన్నారు. ఆర్టీసీ డిపోల పరిధిలో చిన్న చిన్న పొరపాట్లను టెండి ఫామ్ స్లో ఉంచినప్పటికీ వారి వారి అప్లికేషన్లు రిజెక్ట్ చేశారని పేర్కొన్నారు. వీరికి కూడా అవకాశం కల్పించాలని సమస్యలు పరిష్కరించి ఢిల్లీ పెద్దలు సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఏపీఎస్ఆర్టీసీ ఆసుపత్రిలో వైద్యునిమంతం డబ్బులు చెల్లించి వైద్యం పొందుతున్న కార్మికులను ఆగే 2020 తరువాత పదవీ విరమణ పొందిన వారికి కూడా వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. రెండు ఏళ్ల క్రితం నుండి విశ్రాంతి ఉద్యోగులకు సూపర్ లగ్జరీ బస్సుల్లో ప్రవేశం లేకుండా చేశారని వీటిని అమలు చేసే విధంగా ఎండి కృషి చేయాలన్నారు.

## ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు

### - పాటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మాజీ ఎంపీ పప్పల చలపతిరావు

**ఎలమంచిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



పట్టణంలోని ఘంటసాల కళామందిర్ లో ఘంటసాల 103వ జయంతి వేడుకలు సందర్భంగా ఆదివారం పాటల పోటీలను నిర్వహించారు. ఈ పాటల పోటీల్లో గెలుపొందిన వారికి సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఘంటసాల పాటలు ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా ఉంటాయని అన్నారు. ఘంటసాల జయంతి సందర్భంగా పాటల పోటీలు నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాటల పోటీల్లో ప్రథమ స్థానం హరిణి, ద్వితీయ స్థానం అప్పారావు, తృతీయ స్థానం జగదీశ్వరి, ప్రత్యేక బహుమతి సూర్య కుమారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, కొటారు కొండబాబు, ఘంటసాల కల్చర్ అసోసియేషన్ సభ్యులు ఆడారి పూరి జగన్నాథం,వి నాగేశ్వరరావు, శంకర్రావు, పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం...

**ఎలమంచిలి డిసెంబర్ 7 ప్రభాతవార్త**




మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు ఎర్రవరం గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు ఆధ్వర్యంలోశంకర్ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 98 మంది కి కంటి పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్ నిమిత్తం 16 మందికి విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ మేనేజర్ అరుణ్ కుమార్, డాక్టర్ గీతాంజలి, ఎర్రవరం గ్రామానికి చెందిన పిట్టా గోవింద్, పిట్టా రమణ, విరసం గంగరాజు, ధూళి అప్పల చిట్టి, పిట్టా దాసుబాబు, తంటపు రెడ్డి దాసు, పిట్టా బాబ్జి, పిట్టా తాతరావు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు మోడల్ పరీక్ష

### - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.బాబ్జి

**ఎలమంచిలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంగా పదో తరగతి విద్యార్థులకు నమూనా పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి బాబ్జి మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మోడల్ పరీక్ష ద్వారా విద్యార్థులకు మేలు కలుగుతుందని పదో తరగతి పబ్లిక్ పరీక్ష భయాందోళన విద్యార్థులకు దూరమవుతుందని దీని ద్వారా విద్యార్థులకు మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చాలామంది విద్యార్థులు చక్కగా చదివినప్పటికీ కూడా కొత్తగా పరీక్ష కేంద్రం వద్ద వాతావరణం చూసి భయాందోళనకు గురి అవుతున్నారని,ఇలాంటి పరిణామం లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్ష వాళ్లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు . ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల్లో ఉన్నటువంటి ప్రతిభ వెలుగు తీసేందుకు ఉపయోగపడుతుందన్నారు . ఈ ఈ మోడల్ పరీక్షలో 500 మంది విద్యార్థుల హాజరయ్యారని అన్నారు. పరీక్షలలో ప్రతిభ కనబరిచిన మొదటి 10 మందికి త్వరలో బహుమతి ప్రధానం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రాజు, అజయ్, సంతోష్, నియోజవర్గ నాయకులు ప్రసాద్, ఆనంద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

### - అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణికాన బాబురావు


**అనకాపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



యాదవులు అన్ని రంగాల్లో రాణించాలనీ అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు భరణికాన బాబురావు అన్నారు. ఆదివారం బొజ్జన్న కొండ వద్ద అనకాపల్లి నియోజక వర్గ యాదవ సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. సంఘం నియోజక వర్గ అధ్యక్షుడు పంచదార్ల సూరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా భరణికాన బాబురావు పాల్గొని మాటాడుతూ యాదవులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. విద్యకు ప్రాధాన్యతను ఇవ్వాలని చెప్పారు. గ్రామ స్థాయిలో యాదవులను చైతన్యం చేయాలన్నారు.రాజకీయంగా అన్ని పదవులకు పోటీ పడాలన్నారు. యాదవులు ఓటుబ్యాంకుకే కాకుండా రాజకీయంగా రాణించడానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. రాజకీయం చేసే వారు అన్ని వర్గాలనీ కలుపుకుపోవాలన్నారు. అనంతరం అనకాపల్లి, కశింకోట మండలాల సంఘం నూతన కమిటీలు ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడు భరణికాన బాబురావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అనకాపల్లి అధ్యక్ష కార్యదర్శులుగా తుమ్మపాల ఎంపిటిసి పంచదార్ల కన్నారావు, కురందాసు ముత్యాల నాయుడు, కశింకోట అధ్యక్ష కార్యదర్శులుగా కరక రాజు, చొప్పా అప్పలనాయుడు, అనకాపల్లి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగా కారుకుండి కన్నా యాదవ్, కోనా ఉమా, అనకాపల్లి మండల యూత్ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులుగా పల్లా తాతారావు, ముప్వల సూర్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ గౌరవ అధ్యక్షులు భరణికానా నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి కరక సోము నాయుడు, అడ్వకేట్ బంధం రమణ, గోకివాడ శ్రీరాములు, నియోజవర్గ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాము యాదవ్, జిల్లా యాదవ్ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షులు నంబారు సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ.!


**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్ రాయవరం మండలం రేవుపోలవరం గ్రామ శివారు కొత్త రేవుపోలవరం గ్రామాల పరిధిలో ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. యజ్జల ముసలమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు యజ్జల బంగారు చిట్టి స్నేహితులతో కలిసి దుప్పట్లు అందజేశారు. చలికాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు చలి నుంచి రక్షణ పొందేందుకు ఈ దుప్పట్లను అందజేస్తున్నామని బంగారు చిట్టి తెలిపారు. వృద్ధులు శీతాకాలంలో తీసుకోవలసిన ఆరోగ్య, జాగ్రత్తలపై సూచనలు కూడా ఇచ్చారు. ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ గత కొన్నేళ్లుగా సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, గ్రామ ప్రజలకు వివిధ విధాలుగా సేవలు అందిస్తూ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, స్థానికులు బంగారు చిట్టిని అభినందించారు. కార్యక్రమంలో కోడ లోవరాజు, గనగళ్ల మధు, దూడ నూకరాజు, గరికిన రమణ, గరికిన గోవిందు, గనగళ్ల శ్రీను, ఎరిపల్లి ముసిలి, కంబాల అనీల్, చోడిపల్లి లోవరాజు, బత్తిన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖాదరవల్లి ఉరుసు పండగ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెద్ద బోదు గళ్ళంలో గ్రామంలో భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ఖాదరవల్లి ఉర్సు పండగ నిర్వహించారు. గుర్రంపై బావుటాలు వేసి వీధుల్లో ఊరేగించారు. అనంతరం మత పెద్దల ఆధ్వర్యంలో ఖాదర్ వల్లి నిషాని వద్దకు తీసుకెళ్లి ప్రార్థనలు చేసి బావుటాలు ఎగరవేశారు.




# పేద మహిళ .. పెద్ద మనసు

భూముల ధరలు అకాశాన్ని అంటుతోన్న రోజులివి. సెంటు భూమిని వదులుకోవడానికీ ఆలోచిస్తారు. అలాంటిది రూ.లక్షలు విలువ చేసేదాన్ని ఎవరైనా వదులుకుంటారా? కానీ ఆత్రం తేతుబాయి ఇచ్చేశారు. అలాగని తనేమీ లక్షాధికారి కాదు..చిన్న గుడిసె ఆమె నివాసం. ఆదిమ గిరిజనులు.. వీళ్లు ఎక్కువగా ఆదిలాబాద్ జిల్లాలోనే కనిపిస్తుంటారు. ఆ తెగకు చెందినవారే లేతుబాయి. ఆదిలాబాద్ జిల్లాలోని జిల్లాలోని దుబ్బగూడ (ఎస్) గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన సాహెజ్ ఈమె ఊరు. ఇటీవల అక్కడి 16 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. కొందరు నిర్మాణ పనులూ చేపట్టారు. కానీ వారిలో 10 మందికి సొంత స్థలం లేకపోవడంతో పనులు ముందుకు సాగేదు. అప్పుడు వాళ్లంతా లేతబాయిని స్థలం కోసం ఆశ్రయించారు. తహసీల్దార్ నుంచి విషయం తెలుసుకున్న ఆమె 'నా ఎకరం భూమి తీసుకోండి. ప్రతిఫలింగా నాకేమీ డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదు. స్థలాలు లేనివాళ్లందరికీ దానిలో ఇల్లు కట్టించి ఇవ్వండి' అని చెప్పారు. అలా రాయించిన అఫిడవిట్ మీద సంతకం పెట్టి, స్వయంగా తహసీల్దార్‌కి అందించారు. ఆమె చర్య ఎంతోమందిని ఆశ్చర్యానికి గురి చేసింది. నిజానికి లేతుబాయికి పక్కా భవనం లేదు. ఆమె నిసించేదీ చిన్న పూరింట్లో. వ్యవసాయా ధారిత కుటుంబం. ఈమెకు ముగ్గురు అబ్బాయిలు. ఒకరు కూలీపనులు చేస్తూ, మరొకరు తాపీ మేస్త్రీగా ఇంకొకరు ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆమె అలా భూమి ఇచ్చినా భర్తకానీ, కోడుకులు కానీ అడ్డు చెప్పలేదట. 'సొంతిల్లు చాలామంది కల. ప్రభుత్వం నుంచి ఆ అవకాశం వచ్చింది. కానీ స్థలం లేదని తోటివాళ్లు ఎక్కడ ఇల్లు కట్టుకోలేరో, తరవాత ఈ కారణంగా ఎక్కడ గొడవలు పడతారోనని భయమేసింది. మా వాళ్లంతా ఐకమత్యంగా ఉండాలనేది నా కోరిక. నేనొక్కదాన్ని కొంత భూమి వదులుకుంటే అందరం ఒకేచోట కలిసి మెలసి ఉండొచ్చు అనిపించింది. అందుకే నా పేరిట ఉన్న ఎకరం పొలం సంతోషంగా ఇచ్చేశా' అంటోన్న లేతుబాయి పెద్ద మనసుకి జోహార్ చెప్పాల్సిందే! ◻

# బుగ్గలకు 'సహజ' మెరుపు!



చాలామంది మేకప్ వేసుకునేటప్పుడు చెక్కిళ్లు/బుగ్గలకు అధిక ప్రాధాన్యం ఇస్తుంటారు. అయితే మేకప్‌తో కాకుండా సహజసిద్ధంగా కూడా చెక్కిళ్ల అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. అదెలాగంటే..

**బీట్‌రూట్‌తో...** బీట్‌రూట్ రసంలో కొద్దిగా గ్లిజరిన్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ, చెక్కిళ్లకు అప్లై చేసుకోవాలి. తర్వాత మృదువుగా మర్దన చేసుకుంటూ ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మారడమే కాదు.. చెక్కిళ్లు కూడా గులాబీ రంగులో మెరిసిపోతాయి.

**అరటితో..** బాగా పండిన అరటిపండు తీసుకుని మెత్తగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి రాసుకుని పూర్తిగా ఆరనివ్వాలి. తర్వాత కాస్త గోరువెచ్చగా ఉన్న నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అరటిపండు చర్మానికి సహజసిద్ధమైన మెరుపును అందిస్తుంది. బుగ్గల్ని ప్రకాశవంతంగా, మృదువుగా మార్చుతుంది.



**నిమ్మ, కీరాదోస రసంతో...** నిమ్మరసం, కీరాదోస రసం కొద్ది మోతాదిలో తీసుకొని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమంలో కొద్దిగా తేనె, పాలు కూడా కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల చెక్కిళ్లకు కొత్త కళ వస్తుంది.

**పండ్లతో ప్యాక్స్..** సాధారణంగా ఫేషియల్ చేసుకొన్నప్పుడే కాదు. చర్మం మెరుపు కోసం వివిధ ఫేస్‌ప్యాక్స్ కూడా వేసుకుంటుంటారు చాలామంది. అయితే ఇందుకు ఉపయోగించే ఫ్రూట్‌ప్యాక్స్‌లో ఎరుపు రంగులో ఉన్న పండ్లను ఎక్కువగా ఉపయోగిస్తే చెక్కిళ్లకు సహజసిద్ధమైన ఎరుపుదనాన్న తీసుకురావచ్చంటున్నారు నిపుణులు. టామాటోలతో.. రెండు టొమాటోలు తీసుకుని గుజ్జులా చేసి రసం తీసుకోవాలి. ఇందులో కొద్దిగా నీళ్లు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం శుభ్రం చేసుకుంటే ఆశించిన ఫలితాలు పొందచ్చు. ◻



# శ్రమిస్తే ఎవరైనా విజయం సాధిస్తారు..

తనవాళ్ళ, పిల్లలకోసం ప్రతి ఇల్లాలూ వంటింట్లో ఏదో ఒక ప్రయోగాలు చేస్తూనే ఉంటుంది. అందుకు కాజా పద్మావతి మినహాయింపు కాదు. అయితే ఆమె ఆ చిట్కాలను తన కుటుంబానికే పరిమితం చేయలేదు. అందరికీ అందిస్తూ.. వ్యాపారంగానూ మలుచుకున్నారు.

పద్మావతి ది కృష్ణా జిల్లాలోని మల్లవల్లి. పిల్లల ఆరోగ్యం కోసం తపన పడేవారు. వాళ్ల వయసుకు తగ్గ బరువు ఉండటానికి ప్రకృతి వైద్యుల సూచనలతో వివిధ రకాల దినుసులతో రాగి మాల్ట్ తయారు చేశారు. ఇది తన పిల్లలు, ఇంట్లోవాళ్లకి సానుకూల ఫలితాలు ఇవ్వడంతో ఇతరులకీ అందించాలనుకున్నారు. 2005లో రూ.11వేలతో 'సూర్యాహోమ్ ఫుడ్స్' ప్రారంభించారు. రైతుల నుంచి రాగులు, సజ్జ, జొన్న, సోయా, ఉలవలు వంటివి కొని, మొలకెత్తించి పొడులుగా చేసి అమ్మేవారు. మొదట చుట్టుపక్కల వాళ్లే కొనేవారు. స్పందన బాగుండటంతో సూపర్ మార్ట్‌లకీ ఆమె ఉత్పత్తులు చేరాయి. మొలకెత్తిన విత్తనాలను ఎండబెట్టి, విటమిన్లు పోకుండా పొడిచేయడానికి ప్రత్యేక యంత్రాలనీ సమకూర్చుకున్నారు. మొదట చిరుధాన్యాలపైనే దృష్టిపెట్టిన ఈమె తరవాత డ్రైఫ్రూట్స్‌సహా 15 రకాల పొడులు తయారుచేశారు. ఇవేకాదు, తులసి, మునగ, అరటి, పుదీనా, దోసకాయ, శొంఠిలతో కారప్పొడులనూ చేస్తూ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కలిపి నెలకు సుమారు 10 టన్నుల వరకు విక్రయిస్తున్నారు. ఈమె వ్యాపారానికి కొవిడ్ సమయం బాగా సాయపడింది. రోగనిరోధకశక్తి పెరిగేందుకు చాలామంది ప్రధాని, నిపుణుల సూచనమేరకు తృణధాన్యాలు, సోయా, శొంఠి వంటివాటిపై ఆధారపడ్డారు. అలా పద్మావతి ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. చాలామంది తమకోసమే కాదు.. విదేశాల్లోని బంధువులకీ కొరియర్ ద్వారా పంపుతున్నారు. తన పిల్లల ఆరోగ్యం కోసం పాటించిన ఈ ఇంటి చిట్కాలతోనే తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు పద్మావతి. పిల్లల్ని ఇంజినీరింగ్, మెడిసిన్ చదివించారు. ఇప్పుడు వాళ్లు అమెరికాలో స్థిరపడ్డారు. వ్యాపారం మెరుగవ్వడంతో భర్త రవిచంద్రన్ ఉద్యోగాన్ని వదిలి వ్యాపారంలో ఆమెకు సాయపడుతున్నారు. ప్రభుత్వ తోడ్పాటుతో మల్లవల్లి పారిశ్రామికవాడలో పరిశ్రమనీ ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం 20 మందికి ఉపాధినీ కల్పిస్తున్నారు. కష్టాన్ని నమ్ముకొని శ్రమిస్తే ఎవరైనా విజయం సాధించొచ్చు. అంటారీమె. ◻


# ప్రతిఫలం



మనం ఎప్పుడు కూడ దేవున్ని మన సుఖం కోసం, మన కోరికలు గురించి విన్న వించకూడదు. మనం అందరి కొరకు ప్రార్థనా చేయాలి. ఈరోజుల్లో అందరు హోమాలు, పూజలు, అర్చనలు చేస్తున్నారు. కాని వారు చేస్తున్న పూజలో దేవున్ని ఏమి కోరుకుంటున్నారు. వాళ్ళ గురించి, వాళ్ళ కోరికలు గురించే. వాళ్ళ సమస్యలు నెరవేరాలని అడుగుతున్నారే కాని విశ్వం లో కాని దేశంలో కాని ఎటువంటి ఉపద్రవాలు జరగకూడదు. అందరు ఆయురారోగ్యాలతో ఉండాలి అని ఎవరు కొరరు. ఎవరో ఒకరిద్దరు తప్పా. అటువంటి వారిని వేళ్ళ మీద లెక్క పెట్టవచ్చు. అందరు సొంత సమస్యలు తీరాలని మొక్కుతూ ఉంటారు. ఇక వారికి ప్రతిఫలం ఎలా వస్తుంది. నీకు ఏమి కావాలో అంతా ఆయనకు తెలుసు. సర్వ జనాల కోసం మనం ప్రార్థన చేయాలి. ఎందుకంటె భగవంతుడు అత్యంత కరుణామయుడు, అపార కృపాశీలుడు. అందరి కొరకు ప్రార్థన చేస్తే, అప్పుడే మన కోరికలు నెరవేరుతాయి. నా కోరిక నెరవేరితే అది చేస్తాను, ఇది చేస్తాను అని అడగటం చాలా తప్పు. దేవున్ని ఎప్పుడు వ్యాపార దృష్టితో చూడకూడదు. అందుకే మన సమస్యలు అలానే ఉంటాయి. కోవెలకు ఎప్పుడు వెళ్లిన మోనంగా మన కోసం కాకుండ ఈ విశ్వం అంతటి కొరకు ప్రార్ధన చేయాలి. అప్పుడే నీకు ప్రతిఫలం వస్తుంది. స్వార్ధపు ఆలోచనలు, కోరికలు, పూజలు ఎన్నటికి నెరవేరవు. అవి కేవలం మన తృప్తి కొరకే. ప్రతిఫలం ఆశించి చేసేది ఎన్నటికీ దక్కదు.

**- కనుమ ఎల్లారెడ్డి.**

# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైదు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లీయర్‌గా, రంగు లతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

# చిటికెలో పరిష్కారం



కొన్ని చిట్కాలు పెద్ద సమస్యలకు కూడా చిటికెలో పరిష్కారం చూపిస్తాయి. అలాంటివాటిల్లో ఇవి కొన్ని..

- పార్టీకి వెళ్లే చివరి నిమిషంలో గోళ్లకు రంగు వేసుకోవాలన్న విషయం గుర్తొస్తుంది. అప్పుడే వేస్తే త్వరగా దుస్తులకు అంటుకుంటుంది. అసంపూర్తిగా చెరిగి గోళ్ల అందాన్నీ దెబ్బతీయొచ్చు. అలాకాకుండా ఉండాలంటే.. ఓ గిన్నెలో ఐస్ క్యూబ్స్ వేసి అందులో వేళ్లను పెడితే సరి.
- కొత్త చెప్పుల్ని కొన్న వెంటనే వేసుకుంటే కరుస్తాయి. వేళ్ళ, మడమల దగ్గర బొబ్బలూ వస్తాయి. ఇలా కాకుండా.. అక్కడ డియోడరెంట్ స్టిక్‌తో రుద్దితే లూబ్రికెంట్‌లా పనిచేస్తుంది. గ్లిజరిన్ కూడా వాడొచ్చు. ఇవి గాయాలు కాకుండా చూస్తాయి.
- అర్జంటుగా ఫంక్షన్‌కి వెళ్లాలి. చీరకి అక్కడక్కడా ముడతలు కనిపిస్తు న్నాయి. అలాగని ఐరన్ చేసే సమయం లేదు అనుకుంటే.. హెయిర్ స్ట్రెయిటనర్ వాడి చూడండి. కుచ్చిళ్లు బాగా వస్తాయి.
- . చీర మీద బ్లవుజు కాస్త వదులుగా ఉందనుకుంటే ట్రాన్స్‌పరెంట్ డబుల్‌సైడ్ టేప్‌ని అతికించండి సౌకర్యం గా ఉం టుంది. జ్యూయెలరీ కదల కుండానూ దీన్ని వాడొచ్చు.
- . డ్రెస్సుకున్న షో బటన్ ఊడి పడిపోయేలా ఉంది. గట్టిగా కుట్టేద్దామనుకుంటే సుదీదారం అందుబాటులో ఉండదు. అలాంటప్పుడు పారదర్శకంగా ఉండే నెయిల్‌పాలిష్‌ని దారంపై వేస్తే.. ఆ బటన్ ఊడిపడిపోకుండా ఉంటుంది. ◻

# తెర

## 'కామాఖ్య' ఇంటెన్స్ థ్రిల్లింగ్ ఫస్ట్ లుక్



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో అభినయ కృష్ణ దర్శకత్వంలో రూపొందనున్న థ్రిల్లింగ్ 'కామాఖ్య'. మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ శిజుగి లిగిదీ బ్యానర్ పై వద్దేపల్లి శ్రీవాణీనాథ్, యశ్వంత్ రాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలంగాణ మంత్రి సీతక్క 'కామాఖ్య' ఫస్ట్ లుక్ లాంచ్ చేసి టీంకు అభినందనలు తెలియజేశారు. ఇంటెన్స్, థ్రిల్లింగ్ గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఫస్ట్ లుక్‌కి సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. డైరెక్టర్ అభినయ కృష్ణ ఈ సినిమా కోసం మిస్టీరియస్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ యూనిక్ కథని సిద్ధం చేశారు. ఈ చిత్రంలో ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ, ఐశ్వర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి గ్యాని సంగీతం అందిస్తున్నారు. రమేష్ కుశేందర్ రెడ్డి డీవోపీగా వర్క్ చేస్తున్నారు. భూపతి యాదగిరి ఆర్ట్ డైరెక్టర్.

## 'ఘంటసాల' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్

ఇది మరో శంకరాభరణం అవుతుందన్న పముఖులు.. టాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు, తన విలక్షణమైన బాణీలతో కోట్లాది మంది ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న ఘంటసాల వేంకటేశ్వరరావు (ఘంటసాల) బయోపిక్ ఎంతో గ్రాండ్ గా తెరకెక్కింది. సి.హెచ్. రామారావు దర్శకత్వంలో ఘంటసాల ది గ్రేట్ అనే టైటిల్‌తో డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రంలో ఘంటసాల జీవితాన్ని ఆధారంగా చేసుకుని, ఆయన లైఫ్ లోని విభిన్న ఘట్టాలను కళ్ళకు కట్టినట్లు చూపించబోతున్నారు. అన్యుక్త్ రామ్ పిక్చర్స్ సమర్పణలో సి.హెచ్. ఫణి నిర్మాణ సారథ్యంలో సి.హెచ్. రామారావు రచన, దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కించారు. ఈ సినిమాలో కృష్ణ చైతన్య ఘంటసాలగా, మృదుల ఘంటసాల సావిత్రమ్మగా, చిన్న ఘంటసాలగా తులసి మూవీ ఫేమ్ అతులిత నటించగా.. సుమన్ ముఖ్య పాత్రను పోషించారు. ఈ సినిమా నిర్మాత ఫణి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మా సినిమా చూసి ఆదరించాలని కోరుకుంటున్నా. అందరికీ థాంక్స్ అని అన్నారు.



## ఆ పాత్రే తప్ప సావిత్రి కనపడే వారు కాదు



**ముప్పవరపు వెంకయ్య నాయుడు**

మహానటి సావిత్రి 90వ జయంతి సందర్భంగా వారి కుమార్తె విజయ చాముండేశ్వరి ఆధ్వర్యంల సంగమం ఫౌండేషన్ ఛైర్మన్ సంజయ్‌కిషోర్ నిర్వహణలో హైదరాబాద్‌లో సావిత్రి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సావిత్రి ఫొటోలతో అందంగా తీర్చిదిద్దిన వేదిక పై జరిగిన ఈ జయంతి ఉత్సవాన్ని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ మహానటికి మరణం లేదని, నవరస అద్భుత నటనా కౌశలంతో ప్రేక్షకులను మైమరపించేవారని అన్నారు. తన నట జీవితంలో ప్రతి చిత్రంలో కూడా కేవలం పాత్ర మాత్రమే కనిపించేదని, సావిత్రి కనిపించేది కాదన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సినీ రంగానికి సావిత్రి అభినయ నట శాస్త్ర గ్రంథమని, సినీ రంగంలో ఎంతోమంది కథానాయికలున్నా మహానటి మాత్రం సావిత్రిగారే అని కొనియాడారు. నటులు, నిర్మాత మురళీమోహన్, తనికెళ్ల భరణి, నన్నపనేని రాజకుమారి, రోజారమణి, శివపార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## 'శశిరేఖ' లిరికల్ సాంగ్ విడుదల



మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు' అనే ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ రాబోతుంది. ఈ సినిమాలో మరో హీరో వెంకటేష్ కనిపించబోతున్న సంగతి తెలిసిందే. 2026 సంక్రాంతికి విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా 'శశిరేఖ' సాంగ్ లిరికల్ వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది. సోమవారం రిలీజ్ చేయనున్నట్లు తొలుత ప్రకటించినా.. అభిమానుల ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని ఒక రోజు ముందుగానే తీసుకొచ్చింది. కాగా అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటను మధుప్రియతో కలిసి స్వీయ సంగీత దర్శకత్వంలో భీమ్స్ పాడారు. కాగా ఈ సినిమా గురించి మెగాస్టార్ ఆ మధ్య మాట్లాడుతూ, ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని.. ఈ మూవీ కథ తనకు నచ్చిందని చిరు ఆల్ రెడీ చెప్పారు. అన్నట్టు, అనిల్ రావిపూడి చెప్పే సీన్స్ గురించి కూడా మెగాస్టార్ చెబుతూ, సినిమాలో ఆయా సన్నివేశాల గురించి అనిల్ రావిపూడి నాకు చెబుతుంటే కడుపుబ్బా నవ్వుతున్నాను. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుంది. అని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. ఇక సాహు గారపాటి, సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తారని చిరు తెలిపారు.

## నందమూరి కళ్యాణ్ చక్రవర్తి రీ ఎంట్రీ



35 ఏళ్ల తర్వాత స్వప్న సినిమాస్ ఎల్లప్పుడూ కొత్తదనం ఉన్న కథలకు ప్రాధాన్యమిస్తూ, విభిన్నమైన కథాంశాలు, అద్భుతమైన క్రియేటివ్, కాస్టింగ్ సెలెక్షన్స్ తో ముందుకు సాగుతోంది. వారి తాజా చిత్రం 'ఛాంపియన్' జీ స్టూడియోస్ సమర్పణలో రూపొందుతున్న పీరియడ్ స్పోర్ట్స్ డ్రామా. అనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిలిమ్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో కూడా స్వప్న సినిమాస్ తమ ప్రత్యేకతని కొనసాగిస్తోంది. యంగ్ ఛాంప్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మలయాళ సంచలనం అనశ్వర రాజన్ తెలుగు సినిమాల్లోకి అడుగుపెడుతుంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ ఎక్సయిటింగ్ అప్డేట్ ఇచ్చారు. 80వ దశకంలో తన నటనతో ప్రేక్షకులను అలరించిన నందమూరి కల్యాణ్ చక్రవర్తి కం బ్యాక్ ఇస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మెగాస్టార్ చిరంజీవి లంకేశ్వరుడు సినిమాలో ప్రత్యేక పాత్ర చేసిన తర్వాత ఆయన దీర్ఘ విరామం తీసుకున్నారు. దాదాపు 35 ఏళ్ల తర్వాత ఆయన మళ్లీ తెరపై కనిపించబోతున్నారు. కళ్యాణ్ చక్రవర్తి రియలిస్టిక్, కథకు కీలకమైన రాజి రెడ్డి పాత్రలో కనిపిస్తారు. అతని ప్రజెన్స్ ఈ సినిమా ఎమోషన్స్, డ్రామాకి మరింత డెప్త్‌ని తీసుకురానుంది. ఛాంపియన్ ఈ క్రిస్మస్ డిసెంబర్ 25న గ్రాండ్‌గా విడుదల కానుంది.

## హైలైట్‌గా 'ఈశా' మూవీ



**నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్**

ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ఈ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్ని డిసెంబరు 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదం ప్రసాద్ సమర్పణలో హేమచ వెంకటేశ్వర రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబరు 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో 'ఈషా' మూవీ హైలైట్స్ తెలిపారు చిత్ర నిర్మాత కేఎల్‌దామోదంప్రసాద్. ప్రొడ్యూసర్‌గా నాకు కొంత గ్యాప్ వచ్చింది. నాగత సినిమా ఫాదర్ చిట్టి ఉమా కార్తీక్ ఆశించినంతగా ఆదరణ పొందలేదు. ఆ సినిమా మంచి కంటెంట్ తో చేసినా ప్రేక్షకులకు రీచ్ కాలేదు. కొందరు టైటిల్ బ్యాడ్ అని చెప్పారు. అయితే మంచి కథల కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాం. ఆ టైమ్‌లో డైరెక్టర్ శ్రీనివాస్ మన్నె నేను ఒక సబ్జెక్ట్ ఫైనలైజ్ చేసుకుని దాని మీద వర్కవుట్ చేశాం.

## తెట్టంగిలో ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ ఆదరణ



వీరఘట్టం, డిసెంబర్ 8 (ప్రభాతవార్త)

మండలంలోని తెట్టంగి గ్రామంలో అదే గ్రామానికి చెందిన పొట్నూరు జయలక్ష్మి 8వ వర్ధంతి సందర్భంగా ఆమె సోదరుడు పొట్నూరు జగన్మోహనరావు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ ఆదరణ లభించింది. పాలకొండకు చెందిన శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 200 మంది రోగులకు పైగా వైద్య తనిఖీలను నిర్వహించి వారికి ఉచితంగా మందులను అందజేశారు. అలాగే మరికొందరికి బిపి, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి వారికి కూడా ఉచితంగా మందులను సరఫరా చేశారు. అయితే జయలక్ష్మి వర్ధంతి సందర్భంగా గ్రామానికి పనికి వచ్చే ఇటువంటి బృహత్తర కార్యక్రమాలను నిర్వహించడం పట్ల నిర్వాహకులు జగన్మోహనరావును గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. జగన్మోహనరావు నిర్వహించిన సేవా కార్యక్రమాలను తెలుసుకుని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు గ్రామ నాయకులు, ప్రజలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపకండి



సీతంపేట, డిసెంబర్ 7 (ప్రభాతవార్త)

మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సీతంపేట ఎస్సై వై.అమ్మన్నరావు స్పష్టం చేశారు. ఆదివారం ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, ఆటోలో ప్రయాణికులు అధికంగా ఎక్కించి ప్రమాదాలకు గురి కావద్దని స్పష్టం చేశారు.

## తారురోడ్డుకు ప్యాచ్ వర్క్



కంచిలి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త)

అంపురం జంక్షన్ నుండి కర్లి గ్రామం వరకు సుమారు 2 కిలోమీటర్ల తారు రోడ్డు ప్యాచ్ వర్క్ వెయ్యడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, ప్రదీప్, పీఏసీఎస్ సభ్యులు కిషోర్ పాడి, వంశీ, మణి, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో ఏడవస్థానం సాధించిన ముత్యాలపేట విద్యార్థి మురహరి

కవిటి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త)



కీర్తిశేషులు బాలి వెంకటరమణ స్కూల్ అసిస్టెంట్ పిఎస్ వారి జ్ఞాపకార్థం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా స్థాయిలో 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జెకర్ పురం రణస్థలం మండలంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో కవిటి మండలానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేట విద్యార్థి ప్రియ మురహరి ఏడవ స్థానం సాధించి 4000 రూపాయల నగదు పురస్కారం పొందారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేట ప్రధానోపాధ్యాయులు చిత్రి ఈశ్వరరావు, తల్లిదండ్రుల కమిటీ చైర్పర్సన్ ప్రతినిధి రెయ్యి లోకనాథం, ఉపాధ్యాయ బృందం నాగేశ్వరరావు, కృష్ణ, అప్పలరాజు సింహాచలం, నాగమణి సంతోషి కుమారి, యోహాన్, దేవరాజు, మొజ్జి గోపి పాఠశాల ఆవరణలో జ్ఞాపిక మురహరికి అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభినందించారు.

## శ్రీముఖలింగేశ్వర స్వామిని దర్శించుకున్న హైకోర్టు జడ్జ్



జలుమూరు, డిసెంబర్ 7 (ప్రభాతవార్త)

దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామిని హైకోర్టు జడ్జి రవినాథ్ తెలహరి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. వారి పేరు మీదుగా గోత్రనామాలు చదివి, పసుపు, కుంకుమ, పూలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పటంను ఆలయ ఈవో టి.ఏడుకొండలు వారికి అందజేశారు. ముందుగా ఆలయ ఈవో, పురోహితులు పూర్ణకుంభంతో హైకోర్టు జడ్జి దంపతులను స్వాగతం పలికారు. ఈరోజు ఎంతో వారికి ప్రసిద్ధి గాంచిన రోజుగా ఈ రోజునే ఆరుద్ర నక్షత్రమున శివుడు జన్మించారని, కావున భక్తులు స్వామివారిని దర్శించుటకు క్యూ లైన్‌లో నిలబడి స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు పొందిరి. పాతపట్నం జడ్జి ఎం.రోషిని, బందోబస్తు విషయంలో జలుమూరు, సారవకోట, కోటబొమ్మాళి ఎస్సైలు అశోక్ బాబు, అనిల్ కుమార్, సత్యనారాయణ, కానిస్టేబుల్ వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనీలమణి దుర్గా అమ్మవారిని దర్శించుకున్న బిసి వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ



పాతపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీ నీలమణి దుర్గా అమ్మవారిని బిసి వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సత్యనారాయణ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ అక్కాంధ్ర సన్యాసిరావు, కమిటీ సభ్యులు డి.వెంకటరమణ, ఆలయ సిబ్బంది సుధాకర్ ఆయనకు అమ్మవారి చిత్రపటం ఇచ్చి శాలువాతో సత్కరించారు.

## సంతబొమ్మాళి బస్టాండ్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు..చోద్యం చూస్తున్న పోలీసులు



సంతబొమ్మాళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయి. స్థానిక బస్టాండ్ నుంచి గ్రామంలోకి వెళ్లాలంటే వాహనదారులు ఫీట్స్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రోడ్డు మీదే కూరగాయలు షాపులు, తోపుడు బళ్ళు, ఆటోలు ఉండడం వల్ల ఒక బండి వెళితే ఎదురుగా రెండో బండి రావడానికి కూడా వీలు లేని దుస్థితి ఏర్పడుతుంది. బస్టాండ్‌లో ఇరువైపులా రోడ్డుపైన కూరగాయలు దుకాణాలు పెట్టడంతో కొనుగోలుదారులు గుంపులుగా రోడ్డుపై ఉండడంతో దారి లేకుండా ఏర్పడింది. తాజాగా ఆదివారం సాయంత్రం 6గంటల సమయంలో రోడ్డుపై ట్రాక్టర్, ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ ఇబ్బందిగా మారింది. రోజూ బస్టాండ్‌లో ఈ ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నా పోలీసులు పట్టించుకోకపోవడం పట్ల పలువురు విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. బస్టాండ్, రామమందిరం వద్ద కొన్ని సమయాల్లో పాదచారులు కూడా ఇబ్బందిగా ఈ ట్రాఫిక్ సమస్య ఉంటుంది. అలాగే బజారువీధి, రామ మందిరం పరిసరాలలో నిత్యం రహదారిపైన కూరగాయలు దుకాణాలు, చేపలు గంపలు పెట్టి వ్యాపారాలు చేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఈ ట్రాఫిక్ సమస్యల్ని ఏ రోజు సరిచేసిన దాఖలాలు కనబడటం లేదు. ఇప్పటికైనా పోలీసులు గ్రామ పెద్దలు జోక్యం చేసుకుని బస్టాండ్ నుంచి రామమందిరం మధ్య ఉన్న ఈ సమస్య ట్రాఫిక్ సమస్యలు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

నరసన్నపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త



స్థానిక పసారువీధి విజ్ఞాన్ విద్యా నికేతన్ పాఠశాలలో ఆవరణలో నరసన్నపేట సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరానికి రాగోలు జెమ్స్ వైద్య సిబ్బంది పాల్గొని ఈసీజీ, టుడి ఎకోతో పాటు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరానికి చాలామంది ప్రజలు హాజరై పలు వైద్య సేవలను వినియోగించుకున్నారు. సేవా సంఘాలకు, వెల్ఫేర్ సొసైటీలకు పిలవగానే వైద్య సేవలు అందించడంలో రాగోలు జేమ్స్ వైద్య సిబ్బంది ముందు ఉండడం విశేషం.

## ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్టకు బెల్లుపడ రైతులు చర్యలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త:



బాహుదా నది నుంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా బెల్లుపడ రైతులు చర్యలు తీసుకున్నారు. బాహుదానదిలోకి వెళ్లే మార్గంలోని రోడ్లపై సుమారు 30 వరకు గుంతలు తవ్వారు. రైతులకు ఇసుక తవ్వకాలు వల్ల పంట పొలాలకు నీరు అందకుండా పోతుందని తుపాన్ సమయంలో వరదలతో ముంచెత్తుతుందని, నిబంధనలకు విరుద్ధంగా నది వంతెనకు సమీపంలో ఇసుక తవ్వకాలు జరపకూడదని భావించి సొంత ఖర్చులతో గోతులు తీశారు. జేసీబీ, ట్రాక్టర్ సహాయంతో రైతులు స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు.

## రక్తదానం చేసి ఆదుకున్న దాత



ఇచ్ఛాపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సునీల్‌కుమార్ రౌళో అనే రోగికి అత్యవసరంగా ఏ పాజిటివ్ బ్లడ్ అవసరమైంది. జిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ సమాచారం అందడంతో రొంపకు చెందిన శేఖర్‌రెడ్డి రక్తదానం చేశారు. శేఖర్‌కు శ్యాం తరపున జిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైశ్యుల సంఘటితం... ఎందరికో ఆదర్శం

### టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ నిమ్మక పాండురంగ



వీరఘట్టం, డిసెంబరు 8 ప్రభాతవార్త

ఇక్కడ వైశ్యుల ఊరకలేస్తున్న ఉత్సహాన్ని చూస్తుంటే తనకెంతో ఆనందంగా ఉందని, వైశ్యుల సంఘటితం ఇంకెందరికో ఆదర్శం కావాలని తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి, తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ అన్నారు. ఆదివారం చిట్టపులివలస జంక్షన్ సమీపంలో వీరఘట్టం పట్టణ కళింగ వైశ్యుల సంఘం ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీల కతీతంగా వైశ్యులందరూ వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయ కలయికతో ఏర్పాటు చేసిన ఈ వనభోజనం ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆయన అన్నారు. వారి కులాన్ని అభివృద్ధి చేసే దిశగా వారంతా ఒకే వేదికను ఏర్పాటు చేసుకొని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపి తమ ఆనందాలను పంచుకోవడం ఎంతైనా చెప్పుకోదగ్గ విషయమేనని ఆయన అన్నారు. అంతేకాకుండా వీరఘట్టం పట్టణంలోని వైశ్య కులానికి సంబంధించిన షాపులన్నీ ఇదే రోజు మూసివేయటం చూస్తుంటే వీరి సంఘీభావానికి ఇదే నిలువెత్తు నిదర్శనమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా వైశ్య సంఘం తరపున పలువురికి సన్మాన కార్యక్రమాలని ఏర్పాటు చేసి వారిని ఈ సందర్భంగా గౌరవించారు. అంతేకాకుండా చిన్నారుల నృత్యాలతోనూ, కుటుంబ సభ్యుల డ్యాన్స్ లతో అదరగొట్టి అందర్నీ ఆకట్టుకుని మంత్రముగ్ధుల్ని చేశారు. వీరఘట్టం పట్టణంలోని కళింగవైశ్యులందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించి ఆహ్లాదంగా గడిపారు. రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ తూముల రమేష్, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ భోగిమణి, డాక్టర్ సంపత్ కుమార్, కేంగువ ఆంజనేయులు, భోగి లక్ష్మణమూర్తి, పాత్రుడు, టైపు కన్న మాస్టారు, మదన్ తదితరుల పర్యవేక్షణలో వన భోజన కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

## బియ్యం నాణ్యతను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్



సీతంపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త

తుమరాడలో మారుతి రైస్ మిల్‌ను పాలకొండ సబ్ కలెక్టర్ సూపర్ స్వప్నల్ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. మిల్లులో ఆడుతున్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యం వాటి రికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని స్పష్టం చేశారు.

## శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

కంచిలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:




వేదం ఇంటర్నేషనల్ ఎఐ అకాడమీ వారు కళింగపట్నం శ్రీ బుద్ధ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి స్పెల్లింగ్ బీ పోటీలో శ్రీ విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు ఓంసాయి, తేజల్, ప్రణీత్ సాహు, మంజుశ్రీ, మోక్షితశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు శ్రీ వాత్సల్య ఇంటర్మీడియెట్ సంస్థల ఛైర్మన్ వైజాగ్ మరియు వేదం ఇంటర్నేషనల్ అకాడమీ జ్యూరీ శ్రీకాకుళం వారు బహుమతులు అందజేశారు. విద్యార్థులు సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల కరస్పాండెంట్ ఆదినారాయణ మరియు ప్రిన్సిపాల్ ఉమా మేడమ్ అభినందనలు తెలుపుతూ విద్యార్థులు సాధించిన విజయం పట్ల హర్ష వ్యక్తం చేశారు.

## చల్లవానిపేట జెడ్పీహెచ్ఎస్‌లో 100 రోజుల విద్యా ప్రణాళిక

జలుమూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త:



చల్లవానిపేట, జడ్పీహెచ్ఎస్ స్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు ఆదివారం కూడా 100 రోజులు విద్యా ప్రణాళికలో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహణను మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబెట్టించారు. విద్యార్థులకు ఆదివారం కూడా మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుందని ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు.

## సామాజిక ఐక్యతకు నిదర్శనం కళింగ కోమటి వనమహోత్సవం

### -ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

పాతపట్నం మండల కేంద్రంలో ఆదివారం కళింగ కోమటి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని తిడ్డిమి రోడ్‌లో గల మామిడి తోటలో నిర్వహించారు. ఈ వనమహోత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి, యువతలో సేవా స్ఫూర్తి పెంపుకు, పెద్దల ఉపదేశాలకు నిలయంగా ఇలాంటి కుటుంబ సమ్మేళనాలు ఎంతో ముఖ్యమన్నారు. కళింగవైశ్య సమాజం ఏకతా – సేవాభావానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కళింగ వైశ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు, భోజనాలతో ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

## ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి




పాతపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఆరోగ్యానికి భరోసాగా ఉన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసిందని, దీనివల్ల రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య సేవలు అందడం కష్టంగా మారుతోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకుగాను ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. దివంగత మహానేత డా. వైఎస్ రాజశేఖర రెడ్డి ఆరోగ్యశ్రీని ప్రారంభించి ప్రతీ పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయా రని, ఆ తర్వాత ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ మరింత విస్తృతంగా పేదలకు వైద్యం అందించే విధంగా పాటు పడ్డారని కొనియాడారు. పేదవాడు ఏ ఒక్కరూ వైద్యం కోసం అప్పులపాలు కాకూడదు అనే లక్ష్యంతో పని చేసిన జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆరోగ్యశ్రీ పథకం మరింత పటిష్టంగా అమలైందని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువచ్చిన వ్యాధులు, చికిత్సల సంఖ్యను కూడా గణనీయంగా గత వైసిపి ప్రభుత్వంలో పెంచారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకం పూర్తిగా నిర్వీర్యం అవుతోందని, పేదలకు వైద్యం అందడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ఆసుపత్రులు సైతం సేవలు అందించడానికి వెనుకంజ వేస్తున్నాయని మండిపడ్డారు. ఇది మాత్రమే కాకుండా ఈ ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను సైతం ప్రైవేటు పాలు చేయడానికి ప్రయత్నిస్తోందని, ఇది రాష్ట్ర వైద్య రంగ భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్యశ్రీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పేదలకు వైద్య సేవలు అందేలా చూడాలని, అలాగే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని రెడ్డి శాంతి డిమాండ్ చేశారు.

# శ్రీకాకుళం వార్త



## రాష్ట్రానికి రోల్ మోడల్‌గా పార్వతీపురం మన్యం జిల్లా ముస్తాబుకు సీఎం చంద్రబాబు బ్రహ్మరథం

### రాష్ట్రవ్యాప్త విధానంగా అమలు .. కలెక్టర్ డాక్టర్ ప్రభాకరరెడ్డి కృషిని కొనియాడిన రాష్ట్ర ముఖ్యమంత్రి ..జిల్లా కలెక్టర్ ప్రభాకరరెడ్డి కృషికి ప్రత్యేక అభినందనలు



వీరఘట్టం, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

పార్వతీపురం మన్యం జిల్లాలో పిల్లల ఆరోగ్య సంరక్షణకు కొత్త వెలుగు నింపుతున్న ముస్తాబు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపూర్వమైన ప్రశంసలు కురిపించారు. మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ఈ వినూత్న కార్యక్రమం రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోందని సీఎం స్పష్టం చేస్తూ, జిల్లా యంత్రాంగం చూపుతున్న చిత్తశుద్ధి, ప్రజాప్రతినిధులు అందిస్తున్న సమపాళ్ల సహకారం వలననే ఈ విజయం సాధ్యమైందని ప్రశంసించారు. పాలనా వ్యవస్థ, ప్రజాప్రతినిధులు, వైద్య, విద్యా విభాగాలు ఒకే లక్ష్యంతో ముందుకు సాగుతున్న అరుదైన ఉదాహరణగా ముస్తాబు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇటీవల పాలకొండ నియోజకవర్గం భామిని మండలంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకరరెడ్డి అమలు చేసిన విధానాలు సీఎం దృష్టిని విశేషంగా ఆకర్షించాయి. పిల్లల ఆరోగ్య పరిస్థితులపై స్పష్టమైన డేటాతో, పౌష్టికాహార లోపం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడే ప్రత్యక్ష చర్యలు చేపట్టడం, పాఠశాల స్థాయిలో పూర్తిస్థాయి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, ఆహార మార్గదర్శకాలు అందించడం, ఈ సమగ్ర విధానాన్ని చూసి ముఖ్యమంత్రి మంత్రముగ్ధులయ్యారని అధికార వర్గాలు వెల్లడించాయి. జిల్లాకు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్యార్థి ఆరోగ్యమే భవిష్యత్తు రాష్ట్రానికి పునాది అనే సంకల్పంతో డా. ప్రభాకరరెడ్డి ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమం కొద్ది కాలంలోనే అద్భుతమైన ఫలితాలు చూపిందని సీఎం కొనియాడారు. ఎక్కడైతే పిల్లల్లో తక్కువ పోషకాహారం సమస్య ఉందో, అక్కడ ప్రత్యేక దృష్టి సారించి గ్రామస్థాయి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం, తల్లిదండ్రులతో చర్చసమావేశాలు ఏర్పాటు చేయడం, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేస్తూ పరిష్కారాలు అమలు చేయడం వంటి చర్యలు జిల్లాను పిల్లల ఆరోగ్య సంరక్షణలో ముందు వరుసలో నిలబెట్టాయి.

### సీఎం హృదయపూర్వక అభినందన:

ముస్తాబు కార్యక్రమం నిజంగా ప్రేరణాత్మకంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలే పరిపాలనకు అర్థాన్ని ఇస్తాయి. కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి అంకితభావం, క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధుల సహకారం, జిల్లా యంత్రాంగం కృషి కలిపి ఈ విజయాన్ని అందించాయంటూ సీఎం చంద్రబాబు నాయుడు హృదయ పూర్వకంగా అభినందించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో సాధించిన ఫలితాలే ఈ కార్యక్రమానికి ఉత్తమ సాక్ష్యమని పేర్కొన్న సీఎం, రానున్న రోజుల్లో ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్త విధానంగా స్వీకరించి, మిగిలిన అన్ని జిల్లాల్లోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

### సమిష్టి కృషే ముస్తాబు విజయం: కలెక్టర్ డా.ప్రభాకరరెడ్డి

ముఖ్యమంత్రి ప్రశంసలతో జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులలో అపూర్వమైన ఉత్సాహం వెల్లివిరిసింది. ఇది తమకు మరింత ప్రేరణనిస్తుందని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ ముస్తాబు విజయం ఒక్కడి కృషి కాదు. జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, వైద్యులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, అలాగే ప్రజాప్రతినిధులు అందరి సమిష్టి శ్రమే ఈ ఫలితాలకు మూలం అన్నారు. ప్రతి గ్రామం వరకు చేరేలా కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారి పాత్ర అపారమైనదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత విస్తృతమైన ప్రణాళికలతో పిల్లల ఆరోగ్య సంరక్షణను ఇంకా బలోపేతం చేస్తామని, ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య పర్యవేక్షణను నిరంతరం కొనసాగిస్తామని, ప్రజలకు నేరుగా ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాను ఆరోగ్య హామీ జిల్లాగా నిలిపే లక్ష్యంతో తమ ప్రయాణం ఆగదని కలెక్టర్ ధీమా వ్యక్తం చేశారు.

### విజయ గాథ యొక్క కీలక అంశాలు:

ఏది ఏమైనా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకరరెడ్డి దూరదృష్టి, ఆయన అంకితభావం జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సహకారం మరువలేనిది. కలెక్టర్ ఉద్దేశ్యం పిల్లల ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహార లోప నివారణ. ఫలితం రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా గుర్తింపు, సీఎం ప్రశంసలు. ఈ నాలుగు శక్తులు కలసి ముస్తాబును రాష్ట్రస్థాయి మోడల్ కార్యక్రమంగా నిలబెట్టాయి అనడంలో అతిశయోక్తి కాదు. సీఎం ప్రశంసలతో మరింత వేగంగా ముందుకు తీసుకుని వెళ్తే ఇక తిరుగు ఉండదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద, ఇదే ఇప్పుడు రాష్ట్రాన్ని కుదిపేసిన పార్వతీపురం మన్యం జిల్లా విజయ గాథ ఇదే కాదా మరి.

## మాజీ ఎమ్మెల్యే రేవతిపతి సేవలు చిరస్మరణీయం

### మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్



వీరఘట్టం, డిసెంబరు 8 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొర్ల రేవతిపతి సేవలు చిరస్మరణీయమని, ఆయన చేసిన సేవలు మరువలేనివని మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాసు అన్నారు. రేవతిపతి జయంతి సందర్భంగా ఆదివారం టెక్కలిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆయన ఎమ్మెల్యేగా పని చేసిన కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడమే కాకుండా, అనునిత్యము ప్రజలతోనే ఉండి వారిని తమ కుటుంబ సభ్యులుగా చూసుకునే అరుదైన వ్యక్తి రేవతిపతి అని ఆయన కొనియాడారు. పదవి కంటే ప్రజలే ముఖ్యమని నమ్ముకున్న వ్యక్తి అని ఆయన అన్నారు. ఆయన లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కృష్ణందాస్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జ్ పేడాడ తిలక్, మాజీ ఎమ్మెల్యే కొర్ల భారతి, రేవతిపతి కుమార్తె, వైకాపా పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి కొర్ల శిరీష, టెక్కలి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తమ్మినేనిని మర్యాద పూర్వకంగా కలిసిన 'జల్లు'



ఆముదాలవలస, డిసెంబర్ 7 (ప్రభాతవార్త)

వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బూర్జ మండలం మాజీ డిసిసిబి డైరెక్టర్ జల్లు బలరాం నాయుడుకి జిల్లా టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా మాజీ స్పీకర్ పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాంని ఆదివారం తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా నూతన బాధ్యతలు స్వీకరించిన జల్లు బలరాం నాయుడుకి తమ్మినేని శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు జెడ్పిటిసి బెజ్జిపురపు రామారావు, ఎంపీపీ ప్రతినిధి కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ చేపల వేటతో తరలిపోతున్న మత్స్య సంపద

వంగర, డిసెంబర్ 7 (ప్రభాతవార్త)



వంగరలో అక్రమ చేపల వేట దందా జోరుగా సాగుతున్నది. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న పడుగుల రేవు వద్ద అక్రమ చేపల వేట దందా యథేచ్ఛగా జరుగుతున్నది. చేపల వేట నిషేధం ఉన్నప్పటికీ సొసైటీలో సభ్యత్వం లేని వారు కూడా చేపలు పడుతున్నారు. ఇక్కడ పట్టిన చేప పిల్లలను ఒడిస్సా లోని పలు ప్రాంతాలకు తరలించి విక్రయిస్తూ మత్య సంపదను దోచుకెళ్తున్నారు. వైజాగ్ ప్రాంతం నుంచి కొందరు వ్యక్తులు చేపపిల్లలను సైతం వదలకుండా వేటాడుతున్నారు. స్థానిక మత్స్యకారులు అభ్యంతరం వ్యక్తం చేసినా..భయపడకుండా తమ వేటను మూడు పూలు, ఆరు కాయలుగా సాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక మత్స్యకారులు కోరుతున్నారు. అక్రమం వేట సాగిస్తున్న వ్యక్తులకు ఇప్పటికే చెప్పడం జరిగిందని అయినప్పటికీ వారి తీరు మారకపోవడంతో పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులతో కలసి దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకుంటామని రాజాం ఫిషరీస్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వి వి ప్రసాదరావు తెలిపారు

## కాపు సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తాను..టీడీపీ మాజీ ఎమ్మెల్యే కెప నాయుడు



శృంగవరపుకోట, డిసెంబర్7,ప్రభాతవార్త

ప్రభాతవార్త.. కాపు సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే కొండపల్లి నాయుడు తెలిపారు.ఆదివారం మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ కాపుసోంపురంలో కాపు సంఘం ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కెఏ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాపు కులస్తులందరూ ఎప్పుడూ ఐకృత ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆయనకు సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, కొత్తవలస మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ తూర్పాటి ఆదిబాబు,బీజేపీ నాయకులు ఎల్.రామకోటి,మండల బీజేపీ అధ్యక్షుడు ఎం.శ్రీను, కాపు సంఘం అధ్యక్షుడు దొడ్డ నారాయణరావు,సంఘం నాయకులు తూర్పాటి సత్యారావు, ఆల్తి బుచ్చిబాబు, యండమూరి శేఖర్,కొట్యాడ సీతారాం,ఇల్లా భానుప్రసాద్,ఆల్తి బాబురావు, సుంకర బుల్లి,పలువురు సర్పంచ్,ఎంపీటీసీలు మూల బొడ్డవర కిల్తంపాలెం,పెదఖండేపల్లి పంచాయతీల్లో ఉన్న సుమారు 600పైగా కాపు,తెలగ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులు లైఫ్ సర్టిఫికెట్ ఉప ఖజానా శాఖ సమర్పించాలి

బొబ్బిలి డిసెంబరు 7 ప్రభాతవార్త



2026 సంవత్సరానికి పెన్షన్ దారులు లైఫ్ సర్టిఫికెట్ జనవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ మధ్యలో ఉపకజానాకు సమర్పిం చాలని ఉపకరణాధికారి దేవి పద్మనాభం తెలియజేశారు. 2025 నవంబర్ డిసెంబర్ నెలలో సమర్పించిన లైఫ్ సర్టిఫికెట్లు 2026 కు చెల్లవని తెలిపారు. సమర్పించవలసిన లైఫ్ సర్టిఫికెట్లు ఉపక జానా కార్యాలయం కానీ జీవన ప్రమాణ యాప్ ద్వారా లైవ్ సర్టిఫికెట్లు సమర్పించాలని ఆయన తెలియ జేశారు. పి పి ఓ నెంబర్ ఆధార్ నెంబరు బ్యాంక్ అకౌంట్ నెంబరు మొబైల్ నెంబరు ఓటిపి కొరకు సంప్రదించాలని కోరారు ఈ సేవలు పూర్తిగా ఉచితమని కార్యాలయానికి రాలేని వారు సమాచారం అందించినచో ఇంటి వద్దకే వచ్చి లైఫ్ సర్టిఫికెట్లు సేకరిస్తామని తెలియజేశారు.



## రిక్షా కార్మికులకు వితరణ..

చీపురుపల్లి డిసెంబర్ 7 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణ పరిధిలోని రెడ్డి పేట సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు సుమారు 9 మంది తాము దాచుకున్న డబ్బులతో రిక్షా కార్మికులకు 22 మందికి తువ్వాళ్ళు,దుప్పట్లు, కొనుగోలు చేసి ఆదివారం నాడు పంపిణీ చేశారు. బాల వికాస్ గురువు భవాని వారి సారాధ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి సమితి కన్వీనర్ ఏ వి.రవిప్రసాద్, సమితి సమన్వయకర్తలు శ్రీధరమూర్తి, దిలీప్, భవాని సీనియర్ సభ్యులు సీతరాజు,యూత్ సభ్యుడు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక గస్తీలు.. ఎస్ ఐ ఎల్ దామోదర్ రావు..

చీపురుపల్లి డిసెంబర్ 7 ప్రభాతవార్త



రహదారి ప్రమాదాల నివారణకు చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక గస్తీలను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేస్తున్నామని చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు అన్నారు. ఆదివారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని గరివిడి, లావేరు, రాజాము పోవు ప్రధాన మార్గాలలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ప్రత్యేకించి ద్విచక్ర వాహనాలను మైనర్లకు ఇవ్వడం వలన ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి నివారణ కొరకు ప్రత్యేక చర్యలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టమన్నారు. హెల్మెట్లు లేకపోవడం వలన ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రాణాలు కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు, వాహనానికి సంబంధించిన రికార్డులు లేని పక్షములో అపరాధ రుసుములు విధిస్తున్నామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఎక్కడైనా సంచరిస్తే స్థానికులు పోలీసులకు సహకరించి సమాచారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు



రామభద్రపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ జన్మదిన వేడుకలు రామభద్రపురం తెదేపా కార్యాలయంలో ఆదివారం జరిగాయి ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బేబీ నాయన మండల తెదేపా అధ్యక్షుడు కర్ణం భాస్కరరావు మండలంలో వివిధ గ్రామాల చెందిన తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైకిల్‌పై ఇంద్రకీలాద్రికి..మూడోసారి వెళుతున్న ఇద్దరు భక్తులు

నెల్లిమర్ల, డిసెంబర్ 7, ప్రభాతవార్త



విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ దర్శనానికి నెల్లిమర్ల మండలం అలుగోలు, ఒమ్మి గ్రామాలకు చెందిన ఇద్దరు భవాని మాలధారకులు కోరాడ గోవర్ధన్, అంబల్ల అప్పలనాయుడు ఆదివారం ఆయా గ్రామాల నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించారు. గోవర్ధన్, అప్పలనాయుడు సైకిల్ యాత్ర ద్వారా దుర్గమ్మ గుడికి వెళ్లడం ఇది మూడోసారి. 41 రోజులు భవాని అమ్మవారి దీక్ష పూర్తియిన సందర్భంగా ఇరుముడితో విజయవాడకు సైకిల్ యాత్ర ప్రారంభించారు. గ్రామానికి చెందిన గురుస్వామి కురిమినేని నారాయణరావు ఆధ్వర్యంలో యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఇప్పటికే రెండుసార్లు అమ్మవారి సన్నిధికి సైకిల్ పై వెళ్లామని ఇప్పుడు మూడోసారి వెళుతున్నానని గోవర్ధన్, అప్పలనాయుడు తెలిపారు. గోవర్ధన్ డాక్టర్ రెడ్డీస్ ఫార్మా కంపెనీలో పని చేస్తున్నారు.

## విశాఖపట్నం రైల్వే డిఆర్ఎం లలిత్ బోహరాతో సమావేశమైన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



విజయనగరం జిల్లా మానాపురం ఆర్‌ఓబి సమాంతరంగా రైల్వే సబ్ వే ఏర్పాటు చేసి స్థానికులు పశువుల రాకపోకలకు అవకాశం కల్పించాలని మంత్రి కోరారు. గజపతినగరం రైల్వే లైన్ వద్ద డ్రైన్ ఏర్పాటు, అలాగే ఎలైన్మెంట్ గురించి మంత్రి చర్చించారు. రైల్వే బోర్డుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డి ఆర్ఎం లలిత్ బోహరా హామీ ఇచ్చారు.

## కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన..

### 10న భారీ కార్యక్రమం.. మాజీ ఎమ్మెల్యే "బొత్స"




విజయనగరం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ పార్టీ చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి నియోజకవర్గంలో విశేష స్పందన లభించిందని మాజీ శాసనసభ్యులు, వైకాపా నేత బొత్స అప్పల నరసయ్య అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, నియోజకవర్గంలో 60 వేల సంతకాలతో కూడిన దస్త్రాలను ఈ నెల 10 తేదీన నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరంలో భారీ కార్యక్రమం చేపట్టి, అంబేద్కర్, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల వద్ద ఆ దస్త్రాలను ఉంచనున్నట్లు తెలిపారు. అనంతరం ఆ ప్రతులను భారీ ర్యాలీ నడుమ విజయనగరం జిల్లా పార్టీ ఆఫీస్‌కి అందజేయనున్నట్లు చెప్పారు. పదో తేదీన చేపట్టనున్న కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. 13వ తేదీన జిల్లాపార్టీ ఆఫీస్ నుండి భారీ ఊరేగింపు నడుమ విజయవాడ పార్టీ కార్యాలయానికి పంపనున్నామని, అలాగే 17వ తేదీన తమ అధినేత జగన్మోహన్ రెడ్డి గవర్నర్‌ను కలిసి కోటి సంతకాలతో కూడిన దస్త్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందడానికి ఈ సంతకాల సేకరణ నిదర్శనం అన్నారు. స్వచ్చందంగా ప్రజలు ముందుకు వచ్చి సంతకాలు చేశారన్నారు. జడ్పిటిసి గార తౌడు ,మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, వైకాపా నాయకులు మండల సురేష్, కే. పైడినాయుడు, కరణం ఆదినారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు చీరలు అందజేసిన మాజీ డిప్యూటీ సీఎం


సాలూరు డిసెంబర్ 7 ప్రభాతవార్త



సాలూరు పట్టణానికి చెందిన గొంప.సుశీల(టీచర్) వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ రాష్ట్ర రిపబ్లిక్ ఇన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివారం పెద్ద హరిజన పేట అంబేద్కర్ భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజన్నదొర ముందుగా అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి అంజలి ఘటించారు. మాజీ డిప్యూటీ సీఎం చేతుల మీదుగా పెద్దహరిజన పేట కు చెందిన సుమారు 130 మంది పేదలకు చీరలు దుప్పట్లు అందజేశారు. ఆదివాసి వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు తబిలయ్య, వైసిపి లీడర్ రాజు, మత్స్యకారుల సంఘం చైర్మన్ జోగారావు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీగా అన్నప్రసాదం

గరివిడి డిసెంబర్,7 ప్రభాత వార్త



స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భారీ అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ప్రతీ ఏటా కార్తీక మాసం అనంతరం భక్తులకు ఆలయంలో అన్న ప్రసాదాన్ని ఆలయ ధర్మ కర్త ఈ.గున్నేశ్వరరావు ఆధ్వర్యంలో స్వామివారి దాతలు, సహకారంతో అన్నదానం నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆదివారం చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెక్కు సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.కాగా కార్యక్రమంలో పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొని తమ సహకారాన్ని అందించారు. ఆలయ ధర్మ కర్త గున్నా కార్యక్రమం ను ఉద్దేశించి ప్రసంగించారు.



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరం..

శృంగవరపుకోట,డిసెంబర్7,ప్రభాతవార్త

ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 ఆధ్వర్యంలో స్థానిక బర్మా కాలనీలో ఆదివారం ప్రత్యేక సేవా శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా కాలనీలోని వివిధ ప్రాంతాలను శుభ్రపరిచి అక్కడ ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పి.భాస్కరరావు, డాక్టర్ ఆర్ శ్రీలక్ష్మి,లక్ష్మణరావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పోరాట సమితి ఆధ్వర్యంలో వాలీబాల్ విన్నర్స్ చిలకలపల్లి

బొబ్బిలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



స్థానిక రాజా కళాశాలలో రెండు రోజులు పాటు నిర్వహించిన వాలీబాల్ పోటీలలో విజేతలు మన్యం జిల్లా చిలకలపల్లి క్రీడాకారులు. అంబేద్కర్ పోరాట సమితి అధ్యక్షులు సోరు సాంబయ్య ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర వాలీబాల్ పోటీలు నిర్వహించారు మన్యం జిల్లా బల్లిపేట మండలం చిలకలపల్లి క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. వీరికి జనసేన పార్టీ అధ్యక్షులు గిరడ అప్పలస్వామి చేతుల మీదుగా పదివేల పదహారులు బహుమతి అందజేశారు రంగాపురం గ్రామానికి చెందిన క్రీడాకారులు రన్నర్ గా నిలిచారు వీరికి 500016 బహుమతి అందజేశారు.



## వంతెన నిర్మాణం చేయకుంటే పోరాటం తప్పదు

మక్కువ, డిసెంబరు7 ప్రభాతవార్త

మక్కువ మండలం మార్కొండ పుట్టి సమీపంలో ఉన్న చిట్టి గేడ్డ వంతెన శిథిలావస్థకు చేరి, ఇటీవల వంతెన మధ్యభాగం కూలిపోయి పెద్ద గొయ్యి ఏర్పడిందని సిపిఎం పార్టీ తెలిపింది. ఈ వంతెనను సిపిఎం పార్టీ ప్రతినిధులు పరిశీలించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్వై నాయుడు, మక్కువ మండల నాయకులు కొండ గొర్రె ఆనంద్ విలేకరులతో మాట్లాడుతూ 1996లో నిర్మించిన చిట్టి గెడ్డ కాజువే వాహనాల రాకపోకల కన్నా, నేడు ప్రయాణిస్తున్న వాహనాల రద్దీ సంఖ్య బాగా పెరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ వాణిజ్య పంటలు మొక్కజొన్న, పామాయిల్ లోడ్ వాహనాలు, నంద, గైశిల, తుండ మార్కొండ పుట్టి గ్రామాల నుండి తిరిగే రోజు వారి వాహనాలు పెరిగిపోవడం, సుమారు 20 గ్రామాలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో, కూలిన వంతెనతో వాహనదారులు, దగ్గరకు వచ్చేవరకు కూలినట్లు, గొయ్యి ఉన్నట్లు కనిపించినీ పరిస్థితి ఉందని, యుద్ధ ప్రాతిపదికన ఐటీడీఏ పీవో, ఇంజనీరింగ్ అధికారులు కూలిన వంతెనను పరిశీలించి ప్రత్యామ్నాయ పనులను చేపట్టకపోతే ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని, కావున అధికారులు యుద్ధ ప్రాతిపదికన ప్రజల ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని, లేకుంటే ఈ ప్రాంత గ్రామాల ప్రజలను కదిలించి సిపిఎం పార్టీ పోరాటని సిద్ధపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పిన్నింటి కుమార్, టమటాల గాంధీ, సిదరపు మసి, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ..

కొత్తవలస, డిసెంబరు7 ప్రభాతవార్త



కొత్తవలస మండల కేంద్రంలో ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వి. హరి కుమార్ ఆధ్వర్యంలో 45 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వే రిటైర్డ్ ఎంప్లాయ్ రమణ, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవి పాల్గొన్నారు. స్వర్గీయులు రాజులమ్మ కుమార్తె రత్నకుమారి ఆర్థిక సహాయంతో అన్నపూర్ణ ఫౌండేషన్ సహకారంతో వృద్ధులకు అన్నదానం చేశారు. ప్రతి ఒక్కరూ మానవత దృక్పథంతో ముందుకు రావాలని. మానవసేవయే మాధవసేవ అనే లక్ష్యంతో ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ శ్రావణ్ కుమార్, సభ్యులు గణేష్, నగేష్, గీతిక, ధను, తదితరులు పాల్గొన్నారు.

## బలిజిపేట మండలంలో రైస్ మిల్, కస్తూరిబాయ్ పాఠశాలను సందర్శించిన మన్యం జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి



బలిజిపేట డిసెంబర్ 7 ప్రభాతవార్త

బలిసిపేట మండలం విజయలక్ష్మి రైస్‌మిల్ సందర్శించిగా అవకతవకలకు పాల్పడుతున్నట్లు కలెక్టర్ నిర్ధారించారు ఒక బస్తాకి 85 కేజీలు వస్తున్నట్లు గుర్తించారు రైతులు మోసం చేస్తున్నారని తెలియజేశారు. ట్రక్ షీట్‌కు వాహనానికి మధ్య వ్యత్యాసాలు అధికముల కనిపిస్తున్నాయని కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు వీరిపై తగు చర్య తీసుకోవాలంటూ అధికారులు హెచ్చరించారు సకాలంలో రైతులకు బిల్లు అకౌంట్లో జమ అయ్యేటట్లు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. చర్యలు తీసుకోవాలని కోరారు తదుపరి వంతరం కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయంలో సందర్శించి విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ మండల తాసిల్దార్ బాలమురళీకృష్ణ అగ్రికల్చర్ ఆఫీసర్ శివ గణేష్ మండల విద్యాశాఖ అధికారి సామల సింహాచలం విద్యుత్ అధికారి సింహాచలం సెక్రటరీ వీఆర్వో అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్‌కు ఏకగ్రీవ ఆమోదం.. అధికారులు డుమ్మా..

గజపతినగరం, డిసెంబర్ 7, ప్రభాతవార్త



ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక అధ్యక్షతన ఆదివారం జరిగిన మండల బడ్జెట్ సమావేశంలో 2025 బి 26 సవరణ బడ్జెట్, 2026 బి 27 అంచనా బడ్జెట్‌కు ఏకగ్రీవ ఆమోదం లభించింది. కార్యాలయ సూపరింటెంట్ పుష్పలత బడ్జెట్ను ప్రవేశపెట్టగా, సభ్యులందరూ తమ ఏకగ్రీవ ఆమోదాన్ని తెలిపారు. బడ్జెట్ సమగ్ర స్వరూపం ఇలా ఉంది. 2025 బి 26 సవరణ బడ్జెట్లో ప్రారంభం నిల్వ 2,10,78,621 రూపాయలుగా, ఆదాయము 91,90,52,000 రూపాయలుగా, వ్యయం 91,64,06,000 రూపాయలు కాగా, అంత్యనిల్వ 2,37,24,621 రూపాయలుగా చూపించారు. అలాగే 2026 బి 27 అంచనా బడ్జెట్లో ప్రారంభ నిల్వ 2,37,24,621 కాగా, ఆదాయము 83,32,71,743 రూపాయలు, వ్యయము 83,34,33,843 రూపాయలుగా, అంత్య నిలువ 2,35,62,521 రూపాయలుగా చూపించారు. అయితే, ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు ఎక్కువ సంఖ్యలో డుమ్మా కొట్టారు. సభ్యులు కూడా కోరంనకు సరిపోయినంత మాత్రమే హాజరయ్యారు. దీనితో సమావేశంలో కుర్చీలన్నీ ఖాళీగా కనిపించాయి. ఈ సమావేశంలో ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జడ్పిటిసి గార తౌడు, వైస్ ఎంపీపీ గెద్ద దమయంతి, ఎంపీడీవో బి.కళ్యాణి, ఎం.ఈ.ఓ. ఎస్.విమలమ్మ పాల్గొన్నారు.

## కానరాని వర్మీ కంపోస్ట్ తయారీ.. చెత్త డంపింగ్ యార్డ్ తరలింపు ఎప్పుడు...?



పార్వతీపురం, డిసెంబర్7, ప్రభాతవార్త

ఇదేనా చెత్త శాగ్రిగేషన్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. ఆదివారం పార్వతీపురం పట్టణంలోని రాయగడ రోడ్డులో గల చెత్త డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అంతరాష్ట్ర రహదారిపై డంపింగ్ చేసిన చెత్తను చూసి విస్మయం వ్యక్తం చేశారు. అంతర్రాష్ట్ర రహదారిపై టన్నుల కొలది చెత్తను డంప్ చేయడం సరికాదన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసే పరిస్థితి కానరాలేదన్నారు. వర్మీ కంపోస్ట్ తయారీ పత్తాకు లేదన్నారు. చిన్న చిన్న గ్రామాలలో చెత్త నుండి సంపద తయారీ చేసే విధానం చక్కగా అమలవుతుంటే పార్వతీపురం మున్సిపాలిటీలో మాత్రం అది కానరావడం లేదన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరుచేసి, వర్మీ కంపోస్ట్ తయారు చేయాల్సి ఉండగా అటువంటివి కాన రాలేదన్నారు. చెత్త డంపింగ్ యార్డ్ తరలింపు విషయంలో అటు వైసిపి, ఇటు కూటమి ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## 20 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట డిసెంబర్ 6 ప్రభాతవార్త



ఎస్.కోట నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు బాధిత రోగులకు మొత్తంగా 20 మందికి 1867605 రూపాయలు విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కోళ్ల రాంప్రసాద్ దంపతులు ఎల్ కోట క్యాంపు ఆఫీస్‌లో ఆదివారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్య తరగతికి చెందిన నిస్సహా యులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా వుంటుంది అని నియోజకవర్గంలోని అర్హత కలిగిన అందరికి పార్టీలతో సంబంధం లేకుండా అధికారంలోకి వచ్చాక రూ.2.60 కోట్ల చెక్కుల పంపిణీ చేశామని ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్, రాష్ట్ర నగరాల సేనల నానాజీ, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ గనివాడ బంగారు నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు,పీఏసీఎస్ ఛైర్మన్లు జీ.ఎస్ నాయుడు, కోళ్ల శ్రీను, రామారావు, సర్పంచ్ మాకెన సీతారాం పాత్రుడు (నవీన్),కోళ్ల భూపాల్ నాయుడు,తెలుగు యువత ఉపేంద్ర,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, తూర్పాటి రామారావు, గుమ్మడి ప్రసాద్, రాము నాయుడు,ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్, అనకాపల్లి చెల్లయ్య,మాజీ సర్పంచ్ రాయవరపు రవి జనపురెడ్డి శ్రీను, మంచిన అప్పలసూరి,ఎర్నాయుడు, పెద్ద,మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్ల పుస్తక పరిచయం



కురుపాం, డిసెంబర్ 7ప్రభాతవార్త

ఆదివాసీ సమస్యలపై నిర్భయంగా గళమెత్తిన కవితా సంకలనమే దుర్ల అని ప్రముఖ రచయిత రౌతు బంగారు నాయుడు అన్నారు. కురుపాం స్నేహకళా సాహితీ ఆధ్వర్యంలో జరిగిన సాహితీ సమావేశం లో బంగారు నాయుడు మల్లి పురం జగదీష్ రాసిన దుర్ల అనే కవితా సంకలనాన్ని పరిచయం చేసారు. ఈ పుస్తకం లో గిరిజన సంప్రదాయాలు, సమస్యలు, ఈ ప్రాంత దోపిడీ, రిజర్వేషన్ ల గురించి రచయిత నిర్మొహమాటం గా తన గళాన్ని వినిపించారని అన్నారు. సమావేశం లో రచయిత మల్లి పురం జగదీష్, తెలుగు అధ్యాపకులు నడికట్ల మురళీ కృష్ణ, ఆకుల జగదీష్, అందవారపు కోటేశ్వరరావు, గోవింద కృష్ణరావు తదితరులు ప్రసంగించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## స్క్రబ్ టైఫస్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -జ్వరం వచ్చిన వెంటనే పీహెచ్సీకి రావాలి డాక్టర్ అనిల్



లక్కవరపుకోట, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ఇటీవల కాలంలో వ్యాపిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజలు అప్రమ త్తం 'ఉండాలని స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ సూచించారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండలంలోని అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన అధికారులకు ఈ వైరస్ పై వివరించారు. డాక్టర్ మాట్లాడుతూ నల్లి (సబ్బ్రయిబ్) కరవడం వల్ల ఈ వ్యాధి వస్తుందని, ఇది వచ్చిన వెంటనే జ్వరం అధికంగా ఉంటుందని, తల నొప్పి, కండరాలు, ఒళ్లుపట్టేడం ఈ వ్యాధి లక్షణాల్లో ఉంటాయన్నారు. గడ్డి పొదలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ వ్యాధి రావడానికి అవకాశం ఉందని, ఈ నల్లి కుట్టిన దగ్గర నల్ల మచ్చ ఏర్పడుతుందని, ప్రజలు ఈ వ్యాధిపై గాబరా పడకుండా మందులు వాడాలని, అందుకు సంబంధించిన మందులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి ఈ వైరస్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి ప్రాణాపాయ పరిస్థితి రాకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సూచించారు.

## విజయవంతంగా 'హిందూ సమ్మేళనం'

గజపతినగరం,డిసెంబర్ 7 (ప్రభాతవార్త)



గజపతినగరం ఉప మండలం హిందూ సమ్మేళనం నిర్వాహక సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బెల్లాన కన్వెన్షన్‌లో జరిగిన హిందూ సమ్మేళనం విజయవంతం అయింది. గజపతినగరం, దత్తి రాజేరు, మెంటాడ, బొండపల్లి, గంట్యాడ మండలాల నుంచి భారీ సంఖ్యలో హిందూ సోదరులు, సోదరీమణులు హాజరయ్యారు. కోలాటం, పలు హిందూ సాంప్రదాయ నాటికలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. అలాగే కొల్లా శిరీష ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాల పఠనము మంత్రముగ్ధులను చేసింది. ప్రధానవక్త ఆర్.ఎస్.ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్ పంచ పరివర్తనలను గురించి వివరించారు. ఉడిపి నుంచి కమలాత్మనంద స్వామి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక సమితి అధ్యక్షులు సీరం రెడ్డి చంద్రశేఖర్, బెల్లాన లక్ష్మీ నరేంద్ర, ఉపాధ్యక్షులు ఆరిశెట్టి రాజా, పూసర్ల మోహన్, కార్యదర్శి రెడ్డి చంద్రశేఖర్, రెడ్డి పావని పాల్గొన్నారు.



## చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

మెరకముడిదాం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గర్భాంనకు 1992-93 బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు సుమారు 25,000 రూపాయిలు విలువచేసే 10 ఫాన్స్, 40 ట్యూబ్ లైట్స్, 5 ఫ్లడ్ లైట్స్ వారు చదువుకున్న పాఠశాలకు వితరణ చేశారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమా టీచర్ హేమలత టీచర్‌కు ఫాన్స్ లైట్స్ అందజేయడం జరిగింది. పాఠశాల పూర్వ విద్యార్థులు టీవీవిఎల్ నరసింహం, స్వామినాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదివి 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. పి.స్వామి నాయుడు, టి.వి.వి ఎల్.నరసింహం, సావు. శంకరరావు, పల్లి. సత్యనారాయణ, చెల్లూరి శ్రీను, మురళి కృష్ణ,జమ్ము. శ్రీను రెడ్డి. సత్యనారాయణ 1992-93 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జరజాపు పేటలో ట్రాన్స్ఫార్మర్ వైర్ చోరీ

నెల్లిమర్ల డిసెంబర్ 7 ప్రభాతవార్త



నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట జగనన్న లేఅవుట్లో ఇటీవల ఏర్పాటు చేసిన రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలోని కాపర్ వైర్ ను ఆగంతకులు చోరీ చేశారు. జర జాబుపేట గ్రామ పెద్దలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెల్లిమర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎస్సై బి గణేష్ ఆదివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. స్థల పరిశ్రమంలో పోలీసులతో పాటు నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నాగవంశం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్దిల వాసు, వైసిపి నాయకులు ఉన్నారు.

## జరజాపు పేటలో ఘనంగా దుర్గామాత అష్టోత్తర శత కలశ కుంకుమార్చన



నెల్లిమర్ల, డిసెంబర్ 7, ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో దుర్గ భవానీలు గీతా సమాజం భక్తులు ఆధ్వర్యంలో శనివారం రాత్రి పెద్ద ఎత్తున దుర్గామాత అష్టోత్తర శత కలస కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. దుర్గాభవాని భక్తులతో పాటు వందలాది మంది మహిళలు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హెూమం రగిలింపు, సహస్రనామ సంకీర్తనతో కూడిన కుంకుమార్చన, అమ్మవారి అష్టోత్తర శత 108 కళాశాల ఊరేగింపు, అమ్మవారి భక్తి గీతాలు స్వరార్చన తదితర కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించారు. శ్రీను గురు భవాని, కొంకి సంతోష్ కుమార్ భవాని తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు నెల్లిమర్ల,గుర్ల గరివిడి, మెరకముడిదం మండలాలకు చెందిన భవాని భక్తులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. ఆయా గ్రామాలకు చెందిన భవాని బృందాల గురుస్వాములను కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమం ఆద్యంతం విద్యుత్తు వెలుగులలో భక్తి ప్రపత్తులతో జరిగింది. కార్యక్రమానికి జరజాపు పేట గ్రామ పెద్దలు హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకి స్థాపర్‌లు ఏర్పాటు :సిఐ అప్పలనాయుడు

లక్కవరపుకోట డిసెంబర్ 7 ప్రభాతవార్త



విశాఖ అరకు ప్రధాన రహదారిపై ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా స్టాపర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్.కోట రూరల్ సిఐ ఎల్ అప్పలనాయుడు తెలిపారు ఆదివారం రంగారాయపురం పరిసర ప్రాంతాల్లో విశాఖ అరకు ప్రధాన రహదారిపై ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న చోట స్టాపర్లు ఏర్పాటు చేశారు. అలాగే రోడ్డు పొడవునా నూతనంగా ప్రతి జంక్షన్ వద్ద స్టాపర్స్ను శనివారం ఆర్ అండ్ బి వారు పోలీస్ వారి అభ్యర్ధన మేరకు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదేశాలు మేరకు గంగుబూడి జంక్షన్ నుంచి ఎస్ కోట వరకు ఏర్పాటు చేశారు నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వీటి నివారణకై చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ తెలిపారు. రాత్రి వేళల్లో వాహనాలు నడిపేటప్పుడు సరైన సిగ్నల్స్ వేసి దారిమల్ల డం పక్కకు వెళ్లడం వంటివి చేయాలని అయన సూచించారు. ఎల్ కోట ఎస్ఐ నవీన్ పడాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ వన్నీ... జగడాలే...!!ఎంపీ కలిశెట్టి ఆక్షేపణ..!



విజయనగరం, డిసెంబర్ 7 (ప్రభాతవార్త ప్రతినిధి)

పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి వన్నీ జగడాలేనని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు అపహాస్యం చేశారు. తాను ఒక పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం అనే విషయం కూడా మర్చిపోయి వింతగా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ జగన్ ధోరణిని దుయ్యబట్టారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సింది పోయి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జరిగిన పరకామణి చోరీ కేసు చాలా చిన్న విషయమని మాట్లాడడం విడ్డూరమని విమర్శించారు. జగన్ రెడ్డి లాంటి వ్యక్తులకు బాబాయ్ హత్య కేసు చిన్నదే అయినప్పుడు, చోరీ కేసులు కూడా చిన్నవిగానే కనిపించడం అతిశయోక్తి కాదని ఆక్షేపించారు. ఒక పార్టీ అధ్యక్షుడి హెూదాలో ఉన్న వ్యక్తులు భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడటం, ఆలయాల పవిత్రతకు విలువ లేకుండా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బెంగళూరు ప్యాలెస్ నుంచి కాకుండా ప్రజల మధ్య తిరిగి ప్రజల సమస్యలపై గళమెత్తాలని, అసెంబ్లీకి వచ్చి సరైన రీతిలో మాట్లాడాలని సూచించారు. కనీసం ఆయన రాకపోయినా పార్టీ ఎమ్మెల్యేలను కూడా అసెంబ్లీకి రానివ్వక పోవడం దారుణమని ఎంపీ కలిశెట్టి వ్యాఖ్యానిం చారు. మాజీ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి శాంతి భద్రతలకు భంగం వాటిల్లే విధంగా నాలుగు గోడల మధ్య కూర్చుని ఇలా మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు ఇలాంటి వెకిలి చేష్టల పై అప్రమ త్తంగా ఉండి ప్రలోభాలకు లోనవ్వద్దని సూచించారు. ఇలాంటి వాళ్ళకి సాధారణ ఎన్నికలలో బుద్ధి చెప్పిన ట్టుగానే రాబోయే స్థానిక ఎన్నికలలో కూడా మరోసారి గుణ పాఠం చెప్పాలని ఎంపీ కలిశెట్టి ప్రజలను కోరారు. ఎన్డిఏ కూటమి ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కార్ దేశంలో, రాష్టంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. టీడీపీకి చెందిన పలువురు నాయకులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనపై పోలీసులు చర్యలు

గరివిడి డిసెంబర్,7 ప్రభాతవార్త



వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘన పై గరివిడి ఎస్ ఐ బి.లొకేశ్వర రావు ప్రత్యేక నిఘా చేపట్టారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు గరివిడిలో ఆదివారం రాత్రి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ దరించక పోవడం,ముగ్గురు వ్యక్తులు వాహనం పై ప్రయాణించడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ మాట్లాడటం,వాహన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనం నడపడం పై ఎస్ ఐ దృష్టి సారించి తనిఖీలు నిర్వహించారు.

7-12P8exHMNWJQE.qxd:7-12P8exHMNWJQE.qxd 1/1/02 6:39 AM Page 1



# సాగు ఆధారంగా యూరియా

## ఇకపై పంట వేసిన భూమికే పంపిణీ

## ప్రత్యేక యాప్‌కు రూపకల్పన

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, 7, ప్రభాతవార్త :** యాసంగి సీజన్ యూరియా పంపిణీకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత వానకాలం సాగు సమయంలో యూరియా కొరతతో రైతులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సాగు విస్తీర్ణం ఆధారంగానే యూరియా పంపిణీ చేయనుంది. దీనికోసం ప్రత్యేక యాప్ అభివృద్ధి చేసింది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు సాంకేతికతను వినియోగించనుంది. అలానే యాసంగి సీజన్‌కు సంబంధించి కేంద్రం నుంచి యూరియా సరఫరాను వేగవంతం చేయాలని కోరు తోంది. వానాకాలం సాగు సమయంలో తెలంగాణలో యూరియా కోసం రైతుల ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బస్తా యూరియా కోసం గంటల కొద్ది కిలోమీటర్ల మేర క్యూలైన్లలో నిల్చున్నారు. యూరియా కొరతపై ఇటు విపక్షాల నుంచే కాక ప్రజలు కూడా ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో యాసంగి సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి యూరియా కొరత లేకుండా, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు గాను తెలంగాణ వ్యవసాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవడానికి రెడీ అవుతోంది. దీనిలో భాగంగా ఈ సారి నుంచి సాగు విస్తీర్ణం ప్రకరమే యూరియా పంపిణీ చేయనున్నారు. అంటే రైతులు ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు అనే వివరాల ఆధారంగానే యూరియా పంపిణీ జరగబోతుంది. దీనికోసం రైతుల పట్టాదారు పాస్‌బుక్కుల నుంచి వివరాలు సేకరించి.. ఎంత యూరియా అవసరమో లెక్కలు తేల్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రైతులు తాము సాగు చేసే పొలం విస్తీర్ణం కంటే ఎక్కువ యూరియా తీసుకోకుండా ప్రత్యేక యాప్‌ని అభివృద్ధి చేస్తున్నారు. గత నెల నుంచి ఆధార్ లింకుతో ఈపాస్ యంత్రాల ద్వారా యూరియా, ఇతర మందుల అమ్మకాలు జరుగుతున్నాయి. రైతుకు ఉన్న భూమికి ఎంత యూరియా అవసరమో అంతే తీసుకునేలా చర్యలు చేపట్టారు. దీని వల్ల అధికారులను తప్పుదోవ పట్టించి బ్లాక్‌లో అమ్మడం కోసం ఎక్కువ యూరియా తీసుకుంటే దొరికిపోతారు. దీని వల్ల బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయవచ్చుని భావిస్తున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్‌కు 10.40 లక్షల టన్నుల యూరియా నిల్వలు అవసరమని కేంద్రానికి లేఖ రాసింది. ఈ నెలాఖరు వరకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని కోరింది. అయితే, ఇప్పటివరకు రెండు నెలలకు సంబంధించిన యూరియా నిల్వల్లో సగం మాత్రమే రాష్ట్రానికి వచ్చిందని వ్యవసాయ శాఖ తెలిపింది. అక్టోబర్‌కు సంబంధించి 37 వేల టన్నులు, నవంబర్ నెలకు సంబంధించిన 25 వేల టన్నుల యూరియా రాష్ట్రానికి చేరింది. రాష్ట్రంలో అక్టోబర్ నుండి ఇప్పటివరకు 3.10 లక్షల టన్నులు సరఫరా జరిగింది. ఇప్పటికే మండల వ్యవసాయ శాఖ అధికారులు పంటలు వేసిన రైతులు ఏమేరకు యూరియా వాడకం చేస్తారో పట్టాపాసు బుక్ వివరాలు ఇచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు అధికారులు వివరాల ప్రకారం 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచనా వేశారు. కేంద్రం మిగతా యూరియా కోటాను త్వరగా పంపాలని కోరుతున్నారు.



ఎన్టీఆర్ స్టేడియంలో సత్సంగ్ విహార్ 15వ వార్షికోత్సవంలో భక్తులనుద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

# సత్సంగ్ మహోత్సవానికి దక్షిణాదిలోనూ విశేష ఆదరణ

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 7, ప్రభాతవార్త:** సత్సంగ్ మహోత్సవం బెంగాల్, బీహార్, ఉత్తర్‌ప్రదేశ్‌ల్లోనే కాకుండా దక్షిణ భారతదేశంలోనూ విశేష ఆదరణ పొందుతోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ కొనియాడారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో సత్సంగ్ విహార్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఠాకూర్ అనుకూల్ చంద్రవర్యుల 138వ జయంతి వార్షికోత్సవం, హైదరాబాద్ సత్సంగ్ విహార్ 15వ వార్షికోత్సవం సందర్భంగా కృప సరజానీ మహోత్సవ్ 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గవర్నర్ మాట్లాడుతూ ఠాకూర్ అనుకూల్ చంద్రవర్యులు కారణ జన్ములని, ఆయనది గొప్పదివ్యమైన వ్యక్తిత్వమని కొనియాడారు. సత్సంగ్ విహార్ భారతీయ సాత్వికతను, ఆలోచనలను ప్రచారం చేస్తుందని, ప్రపంచ దేశా లలో సత్సంగ్ విస్తరించి, భారతదేశ గొప్పతనాన్ని ప్రచారం చేయటం అభినం దనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బసుత్కర్ జగదీశ్వర్‌రావు, ఆర్థోపెడిక్ వైద్యబృంద సభ్యులు డాక్టర్ కెజె రెడ్డి, సత్సంగ్ విహార్ హైదరాబాద్ సెక్రటరీ ఎ.గిద్వానితోపాటు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్యశిబిరాలు, ప్రార్ధనలు, దివ్య సందేశాలు, ఠాకూర్ అనుకూల్ చంద్రవర్యుల జీవితానికి సంబంధించిన అంశాలతో కూడిన ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహించారు.

# రైతులకు ఆమోదనీయం కాని విత్తన చట్టం

## రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** కేంద్రం తెస్తున్న విత్తన చట్టం రైతులకు ఆమోదయోగ్యంగా లేదని తెలంగాణ రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి అన్నారు. ఈ విత్తన చట్టం మల్టీనేషనల్ విత్తన కంపెనీలు కోసమే అన్నట్లుగా ఉందని విమర్శించారు. కేంద్రం తెస్తున్న విత్తన చట్టంలో మార్పులు చేర్పులు చేయాలని సూచించారు. రైతు కమిషన్ కార్యాలయంలో కేంద్రం తీసుకొస్తున్న విత్తన చట్టం ముసాయిదాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే విత్తనోత్పత్తి కి తెలంగాణ కేంద్రంగా ఉందన్నారు. ప్రపంచదేశాలకు తెలంగాణ విత్తనం ఎగుమతి అవుతుందని చెప్పారు. తెలంగాణలో విత్తన కంపెనీల తీరు కూడా బాగాలేదని సీడ్స్ కంపెనీలు కూడా వారి లోపాలను సవరించుకోవాలన్నారు. రైతుకు నష్టం లేకుండా చట్టం ఉండాలని, దానికి కంపెనీలు కూడా చెబుతున్నాయన్నారు. ఆర్గనైజర్ల వ్యవస్థతో రైతులకు కంపెనీలకు కూడా నష్టమేనని నిర్ధారణకు వచ్చాయని వివరించారు. కానీ లక్షలాది మంది రైతుల వద్దకు నేరుగా కంపెనీ వెళ్లలేని పరిస్థితుల్లో ఈ ఆర్గనైజర్లు వచ్చారని తెలిపారు. నకిలీ విత్తనం విషయంలో రైతులకు నష్ట పరిహారం అందించాలని స్పష్టం చేశారు. కేంద్రం తెస్తున్న చట్టంలో క్లారిటీ లేదని వ్యాఖ్యానించారు. రైతులు కోర్టులను ఆశ్రయించాలంటే వారికి ఎప్పుడు న్యాయం జరుగుతుందో తెలియని విధంగా ఉందన్నారు. విత్తన కంపెనీలకు అనుమతులు ఇవ్వడం, ధర నిర్ధారణ అంత రాష్ట్ర పరిధిలో ఉండాలని కేంద్రాన్ని కోరారు.

# విత్తన చట్టం ముసాయిదాపై 13 సవరణలు

## అగ్రికల్చర్ 'వర్సిటీ విసి జానయ్య

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** విత్తన చట్టం 2025 ముసాయిదాపై కేంద్రానికి పలు సవరణలు పంపినట్లు తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ జానయ్య తెలిపారు. దీనికి సంబంధించి విశ్వవిద్యాలయం సూచించిన 13 సవరణలను కేంద్రానికి పంపించినట్లు చెప్పారు. ఈ సవరణలకు సంబంధించిన తెలుగు, ఇంగ్లీష్ ప్రతులను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ చట్టంలోని వివిధ అంశాలను పరిశీలిస్తే రైతాంగ ప్రయోజనాలను కాపాడే విధంగా లేదనే భావన వ్యక్తమవుతోందన్నారు. అంతేకాకుండా వ్యవసాయం, రైతు సంక్షేమ బాధ్యత రాజ్యాంగ పరంగా పూర్తిగా రాష్ట్రాలది అయినందున ఈ చట్టం ద్వారా రాష్ట్రాల అధికారాలను హక్కులను హరించే విధంగా ఉందనే మరో అభిప్రాయం వెల్లువెత్తుతుందని తెలిపారు. దీంతో వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో రైతు నాయకులు, అధికారులు, శాస్త్రవేత్తలతో ఈ చట్టంలోని వివిధ అంశాలపై మేధోమధనం చేసి తిరిగి రాష్ట్ర స్థాయిలో ఒక విస్తృత సంప్రదింపుల సమావేశంలో ఈ చట్టంలో పొందుపరచిన అంశాల వారీగా కూలంకశంగా చర్చించడం జరిగిందని వెల్లడించారు. రైతుల ప్రయోజనాల కాపాడేందుకు అన్ని వర్గాల వారు తమ అభిప్రాయాలు పంచుకోవడంతో వచ్చే 50 యేళ్లపాటు జరిగే నష్టాన్ని నివారించవచ్చన్నారు. అలాగే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రితో పాటు వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ వ్యవసాయ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, వివిధ రైతు సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, విత్తన పరిశ్రమ ప్రతినిధులు, శాస్త్ర వేత్తలు సూచించిన సవరణలు అదనపు ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకోవాలని కేంద్రానికి సిఫార్సు చేసినట్లు విసి జానయ్య పేర్కొన్నారు.

# 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సమీపం లోని వీరాంజనేయ ట్రేడర్స్‌పై ఆదివారం హైదరాబాద్ సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ టాస్క్‌ఫోర్స్ ఓఎస్టీ ప్రభాకర్ ఆధ్వర్యంలో అధికా రులు దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం నిల్వలను అధికారులు గుర్తించారు. ఇద్దరు వ్యక్తులు ఆటోలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, చిగురుమామిడి పరిసర ప్రాంతాల్లో నుంచి ఇంటింటికి తిరిగి కిలో రూ.12 చొప్పున రేషన్ బియ్యం సేకరించి మిల్లుకు తరలిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. గత రాత్రి నుంచి నిఘా వేసి పట్టుకున్నామని అధికారులు తెలిపారు. రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటో డ్రైవర్‌ను అదుపులో తీసుకు న్నామని చెప్పారు. 300 క్వింటాళ్లకుపైన రేషన్ బియ్యం ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆటో డ్రైవర్‌తో పాటు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

# సిపిఎల్‌లో పోలీసు శాఖ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన డిజిపి శివధర్‌రెడ్డి




**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** అంబర్‌పేట్‌లోని సెంట్రల్ పోలీసు లైన్స్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన నూతన పెట్రోల్ బంక్‌ను డిజిపి శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పోలీసు శాఖతో పాటు సాధారణ ప్రజానికానికి ఉపయోగపడేవిధంగా ఏర్పాటైన ఈ పెట్రోల్ బంక్‌ను నాలుగు నెలల్లో నిర్మించడం అభినందనీయమని డిజిపి ఈ సందర్భంగా తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నడిచే ఈ పెట్రోల్ బంక్ వల్ల పోలీసు విభాగానికి అదనపు ఆదాయం స మకూరుతుందని ఆయన అన్నారు. ఈ పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం పి అండ్ ఎల్ రమేష్ చేసిన కృషిని డిజిపి కొనియాడారు. కాగా దీంతో పాటు అంబర్‌పేట్‌లో నూతన పోలీసు రవాణా శాఖ భవనానికి కూడా డిజిపి శంకుస్థాపన చేశారు. 59 కోట్ల రూపాయలతో ఈ భవనం నిర్మిస్తున్నారు. ఈ భవనంలో పోలీసు రవాణా విభాగంతో పాటు మరమ్మతుల విభాగం కూడా వుంటుందని డిజిపి తెలిపారు. దీంతో పాటు అంబర్‌పేట్ సిపిఎల్‌లో కొత్తగా నర్మించిన పోలీసు రవాణా శాఖ సముదాయాన్ని కూడా డిజిపి శివధర్ రెడ్డి ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో సిటీ కొత్వాల్ సజ్జన్నార్, పి అండ్ ఎల్ ఐజి రమేష్, పిటిఓ ఎస్‌పి రాజేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కమీషన్లమయంగా కాంగ్రెస్ సర్కార్

## ఫుట్‌బాల్ ఆడటానికి రేవంత్ సిఎం అయ్యారా?

## నిజామాబాద్ ఎంపి అర్వింద్ విమర్శలు

**హైదరబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కమీషన్లమయంగా మారిపోయిందని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. టోకెన్‌కు ఇంత అని కమీషన్ పెట్టి బహిరంగంగానే వసూలు చేస్తున్నారని విమర్శలు చేశారు. దోచుకుందాం అనే తరహాలో రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు ఆదివారం ఢిల్లీలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై అర్వింద్ ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌కు ప్రజలకు మంచి చేయాలనే కనీస ఉద్దేశం లేదని ఆరోపించారు. కాంగ్రెస్‌కు అధికారం లాటరీలో అదృష్టంగా తలుపు తట్టడంతో దోచుకుందాం అనే తరహాలో రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంవల్ల గత రెండేళ్లలో 790 మంది రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ సరిగా చేయలేదని ఆవేదన చెందారు. ఎన్నికలు వచ్చినప్పుడే రైతు భరోసా అంటున్నారనీ ఆయన అన్నారు. ఫుట్‌బాల్ ఆడడానికి రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడా?. కేంద్రం నుంచి నిధులు వస్తున్న వాటిని సరిగా వినియోగించడం లేదని ఆరోపించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బాగోగులు పట్టించుకోవడం లేదు. ఫుడ్ పాయిజన్ విద్యార్థులందరూ ఆసుపత్రి పాలవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 50శాతం ఖాళీలు ఉన్నాయనీ దీనితో వైద్యం లభించని పరిస్థితి నెలకొందని అన్నారు. రెండేళ్లు పూర్తి చేసుకున్నందుకు కాంగ్రెస్, రేవంత్‌రెడ్డికి కంగ్రాట్యులేషన్స్ తెలిపారు. ఈ రెండు సంవత్సరాల్లో బాగా సంపాదించుకున్నారని ఆరోపణలు చేశారు. చాలా పద్ధతిగా అవినీతి జరిగిందని, మంత్రులు వాళ్ల బంధువులు, రేవంత్ బంధువులు బాగా సంపాదించారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రజా వంచన చేసిందని ఆక్షేపించారు. ఇచ్చిన ఒక్క హామీని కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు ఎంపీ అరవింద్. హిందూ దేవుళ్లపై రేవంత్‌రెడ్డికి ఎందుకంత కోపమని ధర్మపురి నిలదీశారు. కాంగ్రెస్ అంటే ముస్లింలని రేవంత్‌రెడ్డి అన్నారని ఆరోపించారు. కెసిఆర్, కెటిఆర్‌లను ఎందుకు జైల్లో వేయడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బిజెపిలో మేమంతా ఒక్కటి గానే ఉన్నామనీమా మధ్య సఖ్యత ఉందనీ తెలంగాణ బిజెపి నాయకుల మధ్య ఎలాంటి అభిప్రాయ భేదాలు లేవనీ ఆయన వివరించారు బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు నాకు పెద్దన్న లాంటి వారనీ ఆయన నాయకత్వంలో పని చేస్తూనే ఉన్నామని రాష్ట్రంలో పార్టీ సంస్థాగతంగా బలపడుతుందనీ చెప్పారు వచ్చే ఎన్నికల్లో మేము అధికారంలోకి వస్తామనీ అరవింద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# బిసిలు ఐక్యంగా ఉంటే భవిష్యత్‌లో బిసి సిఎం

## పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** బిసి లందరూ ఏకమైతే రాబోయే రోజుల్లో బిసి ముఖ్యమంత్రి అవుతాడని తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లో ఆదివారం జరిగిన పద్మశాలి విద్యార్థి వసతి గృహ సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవము కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఈరవత్రి అనిల్ హాజరైనారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మీరందరూ కాంగ్రెస్ పార్టీకి సహకారం చేయాలని కోరారు. నిజామాబాద్ గ్రామీణ ప్రాంతంలో 22వందల గజాల భూమి అందివ్వడానికి క్యాబినెట్ లో చర్చించి మంజూరు అయ్యే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు. చేనేత రంగానికి ఊతమిచ్చేందుకు, ప్రభుత్వ శాఖలు, సంస్థలకు అవసరమైన వస్త్రాలను తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్స్ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారానే సేకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. దీని ద్వారా కార్మికులకు నిరంతర ఉపాధి లభిస్తుందనీ అన్నారు. ఈ ప్రత్యేక పథకాలతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాధారణ సంక్షేమ పథకాలు కూడా పద్మశాలి వర్గంలోని అర్హులైన వారికి అందుబాటులో తీసుకువచ్చామనీ వివరించారు. దాన్ని మీరు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. మహాలక్ష్మి పథకం ద్వారామహిళలకు 2,500 ఆర్థిక సహాయం నెలనెల చేస్తున్నామని తెలిపారు రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రయోజనాలు అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిరాశ్రయులైన వారికి ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే గృహనిర్మాణ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ఈ పథకం కింద ఆసుపత్రులలో రూ10 లక్షల వరకు ఉచిత వైద్యం అందించబడుతుందని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూపద్మశాలి సంఘానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలి యువత విద్య వైపు మొగ్గు చూపాలని కోరారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలి వర్గంతో పాటు, చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలన, ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని చెప్పారు. అర్హులైన వ్యక్తిగత చేనేత కార్మికులకు ఏప్రిల్ 1, 2017 నుండి మార్చి 31, 2024 మధ్య తీసుకున్న బ్యాంకు రుణాలలో గరిష్టంగా ఒక లక్ష రూపాయలు వరకు మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తుచేశారు. ఈ పథకం అమలుకు రూ.33 కోట్లు మంజూరు చేశామని ఆయన అన్నారు. నేతన్నకు భరోసా ఈ పథకం కింద చేనేత కార్మికులకు, అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకాలు అందించబడతాయనీ హామి ఇచ్చారు.



# సాయి ఈశ్వరాచారి కుటుంబానికి అండగా ఉంటాం

## బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర చారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

ఆదివారం బిసి రిజర్వేషన్ల కొరకు ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వరాచారి కుటుంబాన్ని మంత్రి పొన్నం పరామర్శిం చారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్ ఇతర ముఖ్య నేతలు ఈశ్వర చారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సాయి ఈశ్వర్ మృతి బాధాకరమన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# గ్లోబల్ సమ్మిట్‌ను స్వాగతిస్తున్నాం

## కిషన్‌రెడ్డి హాజరవుతారు: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 7:** గ్లోబల్ సమ్మిట్ పేరిట ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన స్వాగతిస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. సోమవారం గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని, తెలంగాణ అన్ని విధాలా అభివృద్ధి చెందాలని బిజెపి పార్టీ ఆకాంక్షి స్తుందని వెల్లడించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అన్ని రాష్ట్రాలు సమగ్రాభివృద్ధి అయ్యేందుకు అవసరమైన ప్రణాళికలను కేంద్రం రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తోందన్నారు.

# రామగుండం థర్మల్ మూసివేత

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** దాదాపు ఐదు దశాబ్దాలుగా తెలంగాణకు సేవలందించిన రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ మూసివేశారు. రాష్ట్రంలోని 62.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రామగుండం థర్మల్ స్టేషన్‌ను అధికారులు పూర్తిగా మూసివేశారు. 1971 అక్టోబర్‌లో యుఎస్ఎఐడి సహకారంతో స్థాపిం చిన తొలి థర్మల్ స్టేషన్‌గా రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌గా చరిత్రలో నిలిచిపోయింది. ఈ ప్లాంట్ మొత్తం 18743.4 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసింది.

రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసిన ఈ ప్లాంట్ జీవితకాలం ముగిసిందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కరువు ప్రభావిత జిల్లాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ఈ యూనిట్ నుంచి విద్యుత్ సరఫరా చేసేవారు. నాలుగు దశాబ్దాలకు పైగా నిరంతరాయంగా సేవలు అందించిన ఈ థర్మల్ స్టేషన్ తాజాగా మూతపడటంతో చారిత్రక ఘట్టంగా నిలిచింది.

# ప్రపంచంలోనే అతి పెద్దస్కామ్ 'హిల్ట్-పి పాలసీ'

## మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి) డిసెంబరు 7, ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రలోనే కాదు ప్రపంచంలోనే అతి పెద్ద స్కామ్ తెలంగాణలో హిల్ట్-పి పాలసీ పేరుతో జరుగుతోందని మాజీ మంత్రి జి.జగదీశ్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సోషల్ ఫౌండేషన్ (టిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో హిల్ట్‌పి ఎవరి కోసం? ఇందుకోసం? పేరుతో రౌండ్ టేబు ల్ సమావేశం అధ్యక్షుడు ఓ.నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఇష్టం వచ్చినట్లు తమకు నచ్చినవారికి కట్టబెడుతున్నారని విమర్శించారు.

5లక్షల కోట్ల ప్రజల ఆస్తిని 440 మంది పంచుకోవాలని చేస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగస్వాములైన వారిని ఎవ్వరినీ వదలమన్నారు. న్యాయ పోరాటం చేస్తాం, భూములను కాపాడుతామన్నారు. భూ దోపిడీకి పాల్పడే వారిని తాము వచ్చాక జైలుకు పంపుతామని.. ప్రజా అవసరాల కోసమే ఇండస్ట్రీయల్ భూములు వినియోగించాలని సూచించారు. హైదరాబాద్ ప్రజలనే కాదు, తెలంగాణ ప్రజలను మోసం చేయడానికే ఈ హిల్ట్ పి పాలసీ అని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. పారిశ్రామిక భూములను ఒక పథకం ప్రకారం తక్కువ ధరకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

ల్యాండ్ మార్క్ ఇన్సెటివ్ కాదు.. ల్యాండ్ స్కామ్ ఇన్సెటివ్ ఇది అని విమర్శించారు. దొంగలు, దొంగలు భూములు పంచుకోవడమే ఈ ల్యాండ్ స్కామ్ ఇన్సెటివ్ అని చెప్పారు. ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీలో పెద్ద కుట్ర కోణం ఉందని అన్నారు.

40 ఏళ్ల క్రితం ప్రభుత్వం నాచారం ఇండస్ట్రియల్ ఏరియాను 700 ఎకరాలతో నిర్మించిందని పేర్కొన్నారు. అయితే పొల్యూషన్ చేసే కంపెనీలను తరలించాలనే సాకుతో ప్రభుత్వం పొల్యూషన్ చేయని కంపెనీలను కూడా తరలించాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. దోపిడీ దొంగల్లా భూముల కోసం హిల్ట్ పాలసీ అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ సామాజిక ఆర్థిక విశ్లేషకులు పాపారావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ మాజీ ఛైర్మన్ అయాచితం శ్రీధర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు గోవర్ధన్, రచయిత్రి గోగుశ్యామల, వ్యాపారవేత్త యుగంధర్ రావు, పాత్రికేయులు రమణకుమార్, ప్రభాకర్, బైండ్ల విజయ కుమార్, తదితరులు హాజరై ప్రసంగించారు.




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి జి. జగదీశ్‌రెడ్డి

# రంగనాయకసాగర్‌లోని నీళ్లు కాళేశ్వరం జలాలని నిరూపిస్తావా?

## హరీశ్‌రావును ప్రశ్నించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** రంగనాయక సాగర్‌లో ఉన్న నీళ్లు కాళేశ్వరం బ్యారేజీల నుంచి ఎత్తిపోసినవే అని నిరూపిస్తావా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సవాల్ చేశారు. సిఎల్‌పి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ హరీష్ రావు సిఎం ను రంగనాయక్ సాగర్ వేస్తాను మునిగితే కాళేశ్వరం ఉన్నట్లు మునగపోతే లేన్నట్లు అని అనడం నీ స్థాయికి తగదని ధ్వజమెత్తారు. అందుకే మా ముఖ్యమంత్రి హరీష్‌రావును ఆరడుగులు పెరిగావు కాని చటాక్ ధమాక్ లేదని ఎత్తిచూపుతారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు రెండేళ్ల క్రితమే నీకు, నీ మామకు , నీ బామ్మర్ది కి బండ కట్టి కాళేశ్వరంలో వేశారని అపహాస్యం చేశారు.

మీరేప్పుడో కూలిన కూలేశ్వరంలో మునిగిపోయారని విమర్శించారు. మీ పార్టీ కూడా అప్పుడే కాళేశ్వరంలో సమాధి అయిపోయిందనీ కాళేశ్వరం పాపం మమ్ముల్ని గోదావరి లో కలిపేసిందనీ అన్నారు. నీ పిల్లల మీద ఒట్టేసి చెప్పు మేడిగడ్డ కు పర్రెలు పాయలేదా..? అని ప్రశ్నించారు. అన్నారం సిపేజిలో రాలేదా..? కాళేశ్వరంలో మూడు బ్యారేజీలు రెండేళ్ల నుంచి చుక్కనీళ్లైనా ఎత్తిపోశారా? అని ఆయన నిలదీశారు. జనం ఛీ కొట్టినా ఇంకా హరీష్ రావు కు ఏ మాత్రం సిగ్గు రావడం లేదని చీత్కరించారు. జూబ్లీహిల్స్ లో బండకేసి బాదినా ఇంకా బుద్దిరావడం లేదని విమర్శించారు. పంచాయతీ ఎన్నికల్లో మీ పార్టీ పత్తా లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. అనేక గ్రామాల్లో పోటీ మా పార్టీ అభ్యర్థుల మధ్యే ఉంది తప్ప బిఆర్ఎస్ ఎక్కడా కనిపించడం లేదని అన్నారు నాలుగు రోజులు ఆగు రాష్ట్రంలో నీ జెండా కూడా కనిపించదని చెప్పారు. మా ముఖ్యమంత్రి పైన నోరుపారేసుకుంటే నీకు తగిన శాస్తి చేస్తాం జాగ్రత్త అనిహెచ్చరించారు.

# సింగరేణి గ్రీన్‌ఎనర్జీ లిమిటెడ్

## సింగరేణి గ్లోబల్ లిమిటెడ్

## అనుబంధ పేర్ల రిజర్వు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా గ్రీన్ ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుకు పేర్లను రిజర్వు చేయిం చింది. దేశ విదేశాల్లో చేపట్టనున్న సోలార్ విద్యుత్తు తదితర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్ల నిర్వహణ కోసం సింగరేణి గ్రీన్ ఎనర్జీ కంపెనీ లిమిటెడ్ అనే పేరుతో ఒక అనుబంధ సంస్థ పేరును, అలాగే విదేశాలలో ఖనిజాల తవ్వకం ముఖ్యంగా కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తదితర వ్యాపారాల నిర్వహణ కోసం సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ అనే పేరుతో మరొక అనుబంధ సంస్థ రిజర్వు చేయించడం జరిగింది. గత నెలలో ఈ రెండు అనుబంధ కంపెనీల పేర్ల కోసం మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ కు అనుబంధంగా ఉన్న రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ లో దరఖాస్తు చేయగా ఇటీవల ఈ రెండు పేర్ల రిజర్వేషన్ కు అనుమతిని మంజూరు చేస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారులు ఒక లేఖ ద్వారా తెలియజేశారు. కాగా ఈ రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుపై కేంద్ర బొగ్గు శాఖ కూడా సానుకూలంగా స్పందించింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అండర్ సెక్రెటరీ ప్రదీప్ రాజ్ నయన్ సింగరేణి సంస్థకు లేఖ రాస్తూ రెండు అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంటున్న విషయాన్ని గుర్తిస్తున్నామని, ఆ సంస్థలు లాభదాయకంగా వ్యాపారాలు కొనసాగించాలని సూచిస్తున్నట్లు పేర్కొన్నారు.

vsp - 12_vsp - 12.qxd 12/8/2025 12:28 AM Page 1






## జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఎదుట
# ఇద్దరు మావోయిస్ట్‌లు స్వచ్ఛందంగా లొంగుబాటు

- ఇద్దరు మావోయిస్ట్‌లు భార్యభర్తలు
- మావోయిస్ట్‌లు జనజీవన స్రవంతిలో రావాలి
- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పిలుపు

**పాడేరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి జనజీవన స్రవంతిలోకి కలవాలని నిర్ణయించుకొని మావోయిస్టు పార్టీ కి చెందిన స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు (ఎస్ జెడ్ సి ఎం) దిరిదో విజ్జల్ అలియాస్ జైలాల్,అలాగే మావోయిస్ట్ దిరిదో విజ్జల్ భార్య డివిజనల్ కమిటీ మెంబర్ (డివి సిఎం) మడివి గంగి అలియాస్ విమల అలియాస్ భీమే అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఎదుట భార్యాభర్త లైన మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయారు.ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అమిత్ బర్దర్ లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను వెల్లడించారు. మావోయిస్ట్ దిరిదో విజ్జల్ అలియాస్ జైలాల్ (ఎస్ జెడ్ సి ఎం ధర్భా డివిజన్) వివరాలు ఈ విధంగా ఉన్నాయి.మావోయిస్ట్ దిరిదో విజ్జల్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, సుక్మా జిల్లా, ఎర్రబోర్ పీఎస్, గగనపల్లి పంచాయతీ, బోడేగుబ్బల్ గ్రామానికి చెందిన వాడన్నారు. స్వచ్ఛందంగా లొంగిపోయిన సిపిఐ (మావోయిస్టు) పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు దిరిదో విజ్జల్ అలియాస్ జైలాల్ మరియు అతని భార్య డివిజనల్ కమిటీ మెంబర్ మడివి గంగి అలియాస్ విమల, భీమే ఉన్నారు. మావోయిస్ట్ దిరిదో విజ్జలఅలియాస్ జైలాల్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, సుక్మా జిల్లా, ఎర్రబోర్ పీఎస్, గగనపల్లి పంచాయతీ, బోడేగుబ్బల్ గ్రామానికి చెందిన వాడు. ఇతను నాలుగు దశాబ్దాల పాటు మావోయిస్ట్ పార్టీలో వివిధ హోదాలలో పని చేశారన్నారు. 1994లో బాలల సంఘంలో చేరడం,బాలల విభాగం (బాలల సంఘం) సభ్యుడుగా ఉన్నడన్నారు. దక్షిణ బస్తర్ విభాగం సిఎన్ఎం బృందం సభ్యుడుగా పశ్చిమ బస్తర్ ప్రాంతం దళం సభ్యుడుగా, జాతీయ పార్కు ప్రాంతం, ఏరియా కమిటీ సభ్యుడు (ఏసిఎం/సి పి సి ఎం), జాతీయ పార్కు ప్రాంతం ఎల్ ఒ ఎస్ కమాండర్‌గా, కుంటా ప్రాంతం సెక్షన్ కమాండర్ గా డివిసిఎం/సి వై పి సి గా తెలంగాణ, ఎ ఒ బి (కటాఫ్), దక్షిణ, పశ్చిమ బస్తర్, మాడ్, గఢ్చిరోలి ప్రాంతాలలో ఆపరేషన్లు నిర్వహించాడన్నారు. అలాగే ధర్బా విభాగం, కంపనీ కమాండర్‌గా దక్షిణ ఉపజోనల్ కమిటీ సభ్యుడు, సైనిక ఇంచార్జ్, ధర్బా విభాగం.స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్గా, ధర్బా మరియు ఎ ఒ బి ప్రాంతాలలో మావోల ఆపరేటింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. మావోయిస్ట్ దిరిదో విజ్జల్ హింసాత్మక ఘటనలు: ఏడు అంబుష్‌లలో పాల్గొన్నాడనీ, ఏడు క్యాంప్ దాడులలో పాల్గొన్నాడనీ, రెండు ఎదురు కాల్పులలో




పాల్గొన్నాడనీ, ఒక బ్యాంక్ దోపిడి మరియు ఒ కబకిడి పేల్చిన సంఘటనలో పాల్గొన్నాడనీ ఎస్పీ అమిత్ బర్దర్ తెలియజేశారు. మావోయిస్ట్ దిరిదో విజ్జల్ భార్య మడివి గంగి అలియాస్ విమల, భీమే (డి వి సి ఎం ధర్భా డివిజన్) ముఖ్య వివరాలు ఈ విధంగా ఉన్నాయి. : మావోయిస్ట్ విమల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, సుక్మా జిల్లా, ఫుల్బాగ్రి పీఎస్, ఫుల్బాగ్రి , ఫుల్బాగిడే గ్రామం, సోలూ పారా యొక్క స్థానికురాలు. గత 20 సంవత్సరాలలో మావోయిస్ట్ విమల పార్టీలో వివిధ హోదాలలో పనిచేసిందన్నారు. 2006లో మావోయిస్టు పార్టీ యొక్క విప్లవాత్మక గీతాలు మరియు కార్యచర్యాలతో ప్రేరేపితమై విమల మావోయిస్టు పార్టీలో చేరి మొదటిగా కోంటా ఎల్జిఎస్ డికెఎస్జెడ్సిలో పని చేసారన్నారు. కోంటా ఎల్ జి ఎస్ మరియు బడేసత్తి ఎల్ ఓ ఎస్ లో పార్టీ సభ్యురాలు (పీఎం). బడేసత్తి ఎల్ ఓ ఎస్ కమాండర్, కెర్లపాల్ ఏసి ఆఫ్ ది కె ఎస్ జెడ్ సి లో ఏ సి ఏం పనిచేశారన్నారు. కెర్లపాల్ ప్రాంత కమిటీ కార్యదర్శిగా జగర్గొండ ఎసి కార్యదర్శి, డివిసిఎం, జగర్గొండ ఏ సి ఎస్ ఇంచార్జిగా కొనసాగరనీ,మలెంగర్ ప్రాంత కమిటీ కార్యదర్శిగా లొంగిపోయినంత వరకు, మలెంగర్ తిదిళీ ఎ సి ఎస్ గా పని చేసిందన్నారు.

### మావోయిస్ట్ విమల పాల్గొన్న హింసాత్మక ఘటనలు : ఎస్పీ అమిత్ బర్దర్


మావోయిస్టు పార్టీకి పట్టున్న ప్రదేశాలలో పోలీసులు కూంబింగ్ పెరగడం మరియు కొత్త పోలీస్ క్యాంప్ లు పెట్టడం వల్ల స్వేచ్ఛగా తిరగలేక ప్రాణ భయానికి గురికావడం. మావోయిస్టు పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిపోవడం మరియు పార్టీ భావజలం మీద భ్రమలు తొలిగిపోవడం, మావోయిస్టు పార్టీ యొక్క సిద్ధాంతాలకు విసిగిపోయన్నారు. చత్తీస్‌గఢ్, ఒడిషా మరియు ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు సమూహాలు మరియు భద్రతా బలగాల మధ్య నిరంతర ఎక్స్ఛేంజి ఒఫ్ ఫైర్లు మావోయిస్టు పార్టీ అనేక టాప్ కేడర్లను కోల్పోవడంలోకి దారితీశాయనీ ఎస్పీ తెలిపారు..ఈ వరుస మరియు తీవ్రమైన భద్రత బలగాల చర్యలు మావోయిస్టుల కార్యకలాప సామర్థంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపించాయన్నారు, మావోయిస్ట్ పార్టీలో నాయకత్వం లో భారీ ప్రాణ నష్టం జరిగిందనీ. కీలక సభ్యుల ఈ నష్టము వలన మావోయిస్టు పార్టీ మనుగడకు పెద్ద సమస్యగా మారిందన్నారు. మావోయిస్ట్ ల ప్రభావిత ప్రాంతంలో యువత కోసం పోలీసులు నిర్వహిస్తున్న అనేక ఉద్యోగ, ఉపాది అవకాశాలను, అభివృద్ధి కార్యకలాపాల గురించి తెలుసుకొని ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆకర్షణీయమైన పునరావాస విధానం, సరెండర్ రివార్డ్ అమోంట్ తో పాటు భూమి, ఉద్యోగం ఇతర ప్రయోజనాలను తెలుసుకొని మావోయిస్టు పార్టీని వీడి సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకోవడంతో మావోయిస్ట్ లు స్వచ్ఛంగ్దా పోలీసుల ఎదుట లొంగిపోతున్నారని ఎస్పీ అన్నారు. మావోయిస్ట్‌లకు ప్రభుత్వం కల్పిస్తున్న అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని, జనజీవన స్రవంతిలో కలిసి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని అదే విధంగా తమ కుటుంబ సభ్యులను అభివృద్ధి పథంలో నడిచే విధంగా తోడ్పాడాలని మావోయిస్టులకు ఎస్పీ అమిత్ బర్దర్ పిలుపినిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హామీ ఇచ్చారు. అంతేకాక, లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ ప్రాయోజనంతో శిక్షణా కార్యక్రమాల ద్వారా ప్రయోజనకరమైన నైపుణ్యాలు సంపాదించేందుకు పూర్తి సహాయం అందిస్తామన్నారు. ఇది వారికి సుస్థిరమైన, గౌరవ ప్రదమైన జీవనోపాధిని సాధించడంలో సహాయపడు తుందన్నారు. మావోయిస్టు పార్టీ నుండి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలి అనుకొనేవారు స్వచ్ఛ్చందగా గాని, బంధుమిత్రుల ద్వార గాని తమ దగ్గర లోని పోలీసు స్టేషన్ లో గాని, లేదా జిల్లా పోలీసు ఉన్నత అధికారులును గాని సంప్రద్నిచి పోలీసులకు లొంగిపోవాలని ఎస్పీ అమిత్ బర్దర్ సూచించారు.ఈ సమావేశంలో ఛత్తీస్ఘడ్ ఎస్పీ రోహిత్ షా,పాడేరు సిఐ దీనబంధు పాల్గొన్నారు.

## పర్యాటకుల సందడితో కిటకిటలాడుతున్న దుంబ్రిగూడ మండల పర్యాటక కేంద్రాలు

**డుంబ్రిగూడ, డిసెంబర్ 7, ప్రభాతవార్త**








దుంబ్రిగూడ మండల కేంద్రంలో గల అంజోడా పీనరీ, చాపురాయి జలా విహారి పర్యాటకుల తాకిడితో కళకళలాడుతుంది. ప్రతి ఏడాది దేశ విదేశాల నుండి మండల కేంద్రంలో గల పర్యాట కేంద్రాలను తిలకించేందుకు విచ్చేస్తూ ఉంటారు. ప్రకృతి సహజ సిద్ధాల అందాలను తిలకిస్తూ ఆస్వదిస్తూ పర్యాటకుల ఆనందానికి అవధులు లేకుండా పోతుంది అని చెప్పడంలో ఎంత మాత్రం అతిశక్తి కాదు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆంధ్ర ఊటీగా పేరుగాంచిన అరకు లోయ నుండి షాపు రాయి జలవిహారికి సుమారుగా 14 కిలోమీటర్లు పర్యాటకులు ప్రయాణిస్తూ చుట్టుపక్కల ఉన్న వలసే అందాలు , ప్రొద్దు తిరుగుడు ( సన్ఫవర్) పూల తోటల్లో సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ పర్యాటకులు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా వనభోజనాలు చేస్తూ కుటుంబ సమేతంగా ఆ ఆనందంగా గడుపుతారు. ముఖ్యంగా ప్రతి ఏడాది అక్టోబర్ నవంబర్ డిసెంబర్ మాసాల్లో ఇక్కడి పర్యాటక కేంద్రం పర్యాటకుల తాకిడితో కిటకిటలాడుతుంది.

## వంజంగి మేఘాల కొండ వద్ద 5కే మారథాన్

- పాల్గొన్న గిరిజన యువత: ప్రారంభించిన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**పాడేరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో వందమంది గిరిజన యువకులతో ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి మేఘాల కొండ వద్ద గంజాయి మరియు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా 5కిలోమీటర్ల మారదన్ రన్ ని ఆదివారం ఉదయం నిర్వహించారు.ఈ 5కె రన్ ను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమిత్ బర్దర్ గిరిజన యువత ను ఉద్దేశించి మాట్లాడుతూ యువత గంజాయికి మరియు డ్రగ్స్ కి దూరంగా ఉండాలనీ ఆయన పిలుపు నిచ్చారు.అలాగే కష్టపడి చదువుకోవాలని, ఉన్నత శిఖరాలని చేరుకొని మీ తల్లిదండ్రులకు మరియు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాడేరు డిఎస్పీ సహబాజ్ అహ్మద్, పాడేరు సిఐ దీనబంధు,గిరిజన యువత పాల్గొన్నారు.

## భవానీల దీక్ష విరమణకు పటిష్ట ఏర్పాట్లు

**రాజవొమ్మంగి, ప్రభాతవార్త**



ఈనెల 11 తేదీ నుండి 15 తేదీ మధ్య జరిగే విజయవాడ భవానీ దీక్షల విరమణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. భవానీలు వెంట వెళ్లే గురుభవానీలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వడానికి ఆన్ లైన్ అవకాశం ఇచ్చినట్లు గురుభవాని తోట సూరిబాబు తెలిపారు. అన్ని వివరాలు, సెల్ఫ్ అపిడవిట్ పూర్తి చేస్తున్నామన్నారు. దర్శనం, కేశకండనశాల, స్నానఘట్టాలు, ఎక్కువ ప్రసాదం కూడా ఆన్ లైన్ నమోదు చేసుకొని ఎక్కువగా పొందవచ్చునని అన్నారు. రాష్ట్రస్థాయిలో కేవలం 4 లక్షలు మంది భవానీలు, వారి కుటుంబీకులతో కలిపి 10 లక్షలు అంచనా అని అన్నారు. వచ్చేవారికి ఇబ్బందులు లేకుండా చేయడానికి ముందస్తు సమాచార సేకరణ అని విజయవాడ ఇంద్రకీలాద్రి దేవస్థానం స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, ఇ.ఓ. శీనానాయక్ తెలిపారు.

## అమ్మవారి భక్తులకు అన్నప్రసాద ఏర్పాటు


**పాడేరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



పాడేరు ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ మోదకొండ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆదేశాల మేరకు ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రొబ్బాఉషారాణి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయకమిటీ సభ్యులు రామకృష్ణ, కిల్లు చంద్రమోహన్ కుమార్, కొణతాల సతీష్,లకేరత్నాబాయి పలాసి రమణమ్మ. ఎక్కాల దిలీప్ కుమార్, కొమ్మోజి వెంకటరమణ ,ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, ఏ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## జడ్డంగిశివాలయంలో సంకష్ట హర చతుర్థి పూజలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 7, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమ రాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయంలో ఆదివారం సంకష్ట హర చతుర్థి సందర్భంగా పూజలను చేశారు. ఉపవాసం ఉండి వినాయకుడిని పూజను చేస్తే కష్టాలు తొలుగుతాయని పురోహితులు పుల్లాబట్ల ఆంజనేయ శర్మ అన్నారు. సంకష్ట హరచతుర్థి వినాయకుడు పండుగన్నారు.శివాలయంలో పాలాభిషేకం, జలాభిషేకాలను భక్తులతో ఆంజనేయశర్మ చేయించారు.


## టిడిపి నేతను ప్రముఖులు పరామర్శ

**రాజవొమ్మంగి, డిసెంబరు 7, ప్రభాతవార్త**

అమీనాబాద్ పంచాయితీ ఏ. వనకరాయి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత కుప్పిలి శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ సిఆర్పీ ఆదినారాయణ రెడ్డిల మాతృమూర్తి వరలక్ష్మి స్వర్గస్తులయ్యారు.మాతృవియోగంతో ఉన్న శ్రీనివాస్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కుటుంబీకులను పలువురు పరామర్శించారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే కోసూరి సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు ఏ. ఐ. సి సి డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, టిడిపి ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, గణజాల గిరిధర్, యం. ఈ ఓ టి.సూరయ్యరెడ్డి, శ్రీనివాస్, సతీష్, విష్ణు, ఉష, సుజాత, పాల్గొన్నారు.

## చిత్తూలాటలో ముగ్గురు అరెస్టు

**రాజవొమ్మంగి, డిసెంబరు 7, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి శాంతినగర్ శివారున చిత్తులాట ఆడుతున్నట్లు ఆదివారం సమాచారం మేరకు రాజవొమ్మంగి పోలీసులు ఆప్రాంతానికి వెళ్లి ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నట్లు రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ తెలిపారు. ఎస్.ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తులాటలో పట్టుబడిన ముగ్గురు నుండి రూ 3 వేలు నగదును స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. రెండు ఐదు రూపాయిలు క్యాయన్లు దొరకగా, వాటిని సీజ్ చేసామన్నారు. మరో నలుగురు పారిపోయారన్నారు. వారిపై కేసు నమోదు చేసి తమ సిబ్బంది గాలింపు చేస్తున్నారని ఎస్. ఐ. అన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టం చేయాలి

: ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ డిమాండ్

**పాడేరు, ప్రభాతవార్త**




ఏజెన్సీ ప్రాంత ప్రత్యేక ఉద్యోగ నియామిక చట్టం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు కొర్రా వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు.ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభ పాడేరు కాఫీ హౌస్ లో రాష్ట్ర అధ్యక్షులు జలగం రా్నబాబు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజన యువతకు న్యాయం జరగాలంటే ఉద్యోగ నియామక చట్టం ఏర్పాటుతోనే న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ భూ భాగంలోని ప్రత్యేక ఆదివాసీ చట్టాలు,హక్కులు ఖచ్చితంగా అమలు అయ్యే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు మాట్లాడుతూ ఇటీవల గిరి జన సంక్షేమ శాఖలో పాఠశాలల్లో ఉపాధ్యాయులు రాత్రి బసలు చేసి విద్యార్థుల ఆరోగ్యం ఇతర అందాలను ముడిపెడుతూ తీవ్రమైన ఒత్తిడికి గురిచేస్తూ ఎక్కడాలేని ఇబ్బందులు కలిగిస్తున్నారని ఈ ఉత్తర్వులు వెంటనే వెనక్కి తీసుకోవాలని లేదంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు హెచ్చరించారు. కార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ 342 ప్రకారం ఉన్నత చదువులకు పూర్తి జీతభత్యాలతో ఎటువంటి నిర్బంధం లేకుండా అర్హులైన వారందరికీ అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఎటీసీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జయబాబు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏటి.ఏ ఎయస్సార్ జిల్లా అధ్యక్షులు సరియం. అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి కణివి రామకృష్ణ, ఏవారు జిల్లా నుండి సరియం నాగేశ్వరరావు, విజయనగరం జిల్లా అధ్యక్ష,ప్రధానకా ర్యదర్శులు దరులు పైడి రమేష్, ఎ.తవిటందొర మన్యం జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు జన్ని పైడి రాజు, టి. సత్యనారాయణ, ఏలూరుప్రధాన కార్యదర్శి రమేష్, అల్లూరి జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ముఖి శేషాద్రి, జే ఏ సి జిల్లా కన్వీనర్ రామారావు దొర,బిముని. రాంబాబు, సాగిన. కేశవరావు, మటం, సూర్యనారాయణ పాడల్, సొలగం. సిద్దేశ్వరావు వి. భాస్కరావు ఆదివాసీ జేఏసీ సభ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంధుల టి20 ప్రపంచకప్ విజేత కరుణకుమారి ఘనస్వాగతం

**పాడేరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



అందుల టి20 ప్రపంచ కప్ విజేత మొట్టమొదటిసారిగా పాంగి కరుణ కుమారి స్వగ్రామం పాడేరు మండలం వ్వట్లమామిడి చేరుకున్నారు. అంద క్రీడాకారిణి పాంగి కరుణ కుమారికి క్రీడాకారులు, అభిమానులు, గ్రామస్తులు అడుగడుగునా పూల మాలలు వేసి జాతీయ జెండాను కప్పి అరుణ కుమారికి ఘన స్వాగతం పలికారు. వివిధ రంగాల్లో ఉన్నటువంటి ప్రముఖులందరూ వంట్లమామిడి గ్రామం నందు విచ్చేసి మన మన్యం బిడ్డ కు స్వాగతం పలికారు.ప్రజలు తను ఘనంగా స్వాగతం పలకడం తో క్రీడాకారిణి అరుణ కుమారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వంజంగి మేఘాల కొండపై పర్యాటకులసందడి..

- నృత్యాలు కేరింతలతో ఎంజాయ్ - 3,500 మంది పర్యాటకులు సందర్శన

**పాడేరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త**



ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి మేఘాల కొండ తిలకించడానికి వేలాది మంది పర్యాటకులు అదివారం రావడంతో మేఘాల కొండ పర్యాటకులతో సందడిగా మారింది. మేఘాల కొండ సందర్శించ డానికి అధిక సంఖ్యలో పర్యాటకులు ఆదివారం తెల్లవారు జామునుంచి కొండకి రావడంతో రహదారి కిక్కిరిసిపోయింది. పర్యాటకులు మేఘాల కొండ కు వచ్చి ఉదయించే సూర్యుని దృశ్యాలు.. మేఘాలు పాలసముద్రంలా దర్శనం ఇవ్వడంతో పర్యాటకులు సెల్ఫీ తీసుకుంటూ..నృత్యాలు చేస్తూ ఎంజాయ్ చేసారు. మంచు మేఘాలు..సూర్య కాంతుల అందాలు తిలకిస్తూ పర్యాటకులు తన్మయం చెందుతూ ఎంజాయ్ చేస్తున్నారు. 3,500 మంది పర్యాటకులు మేఘాల కొండ సందర్శన: వంజంగి మేఘాల కొండను ఆదివారం తిలకించడానికి వచ్చిన పర్యాటకులతో పోటెత్తింది.ఆదివారం వీకెండ్ కావడంతో ఒక్కరోజు 3,500 మంది పర్యాటకులు రావడంతో ఒక లక్ష 88,590 రూపాయలు ఆదాయం వచ్చినట్టు అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.

## ఐఐఎమ్ కోర్ అవార్డులను సాధించిన ఎన్ఐటీ

**విశాఖపట్నం డిసెంబర్ 7 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఎన్ఐటీ) లోని ధాతువిజ్ఞాన మరియు పదార్థ ఇంజనీరింగ్ విభాగం 2025 సంవత్సరానికి గాను భారత లోహాల సంస్థ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ ఐ ఐఎం) అందించే రెండు ప్రతిష్ఠాత్మక ఐఐఎం కోర్ అవార్డులను సొంతం చేసుకుంది. ఈ మేరకు ఇటీవల ఐఐటీ హైదరాబాద్‌లో నిర్వహించి నఐఐఎం ఏటీఎం 79వ వార్షిక సాంకేతిక సమావేశం సందర్భంగా ప్రదానం చేయబడ్డాయి. అవార్డుల ప్రదానోత్సవంలో ఐఐఎం అధ్యక్షుడు, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, ఐఐఎం వైస్ ప్రెసిడెంట్ (నాన్ ఫెర్రస్ డివిజన్), న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (ఎన్ఎఫ్సీ) చైర్మన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ కోమల్ కపూర్, ఐఐఎం వైస్ ప్రెసిడెంట్ (మెటల్ సైన్స్) మరియు మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ ఎస్.వి.ఎస్. నారాయణ మూర్తి సమక్షంలో ప్రధానం చేశారు.

## వెదురు వనాలు పెంపుతో మరింత ప్రగతికి కృషి.. ఏ.పి.డి దేగలయ్య

**రాజవొమ్మంగి, ప్రభాతవార్త**



రంపచోడవరం డివిజన్ మారేడుమిల్లి, వై. రామవరం మండలాల్లో 209 మహిళా రైతులు వెదురు వనాలు పెంపకానికి వెలుగు ద్వారా సహకారం అందించడం జరిగిందని ఎ. పి. డి. దేగలయ్య ఆదివారం తెలిపారు. త్రిపుర నుండి తీసుకొని వచ్చిన వెదురు మొక్కలను ఒక్కో రైతుకు 60 మొక్కలను ఇచ్చామన్నారు. మూడేళ్ళలో దిగుబడికి వచ్చే వెదురు కలప ద్వారా వివిధ రకాల ఉత్పత్తుల తయారీకి శిక్షణ ఇవ్వనున్నట్లు ఎ. పి. డి తెలిపారు. మూడేళ్ల పాటు వనాలు పెంపునకు ఉపాధిహామీ సహాకారం ఇవ్వడం జరుగుతుందన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణే ధ్యేయంగా అఖిలభారత మహాసభలు

**వి.ఆర్.పురం, ప్రభాతవార్త**



దేశంలోని కార్మిక, కర్షకుల హక్కుల సాధనే ధ్యేయంగా డిసెంబర్ 31 నుండి జనవరి 4 వ తేదీ వరకు విశాఖపట్నంలోఅఖిలభారత మహాసభలు నిర్వహించటం జరుగుతుందని, సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లపు.వెంకట్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం వి.ఆర్. పురంలో అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతు,మహాసభల పోస్టర్ ను ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తల సమక్షంలో వెంకట్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వెంకట్ మాట్లాడారు. ఈ ఆల్ ఇండియా మహాసభలకు దేశ నలుమూలల నుండి కార్మిక వర్గ మేధావులు కదలి వస్తున్నారన్నారు. కార్మికులు, కర్షకుల పట్ల ఈ పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ మహాసభల్లో చర్చ జరగనుందన్నారు. కార్మికుల, కర్షకుల హక్కులు, చట్టాలను పరిరక్షించేందుకు భవిషత్ కార్యాచరణ పై ప్రణాళిక రూపొందించనున్నట్లు చెప్పారు. విశాఖ మహాసభలకు ప్రతి గ్రామం నుండి కార్మికులు, కర్షకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం.లక్ష్మీ, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, సిఐటియు మండల కన్వీనర్లు గొర్రె.రాజు, ముసురు.రాజేశ్వరి, సిఐటియు నాయకులు సున్నం.రంగమ్మ, సునీత, కనక లక్ష్మి, రాములమ్మ, సుజాత, ముత్తమ్మ, నూతన, వరలక్ష్మి, మహిళా సంఘం మండల నాయకులు సోడె.రమాదేవి, మడకం.దారమ్మ, సున్నం.రమాదేవి, గొర్రె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్ వివేక్ యాదవ్ పర్యటన

**అనంతగిరి డిసెంబర్ 7 ప్రభాతవార్త**



స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలో ఎన్నికల నిర్వాహణకు సంబంధించిన ఏర్పాట్లు ను స్వయంగా పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదివారం హఠాత్తుగా పర్యటించారు. మండలంలోని అనంతగిరి, కొత్తూరు పంచాయతీలలో పలు పోలింగ్ బూత్ కేంద్రాలను వరుసగా సందర్శిస్తూ అక్కడి ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, భద్రతా సిబ్బంది ఏర్పాటు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఎన్నికల కమిషన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులు, స్థానిక నాయకులకు సూచించారు. పోలింగ్ సిబ్బందికి ముందస్తు శిక్షణ, పోలింగ్ మెటీరియల్ సమకూర్చడం, కేంద్రాలపై అదనపు నిఘా వంటి అంశాలను కూడా ఆయన సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులు, స్థానిక నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడి వారి సలహాలు సూచనలు తీసుకున్నారు మండలంలో ఎన్నికల బూతులు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ చిన్న చిన్న లోపాలు ఉన్నాయని వాటిని సరి చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీ పూజిత తహసిల్దార్ వీరభద్రచారి, డిప్యూటీ తహసిల్దార్ మాణిక్యం, జడ్పీటీసీ సభ్యుడు దీసరి గంగరాజు,ఎంపీపీ శెట్టి నీలవేణి, తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారావు తెదేపా మండల కార్యదర్శి గాలి నరేంద్ర జనసేన మండల అధ్యక్షుడు మురళి ఎగువశోభ పంచాయతీ సర్పంచ్ కొర్ర సింహాద్రి, కొత్తూరు సర్పంచ్ సీతయ్య కార్యదర్శి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ బారికేడ్లను పోలీసులకు అందుచేత

**విశాఖపట్నం డిసెంబర్ 7 ప్రభాతవార్త**



నగరంలో ట్రాఫిక్ ని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ పోలీసులకు బాడీ కార్డులను మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ అందజేసింది. ఆదివారం ఆ హాస్పటల్ వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడిసిపి కె. ప్రవీణ్‌కుమార్‌కి మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లోని సీనియర్ జనరల్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ రావు చేతుల మీదుగా ట్రాఫిక్ బారికేడ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బారికేడ్లు అధిక రద్దీ ఉన్న ప్రాంతాలలో ట్రాఫిక్‌ను నియంత్రించడంలో, రద్దీ సమయాల్లో రోడ్డు భద్రతను మెరుగుపరచడంలో పోలీస్ విభాగానికి సహాయపడతాయన్నారు. ఈ బారికేడ్ల అప్పగించారు. కార్యక్రమంలో నగర ట్రాఫిక్ ఏసిపి ఎస్. వాసుదేవ్ మరియు తూర్పు ట్రాఫిక్ సర్కిల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీను, రిటైర్డ్ ఆర్ఎంఎస్ (ఇండియన్ పోస్ట్) సి. బాబురావు రెడ్డి పాల్గొని మ్యాక్స్ విజన్ చేపట్టిన ఈ కార్యక్రమంను ప్రశంసించారు.